# అమెరికా చరిత్ర

## (1773 - 1945)

### యమ్.ఏ. - చరిత్ర - సెమిస్టర్ IV, పేపర్ - V


**రచయితలు**

**ప్రొఫెసర్॥ ఎస్. మురళిమోహన్**
చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

**డా॥ షేక్. రమీబెగమ్**
అధ్యాపకులు,
చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

**డా॥ సురేంద్ర. గోవిందు**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
చరిత్ర శాఖ,
యస్.కె.ఆర్. గవర్నమెంట్ కాలేజీ,
గుడూరు,
తిరుపతి జిల్లా, ఆం.ప్ర.

**డా॥ యమ్. దాసు**
అసోసియెట్ ప్రొఫెసర్,
చరిత్ర శాఖ,
ఎ.బి.ఆర్ గవర్నమెంట్ కాలేజీ,
రెపల్లె,
బాపట్ల జిల్లా, ఆం.ప్ర.

**సంపాదకులు**

**ప్రొఫెసర్॥ ఎస్. మురళిమోహన్** యం.ఏ., పి.హెచ్.డి.
చరిత్ర మరియు పురావస్తు శాఖ
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

**డైరెక్టర్**

**డా॥ నాగరాజు బట్టు**
యంహెచ్ఆర్ఎమ్., ఎంబిఎ., ఎల్ఎల్ఎమ్., ఎం.ఎ (సై)., ఎం.ఎ (సో)., ఎం.ఇడి., ఎం.ఫిల్., పి.హెచ్.డి



## దూర విద్యా కేంద్రము

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.
ఫోన్ నెం: 0863 - 2346208, 0863 - 2346222, 0863 - 2346259 (స్టడీ మెటీరియల్)
వెబ్‌సైట్ : www.anucde.info ఇమెయిల్ : anucdedirector@gmail.com

**M.A. History : HISTORY of U.S.A. (1773 to 1945)**

Edition:

No. of Copies:

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Distance Education, Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

*Printed at:*

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయణిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని, దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు, ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూరవిద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి, మున్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**
ఉప కులపతి
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం.

SEMESTER-IV

ACHARYA NAGARJUNA UNNIVERSITY

DEPARTMENT OF HISTORY ARCHAEOLOGY

M.A. HISTORY : PAPER – V (Optional paper) (H4.5A)

## 405HI21 - **History of U.S.A (1773 TO 1945)**

UNIT - I : Colonies - American War of Independence – Constitutional Conventions – George Washington – Federalists – John Adams – Election of 1800.

UNIT - II : Thomas Jefferson democracy – Purchase of Louisiana – Thomas Madison – War of 1812 – Treaty of Ghent – The Munro Doctrine – Andrew Jackson – James Polk – The Manifest Destiny – War with Mexico – Acquisition of California.

UNIT - III : The question of Slavery – The Compromise of 1850 – Abraham Lincoln – Civil War – The Surrender of Confederates – Post Civil War -Reconstitution Big Business -

UNIT - IV : The Populist Movement – Imperialism – Theodore Roosevelt – Internal and External Administration.

UNIT - V : Woodrow Wilson's 14 Points – Treaty of Versailles – Harding's – Franklin D Roosevelt – The New deal Policy – USA'S Entry into World War II – The Atlantic Charter – The Yalta and Potsdam Conferences.

Suggested Readings:

1.H.B Parks : The United States of America History

2.Morison Samuel E : The Growth of the American Republic Commager H.S. vol. I & II

3.Allen Nervins and Hendry Steele Commanger : A Short History of United States.

4.Baily Thomas A : A Diplomatic History of the American People.

5.Curti Manli : The Growth of American People

6.Commangar H.S : The Documents of American History

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | అమెరికా భౌగోళిక పరిస్థితులు, వలసల స్థాపన మరియు అమెరికా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర | 1.1 - 1.23 |
| పాఠం | 2. | కాన్ఫెడరేట్ ప్రభుత్వము మరియు నూతన రాజ్యాంగము | 2.1 - 2.20 |
| పాఠం | 3. | థామస్ జఫర్సన్ యొక్క ప్రజాస్వామ్య వ్యవస్థ | 3.1 - 3.8 |
| పాఠం | 4. | మన్రో, ఆండ్రూ జాక్సన్ మరియు జేమ్స్‌ఫోక్ ప్రవేశపెట్టిన రిపబ్లికన్ సిద్ధాంతాలు | 4.1 - 4.13 |
| పాఠం | 5. | అమెరికా అంతిమ లక్ష్యం | 5.1 - 5.10 |
| పాఠం | 6. | అమెరికా బానిసత్వ సమస్య | 6.1 - 6.9 |
| పాఠం | 7. | సమాఖ్య విధానం లొంగుబాటు | 7.1 - 7.8 |
| పాఠం | 8. | పాప్యులిస్టు ఉద్యమము - సామ్రాజ్యవాదము | 8.1 - 8.5 |
| పాఠం | 9. | ధియోడర్ రూజ్ వెల్ట్ - స్వదేశీ మరియు విదేశీ విధానము | 9.1 - 9.8 |
| పాఠం | 10. | ఉడ్రోవిల్సన్ - వర్సెయిల్స్ సంధి - 14 సూత్రములు | 10.1 - 10.7 |
| పాఠం | 11. | అమెరికా సాధారణ స్థితి కాలము - రెండవ ప్రపంచ యుద్ధము | 11.1 - 11.5 |


-----

పాఠం - 1

# అమెరికా భౌగోళిక పరిస్థితులు, వలసల స్థాపన మరియు అమెరికా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

1.1. పాఠం లక్ష్యం:

అమెరికాలో భౌగోళిక పరిస్థితులు ఐరోపా దేశస్థుల వలసల స్థాపనకు వారి మధ్య సంఘర్షణలు, చివరకు ఆంగ్ల జాతీయ వలసల ప్రజలు తమ స్వంత ఆంగ్ల అధికారం ప్రభుత్వంపై చేసిన స్వాతంత్య్ర ఉద్యమం ద్వారా వలసలు అమెరికాను స్వంతం చేసికొనిన విధానంను తెలుసుకొనుటయే ఈ పాఠం లక్ష్యం.

1.1. లక్ష్యం

1.2. అమెరికా భౌగోళిక పరిస్థితుల చరిత్ర

1.3. అమెరికాలోని వలసవాద విధానం

1.4. ఆంగ్లేయులు అమెరికాను స్వతంత్రించుకున్న విధానం

1.5. ముగింపు

1. పేరు : అమెరికా తీరమును క్రీ.శ. 10,11 శతాబ్దులలో స్కాండినేవియా వాసులైన (Leif Ericson, Biarni Heriulfson) నార్స్‌మెన్ అనెడి వైకింగ్స్, 1492లో కొలంబస్ - అమెరికా తీరమును పరిశోధించినను 16వ శతాబ్దిలో ఇటలీ వాస్తవ్యుడైన "అమెరిగొవెస్పూచ్చీ" (Americus vespucius) అను వాని పేరిట అమెరికా అను పేరు వచ్చెను. అమెరిగొవెస్పూచ్చీ ఉత్తర, దక్షిణ అమెరికాలను పరిశోదించుటయే గాదు, వానిని గూర్చి క్షుణ్ణముగా వర్ణించుట వలనను, ఆ దేశ చిత్రపటమును ప్రథమముగా తయారు చేయుటవలనను, జర్మన్ భూగోళ శాస్త్రవేత్తయైన మార్టిన్ వాల్డసిముల్లర్ (Martin Waldsee Muller) అతని పేరునే ఆ ఖండమునకు సూచించుట వలనను అమెరికా అను పేరు ఆ దేశమునకు వచ్చెను.

2. ఉనికి : అమెరికా సంయుక్త రాష్ట్రములు ఉత్తర అమెరికాలో $48^0$ - $24^0$ ఉత్తర అక్షాంశముల మధ్య $120^0$-$72^0$ రేఖాంశముల మధ్య కలదు. ఇది సమశీతోష్ణ మండలమున కలదు.

3. పరిమాణము : అమెరికా సంయుక్త రాష్ట్రముల సువిశాల దేశము. ఇందు 50 రాష్ట్రములు కలవు. వీనిలో హవాయి దీవులు పసిఫిక్ మహాసముద్రము నందు పోర్టోరికో దీవి కరేబియన్ సముద్రము నందు కలవు. అమెరికా సంయుక్త రాష్ట్రముల విస్తీర్ణము సుమారు 93 లక్షల చ.కి. మీటర్లు లేక 35,54,000 చ.మీ. పరిమాణము నందు భారతదేశమునకు రెండు రెట్లు ఎక్కువ అనగా రష్యా మినహా ఐరోపా ఖండమునకు రెండింతలు ఉండును. అమెరికా సంయుక్త రాష్ట్రములలో పెద్ద రాష్ట్రము అలాస్కా రెండవది టెక్సాస్. టెక్సాస్ రాష్ట్రమే ఇంగ్లండ్ దేశము కంటే ఐదు రెట్లు పెద్దది. ప్రపంచములో నాల్గవ పెద్ద దేశము.

4. ఎల్లలు : అమెరికా సంయుక్త రాష్ట్రములకు తూర్పున అట్లాంటిక్ మహాసముద్రము, పశ్చిమమున మహాసముద్రము, ఉత్తరమున కెనడా, దక్షిణమున మెక్సికో సింధు శాఖ ఎల్లలు నున్నవి.

5. భౌగోళిక విభాగములు : భౌగోళికముగా అమెరికా సంయుక్త రాష్ట్రములను ఏడు భాగములుగా విభజించవచ్చును. (ఎ) అట్లాంటిక్ తీర మైదానము, (బి) అపలేచియన్ పర్వత శ్రేణులు, (సి) మెక్సికో సింధుశాఖ, (డి) మధ్యప్రాంత మైదానము, (ఇ) మహామైదానము, (యఫ్) రాకీ పర్వత శ్రేణులు, (జి) పసిఫిక్ తీర మైదానము.

(ఎ) అట్లాంటిక్ తీర మైదానము : అపలేచియన్ పర్వత శ్రేణుల నుండి అట్లాంటిక్ తీరమునకు వాలుగా నున్న ప్రాంతము అట్లాంటిక్ తీర మైదానము ఈ తీరమైదానము నందు డెలివేర్, జేమ్స్, రోఅనొక్ శాలుడా మొదలగు నదులు ప్రవహించుచున్నవి. ఈ తీర మధ్యప్రాంతము ఇసుకతో నిండియుండుట వలని నిరుపయోగమైనను; తీర దక్షిణ ప్రాంతము సస్యశ్యామలమై ప్రత్తి, పుగాకు మొదలగు పంటలు విస్తారముగా పండును. అట్లాంటిక్ తీరము చీలియుండుటచే బోస్టన్, చార్లెస్టన్, న్యూయార్క్ వంటి సుప్రసిద్ధమైన, సహజ సిద్ధమైన నౌకాశ్రయములు కలవు. ఈ నౌకాశ్రయములు విదేశ వాణిజ్యమునకు, చేపల పరిశ్రమకు

పేరుమోసినవి.

అమెరికా సంయుక్త రాష్ట్రములకు ఈశాన్యమున అట్లాంటిక్ తీరమున నున్న నేటి మెయిన్, వెర్మాంట్, మెసాచుసెట్స్, రోడ్ ఐలండ్, కనెక్టికట్ రాష్ట్రములను న్యూ ఇంగ్లండ్ రాష్ట్రములందురు. ఈ ప్రాంతము పరిశ్రమలకు ఆటకట్టు. ఇంగ్లండ్ ప్రజలు మొదట తమ వలసలను ఇచటనే స్థాపించుట వలన వారిని న్యూ ఇంగ్లండ్ రాష్ట్రములను పేరు వచ్చెను.

(బి) అపలేచియన్ పర్వత శ్రేణులు : అట్లాంటిక్ తీరమున 400 కి.మీ. దూరములో పశ్చిమముగా అపలేచియన్ పర్వత శ్రేణులు కలవు. ఇవి ఉత్తరమున కెనడాలోని నోవాస్కోషియా నుండి దక్షిణమున అమెరికాలోని జార్జియా, అలబామా రాష్ట్రముల వరకు వ్యాపించియున్నవి. వీనిని న్యూహాండ్‌షైర్ తెల్ల పర్వతములని, వెర్మాంట్ నందు ఆకుపచ్చ పర్వతశ్రేణులని, వర్జీనియా నందు నీలిపర్వత పంక్తియని, ఉత్తర కెరొలివా నందు పొగ పర్వతములని వినూత్నమైన పేర్లు పిలువబడెను. ఈ పర్వత శ్రేణులు ఉత్తరమున సన్నగా, దక్షిణమును పోయిన కొలది వెడల్పుగాను ఉండును. ఈ దక్షిణముననే పేడ్మాంట్ పీఠభూమి కలదు. ఈ పీఠభూమి వేగవంతమైన నదులచే విభక్తమైన జలపాత పంక్తిగా ప్రసిద్ధిచెంది, సస్యశ్యామలమయ్యెను. ఈ పర్వత శ్రేణులనంటి తూర్పుగా బొగ్గుగనులకు ప్రసిద్ధి చెందిన అలఘనీ పీఠభూమి, పశ్చిమమున మిససిపీ నదీలోయ కలవు.

(సి) మెక్సికో సింధుశాఖ : అమెరికాకు దక్షిణమున రియోగాండ్రి నదినుండి ఫ్లోరిడా ద్వీపకల్పమునకు విస్తరించిన ప్రాంతము మెక్సికో సింధుశాఖ. ఈ ప్రాంతము సారవంతమై ప్రత్తి పంటలకు, పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందెను.

(డి) మధ్య ప్రాంత మైదానము : అపలేచియన్ పర్వత పంక్తులను పశ్చిమముగా మిన్నెపోటా, మిసిసిపీ, డేమ్‌ఆన్స్ మొదలగు నదుల పరీవాహక ప్రాతమే మధ్యప్రాంత మైదానము. ఇది సారవంతమైన ప్రాంతము. ఇచట ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయము. ఇచట గోధుమ, మొక్కజొన్న విస్తారముగా పండును.

(ఇ) మహామైదానము : మధ్య ప్రాంత మైదానమునకు రాఖీ పర్వత శ్రేణికి మధ్యగా ఉత్తర దక్షిణములుగా విస్తరించిన ప్రాంతము మహామైదానము. ఈ మైదానము నందు రాకీ పర్వత శ్రేణులలో ఉద్భవించు చెయినే, ఆర్కాన్సాస్ మొదలగు నదులు ప్రవహించినను అవి చాలా లోతుగా యుండుట వలన, నీటికి మెరక ప్రాంతములకు సరఫరా చేయుట క్లిష్ట తరమయ్యెను. అందువలన ఈ ప్రాంతము వ్యవసాయ యోగ్యముగా లేదు. ఇచట వర్షపాతము స్వల్పము, కనుక ఇది వృక్షరహితమైనను, పశు గ్రాసము సమృద్ధిగా లభించును.

(యఫ్) రాకీ పర్వత శ్రేణులు : మహామైదానమునకు కాస్కేడ్, సియారానెవాడ పర్వత శ్రేణులకు మధ్య ఉత్తరమున అలాస్కా నుండి దక్షిణమున దక్షిణ అమెరికా వరకు విస్తరించిన పర్వత శ్రేణియే రాకీ పర్వత శ్రేణి. ఈ శ్రేణులు సుమారు 900-4200 మీటర్ల ఎత్తును కలిగియున్నవి. వీనిలో ఎత్తైన శిఖరములు రమారమి 14,000 అడుగుల ఎత్తు కల్గియున్నవి. ఈ పర్వత శ్రేణులను దక్షిణ అమెరికాలో "అండీ" పర్వత శ్రేణులందురు. పసిఫిక్ మహాసముద్రము మీదుగా వచ్చు ఋతుపవనములు కాస్కేడ్, సియారానెవాడ పర్వత శ్రేణులు అడ్డుట వలన రాకీ పర్వత శ్రేణులలో వర్షపాతము కడు స్వల్పము.

ఈ ప్రాంతముననే పెద్ద అమెరికా ఎడారి అని కూడా పిలుతురు. ఇందు అనేక పీఠభూములు, సరస్సులు కలవు. ఇచట "ఉటా" అనుచోట పెద్ద ఉప్పు సరస్సు కలదు.

(జి) పసిఫిక్ తీరప్రాంతము : పసిఫిక్ తీరప్రాంతమునకు అనతి దూరమున తూర్పుగా కాస్కేడ్, సియారానెవాడ పర్వత శ్రేణులు కలవు. పసిఫిక్ మహాసముద్రము పైనుండి వచ్చు ఋతుపరవనముల ఈ పర్వత శ్రేణులు అడ్డుట వలన ఇచట వర్షపాతము ఎక్కువ. ఈ తీరమైదానము కొలంబియా, శాక్రమెంటో, శాన్‌జాక్విన్ మొదలగు నదులు ప్రవహించుచ్నువి. ఈ ప్రాంతమున దట్టమైన అడవులే గాక సారవంతమైన భూములు కూడా కలవు. పసిఫిక్ మహాసముద్ర తీరము చీలియుండుట చేత లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో మొదలగు ప్రకృతి సిద్ధమైన రేవులు కూడా ఇచట కలవు.

6. శీతోష్ణస్థితులు : సువిశాలమైన అమెరికా నందు భిన్న శీతోష్ణస్థితి గతులు కలవు. అలస్కా, హవాయి, పోర్టోరికో చలి ప్రదేశములైన, మిగిలిన అమెరికా సమశీతోష్ణ మండలమున కలదు. అట్లాంటిక్ తీర ప్రాంతమున, పసిఫిక్ తీర ప్రాంతమున వర్షపాతము ఎక్కువ. రాకీ పర్వత శ్రేణులందు, మహామైదాన ప్రాంతమునందు వర్షపాతము తక్కువ.

7. సహజ సంపదలు : అమెరికా నందు అపార సహజ, ఖనిజ సంపదలు కలవు. ఇందు వ్యవసాయక భూములేగాక, గొప్ప ఆటకవి, ఖనిజ సంపదలు మెండు. ఉదా:- (ఎ) కొలరాడో పీఠభూమి - బంగారము, వెండి, రాగి, సీసములకు (బి) కాలిఫోర్నియా , ఫ్లోరిడా - పండ్ల తోటలకు, (సి) అలఘనీ పీఠభూమి - బొగ్గు గనులకు, (డి) లేక్ - సుపరియర్ పశ్చిమ ప్రాంతము - ఇనుమునకు, (ఇ) లాస్ఏంజిల్స్ పరిసర ప్రాంతము - చమురు గనులకు ప్రసిద్ధము.

8. నదులు : అమెరికా నందు జీవన ప్రదములైన నదులు అనేకము ప్రవహించుచున్నవి. వానిలో ముఖ్యమైనవి మిసిసిపీ, మిస్సోరి, యూకన్, కొలంబియా, రియోగ్రాండ్, శాక్రమెంట్, శాన్‌జాక్విన్ మున్నగునవి వీనిలోనే గాక ప్రపంచములోనే పెద్దనది మిసిసిపీ నది. దీనినే రెడ్ ఇండియన్‌లు "జలపిత" యని పిలిచెడివారు. ఈ నదులు రహదారులనేగాక, తమ జలములతో అమెరికాలోని అత్యధిక భాగమును సస్యశ్యామలముగా చేసి, అమెరికా వ్యవసాయక రంగ పాటవమునకు దోహదము చేసెను.

9. అమెరికా చరిత్రపై భౌగోళిక స్థితుల ప్రభావము : (ఎ) ఐరోపావాసుల అమెరికా వలస స్థాపన అట్లాంటిక్ తీర ప్రాంతముననే కొనసాగుటకు ప్రముఖ కారణము అపలేచియన్ పర్వత శ్రేణుల ఉనికి. ఈ పర్వత శ్రేణులు దుర్గమముగా నుండుట వలన,ఈ శ్రేణుల దాటుటకు నాడు ఎట్టి రహదారులు లేకపోవుట వలన ఐరోపావాసులు ఆపలేచియన్ పర్వత శ్రేణులకు తూర్పుననే పదమూడు వలసలను స్థాపించింది. 1840 సంవత్సరం నుండియే అలపేచియన్ పర్వత శ్రేణులలో రైలు మార్గములు వేయుట ప్రారంభమయ్యెను. ఇట్లు అ.సం.రాల ఆక్రమణ తూర్పు నుంచి పశ్చిమముగా కొనసాగెను. (బి) భౌగోళిక భిన్నత్వము, సహజ సంపదలోని భిన్నత్వము, వలస ప్రజల భిన్నత్వము అమెరికా నందు ప్రాంతీయ వాదమునకు దారితీసెను. అందువలననే స్వాతంత్ర్యము పొందిన తొలిరోజులలో వీరిలో సమైక్యత కొరవడి, పశ్చిమ ప్రాంత వాసులమని, ఉత్తర ప్రాంత వాసులమని, దక్షిణ ప్రాంత వాసులమని కలహించిరి.

తత్ఫలితమే :

(1) పశ్చిమ, తూర్పు వాసుల విభేదములు 1828లో ఆండ్రూ జాక్సన్ అధ్యక్ష పదవి ఎన్నికలలో పరాకాష్ట నందుకొనెను.

(2) బానిసత్వ విషయమై ఉత్తర, దక్షిణ ప్రాంతములకు మధ్య 1861లో అంతర్యుద్ధము చెలరేగెను. కాలగమనమున ఈ ప్రాంతీయ తత్వము నశించెను.

(3) అపార జల, ఖనిజ సహజ సంపద యుండుట వలన అమెరికా ప్రపంచములో సంపన్నమైన దేశముగా, పారిశ్రామిక దేశముగా ఆవిర్భవించుటకు దోహదము చేసెను.

(4) అమెరికాకు వలస వచ్చిన ఐరోపా వాసులు తమ మాతృదేశముల నిరంకుశ లేక దోపిడీ విధానముల ప్రతిఘటించినారు. ఉదా (ఎ) ఆంగ్ర చక్రవర్తుల స్వంత విధానము వలన ఇంగ్లండ్ నుండి ప్యూరిటన్లు, (బి) తమ ప్రభుత్వ దోపిడీ విధానము వలన స్కాట్‌లాండ్, ఐర్లండ్ వాసులు - అమెరికాకు వలస వచ్చిరి. ఇట్లు వలస వచ్చినవారిలో స్వాతంత్ర్య పిపాస, వ్యక్తిత్వము మెండు. వీరు భిన్న దేశస్థులైనను, భిన్న జాతులకు చెందినవారైనను, భిన్నమతస్థులైనను వీరికి సమైక్య పరిచినది. వారి స్వాతంత్ర్య పిపాస. కనుకనే అమెరికన్‌లు మహోన్నతమైన ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంచుకొని, దానిని కాపాడుకొనుటకు అహోరాత్రముల కృషి చేయుచున్నారు.

(5) ఇంకనూ అమెరికన్‌లు కార్యదీక్ష, దృఢసంకల్పము, విజ్ఞత, వ్యక్తిత్వము, శ్రామిక ప్రవృత్తి ప్రపంచమున వారి ఔన్నత్యమునకు, ఆధిపత్యమునకు గీటురాళ్ళు. ఆచార్య (Thomas A Bailey) నుడివినట్లు "మరుగుజ్జుగా జన్మించిన ఐరోపా బిడ్డ మహాద్భుతమైన దేవదారుఢ్యముగల మనుష్యుడుగా పెరిగెను" ("The Child of Europe - born like a pygmy and developed into a giant - " Thomas A. Bailey)

విశ్వమానవ మహత్తరమైన చరిత్రలో గొప్ప సంఘటన భూగోళాన్వేషణలు, అమెరికా ఖండము కొనుగొనబడుట, ఐరోపా చరిత్రలో జరిగిన పెక్కు సంఘటనలే అనగా: (ఎ) 1453లో తూరుష్కుల కాన్‌స్టాంట్ నోపుల్ నాక్రమించుట (బి) దిక్సూచి, ఆస్ట్రోలోబ్ కనుగొనబడుట, (సి) మధ్యతరగతి విజృంభణ, (డి) సాంస్కృతిక పునరుజ్జీవన ప్రభావము మొదలగునవి ఈ భూగోళాన్వేషణలకు దోహదము చేసినవి.

క్రీ.శ. 1000 సంవత్సరాలలో స్కాండినేవియాకు చెందిన నార్స్‌మెన్ (Norsemen) ఆ తదుపరి పెక్కురు అమెరికా తీరమును పరిశోధించినను, 16వ శతాబ్దిలో అమెరికాను పరిశోధించి, దానిని గూర్చి క్షుణ్ణముగ తెలియచేసిన అమెరికస్ వెస్పూచియస్ అను వాని పేరిట ఈ నూతన దేశమునకు అమెరికా అను పేరు వచ్చెను.

ఆధునిక యుగమున ఈ నూతన ప్రపంచాన్వేషణలో ముందంజ వేసిన దేశము - స్పెయిన్. ఇవ్విధమున మొదట స్పానిష్‌వారు, ఆ తదుపరి ఫ్రెంచి వారు, డచ్చివారు, స్విడిష్‌వారు, ఆంగ్లేయులు అమెరికానందు వలసలు స్థాపించిరి.

(1) స్పానిష్ వలసలు : స్పెయిన్ పాలకులగు పెర్డినాండ్ + ఇసబెల్లాల ఆదరణలో క్రిష్టఫర్ కొలంబస్ అన్వేషణ వలన (1492-1502) పశ్చిమ ఇండియా దీవులలో వలసలు స్థాపింపబడినను, వాస్తవముగా వారు అమెరికాలో వలసను 1519లో స్థాపించిరి. 1519లో Hernan Cortes పెద్ద నౌకాబలముతో క్యూబా నుండి బయలుదేరి మెక్సికో చేరి అచటనున్న Aztec సామ్రాజ్యమును నిర్మూలించి స్పానిష్ వలసను స్థాపించెను. అటులనే Francisco pizarro (1531) పనామా నుండి బయలుదేరి దక్షిణ అమెరికాలోని పెరూ చేరి అచటనున్న సుప్రసిద్ధ Inca సామ్రాజ్యమును నిర్మూలించి వలసను స్థాపించెను. De Soto, Balboa మొదలగున వారి ఫ్లొరిడాలోని సెయింట్ అగస్టీన్ వద్ద 1565లో తమ ప్రథమ వలసను నెలకొల్పిరి. ఇదియే అ.సం.రా. లలో తెల్లవారు స్థాపించిన మొట్టమొదటి వలస. మెక్సికో, పెరూ వలసలలో అపార బంగారు, వెండి వనరులు లభించుట వలన స్పానిష్‌వారు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనికి చొచ్చుకొని రాలేదు. అట్లాంటిక్ తీరమున స్పానిష్ నౌకలను ఆంగ్లేయుల దోచుకొనుట వలన, 1588లో స్పానిష్ ఆర్మడా యుద్ధమున స్పానిష్ వారు ఆంగ్లేయుల చేతిలో పరాజయము పొందుట వలన స్పెయిన్, అమెరికా ఆధిపత్యము కొరకు ఇంగ్లండ్‌తో సంఘర్షణకు దిగలేదు.

(2) ఫ్రెంచి వలసలు : అమెరికాలో ఫ్రెంచి వలసలను స్థాపించింది ఒక ప్రైవేట్ వర్తక సంఘము. 1524లో Giovanni Verranzano అను ఫ్రెంచి నావికుడు Carolina నుండి న్యూ ఫౌండ్ లాండ్ వరకున్న, అంట్లాంటిక్ తీరమును పరిశోధించెను. అటులనే Jacques Carter సెఇంట్ లారెన్స్ నదీ ముఖద్వారము నుండి కెనెడాలోని మాంట్రియల్ వరకు పరిశోధించి క్విబెక్ వలస స్థాపనకు అనువైన స్థలమని సూచించెను, ఈ ప్రాంతము ఉన్ని, తోళ్ళ పరిశ్రమలకు అనువుగా నుండుటచే ఫ్రెంచి చక్రవర్తియగు నాల్గవ హెన్రీ కాలమున Samuel de champlain 1605లో అకాడియాలోని పోర్ట్‌రాయల్ వద్దను, 1608లో క్విబెన్ వద్దకు ఫ్రెంచి వలసలను స్థాపించిరి. 14వ లూయీ కాలమున అతని మంత్రియగు (Colbert) కాలమున ప్రైవేటు సంస్థ రద్దు గావింపబడి, అమెరికాలోని వలసలను ఫ్రెంచి ప్రభుత్వము హస్తగతము చేసికొనెను. క్రమముగా ఫ్రెంచివారు తమ వలసలను అంటేరియా సరస్సు వద్దనున్న ఫ్రాంటినాక్ దుర్గము నుండి సుపేరియర్ లేక్ వద్దనున్న సాల్ట్‌స్టెమరీ వరకు వ్యాపింపచేసిరి. ఈ వలసలన్నియు లూయీ పేరిట "లూయిసియానా" అని పిలువబడెను.

(3) డచ్చివారు : 1609లో Henry Hudson అను ఆంగ్ల నావికుడు ఆయన పేరిటనే పిలువబడు హడ్సన్ నదీ మార్గమున పయనించెను. తత్ఫలితముగా 1624లో డచ్చి పశ్చిమ ఇండియా సంఘము న్యూ ఆమ్‌స్టర్ డామ్ అను వలసను స్థాపించిరి. 1655లో డేలవేర్ నదీ ప్రాంతమున నున్న స్వీడిష్ వలసను డచ్చివారు హస్తగతము చేసికొని New Amsterdem నందు చేర్చిరి. కాని 1664 సం॥నాటికి ఈ వలసలను ఆంగ్లేయులు హస్తగతము చేసికొనిరి. ఇవ్విధమున అమెరికానందు డచ్చి వలసలు అంతరించెను.

(4) ఆంగ్ల వలసలు : జాన్‌కాబట్, హెన్రీ హడ్సన్, జాన్ డేవిస్ మొదలగున వారు అమెరికాలో అనేక ప్రాంతములను పరిశోధించినను, ఎలిజిబెట్ రాణి కాలములోనే అమెరికాలో సర్ హంఫ్రీ గిల్బర్ట్, అతని సవతి సోదరుడు సర్ వాల్ట్ రాలీ, అమెరికానందు వలసను స్థాపించి యత్నించి అనేక ఇబ్బందులకు లోనై విఫలులైరి. కాని సర్ వాల్టర్ రాలీ Chesapeake ప్రాంతమునకు దక్షిణముగా నున్న ప్రాంతమంతయు Virgin qucen గా పేరు మోసిన ఎలిజిబెట్ పేరిట దానికి వర్జీనీయా అని పేరిడెను. స్టూవర్ట్ వంశీయుల కాలములో కొన్ని ప్రైవేటు వర్తక సంస్థలు కొంతమంది వ్యక్తుల సముదాయము ప్రభుత్వము నుండి అనుమతులను పొంది అమెరికాలో పెక్కు వలసలు స్థాపించుటయేగాక, వానిని అభివృద్ధి చేసెను.

పదమూడు ఆంగ్ల వలసల స్థాపన :

(1) జేమ్సుటౌన్ లేక వర్జీనియా; 1607 : అమెరికాలో మొదటి ఆంగ్ల వలస స్టూవర్ట్ వంశీయుడైన James I కాలమున స్థాపింపబడెను. London Company ఇంగ్లండ్ నుండి బయలుదేరి Chesapeake Bay ప్రాంతమున 1607లో మొదటి ఆంగ్ల వలసను స్థాపించెను. ఈ వలస ఇంగ్లండ్ చక్రవర్తియైన మొదటి జేమ్సు గౌరవార్థము. James town అని పేరిడిరి. Captain John Smith మాటలలో చెప్పవలెనన్న (“Heaven and earth never agreed - better to frame a place for man’s habitation”.

Piymouth - 1620 : ఇంగ్లండ్‌లోని ప్రొంట్‌స్టెంట్ శాఖలోని వేర్పాటు వాదుల స్టూవర్ట్ చక్రవర్తుల పరమత ద్వేష విధానమునకు గురియై హాలండ్‌కు తరలి వెళ్ళిరి. అచటను వారు పూర్తి స్వేచ్ఛకు నోచుకొనక పోవుట వలన “May-flower” అను ఓడలో సుమారు 100 మంది అట్లాంటిక్ సముద్రమున పయనించి 1620లో plymouth ను స్థాపించిరి. ఇట్లు వలన వచ్చిన వీరినే “Pilgrim Fathers” అని చరిత్రకారులు అభివర్ణించిరి. వీరికి ఎవరి ఆదరణ, అండదండలు లేకపోవుటచే ఈ వలస అభివృద్ధి చెందలేదు. తుదకు 1691లో దీనిని మెసాచుసెట్స్ వలసనందు కలిపిరి.

(2) మెసాచుసెట్స్ (Massachusetts) 1630 : ఇంగ్లండ్‌లో మత స్వాతంత్ర్యమును నోచుకొనని ప్యూరిటను శాఖ వారు John winthrop నాయకత్వమున మొదటి చార్లెస్ నుండి అనుమతి నొంది 1629లో మెసాచుసెట్స్ బే కంపెనీల స్థాపించెను. ఈ కంపెనీ 1630లో 18 ఓడలతో, 900 మంది ప్రజలతో Winthrop నాయకత్వమున మెసాచుసెట్స్ బే చేరెను. ఇచట వీరు బోస్టన్‌ను తమ ముఖ్యకేంద్రముగా చేసికొని స్థిరపడిరి.

(ఎ) న్యూ ఇంగ్లండ్ వలసలు :

మెసాచుసెట్స్ ప్రభుత్వ నిరంకుశ విధానము వలన, బోస్టన్ పరిసర ప్రాంతములు రాతి శిలలగుట వలన ఎట్టి ఉత్పత్తులకు అవకాశము లేక పెక్కురు బోస్టన్ నుండి మెసాచుసెట్స్‌కు తరలివెళ్ళి, మెసాచుసెట్స్ ఉత్తర, దక్షిణములుగా స్థిరపడిరి. ఇవ్విధమున మూడు న్యూ ఇంగ్లండ్ వలసలు ఏర్పడెను. అవి ఏమనగా : కనెక్టికట్, రోడ్ ఐలాండ్, న్యూహాంప్‌షైర్.

(3) కనెక్టికట్, 1636 : 1636లో Reverend థామస్ హూకర్ మెసాచుసెట్స్ ప్రభుత్వ ఆర్థిక, మత విధానములు గిట్టక కనెక్టికేట్ నదిని దాటి Hartford అను పట్టణమును స్థాపించెను. తదుపరి పూరిటనులచే స్థాపించబడిన Saybrook, Rev. John Davenport చే స్థాపించబడిన New Haven దీనికి చేర్చబడినది. ఇవ్విధమున 1662 నాటికి కనెక్టికట్ ఒక వలసగా రూపొందెను.

(4) రోడ్ ఐలండ్, 1644 : మెసాచుసెట్స్ ప్రభుత్వమును బహిష్కరింపబడిన (Roger Williams, Mrs. Anne Hutchinson) మొదలగున వారు ఐలాండ్ నందు స్థిరపడిరి. వీరు 1644లో ఇంగ్లండ్ రాజు అనుమతిని పొంది దానిని ఒక ప్రత్యేక వలసగా ఏర్పాటు చేసిరి.

(5) న్యూహంప్‌షైర్, 1679 : John Mason, Sir Ferdinando Georges అను వారలు చక్రవర్తి అనుమతితో న్యూహంప్‌షైర్, మెయిన్ ప్రాంతము నందు వలసలు స్థాపించిరి. ఇంగ్లండ్ నందు అంతర్యుద్ధము కొనసాగుతున్న సమయమున మెసాచుసెట్స్ ప్రభుత్వము ఈ వలసను హస్తగతము చేసికొనెను. అపుడు వీరు ఇంగ్లండ్ న్యాయస్థాపమున దావావేసిరి, న్యాయస్థానముల హస్తగతము చేసికొనెను. అపుడు వీరు ఇంగ్లండ్ న్యాయస్థానముల తీర్పు ప్రకారము 1679లో న్యూహంప్‌షైర్ స్వతంత్ర వలనగా ఆవిర్భవించెను. Maine మెసాచుసెట్స్ ఆధీన మందుండెను.

(6) మేరీలాండ్, 1684 : మేరీలాండ్ వలస వర్తక సంస్థచే గాక కాల్వర్ట్స్ కుటింబీకులచే 1634లో స్థాపించబడెను. లార్డ్‌బాల్టమోర్ అను రోమన్ కాథలిక్ ఈ వలసను ఇంగ్లీష్ కాథలిక్కులకు ఒక శరణాలయముగా చేయదలెచెను. నాటి మొదటి చార్లెస్ భార్యయగు Henrietta Maria పేరిట ఈ వలస మేరీలాండ్‌గా గణనకెక్కెను. కాని కాథలిక్‌లు ఇచటకు వలస వచ్చుటకు ఇష్టపడకపోవుటచే తుదకు ఇది ప్రొటెస్టెంట్ వలస అయ్యెను.

(బి) ప్రొప్రయిటరీ వలసలు (Proprietary Colonies) :

మేరీలాండ్ వలస అనంతరము 30 సం॥ల అమెరికానందు ఎట్టి వలసలు స్థాపించబడలేదు. తదుపరి రెండవ చార్లెస్ కాలమున ప్రొప్రయిటరీ వలసలు స్థాపించబడెను. అవి ఏమన దక్షిణ కెరోలివా, ఉత్తర కెరోలివా, న్యూయార్క్, క్వేకర్ వలసలైన న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, డేలావేర్.

(7) ఉత్తర కెరోలినా మరియు (8) దక్షిణ కెరోలినా, 1670 : 1670లో ఆంగ్ల ప్రభుత్వమందు పనిచేయు ఎనిమిదిమంది ఉన్నతోద్యోగులు రెండవ ఛార్లెస్ అనుమతితో ఫ్లారిడా ద్వీపకల్పమునకు దక్షిణముగా వలసలు స్థాపించిరి. ఈ వలసలు చార్లెస్ పేరిట కెరోలినాగా పేరుపొందెను. Charles అను పదము Carolinus అను లాటిన్ పదము నుండి ఆవిర్భవించెను. సహజమైన భౌగోళిక పరిస్థితుల వలన ఈ రెండు ప్రత్యేక ప్రాంతములుగా అభివృద్ధి చెందెను. ఇవ్విధమున Albemarle Sound పరిసర ప్రాంతము ఉత్తర కెరోలినాగాను, Ashley, Cooper, నదుల మధ్య ప్రాంతము దక్షిణ కెరోలినాగాను ప్రసిద్ధికెక్కెను. మత స్వాతంత్ర్యము కొరకు క్వేకర్లు, ఋణగ్రస్తులైన వర్జీనియా వ్యవసాయదారులు ఉత్తర కెరోలినాయందు స్థిరపడిరి. ఇది బాగుగా అభివృద్ధి చెందలేదు. 1729లో ఇది ప్రత్యేక వలసగా ఆవిర్భవించెను. దక్షిణ కెరోలినా సస్యశ్యామలమైన ప్రాంతము. ఇందు చార్లెస్టన్ అను రేవు పట్టణము కలదు. ఇది ఉన్ని, తోళ్ళ పరిశ్రమలకే గాక, వరిపైరుకు పేరు మోసినది. కనుకనే ఇచట వర్జీనియాలో కంటే బానిసలెక్కువ. 1719లో దక్షిణ కెరోలినా రాజు వలస అయ్యెను.

(9) న్యూయార్క్ (1664) : 1664లో రెండవ ఛార్లెస్ కనెక్టికట్, డేలవేర్ నదుల మధ్య ప్రాంతమంతయు తన సోదరుడగు Duke of York కు అప్పగించెను. ఈ ప్రాంతము డచ్చివారు ఆధీన మందుండుట వలన ఆంగ్లోడచ్చి సంఘర్షణ అనివార్యమయ్యెను. ఈ సంఘర్షణలో ఆంగ్లేయుల విజేతలై డచ్చివారి New Amsterdam వలసను హస్తగతము చేసికొనిరి. ఈ వలసయే Duke of York పేరిట న్యూయార్క్‌గా పేరు మోసెను.

(సి) క్వేకర్ వలసలు (Quaker Colonies) :

వర్గ లింగ భేదము లేక మానవులందరూ సమానమని విశ్వసించి మానవతావాద దృక్పథము గల ప్రొటెస్టెంట్ మతాచార్యుడైన జార్జి ఫ్రాక్స్ అనుయాయులే క్వేకర్లు. వీరు స్థాపించిన వలసలే న్యూజెర్సీ, పెన్సల్వేనియా, డెలవేర్.

(10) న్యూజెర్సీ (New Jersey) 1702 : 1702లో Duke of York న్యూజెర్సీ ప్రాంతమును Carteret, Berkeley అను ఇద్దరు ఆంగ్లేయులకు అమ్మెను. వీరిరువురు దీనిని క్వేకర్ శాఖకు చెందిన Society of Friendsకు అమ్మి వేసిరి. తదుపరి దీనిలోని కొంతభాగము విలియమ్‌పెన్ కొని, 1702లో న్యూజెర్సీ వలసగా మార్చెను.

(11) పెన్సల్వేనియా (Pennsylvania) 1681 : 1681లో క్వేకర్ శాఖకు చెందిన William penn న్యూజెర్సీకి పశ్చిమముగా వలసను ఏర్పాటు చేసికొనుటకు రెండవ చార్లెస్ అనుమతిని పొందెను. ఈ వలస చార్లెస్‌కు ఇష్టుడైన, తన తండ్రియైన Sir William penn గౌరవార్థము Pennsylvaniaగా పేరిడెను. 1682లో విలియమ్‌పెన్ డేలవేర్ Schuylkill నదుల మధ్య ప్రాంతమున ఫిలడెల్ఫియా తమ పట్టణమును నిర్మించెను. ఇదియే గొప్ప సాంస్కృతిక కేంద్రముగా గణనకెక్కెను.

(12) డేలవేర్, 1703 : 1682లో Duke of York డేలవర్‌ను William penకు అమ్మెను. కొన్నాళ్ళు ఈ ప్రాంతము పెన్సిల్వేనియాలో అంతర్భాగముగానున్నను 1703లో ప్రత్యేక వలసగా ఆవిర్భవించెను.

(13) జార్జియా, 1732 : అమెరికాలో స్థాపించబడిన కడపటి ఆంగ్ల వలస జార్జియా. ఈ వలసను ఏర్పాటు చేయుటలోని ముఖ్య ఉద్దేశ్యమేమనగా: (ఎ) అప్పులపాలైన ఇంగ్లీష్‌వారికి, పెక్కు కారణముల వలన జీవితములో దురదృష్టవంతులైన వారికి నూతన జీవితము ప్రసాదించుట, (బి) ఫ్లారిడాలోని స్పానిష్ దాడుల నెదుర్కొనుటకు ఒక సైనిక కేంద్రము నేర్పాటు చేయుట. ఈ వలసను ఒక వ్యాపార సంస్థగా, ప్రొప్రయిటరీలు గాక ఒక జనరల్‌చే స్థాపించబడుట విశేషము. 1732లో James Oglethrope ఇంగ్లండ్ రాజగు రెండవ జార్జి అనుమతిని పొంది సవన్నా, అల్ప మహానదుల మధ్య వలసను స్థాపించెను. ఈ వలసయే జార్జి చక్రవర్తి పేరిట జార్జియాగా గణకెక్కెను.

వలసల విస్తరణ :

ఈ పదమూడు వలసలు క్రమముగా విస్తరింపబడెను. వలస ప్రజలలో కలిగిన అధిక సంతానము, పెక్కు కారణముల వలన ఐరోపా నుండి వలస జనాభా పదింతలై వారి వలసలు అపలేచియన్ పర్వత శ్రేణులను తాకెను. ఇట్లు వలస వచ్చిన ప్రజలలో ముఖ్యులు : ఫ్రెంచివారు, జర్మన్‌లు, స్వీస్‌వారు, స్కాచ్-ఐరిష్, ఐరిష్, యూదులు, బానిసలు.

(1) ఫ్రెంచివారు : 14వ లూయీ నాంటిస్ శాసనమును రద్దుచేయుట వలన ఫ్రెంచి పల్యాజినాటులు మత స్వాతంత్ర్యము

కొరకు అమెరికాలోని బోస్టన్, న్యూయార్క్, ఛార్లెస్టెన్‌లకు వలస వెళ్ళిరి.

(2) జర్మన్‌వారు, స్విస్‌వారు : సామ్రాజ్య కాంక్షాపరుడైన 14వ లూయి దాడులకు గురియై, తమ భూస్వాముల స్వార్థమునకు బలియై, మత స్వాతంత్ర్యము నోచుకొనని కొందరు జర్మన్, స్విట్జర్లాండ్, ప్రొటెస్టెంట్లు అమెరికాలోని ఉత్తర కెరోలినా, జార్జియా, పెన్సిల్వేనియాలకు వలస వెళ్ళెను.

(3) స్కాచ్ - ఐరిష్ : వాస్తవముగా వీరు స్కాట్లండ్ దేశమునకు గాని, ఐర్లండ్ దేశమునకుగాని చెందినవారు కాదు. మొదటి జేమ్స్ కాలమున Ulster ప్రాంతమున స్థిరపడి సంపన్నులైన స్కాట్లండ్ Presbytarins స్కాచ్-ఐరిష్ వారు. 17వ శతాబ్ది అంతయున వీరి భూములను, ఆస్తులను, వాణిజ్యమును ఇంగ్లండ్ చక్రవర్తులు చట్టముల ద్వారా హస్తగతము చేసికొనుట వలన వీరు అమెరికాకు తరలివెళ్ళిరి. వీరిలో అధిక సంఖ్యాకులు పెన్సిల్వేనియానందు స్థిరపడిరి. వీరే విప్లవము నందు Patriotsగా ప్రముఖపాత్ర వహించిరి.

(4) ఐరిష్ : 1715, 1745 సంవత్సరంలో చెలరేగిన తిరుగుబాటుల వలస విసిగి తేసారిన స్కాట్లండ్, ఐర్లండ్ కాథలిక్కులు ఉత్తర కెరోలినాకు వలస వెళ్ళిరి. వీరే విప్లవమున Loyalists గా వ్యవహరించిరి.

(5) యూదులు, నిగ్రోలు : యూదులు రోడ్ ఐలండ్, న్యూయార్క్, దక్షిణ కెరోలినా నందు; అటలనే ఆఫ్రికా నిగ్రోలు బానిసలుగా పెక్కు వలసల నందు నివసించుచుండిరి. 1763 నాటికి ఈ వలసలలో నాలుగు లక్షల మంది బానిసలు కలరు.

ఫ్రెంచి రచయితయైన Crevecoeur మాటలలో చెప్పవలెనన్న, "సకల దేశ ప్రజలు ఒకే నూతన మానవజాతిగా అమెరికానందు సంకలనము చెందిరి". కనుకనే Tom Paine "అమెరికా పితృదేశము ఇంగ్లండ్ ఒక్కటే కాదు, ఐరోపా ఖండమంతా" అని నుడివెను.

ఈ 13 వలసలు తమ సహజ వనరుల మూలముగా మూడు భిన్నమైన ప్రాంతములుగా అభివృద్ధి చెందెను. ఇట్లు న్యూ ఇంగ్లండ్ వలసలు పరిశ్రమలకు, వాణిజ్యమునకు కేంద్రముకాగా, దక్షిణ వలసలు వ్యవసాయ ప్రాంతమయ్యెను. మధ్య వలసలు ఈ రెండింటి మిశ్రమము.

మాతృదేశమునకు వలసలకు గల సంబంధము :

ఈ వలసలు తొలుత కొంతమంది వ్యక్తులచే, సంస్థలచే స్థాపింపబడినను, దుష్పరిపాలన, పరమత ద్వేషము, ఆర్థిక దుస్థితి మొదలగు పెక్కు కారణముల వలన ఇవన్నియు చక్రవర్తి వలసలుగా మారెను. నాడున్న వాణిజ్య పద్ధతి ప్రకారము వలసల వర్తక, వాణిజ్యములు మాతృదేశ ఆర్థికాభ్యుదయమునకు దోహదము చేయు విధముగా నుండవలెను. అనగా వలసలు మాతృ దేశమునకు కావలసిన ముడిసరుకులు సరఫరా చేయుటయే గాక, అచట ఉత్పత్తియగు వస్తువులకు మార్కెట్ సౌకర్యములను కల్పించవలెను. ఇట్లు మాతృదేశము ఇతర దేశములపై ఆధారపడకు స్వయం సమృద్ధిని కల్పించుటయే నాటి సంప్రదాయము. ఇందుకు ఇంగ్లండ్ అనేక వాణిజ్య చట్టములను చేసెను.

ఈ నౌకాచట్టములు 1620లో వలసల నందు ఉత్పత్తియగు పొగాకు ఇంగ్లండ్‌నకు మాత్రమే, ఇంగ్లీష్ ఓడలలో సరఫరా చేయవలెనను నియమముతో ప్రారంభమయ్యెను. తదుపరి 1650, 1660, 1663 నౌకా చట్టము వలన (ఎ) వలస లందు ఉత్పత్తియగు వస్తువులు మాతృదేశమునకే అమ్మి వానికి బదులు మాతృదేశమునందు ఉత్పత్తియగు వస్తువులు కొనుగోలు చేయవలెను. (బి) వలసలు తమ వాణిజ్యమును వలస ఓడలలో గాని మాతృదేశపు ఓడలలోని గాని చేయవలెను. విదేశములతో ఎట్టి సంబంధములు పెట్టుకొనరాదు.

ఈ నౌకా చట్టములను చెస్‌పేక్ (Chesapeake) వలసలు పూర్తిగా పాటించినను న్యూ ఇంగ్లండ్ వలసలు మాత్రము వీనిని పూర్తిగా ఉల్లంఘించినవి. అందువలన 1684లో బ్రిటీష్ ప్రభుత్వము మెసాచుసెట్స్ చార్టర్‌ను రద్దుచేసి ఒక గవర్నర్‌ను నియమించెను. ఈ నౌకా చట్టములన్నింటిని గట్టిగా అమలుపరచుటకు James II 1684లో Sri Edmund Andros ను వలసలన్నింటికి గవర్నర్‌గా నియమించెను. అండ్రూస్ మెసాచుసెట్స్ నందు నూతన సన్నులు విధించుటయే గాక, ఆంగ్లికన్ చర్చిని పునరుద్ధరించెను. ప్యూరిటనులను హింసించెను. ఈ లోపల 1688లో జరిగిన రక్తరహిత విప్లవముల వలన రెండవ

జేమ్స్ పదవీ త్యాగము చేయగా హాలండ్ చక్రవర్తులైన విలియమ్, మేరీలు ఇంగ్లండ్ పాలకులైరి. ఈ విప్లవ ప్రభవాము వలసలపై కూడా ప్రసరించెను. ఆంగ్లేయుల రెండవ జేమ్స్ నిరంకుశ విధానములను నిర్మూలించినట్లే బోస్టన్ వలస ప్రజలు నిరంకుశుడైన ఆండ్రూస్‌ను తొలగించి పాత వ్యవస్థను పునరుద్ధరించిరి. అటులనే న్యూయార్క్ నందు వ్యవసాయదారులు, వృత్తిపనివారు తిరుగుబాటు చేసి రెండవ జేమ్స్ ఉద్యోగులను తరిమివేసి (Jocob Leisler) అనువాని నాయకత్వమున ప్రజా ప్రభుత్వమును నెలకొల్పిరి.

వలసలు - రాజకీయ వ్యవస్థలు : ఆర్థికముగా మాతృదేశమునకు లోబడియున్నను రాజకీయముగా ఈ వలసలు స్వయంపాలనను కలిగియున్నవి. ప్రతి వలస నందు గవర్నర్, ద్విసభా విధానము గలవు. ఇందలి దిగువ సభ అసెంబ్లీ, ఇందలి సభ్యులను ఆస్తి మొదలగు అర్హతలుగా గల ఓటర్లు ఎన్నుకొందురు. ఎగువ సభ లేక కౌన్సిల్ సభ్యులను గవర్నర్ నియమించును. కనెక్టికట్, రోడ్ ఐలండ్ గవర్నర్లను వారి ప్రజలే ఎన్నుకొందురు. మేరీలాండ్, పెన్సిల్వేనియా, డేలవేర్ గవర్నర్లను వారి ప్రొప్రయిటరీలు నియమించును. మిగిలిన వలసల గవర్నర్లను రాజు నియమించును. వలసలన్నిటిపై అధికారము బ్రిటీష్ పార్లమెంట్‌కు కలదు. వలసలు చేసిన చట్టములను వీటోచేయు అధికారము ప్రీవీ కౌన్సిల్‌కు కలదు.

ఇట్లు 18వ శతాబ్ది నాటికి అమెరికానందు ముక్కోణపు పోటీ అనగా వలస హక్కులకు, మాతృదేశమునకు మధ్య; స్వేచ్ఛ, సమత్వము కొరకు వలస ప్రజల మధ్య; వలస శాసనసభలకు గవర్నర్‌గా మధ్య పోటీ అనివార్యమయ్యెను.

పదమూడు ఆంగ్ల వలసలు

| | వలస పేరు | స్థాపకులు | స్థాపించిన సం॥ము | 1775నాటి స్థితి |
|---|---|---|---|---|
| 1. | వర్జీనియా | లండన్ కంపెనీ | 1607 | రాయల్ |
| | ప్లిమత్ | Piligrim Fathers | 1620 | మెసాచుసెట్స్‌లో 1691లో విలీనమయ్యెను |
| | మైయిన్ | P. Gorges | 1623 | మెసాచుసెట్స్ కొనెను |
| 2. | న్యూహంప్‌షైర్ | జాన్ మాసస్&ఇతరులు | 1623 | రాయల్ |
| 3. | మెసాచుసెట్స్ | ప్యూరిటన్‌లు | 1628 | రాయల్ |
| 4. | మేరీలాండ్ | లార్డ్ బాల్డిమోర్ | 1634 | ప్రొప్రయిటరీ |
| 5. | కనెక్టికట్ | మెసాచుసెట్స్ నుండి వలస వచ్చినవారు | 1635 | స్వయంపాలన |
| 6. | రోడ్ ఐలండ్ | రోగర్ విలియమ్స్ | 1636 | స్వయంపాలన |
| 7. | ఉత్తర కెరోలినా | వర్జీనియన్‌లు | 1653 | రాయల్ |
| 8. | న్యూయార్క్ | డచ్ | 1613 | |
| | | (Duke of york) | 1664 | రాయల్ |
| 9. | న్యూజెర్సీ | క్వేకర్లు-బర్కిలీ కార్టరేట్ | 1664 | రాయల్ |
| 10. | దక్షిణ కెరోలినా | ఎనిమిది మంది ప్రొప్రయిటర్లు | 1670 | రాయల్ |
| 11. | పెన్సల్వేనియా | క్వేకర్లు-విలియమ్ పెన్ | 1681 | ప్రొప్రయిటరీ |
| 12. | దేలవేర్ | స్వీడిష్ | 1638 | |
| | | క్వేకర్లు -Sold W. Penn by Duke of york | 1703 | ప్రొప్రయిటరీ |
| 13. | జార్జియా | ఓగ్లితోర్ప్ & ఇతరులు | 1733 | రాయల్ |

18వ శతాబ్దిలో ఆంగ్లేయులకు, ఫ్రెంచివారికి ప్రపంచవ్యాప్తముగా జరిగిన వలస సంఘర్షణలోని అంతర్భాగమే అమెరికాలోని ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ. ఈ సంఘర్షణలో తుదకు ఆంగ్లేయులు విజేతలైరి. ఫ్రెంచివారు అమెరికా నుండి తరిమివేయబడిరి. ఆంగ్ల విజయమునకు ముఖ్య కారకుడైన విలియం పిట్, the Elder మాటలలో చెప్పవలెనన్న "జర్మనీ యుద్ధ రంగమందు అమెరికా జయింప బడినది".

ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ నాడు అమెరికాలో నున్న వలసలు (1689-1763) :

(1) ఆంగ్ల వలసలు : అపరేచియన్ పర్వత శ్రేణులకు, అట్లాంటిక్ తీరమునకు మధ్యనున్న ప్రాంతమునందు అనగా మెసాచుసెట్స్ నుండి జార్జియా వరకు 13 ఆంగ్ల వలసలు స్థాపించబడినవి.

(2) ఫ్రెంచి వలసలు : 17వ శతాబ్ది ఆరంభమున ఫ్రెంచివారు సెయింట్ లారెన్స్ నదీతీరమున క్విబెక్, మాంట్రియల్‌ను, లేక్‌సుపీరియర్, సాల్ట్‌స్టెమేరి, హడ్సన్ బే తీరప్రాంతమున వలసలను స్థాపించిరి. 17వ శతాబ్ది ఉతరార్ధమున Father Marquette, louis Joliet, Green Bay మిసిసిపీ నది పొడవున అర్కాన్‌సాస్ నదివరకును La Salle కెనడా నుండి మెక్సికో సింధుశాఖ వరకు నున్న ప్రాంతమును పరిశీలించి దానిని ఫ్రెంచి చక్రవర్తియగు పదునాల్గవ లూయీ పేరిట "లూయీసియానా" గా ప్రకటించెను. ఆంగ్లేయుల పురోగమనమును అడ్డుటకు ఈ ప్రాంతమున వీరు డెట్రాయట్, Cahokia, Kaskaskia మొదలగు చోట్ల బలిష్టమైన దుర్గములను నిర్మించిరి. 1718లో వీరు సింధుశాఖ తీరమున న్యూ ఆర్లియన్స్ అను పట్టణమును నిర్మించిరి. ఇవ్విధముగా అమెరికా, కెనెడాలయందు ఫ్రెంచివారు న్యూఫౌండ్‌లాండ్, అకాడియా, హడ్సన్ బే, క్విబెక్, మాంట్రియల్, లూయీసియానా, న్యూ ఆర్లియన్స్ నందు వలసలను స్థాపించిరి.

స్పానిష్ వలసలు : తమ తొలి వలసయైన ఫ్లోరిడా కాక 17, 18 శతాబ్దులలో స్పానిష్‌వారు న్యూ మెక్సికో నందు, టెక్సాస్ తీరప్రాంతమున వలసలు స్థాపించిరి. 1776లో వీరు శాన్‌ఫ్రాన్సిస్కో నగరమున కూడ స్థాపించిరి.

ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ - కారణములు :

ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణకు గల కారణము లేమనగా :

(1) రాజకీయ కారణములు (2) వ్యాపార సంబంధమైన కారణములు, (3) మత కారణములు, (4) పరస్పర భయాందోళనలు.

(1) రాజకీయ కారణములు : ఆంగ్లేయులు, ఫ్రెంచివారు అమెరికానందు సామ్రాజ్య స్థాపన చేయవలెనను ధ్యేయముతో ఒకరితో నొకరు సంఘర్షణ పడిరి. అమెరికానందు వీరిద్దరి సంఘర్షణకు మూలకారణము, మిసిసిపీ, అపలేచియన్ పర్వత శ్రేణుల మధ్యభాగము. ఈ భాగము ఎవరి ఆధీనమందు ఉండవలెను? ఆంగ్లవలస ప్రజలు అపలేచియన్ పర్వత శ్రేణుల దాటి ఆ ప్రాంతమును హస్తగతము చేసికొన నెంచగా, ఫ్రెంచివారు ఆంగ్లేయుల విస్తరణను అరికట్టుటకు ధృడసంకల్పులై యుండిరి.

(2) వ్యాపార సంబంధమైన కారణములు : మత్స్య పరిశ్రమ, ఉన్ని, తోళ్ల వ్యాపార గుత్తిధిపత్యములకై వీరిరువురు అమెరికా జల, ఆటవిక సంపదలను హస్తగతము చేసికొనవలెనని పోటీపడిరి.

(3) మతకారణములు : వీనికితోడు వీరిద్దరికి గల మతవిభేదములు కూడా సంఘర్షణకు దోహదము చేసెను. ఆంగ్లేయులు ప్రొటెస్టెంట్లు, ఫ్రెంచివారు రోమన్ కాథలిక్‌లు.

(4) పరస్పర భయాందోళనలు : స్పానిష్‌వారి ఫ్లోరిడా స్థావరమును ఆంగ్లేయులు తమ వలసలకు పక్కలో బల్లెముగా భావించిరి. అటులనే ఫ్రెంచివారి న్యూ ఆర్లియన్స్ స్థావరమును స్పానిష్‌వారు తమ వలసలకు ప్రమాదమని తలచిరి. దీనికితోడు ఐరోపా ఖండమున ఆంగ్లేయులు, ఫ్రెంచివారు బద్ధ శత్రువులు.

ఎన్ని విభేదములున్నను రెండవ జేమ్స్, 14వ లూయీ చేసికొన్న White Hall ఒడంబడిక ప్రకారము ఆంగ్ల, ఫ్రెంచి వలసలు శాంతి యుతమగ మసలుటకు అంగీకరించినవి. కాని 1688లో జరిగిన రక్తరహిత విప్లవమువలన ఇంగ్లండ్‌లో ఆరెంజ్ వంశీయులైన విలియమ్, మేరీలు సింహాసన మధిష్టించుటతో ఆంగ్లో - ఫ్రెంచి సంబంధములు విచ్ఛిన్నమై వారి మధ్య సంఘర్షణకు నాందీ వాక్యము పలికెను. ఈ ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణలో నాలుగు యుద్ధములు జరిగినవి. అవి ఏమనగా :

(1) విలియమ్ రాజు యుద్ధము (లేక) ఆగ్స్‌బర్గ్ కూటమి యుద్ధము (1689-1697)

(2) అనీ రాణి యుద్ధము (లేక) స్పానిష్ వారసత్వ యుద్ధము (1702-1713)

(3) జార్జి రాజు యుద్ధము (లేక) ఆష్ట్రియా వారసత్వ యుద్ధము (1744-1748)

(4) ఫ్రెంచి - ఇండియన్ యుద్ధము (లేక) సప్తవర్ష సంగ్రామము (1756-1763)

ఈ సంఘర్షణలో తొలుత ఫ్రెంచివారు కొన్ని విజయములు సాధించినను తుదకు సప్తవర్ష సంగ్రామమున ఆంగ్లేయుల చేతిలో చిత్తుగా ఓడిరి. ఈ సంఘర్షణలో ఆంగ్లేయులు తమ శక్తి యుక్తులను, వనరులను వలస యుద్ధము నందే వినియోగించుట వలన విజేతలైరి. ఫ్రెంచివారు తమ శక్తి యుక్తులను, వనరులను ఐరోపా యుద్ధరంగమునకు, వలస యుద్ధమునకు వినియోగించుట వలన, సంఘటితముగా వ్యవహరింపకపోవుటవలన పరాజితులైరి.

(1) విలియమ్ రాజు యుద్ధము (1689-97) : ఐరోపానందు 14వ లూయీ ప్రారంభించిన ఆగ్స్‌బర్గ్ కూటమి యుద్ధ ఫలితముగ ఈ యుద్ధము అమెరికానందు ప్రారంభమయ్యెను. నాడు విలియమ్ ఇంగ్లండ్ చక్రవర్తియగు వలన ఈ యుద్ధము విలియమ్‌రాజు యుద్ధములో గణనకెక్కెను. ఉత్తర సరిహద్దున ఫ్రెంచివారికి ఆంగ్లేయులకు కొంత సంఘర్షణ జరిగెను. ఈ యుద్ధానంతరము జరిగిన సంధి (1697)లో ఉభయ పక్షములు యథాస్థితి సూత్రమును అంగీకరించుట వలన అమెరికా యుద్ధరంగమున ఎట్టి ఫలితము లేక యధాస్థితి నెలకొనెను.

(2) ఆనీరాణి యుద్ధము (1702-13) : ఐరోపాలో సంభవించిన స్పానిష్ వారసత్వ యుద్ధ ప్రభావముగా ఈ యుద్ధము ప్రారంభమయ్యెను. నాటి ఇంగ్లండ్ రాణియగు ఆనీ పేరిట ఈ యుద్ధము ఆనీరాణి యుద్ధముగా గణనకెక్కెను. ఈ యుద్ధమున స్పెయిన్ ఫ్రాన్స్‌కు బాసటగా నిలిచెను. అమెరికాలో కెనడా సరిహద్దున, ప్లొరిడా సరిహద్దున సంఘర్షణ జరిగెను. కాని ఐరోపా యుద్ధరంగమున ఆంగ్లేయులు విజేతలగుటచే ఈ యుద్ధము "యుట్రీట్" సంధితో ముగిసెను. ఈ సంధి ప్రకారము కెనడాలోని ముఖ్యమైన ఫ్రెంచి వలసలు అనగా అకాడియా, న్యూఫౌండ్‌లాండ్, హడ్సన్ బే తీరప్రాంతము ఆంగ్లేయుల పరమైనది.

(3) జార్జిరాజు యుద్ధము (1744-48) : యుట్రీట్ సంధి అనంతరము కొంతకాలము శాంతి నెలకొనినను, తదుపరి ఆంగ్లేయులు, స్పానిష్‌వారు ప్లొరిడా వద్ద సంఘర్షణకు దిగిరి. కాని ఈ సంఘర్షణ అపుడే ఐరోపాలో ప్రారంభమైన ఆష్ట్రియా వారసత్వ యుద్ధములో అంతర్భాగమయ్యెను. ఈ యుద్ధమున ఫ్రాన్స్, స్పెయిన్ ప్రష్యా పక్షము వహించగా, ఇంగ్లండ్ ఆష్ట్రియాపక్షము వహించెను. ఈ యుద్ధమున అమెరికాలోని న్యూ ఇంగ్లండ్ వలసలు ఫ్రెంచివారి కేప్ బ్రిటన్ దీనిపై దాడిచేసి లూయిబర్గ్ దుర్గమును ఆక్రమించెను. ఇండియాలో మొదటి కర్ణాటక యుద్ధము ఫ్రెంచి గవర్నరైన డూప్లే ఆంగ్ల స్థావరమై మద్రాసు నాక్రమించెను. ఈ యుద్ధానంతరము జరిగిన ఎక్స్-లా-షాపెల్ సంధిలో మద్రాసు బ్రిటిష్‌వారికి పునరుద్ధరింపబడగా లూయిబర్గ్ ఫ్రెంచివారికి పునరుద్ధరింపబడెను.

తుది సంఘర్షణ : ఈ యుద్ధములను ఇంగ్లీష్ వలస ప్రజలు ఐరోపా యుద్ధములుగా పరిగణించిరి. కాని ఈ యుద్ధములు అమెరికాలో ఆంగ్లో-ఫ్రెంచి సంఘర్షనకు మూలకారణములను పరిష్కరింపక పోవుట వలన అమెరికా యుద్ధ రంగము ముగియలేదు. ఓ హైయో నదీ ప్రాంతమున ఆంగ్ల వలస పురోగమనము నడ్డుటకు ఫ్రెంచివారు Duquesne దుర్గమును నిర్మించిరి. ఈ దుర్గమును హస్తగతము చేసికొని ఫ్రెంచివారిని, తరిమి వేయుటకు వర్జీనియా గవర్నర్ 22 సం॥ల ప్రాయము గల జార్జివాషింగ్టన్ నాయకత్వములో సైన్యమును పంపెను. వాషింగ్టన్ ఫ్రెంచివారి చేతిలో పరాజయులై, ఆంగ్ల హక్కుల రక్షణార్థము Necessity కోటను నిర్మించెను. ఫ్రెంచివారు ఈ దుర్గముపై దాడిచేయగా జులై 4, 1754న జార్జివాషింగ్టన్ ఫ్రెంచివారికి లొంగిపోయెను. ఈ వార్త వన్నంతనే కలవరపడి ఆంగ్ల ప్రభుత్వము 1755లో జనరల్ బ్రాడక్ నాయకత్వములో Duquesne గొప్ప యోధుడైనను, అతని యుద్ధతంత్ర నిపుణత అమెరికానందు నిరుపయోగమయ్యెను. ఫ్రెంచివారు, స్థానికులు, చెట్లు, గట్టుల చాటున దాగి బ్రాడక్‌ను, అతని అనుయాయులను హతమార్చిరి. ఆ తదుపరి ఫ్రెంచి సేనానియైని జనరల్ మాంట్ కామ్ ఆల్బేనికి 60 మైళ్ళ చేరువకు వచ్చి, వలస ప్రజలపై దాడులు ప్రారంభించెను.

(4) సప్తవర్ష సంగ్రాహము : ఇట్టి క్లిష్ట పరిస్థితులలో ఐరోపా నందు స్తంభవించిన సప్తవర్ష సంగ్రామము, 1757లో William Pilt, the Elder బ్రిటీష్ ప్రధానమంత్రి యగుట - అమెరికాలోని ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ నూతన మలుపుకు తిరిగెను. ఈ యుద్ధమున ఫ్రెంచివారు, స్పానిష్‌వారు ఆష్ట్రియా పక్షము వహింపగా, ఇంగ్లండ్ ప్రష్యాపక్షము వహించెను. విలియంపిట్ అట్లాంటిక్

సముద్రాధిపత్యమును నెలకొల్పి ఫ్రెంచివారిని ఐరోపా యుద్ధ రంగమునందే పూర్తిగా నిమగ్నమై యుండునట్లు చేసి, మాతృదేశ సైన్యమును, వలస సైన్యమును సమైక్యపరిచి, ఉత్సాహవంతులైన యువకులను సేనాధిపతులుగా నియమించి అమెరికానందు అఖండ విజయములను సాధించెను.

ఆంగ్ల విజయములు :

(ఎ) అమెరికా యుద్ధరంగము : (1) 1758లో బ్రిటీష్‌వారు లూయీబర్గ్ దుర్గమును పునరాక్రమించిరి. తదుపరి సుప్రసిద్ధ Duquesne దుర్గము సైతము బ్రిటీష్‌వారి పరమయ్యెను. Duquesne దుర్గమునే విలియంపిట్ పేరిట పిట్స్‌బర్గ్ అను దుర్గముగా పునర్నిర్మించిరి. (2) ఈ సంఘర్షణలో బీరకరమైనది, సాహసోపేతమైనది, క్విబెక్ వద్ద జరిగిన పోరాటము, ఈ పోరాటమున సుప్రసిద్ధ సేనానులైన ఫ్రెంచి జనరల్ మాంట్‌కామ్, ఆంగ్ల జనరల్‌యైన ఉల్ఫ్ మరణించిరి. 1659లో బ్రిటీష్‌వారు క్విబెక్‌ను ఆక్రమించిరి.

(3) 1760లో జనరల్ అమ్హారెస్ట్ మాంట్రియల్‌ను వశపరచుకొనెను.

(బి) పశ్చిమ ఇండియా దీవుల యుద్ధరంగము : స్పెయిన్ ఫ్రెంచి వారి పక్షము వహించుట వలన పశ్చిమ ఇండియా దీవులలోని స్పానిష్ వలసలైన, హవానా, క్యూబా మున్నగు వానిని ఆంగ్లేయులు ఆక్రమించిరి.

(సి) ఇండియా యుద్ధరంగము : భారతదేశమున జరిగిన మూడవ కర్ణాటక యుద్ధము ఫ్రెంచివారు వందవాసి యుద్ధమున (1760) ఆంగ్లేయుల చేతిలో పూర్తిగా పరాజయము పొందిరి.

పారిస్ సంధి - 1763 : ఈ సంధి ప్రకారము (1) ఫ్రెంచివారు కెనడాను, మిసిసిపీకి తూర్పున న్యూ ఆర్లియన్స్ మినహా మిగిలిన ప్రాంతమును ఆంగ్లేయుల కిచ్చివేసిరి. (2) మరల ఫ్రాన్స్ న్యూ ఆర్లియన్స్, మిసిసిపీకి పశ్చిమముగానున్న లూయీసియానాను స్పానిష్ వారికిచ్చి వేసెను. ఇద్విధమున ఫ్రెంచివారు తమ సర్వస్వమును కోల్పోయి అమెరికా నుండి తరిమివేయబడిరి. (3) సప్తవర్ష సంగ్రామమున స్పెయిన్ తాను కోల్పోయిన క్యూబా, మనిలా వలసలను తిరిగి పొందుటకు అమెరికాలోని ఫ్లొరిడాను ఆంగ్లేయుల కిచ్చివేసెను (4) సర్వస్వము కోల్పోయిన ఫ్రెంచివారు సెయింట్ లారెన్స్ సింధుశాఖ తీరమున రెండు మత్స్యపరిశ్రమ కేంద్రములను నెలకొల్పుటకు, పశ్చిమ ఇండియా దీవులలో మార్టినిక్, గుడ్‌లోప్ మున్నగు చెఱకు దీవులను పొందుటకు అంగీకారము కుదిరెను.

యుద్ధ ఫలితములు : (1) యుద్ధము వలసల మధ్య పరస్పర సహకారమును పెంపొందించెను. ఉదా : 1754లో ఆల్బెనీ వద్ద జరిగిన సమావేశము (2) ఫ్రెంచి వారి నిష్క్రమణతో వలసలకు మాతృదేశ సైనిక పోరాటము ప్రారంభించెను (3) యుద్ధము నందు వలస సైనికులు పాల్గొనుట వలన వారిలో ఆత్మవిశ్వాసము పెరిగెను. జార్జివాషింగ్టన్ వంటి సేనానులు వెలుగులోనికి వచ్చిరి. (4) ఒక్క మాటలో చెప్పవలెనన్న ఫ్రెంచి పరాజయము ప్రత్యక్షముగా అమెరికా విప్లవమునకు దోహదము చేసెను.

18వ శతాబ్ది అమెరికా ఆర్థిక ప్రగతికేకాక, వైజ్ఞానిక, సాంస్కృతిక, మనోవికాశములకు సైతము గణనీయమైనది. రాజకీయముగా, సాంస్కృతికముగా అమెరికన్ వలసలు ఐరోపా విజ్ఞాన, వికాసములకు ప్రభావితమయ్యెను. వాస్తవముగా 18వ శతాబ్ది ఐరోపాలో "వైజ్ఞానిక యుగము".

వైజ్ఞానిక యుగము : 18వ శతాబ్దిలో ఐరోపాలో జనించిన నూతన భావములు ప్రకృతి సిద్ధమైన సూత్రములకు సన్నిహితముగా నుండుటచే ఆ యుగమును, వైజ్ఞానిక యుగమందురు. మధ్యయుగ మందలి మతము, మూఢ విశ్వాసములకు బదులు హేతువాదము, మానవతా వాదము, పరిశోధన మున్నగు దృక్పథములు ఈ యుగమున చోటుచేసికొనెను. ఇట్టి నూతన భావములు కల్గిన వారినే "డీఇస్ట్" లందురు. డీ ఇస్టలు భగవంతుడున్నాడని విశ్వసింతురు గాని మత గ్రంథములను గౌరవించరు. వీరు మానవుడు పరలోకముకంటె ఈ యుగమందు సాధించిన విజయములు, ప్రగతిని గూర్చియే పరిశోధింతురు. ఇట్టి భావములకు దోహదము చేసిన మేధావులెవరనగా : (a) "Principia Mathematica" వ్రాసిన Sir ISSAC Newton, (b) "సహజ హక్కుల సిద్ధాంతము"ను ప్రభోదించిన జాన్‌లాక్ (c) "Wealth of Nations" గ్రంథమును వ్రాసిన ఆడమ్‌స్మిత్ మున్నగువారు. మానవుడు మహోన్నతమైనవాడని అతని సంక్షేమము, ప్రగతి, ప్రకృతి, హేతువాద, దైవసూత్రముల పైన ఆధారపడియున్నవని మూఢవిశ్వాసములపై కాదని వీరు ఉద్ఘాటించిరి. ఇట్టి డీఇస్టీలలో ఫ్రెంచి తత్త్వవేత్తలైన మాంటెస్క్యూ,

వోల్టేర్, రూసో ముఖ్యులు. వీరి రచనల నుండి పెల్లుబికిన నూతన భావములే అమెరికా స్వాతంత్ర్య సమరమునకు, ఫ్రెంచి విప్లవములకు దోహదము చేసినవి. ఇట్టి నూతన వైజ్ఞానిక యుగభావములే, స్వేచ్ఛా, స్వాతంత్ర్యముల కొరకు అమెరికాకు వలస వచ్చిన వారిపై ప్రగాఢ ప్రభావము కలిగించినవి. కనుకనే వోల్టేర్ పండితుడు "మానవుడు స్వేచ్ఛగా, సహజ సిద్ధముగా, మహోన్నతమైనవాడుగా నివసించుటకు అనువగు దేశము అమెరికా"యని ఉద్ఘాటించెను.

అమెరికా వైజ్ఞానికయుగ మేధావులలో ముఖ్యులు - బెంజిమెన్ ఫ్రాంక్లిన్, జోనాధన్, మెహల్యా, వైజ్ఞానిక యుగ ప్రభావము అమెరికన్ వలసల నందు ఈ క్రింది రంగముల కానగును. అవి ఏమనగా : (1) విద్యా విస్తరణ, (2) మత వికాసము, (3) రాజకీయ వివేకము, (4) ఆర్థిక దృక్పధములు, (5) విజ్ఞాన శాస్త్ర పురోగతి, (6) వాఙ్మయము, (7) కళలు.

(1) విద్యా విస్తరణ : (ఎ) విద్యాసంస్థలు : వలస ప్రజలు వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి విద్యావశ్యకతను గుర్తించిరి. కనుకనే వారు ప్రైవేటు రంగమున అనేక ప్రాథమిక, సెకండరీ పాఠశాలలను నెలకొల్పిరి. వీరు కళాశాలలను స్థాపించి ఉన్నతవిద్యను సైతము ప్రోత్సహించిరి. 1636లో ప్రప్రథమముగా మెసాచుసెట్స్ వలసనందు, కేంబ్రిడ్జి నందు హార్వర్డ్ కళాశాలను స్థాపించిరి. తదుపరి పెన్సిల్వేనియా, పిన్సిటన్, కొలంబియా, డార్మత్ మున్నగువాని చోట్ల కళాశాలలు నెలకొల్పబడెను. ఇట్లు 1770 నాటికి వలసలందు 9 కళాశాలలు కలవు. ఈ కళాశాలలందు ప్రాచీన సారసత్వము, దైవ శాస్త్రములే గాక, నూతన పాఠ్యాంశములైన, వ్యవసాయ, రసాయన శాస్త్రము, వాణిజ్య శాస్త్రము, మెకానిక్స్, ఆధునిక భాషను మున్నగువాని యందు కూడ బోధన గరిపెడినారు.

(బి) ముద్రణాలయములు, గ్రంథములు, వార్తాపత్రికలు : విద్యావ్యాప్తికి అత్యంత ప్రాణప్రదమైనవి ముద్రణాలయములు, గ్రంథములు, వార్తాపత్రికలు. 1639లో కేంబ్రిడ్జి నందు మొట్టమొదటి ముద్రణాలయము స్థాపింపబడెను తదుపరి దాదాపు ప్రతి వలసయందు ఒక ముద్రణాలయము ఏర్పడెను. ఈ ముద్రణాలయములందు రాజకీయ, మతపరమైన "కరపత్రములు", వార్తాపత్రికలు ముద్రింపబడెనవి. కాని వారికి కావలసిన సారస్వత, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక గ్రంథములను బ్రిటన్ నుండి దిగుమతి చేసుకొనెడివారు. బోస్టన్‌లోని కాటన్ మాతర్, వర్జీనియా వాసియైన విలియమ్ బైర్డ్ మొదలుగున అమెరికన్‌లు స్వంత గ్రంథాలయమును కూడా స్థాపించుకొనిరి. విలియమ్ బైర్డ్ గ్రంథాలయమందు 4,000 గ్రంథములు కలవు. బెంజిమెన్ ఫ్రాంక్లిన్ మొదటిసారిగా పిలడెల్ఫియా నందు సంచార గ్రంథాలయములు వలస లందు ఏర్పడెను.

వలసలందు వార్తాపత్రికలు కూడా వెలువడెను. 1704లో "బోస్టన్ న్యూస్ లెటర్" అను వార్తాపత్రిక వెలువడెను. ఇట్లు 1765 నాటికి దాదాపు 25 వార్తాపత్రికలు వెలువడెను. అటులనె తొలి సారస్వత పత్రికయైన "American Magazine" edited by William Smith, తొలి విజ్ఞాన సర్వస్వమైన "Poor Richard's Almanac" edited by Benjamin Franklin ఈ వలసనందు ముద్రితమయ్యెను. వలస ప్రజలకు పత్రికా స్వేచ్ఛా, ఋజువైన విమర్శగా హక్కు ఈయబడినది.

(2) మత వికాసము : డీజమ్ ప్రభావము వలన మత విశ్వాసములందునూ పెక్కు మార్పులు సంభవించెను. వెర్మాంట్ వాస్తవ్యుడైన ఎథన్ ఆలన్ "Reason, the only oracle of Man" అన గ్రంథమున క్రైస్తవ మతమును నిశితముగా విమర్శించి ఉదార భావములను బోధించెను. ఇట్టి ఉదార మతభావములకు నిలయముగా ఇతను బోస్టన్ నందు "Battle Street Church" ను నెలకొల్పెను. అటులనే Charles Chauncy, Janathan Mayhew మున్నగువారు కాల్విన్ ప్రాక్ గమ్య సిద్ధాంతమును ఖండించి మోక్షము వ్యక్తిగత నిర్ణయమని వక్కాణించారు. ఇంకను జోనాథన్ ఎడ్వర్. "Freedom of the will" and "Treatise Concerning Religious Affections" అను గ్రంథము లందు కాల్విన్ బోధనలను ఖండించి భగవంతుని అనుగ్రహమే, మోక్షమునకు ముఖ్య మార్గమని, పవిత్ర జీవితమే మోక్ష ప్రసాదమని వక్కాణించెను. ఇట్టి బోధనల వలన మతము నందు అనేక శాఖలు ఏర్పడుటయేగాక, మానవులందరూ సమానమని, పవిత్ర జీవనమనే మోక్ష ప్రసాదమని మతము మానవుని శ్రేయస్సును పెంపొందించుటకు ఏర్పడినదను భావములు జనించెను.

(3) రాజకీయ వివేకము : వలస ప్రజల సామాజిక, రాజకీయ భావములను బాగుగా ప్రభావితము చేసినది - జాన్‌లాక్ విరచితమైన "Treatise on Civil government". ఇందు ప్రవచించిన సహజ హక్కులు సిద్ధాంతము ప్రభుత్వము దైవ నిర్మితము కాదని, మానవుని సృష్టియని, మానవుడు సహజసిద్ధముగా జీవించు హక్కు, స్వేచ్ఛహక్కు, ఆస్థి హక్కు కల్గియున్నాడని, నిజమైన

ప్రభుత్వము మానవ హక్కులను పరిరక్షించుటే ముఖ్యవిధియని జాన్‌లాక్ ప్రవచించెను. ఈ భావములనే అమెరికానందు వ్యాప్తి చేసిన వారు "John wise of Massachusetts", "Jonathan Mayhew of Boston". మెహ్యూ "అధర్మముగా వ్యవహరించు ప్రభుత్వముపై తిరుగుబాటు చేయుట కేవలం హక్కేగాక, ప్రముఖ కర్తవ్య"మని కూడా వక్కాణించెను. ఇంకనూ వీరు, ప్రజలు ప్రభుత్వముపై అజమాయిషీ కల్గి యుండాలని, రాజకీయములలో పాల్గొనుటకు అందరూ అర్హులేనని ఉద్బోధించిరి.

(4) ఆర్థిక దృక్పథములు : ప్రభుత్వము ఆర్థిక వ్యవస్థను కట్టుదిట్టము చేయవలనెడి మధ్యయుగ భావములు విస్మరింపబడి ప్రతివ్యక్తి తన ఆస్తిని తన ఇష్టము వచ్చినట్లు వినియోగించుకొనవచ్చును. నూతన భావములు జనించెను. ఆర్థికరంగమున అమెరికన్‌లు ఆడమ్‌స్మిత్ భావములకు లేక ఫ్రెంచి Physiocrats భావములకు లోనైరి. ఆర్థిక, వ్యాపార రంగములలో ప్రభుత్వ జోక్యముండరాదని, పూర్తి వ్యక్తి స్వేచ్ఛా పద్ధతిలో అన్యాయము, దోపిడీలను అవకాశముండదని, మానవ సంక్షేమమునకు ఇదియే ఋజువైన మార్గమని ఉద్ఘాటించిరి తత్ఫలితముగా 18వ శతాబ్దిలో అమెరికన్‌లలో ప్రభుత్వము వ్యక్తుల వ్యాపార యత్నములకు అండగా నుండవలెనని, సాధ్యమైనంత తక్కువ ఆంక్షలుడవలెనని భావించిరి. Physiocrats భావములకు గురియైన ఫ్రాంక్లిన్ "వ్యవసాయదారు, ఉత్పత్తిదారులని, వర్తకులు ధనపిపాసుకులని" తన వ్యాసములలో వ్యక్తపరచెను. ఉత్పత్తిదారులని, వర్తకులు ఇట్టి భావముల ఫలితముగనే అమెరికానందు గ్రామీణవాసులకు లేక వ్యవసాయప్రాంత వాసులకు, పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు మధ్య తీవ్రసంఘర్షణ చెలరేగెను.

(5) విజ్ఞాన శాస్త్ర పురోగతి : అమెరికన్ వలస ప్రజలు విజ్ఞాన శాస్త్రములందునూ గణనీయమైన పురోగతిని సాధించిరి. 1728 నుండి హార్వర్డ్ మున్నగు విశ్వవిద్యాలయములందు ప్రకృతి విజ్ఞాన శాస్త్రములు బోధింపపడెడివి. తొలి రోజులలోనున్న సుప్రసిద్ధ ప్రకృతి విజ్ఞాన శాస్త్రవేత్త జాన్ విన్ త్రోష్. ఖగోళ, భౌతిక శాస్త్రములలో అఖండ పరిశోధన జరిపిన మేధావులెవరనగా (Mathers, David Riftenhouse of Philadelphia, Cadwallader Coldon, Benjamin Franklin మున్నగువారు Cadwallader Coldon న్యూటన్ సిద్ధాంతమును అభివృద్ధి పరచగా, Benjamin, Franklin ఎలక్ట్రిసిటి నందు పరిశోధనలు జరిపి "Lightning rod" ను కనుగొనెను. అటులనే వృక్షశాస్త్రమందు John Barbam of pennylvania, William Bartram, Alexander Garden of Charlestan మున్నగువారు కలరు.

వైద్యశాస్త్రము సైతము పురోగమించెను. 1752లో మొదటిసారిగా ఫిలడెల్ఫియా నందు వైద్యశాల స్థాపింపబడెను. 1765లో ఫిలడెల్ఫియానందు, 1767లో న్యూయార్క్ నందు వైద్యకళాశాలలు స్థాపించబడినవి. నాటి సుప్రసిద్ధ వైద్యశాస్త్రజ్ఞులు ఎవరనగా : William Douglass of Boston, John Morgan of Philadelphia మశూచివ్యాధి నరికట్టుటకు టీకాలు మందు కనిపెట్టుట నాటి వైద్య చరిత్రలో మలపురాయి. తర్కశాస్త్రమందు స్కాచ్ సిద్ధాంతమును ప్రవచించిన John witherspoon ముఖ్యుడు.

(6) వాఙ్మయము, కళలు : (ఎ) కల్పనా సాహిత్యము : తొలిరోజులలో వలస ప్రజలు తమ నిత్య కార్యకలాపములలో నిమగ్నమైయుండుట వలన సారస్వతమున పెద్ద ఆసక్తి చూపలేదు. ఇట్టి సాహిత్యమును వారు ఇంగ్లండ్ నుండి దిగుమతి చేసికొనెడివాడు. William Hill Brown రచించిన "Power of Sympathy" అమెరికాలో వెలువడిన మొదటి నవల. 1770 సం॥న ప్రిన్స్‌టన్ విద్యార్థియైన Philip Freneau తొలి అమెరికన్ కవి. తొలుత షేక్స్పియర్ నాటకములు వలసలందు ప్రదర్శించెడివారు. 20వ శతాబ్ది వరకు అమెరికా నందు నాటక సాహిత్యము బాగుగా అభివృద్ధి చెందలేదు. కాని 1767లో థామస్ గాడ్ ఫ్రే రచించిన "Prince pf Parthia" అమెరికాలో వ్రాయబడిన తొలి నాటకము.

(బి) చరిత్ర, ఆత్మకథలు : వలసలను గూర్చి పెక్కురు ఎలిజబెతన్ శైలిలో వ్రాసిన గద్యరచనలే చరిత్రకు ఆధారములైనవి. అట్టి రచనలలో ముఖ్యమైనవి (a) "History of plymouth plantation" by william Brodford, (b) "Journal" written by John winthrop వలసల చరిత్ర రచనలలో ముఖ్యమైనవి. (a) Magnalia Christi Americana by Cotton Mather, (b) Newyork by william Smith (cr) Pennsylvania by Richard Jackson etc. ఆత్మకథలలో సుప్రసిద్ధమైనవి బెంజిమెన్ ఫ్రాంక్లిన్ "ఆత్మకథ".

(7) కళలు : (ఎ) చిత్ర లేఖనము : వలసలందు ప్రకృతి దృశ్య చిత్రములకు ఊహా చిత్రములకు ప్రజాదరణ లేదు. ప్రముఖ వ్యక్తుల రూపములను లేక చిత్తరువులను గీయుట నాటి ప్రముఖ ఆచారము. నాటి ప్రముఖ ఆచారము. నాటి ప్రముఖ

చిత్రకారులెవరనగా : John Smibert of New Engliand, (ii) Robert Feke of Newport, (iii) John Singleton Copley వాటి చిత్తరువులలో సుప్రసిద్ధమైనది Charles Wilson Peale చిత్రించిన జార్జి వాషింగ్టన్ చిత్తరువు.

(బి) వాస్తుకళ : తొలి రోజులలో వలస ప్రజలు తమ మాతృదేశమందలి వాస్తురీతుల ననుసరించి భవన నిర్మాణములు సాగించిరి. ఉదా॥ బోస్టన్ ఎలిజిబెత్ శైలిలో నుండగా, న్యూయార్క్ డచ్చి శైలిలో నుండెను. కాని కాలక్రమమున వలస ప్రజలు బ్రిటీష్ వాస్తు గ్రంథములను ఆధారముగా కొద్ది స్వీయ మార్పులు చేసికొని నిర్మాణములు సాగించిరి. ఇట్లు జనించిన నూతన శైలినే "జార్జియన్ శైలిష లందురు. ఈ శైలియే నాడు వలసలందు విరివిగా వాడబడెను. ఈ శైలిలో నిర్మింపబడిన నిర్మాణములలో ముఖ్యమైనవి. ((a) Independence Hall at Philadelphia (b) Governer's Palace at Williamburg (c) దక్షిణ, న్యూ ఇంగ్లండ్‌లో తెల్లదారువుతో నిర్మించిన చర్చిలు.

(సి) సంగీతము : తొలి రోజులలో వలస ప్రజలు జానపద ఆంగ్ల గేయములను, నాట్యములను అనుసరించెడివారు. వేణువు, ఫిడేలు వారి ముఖ్య వాయిద్యములు తొలి అమెరికా జానపద గేయము "Springfield Mountain" చర్చిలందు అనేక వాయిద్య, గాత్ర ప్రార్థనాగీతములు ఆలపించెబడినవి. 18వ శతాబ్ది మలిరోజుల నాటికి వాయిద్య, గాత్ర ప్రార్థనాగీతములు ఆలపించబడెనవి. William Billings of Boston సుమారు 300 వాయిద్య దైవస్తుతి రాగములను సంతరించెను. పెన్సిల్వేనియా, దక్షిణ కెరోలినా నందు ఉన్నత ప్రమాణములు గల సంగీతము ఆదరణను పొందెను. అమెరికా తొలి సంగీతకారులలో సుప్రసిద్ధుడు, ఫిలడెల్ఫియాకు చెందిన Francis Hopkinson. ఇతడు "My days have been so Wondrous Free" అను పాటకు సంగీత బాణిని సమకూర్చి గణనకెక్కెను.

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము ప్రజాస్వామ్య చరిత్రయందు జరిగిన ఒక మహోజ్జ్వల సంఘటన. ప్రతి దేశము నందును స్థానికులు విదేశ పాలన నుండి విముక్తి చెందుటకు పోరాటము సాగించిన, అమెరికాలో స్వదేశీయులైన రెడ్ ఇండియన్‌లుగాక, బ్రిటన్ నుండి వలస వచ్చి అమెరికాలో స్థిరపడిన ఆంగ్లేయులు తమ మాతృదేశముతో స్వాతంత్ర్య సమరము సాగించుట అమెరికా విప్లవ విశిష్ట లక్షణము. అమెరికా రెండవ అధ్యక్షుడైన జాన్ ఆడమ్స్ మాటలలో చెప్పవలెనన్న అమెరికన్ల తిరుగుబాటుకు గల మూలబీజములు దాదాపు 200 సం॥ల క్రితమే నాటబడినవి. అనగా అమెరికా ఖండమందు తొలి వలస స్థాపింపబడిన నాటినుండియే విప్లవ భావములు వారియందు కలవని వక్కాణించెను.

అమెరికా స్వాతంత్ర్య యుద్ధమునకు ముఖ్య కారణములు లేమనగా :

(1) ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ ఫలితములు : ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణయందు ఫ్రెంచివారు అమెరికా నుండి ఆంగ్లేయులచే వెడల గొట్టబడిరి. ఈ సంఘర్షణ ఫలితము ఫ్రాన్స్ దేశము కంటే ఇంగ్లండ్ దేశముపై, ఫ్రెంచి వలసల కంటే, ఆంగ్ల వలసలపై ఎక్కువ ప్రభావము కల్గియున్నది. ఫ్రెంచి బెడద తొలగినంతనే వలసలలో పరస్పర సహకారము, ఆత్మవిశ్వాసము పెరిగినది. సైనిక సహాయము కొరకు మాతృదేశముపై ఆధారపడవలసిన అవసరము తీరిపోయెను. తొలిసారిగా 1754లో "ఆల్బేనీ" సమావేశమందు ఏడు వలస రాజ్యములు సమావేశమై బెంజిమన్ ఫ్రాంక్లిన్ సూచించిన పదమూడు వలసల సమాఖ్య సూత్రము చర్చించిరి. వివేకవంతులైన రాజకీయ నాయికులు, మేధావులు, వలసలకు బ్రిటీష్ సామ్రాజ్యములో అంతర్భాగముగా పూర్తి స్వేచ్ఛ కావలెనని ఉద్ఘాటించిరి. ఫ్రెంచివారి వద్ద నుండి హస్తగతము చేసుకొనిన కెనడా, ఓహైయా నదీ ప్రాంతము నందు వలసలు విస్తరింపరాదని బ్రిటీష్ పార్లమెంట్ క్విబెక్ చట్టము ద్వారా నిర్దేశించుట వలన ప్రజలు తీవ్ర ఆగ్రహమునకు గురియయ్యెను. ఈ చర్య తమ వలస హక్కులను అపహరించుటయే గాక తమకు వ్యతిరేకమైన కాథలిక్ మతమును అచట నెలకొల్పటేనని వారు భావించిరి.

ఆంగ్లో-ఫ్రెంచి సంఘర్షణ ఫలితముగా ఇంగ్లండ్ అప్పులపాలయ్యెను. ఈ అప్పులు తీర్చుటకు పన్నులు విధించుట తప్ప మరియే ఇతర మార్గాంతరము లేదు. వలసల యుద్ధమునకు అగు ఖర్చు వలసలు భరింపవలెనుగాని, మాతృదేశము ఎందుకు భరింపవలెనను వాదము ఇంగ్లండ్ నందు జనించెను. అమెరికాలో ఫ్రెంచి బెడద తొలగి ఫ్రెంచి వలసరాజ్యము ఆంగ్లేయుల పరమగుటతో దాని సంరక్షణా బాధ్యత పెద్ద సమస్యగా పరిగణమించెను. ఫ్రెంచి రాజ్యమంతరించినను ఫ్రెంచి వారి బెడద

వలసలకు పూర్తిగా తొలగలేదు. వీరు స్థానికులను తిరుగుబాటుకు ప్రోత్సహించిరి. మున్ముందు ఎట్టి సంఘర్షణ జరగకుండా నివారించుటకు ఈ ఫ్రెంచి వలస రాజ్యమందు ఇంగ్లీష్‌వారే ప్రత్యక్షముగా వర్తక వ్యాపారము కొనసాగించి దానిని కాపాడుకొనుటకు "క్విబెక్ చట్టము"ను చేసిరి. ఇట్లు ఆచార్య H.M. Parkes నుడివినట్లు "ఉత్తర అమెరికానుండి ఫ్రెంచివారిని తరిమివేయుటయే ప్రత్యక్షముగా అమెరికా విప్లవమునకు దారితీసెను".

(2) వైజ్ఞానిక కారణములు : 18వ శతాబ్ది ఐరోపా వైజ్ఞానిక రంగములో మహోజ్జ్వలము. లార్డ్ బైరన్, డీకార్టిస్, జాన్ లాక్, న్యూటన్ మున్నగు రాజనీతివేత్తలు, శాస్త్రజ్ఞులు తమ రచనల వలన ఐరోపాను జాగృతి మొనర్చిరి. ఇట్టి వైజ్ఞానిక విప్లవ ఫలితముగా హేతువాదము, మానవతావాదము, సహజ హక్కుల సిద్ధాంతము మున్నగు భావములు ప్రచారములోనికి వచ్చెను. ఈ విప్లవము అమెరికా వలస ప్రజలపై ప్రగాఢ ప్రభావమును కల్గించెను. వలస ప్రజలు జాన్ లాక్ రాజనీతి సిద్ధాంతము "నిజమైన ప్రభుత్వము ప్రజల జీవితమును, ఆస్తిపాస్తులను, స్వేచ్ఛను కాపాడవలెను' అను మాత్రమును బాగుగా విశ్వసించిరి. ప్రజామోదము పొందని ఎట్టి పన్నునైనా ప్రభుత్వము విధించిన తమ ఆస్తిహక్కులను అపహరించినట్లేనని ప్రవచించిన జాన్‌లాక్ సిద్ధాంతము అమెరికన్‌లు తు.చ. పాటించుటతో బ్రిటన్‌కు వలసల మధ్య సంఘర్షణ అనివార్యమయ్యెను. John wise, Jonathan Mehyew మున్నగువారు నిరంకుశ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయుట కేవలము హక్కేగానీక, ప్రజల కర్తవ్యమని బోధించిరి. ఇట్టి స్వయంసిద్ధ హక్కుల సిద్ధాంత భావము వలస ప్రజలలో జీర్ణించుపోయెను. వీనికితోడు స్వాతంత్ర్య యుద్ధమునందు ప్రముఖ పాత్ర వహించిన జాతీయ నాయకులు అనగా థామస్ జఫర్సన్, జేమ్స్ ఓటిన్, థామస్ పైన్, ఆడమ్స్ పోసెను. థియోడోర్ రూజ్‌వెల్ట్ మాటలలో చెప్పవలెనన్న, సుసంఘటితమగు జాతిని ఇంగ్లండ్ గుర్తించక పోవుటయే విప్లవమునకు కారణము".

(3) భౌగోళిక పరిస్థితుల ప్రభావము : అమెరికా విప్లవమునందు భౌగోళిక పరిస్థితులు సైతము ప్రముఖపాత్ర వహించెను. అమెరికా భౌగోళిక పరిస్థిఉల సహజ సిద్ధముగ వలస ప్రజలకు రక్షణను కల్పించినది. కనుక స్వాతంత్ర్య సమరము కొనసాగించుటకు పెద్ద సైన్యమును సమకూర్చవలసిన అవసరము లేదు. నాటికే నౌకా నిర్మాణమందు గణనీయమైన ప్రగతిని సాధించుట వలన మాతృదేశపు దాడుల నుండి తమ తీరరేఖను సంరక్షించుకొనగల శక్తిని సంపాదించిరి. ఇట్టి స్థితిలో బ్రిటన్, వలసలకు మధ్య దాదాపు 3000 మైళ్ళ దూరముండుటచే మాతృదేశము వలసల పాలనను సమర్ధవంతముగా నిర్వహింపలేదు. ఈ దూరమును ఆసరాగా తీసుకొని వలసలు పాలనను సమర్ధవంతముగా నిర్వహింపలేదు. ఈ దూరమును ఆసరగా తీసుకొని వలసలు తమ చిరకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు పొందుటకు స్వాతంత్ర్య యుద్ధమును నడిపిరి.

(4) ఆర్థిక కారణములు : బ్రిటన్ వలసల పట్ల అనుసరించిన వాణిజ్య పద్ధతుల వలన మాతృదేశమునకే గాక వలసలకు కూడా అనేక లాభములు చేకూరెను. కాని కాలగమనమున ఆర్థిక రంగమందు వచ్చిన పెక్కు మార్పులు వలస ప్రజలను తీవ్ర ఆర్థిక సంక్షోభమునకు గురిచేసెను. విప్లవము నాటికి వలస ప్రజలు వ్యవసాయ, పారిశ్రామిక రంగములందు గణనీయమైన అభివృద్ధిని సాధించిరి. వీరు ఉత్పత్తిచేయు వస్తువులు ముఖ్యముగా ఇనుము, ఉక్కు, మాతృదేశపు ఉత్పత్తుల కంటే నాణ్యమైనవి. ఈ ఉత్పత్తులను వారు విదేశములకు ఎగుమతి చేసి అధిక లాభములను పొందుటకు ఆరాటపడుచుండగా అందుకు బ్రిటీష్ నౌకా శాసనములు ప్రతిబంధకములయ్యెను. పైగా దక్షిణ వలస ప్రజలు తామ అప్పులపాలై, ఆర్థిక దుస్థితిని అనుభవించుచుండిరి. ఇట్టి స్థితిలో ఫ్రెంచివారు ఖాళీచేసిన ప్రాంతములందు స్థిరపడుటకు మాతృదేశము జారీచేసిన "Proclamation" చట్టము వారికి అశనిపాతమయ్యెను. అందువలన పారిశ్రామికవేత్తలు, వ్యవసాయదారులు ఈ నౌకా చట్టములను నిర్మూలింపవలెనని ఎంచిరి.

ఇట్టి తరుణమున బ్రిటన్ "వలస వాణిజ్యము మాతృదేశ ఔన్నత్యమునకే" అను సూత్రమునకు కట్టుబడి, ఈ వాణిజ్య చట్టములను కట్టుదిట్టము చేయ సంకల్పించెను. 1760కు పూర్వము ఈ నౌకా చట్టము గట్టిగా అమలుపరచకపోవుట, వలసలు వానిని ఉల్లంఘించుట పరిపాటియైనది. కాని ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణలో ఈ సమస్య తీవ్ర రూపము దాల్చి వలసలకు బ్రిటన్‌కు మధ్య సంఘర్షణకు దోహదము చేసెను.

(5) బ్రిటన్‌కు వలసలకు మధ్య చెలరేగిన రాజ్యాంగపరమైన వివాదము :

క్రీ.శ. 1760 నుండి ముఖ్యముగా పారిస్ సంధి అనంతరము బ్రిటన్ వలసల పట్ల ఎట్టి విధానము అనుసరించవలెనెడి సమస్య

ఉత్పన్నమయ్యెను. ఎడ్మంబర్క్, విలియం పిట్ మున్నగువారు మాతృదేశమునకు వలసలకు 1760 సంవత్సరమునకు పూర్వము ఉన్న సంబంధములు కొనసాగవలెనని ఉద్ఘాటించిరి. కాని మూడవ జార్జి ప్రాబల్యములోనున్న బ్రిటీష్ ప్రభుత్వము అమెరికా వలసలపై తన అధికారమును దృఢతరము చేయవలెనని నిశ్చయించెను. ఇందుకు ప్రముఖ కారణము లేమనగా : (ఎ) ఫ్రెంచ్ - ఇండియా యుద్ధమునకు పెక్కు వలసలు మాతృదేశముతో సహకరింపక ఫ్రెంచ్, స్పానిష్ వారితో దొంగ వ్యాపారము కొనసాగించుట, (బి) ఈ యుద్ధమున బ్రిటన్‌కు సుమారు 12 కోట్ల పౌండ్లు అప్పుయగుట, (సి) ఫ్రెంచ్‌వారు ఖాళీచేసిన ప్రాంతమున స్థానికులైన ఇండియన్‌ల బెడద తొలగకపోవుట.

ఇట్లుండు 1763లో ఉదాత్త గుణగణములు గల జార్జి గ్రెన్విల్ ఇంగ్లండ్ ప్రధాని అయ్యెను. ఇతడు చిరకాలముగా వలసలు సాగించు చట్ట నిర్లక్ష్యవైఖరి అనగా దొంగవ్యాపారము అరికట్టనెంచి నౌకా వాణిజ్య శాసనములను కట్టుదిట్టముగా అమలు పరచదలచెను (ఎ) నౌకా వాణిజ్య శాసనములు ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకొనుటకు న్యాయస్థానములను స్థాపించెను. (బి) వలసల వాణిజ్య నౌకలు నిషేధించబడిన సరకులను తీసికొని వెళ్ళుచున్నవని అనుమానము కల్గినపుడు బ్రిటీషు అధికారులు వానిని నిలిపి శోధించు అధికారమును కల్గించెను. అమెరికా వలసల రక్షణార్థము పదివేల మంది బ్రిటీష& సైనికులను సమకూర్చి అందుకు అగు ఖర్చులో 3వ వంతు వలసలు చెల్లింపవలెనని ఆదేశించెను. వలసల నుండి ఈ ఖర్చును రాబట్టుటకు గ్రెన్విల్ రెండు కొత్త చట్టములను ప్రవేశపెట్టెను. అవియే (ఎ) చక్కెర చట్టము (బి) స్టాంపుల చట్టము.

(ఎ) చక్కెర చట్టము : ఈ చట్టము ప్రకారము విదేశముల నుండి దిగుమతి చేసికొను మొలాసెస్‌పై సుంకనము తగ్గించి, చక్కెరపై ఎక్కువ పన్నును విధించెను. ఈ చర్య వలన వలస ప్రజలకు తీరని నష్టము కలుగటయేగాక, చక్కెరను మాతృదేశము నుండియే దిగుమతి చేసుకొనవలసిన అవసరమేర్పడెను. ఇదిగాక మద్యము, పట్టు మున్నగు విలాస వస్తువులపై కొత్త సుంకములను విధించిరి.

(బి) స్టాంపులు చట్టము - 1765 : ఈ చట్టము ననుసరించి వలస ప్రజలు వార్తాపత్రికలు, దస్తావేజులు, కరపత్రములు మున్నగు వానిపై స్టాంపులు పన్ను చెల్లింపవలెను.

ఈ రెండు చట్టములు వలస ప్రజల ఆగ్రహమునకు గురియయ్యెను. చక్కెర చట్టము ప్రజలను ఆలోచనాపరులుగా మార్చినచో స్టాంపుల చట్టము వాచాపరులుగా మార్చెను. చక్కెర చట్టము పరోక్ష పన్ను విధానమునకు, స్టాంపుల చట్టము ప్రత్యక్ష పన్నుల విధానమునకు నిదర్శనము. ఇట్టి ద్వంద పన్నుల విధానము వలస ప్రజలు తమ ఆస్తి హక్కును, స్వేచ్ఛా స్వాతంత్ర్యమును కొల్పోవుటయేనని భావించిరి. ఈ పన్నులు నేడు ఒక పెన్నయేనని చెల్లించిన రేపు తమ చివరి పెన్న కూడా బ్రిటీష్వఆరు అపహరింతురని భీతికల్గెను. అందువలన వలస ప్రజలు ఈ చట్టమును తీవ్రముగా ప్రతిఘటించిరి.

(ఎ) పాట్రిక్ హేన్రీ అను న్యాయవాది వర్జీనియా శాసనసభలో ఈ చట్టములు నైతికముగా రాజ్యాంగ విరుద్ధమని ఉద్ఘాటించి, జార్జి చక్రవర్తి నిరంకుశముగ ప్రవర్తించిన సీజర్, మొదటి ఛార్లెస్‌లకు పట్టిన గతి పట్టునని బెదరించెను.

(బి) ఈ చట్టమును నిరూపించుచూ 1765, అక్టోబరులో న్యూయార్క్ పట్టణమున "స్టాంపుల చట్ట నిరసన మహాసభ" జరిగెను. ఈ సమావేశమందు 9 మంది వలస ప్రతినిధులు పాల్గొని, తుదకు ఈ చట్టమును ఉల్లంఘించుటకు నిర్ణయించిరి.

(సి) ఈ చట్టమును వ్యతిరేకించుచూ James Otts "ప్రాతినిధ్యము లేనిదే పన్నుల విధించుట నిరంకుశత్వము" అను నినాదము చేసెను. క్రమముగా వలసలలోని తీవ్రవాదులు ఎడ్మండ్ చార్లెస్, థామ్సన్ మున్నగు వారి నాయకత్వమున స్వేచ్ఛాపుత్రులు అన్న పేరుతో ఈ చట్టములను ప్రతిఘటించుచూ దౌర్జన్యమునకు పాల్పడిరి వీరు "Liberty, Property and no Stamps" అను నినాదముతో స్టాంపులు అమ్ము ఉద్యోగులపై అత్యాచారములు జరుగుటయే గాక వారి గృహములపై దాడి జరిపి, దోచుకొనిరి. స్టాంపులనమ్ము ఏజంట్ల బొమ్మలను సైతము తగులబెట్టిరి. ఉదా: మెసాచుసెట్స్ ప్రధాన న్యాయమూర్తియగు Thomas Hutchinson గృహమును పాక్షికముగా ధ్వంసము చేసిరి. ఈ దౌర్జన్య కాంఢతో భీతిల్లి స్టాంపులనమ్ము ఉద్యోగులు అమెరికా వదలి చిత్తగించిరి. దీనితో బ్రిటీష్ వ్యాపారము దెబ్బతినెను. 1766లో ఇంగ్లండ్‌లో అధికారమునకు వచ్చిన రాకింగ్‌హామ్ మంత్రివర్గము వలస ప్రజలను శాంతపరచుటకు స్టాంపుల చట్టమును రద్దుపరచి, దాని స్థానమున "Declaratory" చట్టమును ప్రవేశపెట్టెను. ఈ

వార్త విన్నంతనే వలస ప్రజలు ఉత్సాహముతో న్యూయార్క్ పట్టణమందు మూడవ జార్జి విగ్రహమును ప్రతిష్ఠించిరి. "Declaratory" చట్టము వలన మాతృదేశము వలస ప్రజల నదుపులో పెట్టుటకు ఎట్టి చట్టమునైనను చేయుటకు అధికారము కలదని ఉద్ఘాటింపబడెను.

(6) చార్లెస్ టౌన్ షెండ్ చట్టములు - బోస్టన్ హత్యాకాండ 1770 మార్చి, 5 : రాకింగ్ హామ్ పదవీ విరమణ చేసిన పిమ్మట విలియమ్ పిట్ బ్రిటీష్ ప్రధాని అయ్యెను. ఇతడు అస్వస్థుడుగా నుండుట వలన అతని కోశాగార మంత్రియైన చార్లెస్ టౌన్‌షెండ్ వలసలపై పరోక్షపన్ను విధానమును విధించి వారిని తృప్తిపరచదలచెను. అందుకు వలసలకు దిగుమతియగు గాజుసామాగ్రి, సీసము, తేయాకు, రంగులు మున్నగు వానిపై సుంకములు విధించి వాని వలన వచ్చు ఆధాయమును వలసలలోని బ్రిటీష్ గవర్నర్ల జీతమునకు వెచ్చింపవలెనని నిర్దేశించెను. మరియొక చట్టము ద్వారా వలసలందలి రాజకీయ నేరస్థులను ఆ వలసల న్యాయస్థానములందు గాక ఇంగ్లండ్ న్యాయస్థానమున విచారింపవలెనని ఆదేశించెను. ఈ చర్యలను వలస ప్రజలు ముఖ్యముగ బోస్టన్ నగర యువకులు నిరసించి, ప్రతిఘటన నారంభించిరి. మితివాదియైన జార్జి డికిన్‌సన్ సైతము ఈ పరోక్షపు పన్ను విధానము గర్హించెను. వలస ప్రజలు టౌన్‌షెండ్ చట్టమునకు ప్రతికారచర్యగా బ్రిటన్ నుండి ఎట్టి వస్తువులు దిగుమతి చేసికొనరాదని నిర్ణయించిరి. తత్ఫలితముగా ఒక సంవత్సరములోనే బ్రిటిష్ దిగుమతులు ఏడు లక్షల పౌండ్లకు పడిపోయెను. దీనికితోడు స్వేచ్ఛాపుత్రులు బోస్టన్ నందు దొంగ వ్యాపారము చేయుటకు ఉపక్రమించిరి. ఈ దొంగ వ్యాపారమునకు పేరు మోసిన బోస్టన్ రేవును కట్టుదిట్టము చేయుటకు బ్రిటీష్ వారు రెండు పటాలముల రెడ్‌కోట్ సైనికులను కాపలా ఉంచిరి. 1770 మార్చి 5వ తేదీన వలస ప్రజలకు బ్రిటీష్ సైనికులకు బోస్టన్ వద్ద ఘర్షణ జరిగెను. ఈ సంఘటనలో సుమారు 4 లేక 5గురు వలస ప్రజలు మరణించిరి. అందులో క్రిస్పస్ అటుక్స్ అను ప్రజానాయకుడు మరణించుట జరిగెను. ఈ ఉదంతమే బోస్టన్ హత్యాకాండయనుట కంటే చిన్న కలహము అనుటక సమంజసము అని ఆచార్య థామస్ బైలీ అభిప్రాయము.

(7) బోస్టన్ టీపార్టీ - 1773 : బోస్టన్ హత్యాకాండతో బ్రిటీష్ ప్రభుత్వము టౌన్‌షెండ్ శాసనములను రద్దుచేసెను. ఎదో ఒక విధముగ వలసలపై తమ ఆధిపత్యము ఉన్నదనుటకు నిదర్శనముగా నూతన ప్రధానియైన లార్డ్‌నార్త్ ఒక్క తేయాకుపై మాత్రం పౌండుకు మూడు పెన్నీలు దిగుమతి సుంకమును విధించెను. ఈ పన్నును సైతము నిరాకరించి వలస వర్తకులు దొంగవ్యాపారము సాగించుచుండిరి. ఇట్టి తరుణమున తూర్పు ఇండియా సంఘము ఆర్థిక ఇబ్బందులకు లోనై పార్లమెంట్ సాయిమర్థించెను. అంతట లార్డ్ నార్త్ తూర్పు ఇండియా సంఘపు తేయాకు నిల్వలను అమెరికా వలసలలో అమ్ముకొనుటకు అంగీకరించెను. ఈ తేయాకు ధర విదేశముల నుండి దిగుమతి చేసుకొను తేయాకు ధరకన్నా తక్కువ. అందువలన వలస వర్తకులకు విశేష నష్టము వాటిల్లెను. మున్ముందు తూర్పు ఇండియా సంఘమే వలసలందు తేయాకు గుత్తాధిపత్యము పొందునని భీతిల్లి అంతవరకు విప్లవమునకు వ్యతిరేకంగానున్న వలస వర్తకుల విప్లవమును బలపరచూ స్వేచ్ఛా పుత్రులలో చేతులు కలిపిరి. ఇట్లుండు దేశభక్తులు తమపై పార్లమెంట్‌కు పన్ను విధించుటయే ఎట్టి హక్కులేదని తేయాకు బహిష్కర ఉద్యమమును ప్రారంభించిరి. ఈ ఉద్యమమే ఒక్కొక్క వలసలో ఒక్కొక్క రీతిగా జరిగెను. ఫిలడెల్ఫియాలో స్థానికులు బెదిరించగా బ్రిటీష్ నౌకాధికారులు తేయాకును దింపకుండా వెనుదిరిగిరి. ఛార్లెస్టన్ రేవునందు తేయాకును దించి గిడ్డంగులలో చేర్చిరి. కాని గిడ్డంగులు నీటిలో తడిసినందున తేయాకు అంతయు నాశనమయ్యెను. న్యూయార్క్ రేవునందు సంభవించిన పెద్ద తుఫాను ఫలితముగా తేయాకు తెచ్చిన ఓడలు రేవును చేరక సముద్రము వైపు కొట్టుకొని పోయెను. బోస్టన్‌లో అచటి ప్రజలు భారతీయులవలె వేషము వాల్చి బ్రిటీష్ ఓడల నెక్కి సుమారు 342 పెట్టెల తేయాకును బ్రిటీష్ అధికారులు చూచుచుండగనే సముద్రములోనికి నెట్టివేసిరి. ఈ సంఘటనే అమెరికా చరిత్రలో బోస్టన్ టీ పార్టీగా ప్రసిద్ధికెక్కెను.

(8) ప్రథమ కాంటినెంటల్ కాంగ్రెస్ - 1774: బోస్టన్ తేనీటి విందుతో ఉగ్రుడైన నార్త్ 1774లో నాల్గు చట్టములు చేసెను. అవి ఏమనగా: (ఎ) తేనీటి విందులోని తేయాకు నష్టపరిహారము చెల్లించు వరకు బోస్టన్ రేవును మూసివేయుట, (బి) మెసాచుసెట్స్ వలస శాసన సభాధికారములు తగ్గించి, గవర్నర్ అధికారమును విస్తృతపరచుట, (సి) విప్లవ శక్తుల నణచుటకు నాల్గు సైనిక పటాలములను బోస్టన్ రేవునందుంచుట, (డి) జనరల్ గేజ్‌ను మెసాచుసెట్స్ గవర్నర్‌గా నిమించుట. వీనికి తోడు క్విబెక్

చట్టము ద్వారా ఫ్రెంచివారు ఖాళీచేసిన కెనడా పరిసర ప్రాంతములలో వలస విస్తరణను నిషేదించుట, అచటనున్న ఫ్రెంచి కాథలిక్కులకు బ్రిటీష్ సామ్రాజ్యములో అంతర్భాగముగా స్వీయపాలన ప్రసాదించుట. ఈ చట్టములను వలస దుస్సహ శాసనములుగా పరిగణించి, ప్రతిఘటించిరి.

ఈ లోపల విప్లవరచయితగా పేరు మోసిన "Samuel Adams" ఆంగ్ల ప్రతిఘటనోద్యమును చైతన్యవంతము చేయుటకు 1772లో బోస్టన్ నందు "Committees of Correspondence" అను సంస్థను స్థాపించెను. ఈ సంస్థ క్రమముగా మిగిలిన వలసలకు వ్యాపించి తుదకు "Inter Colonial Committees of Correspondence"అను వ్యవస్థగా రూపొందెను. వీనిలో మొదట చొరవతీసుకున్న వలస వర్జీనియా, ఈ శాసనములు వలసల స్వేచ్ఛను అపహరించుటకు ఏర్పడినవని వర్జీనియా శాసనసభ 1774లో విలియమ్స్ బర్గ్ వద్ద సమావేశమై వలసల మధ్య పరస్పర సహకారము పెంపొందించుటకు ఒక కాంటినెంటల్ కాంగ్రెస్ సమావేశము జరుగవలెనని సూచించెను. ఈ సూచన మేరకు సెప్టెంబరు 5, 1774లో జార్జియా తప్ప మిగిలిన వలస రాష్ట్ర ప్రతినిధులు ఫిలడెల్ఫియాలో సమావేశమైరి. ఈ సమావేశమున వలసల భవిష్యమును గూర్చి వాదోపవాదములు జరిగెను. అంతట ఈ ప్రతినిధులు, అతివాదులు, మితవాదులను రెండు వర్గములుగా చీలిరి. మితవాదులలో పెన్సిల్వేనియా, న్యాయవాదియైన జాన్ డికన్‌సన్ ముఖ్యుడు. ఈ సమావేశమున ముఖ్యమైన నిర్ణయములు గైకొనిరి. అవి ఏమనగా :

(ఎ) బ్రిటీస్ సార్వభౌమాధికారములో వలసల సమాఖ్య అనెడి మితవాదుల తీర్మానము త్రోసిపుచ్చిరి.

(బి) 1763 తరువాత ప్రవేశపెట్టిన నిరంకుశ, దుస్సహాశాసనములు రద్దు చేయవలెను.

(సి) బోస్టన్ నందున్న ఆంగ్ల సైనికుల దాడుల నుండి తమ్ము తము కాపాడుకొనుటకు వలసల సైన్యమును సమకూర్చవలెను.

(డి) వలస ప్రజలు బ్రిటీష్ వస్తు బహిష్కరణోద్యమమును కొనసాగింపవలెనని నిర్ణయించిరి. ఈ ఉద్యమముపై నిఘా వహించుటకు "Continental Association" అను భద్రతా సంఘమును నేర్పాటు చేసెను.

(ఇ) ఈ నిర్ణయములు పనిచేయ తీరుతెన్నులపై సమీక్షించుటకు అవసరమైనచో మరలవచ్చే సంవత్సరము ఫిలడెల్ఫియాలో సమావేశమగుటకు తీర్మానించిరి.

ఈ తీర్మానములను తమ సహజ హక్కుల రూపములో ఆమోదించవలసినదిగా మాతృదేశమును కొరిరి. ఈ తీర్మానములను బ్రిటీష్ పార్లమెంట్ దీర్ఘముగా చర్చించి ఎట్టి నిర్ణయమును గైకొనలేక పోయెను. ఇట్టి స్థితిలో జార్జిరాజు ప్రకటించినట్లు దాసోహమో లేక విజయమో తప్ప వలసలకు వేరు మార్గాంతరము లేదు.

(9) లెక్టింగ్టన్ యుద్ధము 19, ఏప్రిల్, 1775 : ఫిలడెల్ఫియా తీర్మానముననుసరించి మెసాచుసెట్స్ ప్రజలు ఒక నిమిషము మాత్రముననే సేవ చేయగల "నిమిష వీరులు" అను పాత సైన్యమును సమకూర్చి కంకార్డ పట్టణములో గవర్నర్ జనరల్ గేజ్, విప్లవనాయకుడైన శామ్యూల్ ఆడమ్స్, జాన్ హానెకాన్ లను బంధించి కాంకార్డ్‌ను ధ్వంసము చేయవలసినదిగా ఆదేశించెను. అంతట ఒక వేయి ఆంగ్ల వైకికులు బోస్టన్ నుండి బయలుదేరి కంకార్డ్‌ను సమీపించుచుండగా నిమిషవీరులు వారిని లెక్టింగ్టన్ వద్ద అడ్డిరి. ఈ సంఘటనలో ఎనిమిది మంది నిమిషవీరులు మరణించిరి. ఎమర్సన్ కవి మాటలలో చెప్పవలెనన్న "Fried the shot that heard round the world" ఈ విజయోత్సాహముతో ఆంగ్ల సైనికులు కంకార్డ్‌ను చేరి అచటనున్న మందుగుండు సామాగ్రిని ధ్వంసంచేసిరి. కాని వారు తిరిగి బోస్టన్ చేరునప్పుడు నిమిషవీరులు చెట్టులచాటున, గట్టులచాటున, రాతి స్తంభముల వెనుక నుండి వారిని దారితీసెను. ఈ దాడిలో దాదాపు రెండు వందల మంది బ్రిటీష్ సైనికులు మరణించిరి. సుమారు 20,000 మంది న్యూ ఇంగ్లండ్ వలస సైనికులు వారిని ప్రతిఘటించిరి.

(10) ద్వితీయ కాంటినెంటల్ కాంగ్రెస్ 10 మే, 1775 : ఈ సమావేశము ప్రథమ కాంటినెంటల్ కాంగ్రెస్ కంటె విప్లవ ప్రేరితమైనది. ఈ సమావేశమునకు బెంజిమన్ ఫ్రాంక్లిన్, థామస్ జఫర్‌సన్ వంటి ప్రముఖులు హాజరగుట విశేషము. తుదకు వలసలన్నియు ఈ సమావేశమున పాల్గొనుట మరియొక విశేషము. మాతృదేశ కబంధ హస్తములలో నున్న మెసాచుసెట్స్ వలసను విముక్తి చేయుటకు వీరు కృషిసల్పిరి. అందుకు జార్జివాషింగ్టన్ నాయకత్వమున వలస సైన్యమును సమకూర్చుటకు నిర్ణయించిరి. తుదిసారిగా వలసలకు విదేశ వాణిజ్యమును అనుమతించవలసిందిగా Olive Branch petition ను తయారు చేసి మూడవ

జార్జికి సమర్పించిరి. ఇట్లుండు జూన్,1775న వలస సైనికులు బంకర్ హిల్ వద్ద ఆంగ్ల సైన్యమును చావుదెబ్బ తీసిరి. ఈ వార్త విన్నంతనే జార్జిచక్రవర్తి Olive petition ను త్రోసిపుచ్చి కవ్వింపు చర్యగా వలసలు తిరుగుబాటులో నున్నవని ప్రకటించి వారి నణచుటకు సమారు లక్షమంది జర్మన్ సైనికులను కిరాయికి తెప్పించెను. దీనికి ప్రత్యామ్నాయముగా వలసలు తమ గవర్నర్లను పదవీభ్రష్టులచేసి విప్లవ ప్రభుత్వములను నెలకొల్పిరి. ఇట్లు స్వాతంత్ర్య యుద్ధమునకు వారిని కార్యోన్ముఖులను గావించెను.
(11) థామస్ పైన్ సామాన్య లోకజ్ఞానము : థామస్ పైన్ ఇంగ్లండ్ నుండి అమెరికాకు వలస వచ్చిన మేధావులలో నొకడు. ఇతడు "Common Sense" అను కరపత్రము ద్వారా ఒక వంక మాతృదేశముతో యుద్ధము కొనసాగించుచూ, వేరొకవంక సామరస్యముండవలెనని కోరుకొనుట ఎంతటి అసమంజసమో విశదీకరించెను. అతి క్రూరమైన మూడవ జార్జి పాలన నుండి విముక్తిచెంది స్వతంత్రముగ మనుగడ సాధింపవలెనని సామాన్య లోకజ్ఞానము అమెరికన్‌లకు ఎందుకు జనింపలేదో విచారించెను. తన సహజసిద్ధమైన ధోరణిలో హేతువాద బద్ధముగ సృష్టిలో ఎప్పుడైనను ఒక చిన్నదేశము మరియెక సువిశాల దేశమును పాలించుట జరిగేనా? ఒక చిన్న ఉపగ్రహము సూర్యుని వంటి పెద్ద గ్రహమును క్రమబద్ధము చేయుట ఎంత హాస్యాస్పదమో ఒక చిన్న దీవియైన బ్రిటన్ అమెరికావంటి పెద్ద ఖండమును క్రమబద్ధము చేయుట అట్టిదని ఉద్ఘాటించెను. కనుక "విశ్వమానవకోటిని" ప్రేమించు ప్రజలారా! ధైర్యముతో నిరంకుశ పాలనను, నియంతను ప్రతిఘటించుటకు నడుము కట్టండి" అని ప్రభోధించి పైన్ అమెరికా విప్లవ జ్యోతి వెలిగించెను.
(12) అమెరికా స్వాతంత్ర్య ప్రకటన 4, జులై, 1776 : 1776 జూన్ ఫిలడెల్ఫియా సమావేశమున వలసలన్నియు మాతృదేశముతో గల సంబంధములను పూర్తిగా తుంచివేసుకొనవలెనని నిర్ణయించుకొనెను. అంతట రిచర్డ్ హెన్రీలీ ఈ సమావేశమున మాతృదేశముతో గల సర్వసంబంధములను తెంచుకొని బ్రిటన్ సార్వభౌమాధికారము నుండి విముక్తి చెందిన వలసలన్నియు సర్వస్వతంత్రము గల దేశములుగా ఆవిర్భవింపవలెనని ప్రతిపాదించెను. ఈ సమావేశముననే అమెరికా స్వాతంత్ర్య ప్రకటనా రచనకు థామస్ జఫర్సన్ నాయకత్వమున ఒక కమిటీని ఏర్పాటు చేసెను. ఇందలి సభ్యులలో బెంజిమన్ ఫ్రాంక్లిన్, జాన్ ఆడమ్స్ ముఖ్యులు. జఫర్సన్ 33 సం॥ల వయస్సు గల వర్జీనియా న్యాయవాది ఇతడు 18వ శతాబ్ది సాంస్కృతిక వికాశమునకు ప్రభావితుడై జాన్‌లాక్ సహజహక్కుల సిద్ధాంతమును ప్రాతిపదికగా మూడవజార్జి నిరంకుశత్వమును ఖండించుచూ రేయింబవళు ళ్ళు కృషిచేసి అమెరికన్‌ల సౌఖ్యాన్వేషణకు విప్లవము తప్ప మార్గములేదని ఉద్ఘాటించుచూ స్వాతంత్ర్య ప్రకటన చిత్త ప్రతిని తయారుచేసెను. వలసలన్నీ ఒకే జాతిగా, ఒకే ప్రజగా, ఒకే దేశముగా సమైక్యము చెందవలెనని స్వాతంత్ర్య తీర్మానమున రూపొందించెను. ఈ ప్రకటననే కొద్ది మార్పులలో జులై 4, 1776న ఫిలడెల్ఫియా సభలో వలసలన్నియు ఆమోదించెను. ఇంకనూ మానవులందరూ సమానముగా సృష్టింపరాదని, మానవులందరూ సమానమైన హక్కులు సృష్టికర్త ప్రసాదించెనని ప్రజల అభిష్టానుసారమే ప్రభుత్వము తమ సహజ అధికారమును సంక్రమించుకొనునని వ్యక్తి ఔన్నత్యమును, స్వేచ్ఛను ఈ ప్రకటనలో ఉద్ఘాటించబడెను. ఈ స్వాతంత్ర్య ప్రకటనయే తదుపరి ఫ్రెంచి విప్లవము నందుల ఫాయతే మొదలగునవారు మానవ హక్కుల ప్రకటనను రూపొందించుటకు దోహదము చేసెను.

బంకర్ యుద్ధ విజయోత్సాహము, థామస్ పైన్ "Common Sense" ద్వారా వెలిగించిన జ్ఞానజ్యోతి, జఫర్సన్ స్వాతంత్ర్య తీర్మానము అమెరికాలో స్వాతంత్ర్య యుద్ధజ్వాలలను రగులగొల్పెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధము బంకర్‌హిల్స్ యుద్ధమున ఆరంభమై, సారటోగా వద్ద బలమును పుంజుకొని, యార్క్‌టౌన్ యుద్ధమున పరాకాష్టనందుకొని విజయవంతముగా ముగిసెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధ గమనమును మూడు ఘట్టములు లేక దశలుగా విభజించవచ్చును. అవి ఏమనగా:
(1) మెసాచుసెట్స్ యుద్ధరంగము - జూన్ 1775 నుండి జూన్ 1776 :

లెక్షింగ్టన్ యుద్ధమున పరాజయము పొందినను జార్జి వాషింగ్టన్ నాయకత్వమున అమెరికన్ సైనికులు బోస్టన్‌కు సమీపము నున్న బంకర్స్‌హిల్ ప్రాంతమున స్థావర మేర్పరచుకొని ఆంగ్ల సైనికుల నోడించి దానిని వశపరచుకొనెను. ఈ యుద్ధమున జనరల్ గేజ్ అనంతరము సేనాని అయిన General Howe పరాజితుడై తన సైన్యములో 1/3వంతు భాగమును కోల్పోయెను. Geleral Howe తన సైన్యమును బోస్టన్‌కు తరలించి అచట కొంతకాలముండెను. అదే సంవత్సరమున బెనడిక్ట్ ఆర్నాల్డ్, రిచర్డ్

మాంటేగోమెరి నాయకత్వమున అమెరికన్ సైన్యము క్విబెక్ నాక్రమించుటలో విఫలమయ్యెను. 1776 మార్చి నెలలో వాషింగ్టన్ బోస్టన్‌పై దాడిచేయుటకు సంసిద్ధుడగుచుండగా, జనరల్ హూవె బోస్టన్‌ను ఖాళీచేసి నొవస్కోషియాకు సైన్యమును తరలించెను.
(2) మధ్యవలసల యుద్ధరంగము : ఈ దశలో యుద్ధరంగము మధ్య వలసలందు ముఖ్యముగా న్యూయార్క్, ఫిలడెల్ఫియాలందు జరిగెను. యుద్ధరంగమందు ఈ ప్రాంతమునకు బదిలీ చేయుటలోని ఆంతర్యమేమనగా (ఎ) ప్రాంతమందు టోరీలు అధిక సంఖ్యలో నుండుట, (బి) పదమూడు వలసలకు మధ్యస్థముగా నుండి రాజకీయముగా, ఆర్థికముగా, కీలకస్థానము వహించుట (సి) న్యూయార్క్ రేవు పట్టణము అందుండుట (డి) వీటి అన్నింటికంటె హడ్సన్ నదీ ప్రాంతమును హస్తగతము చేసుకొని కెనెడాతో వలిపి ఉత్తర దక్షిణ వలసల మధ్య సంఘీభావమున, సహకామును రాకపోకలను విచ్ఛిన్నము చేయుట మున్నగునవి.
(ఎ) న్యూయార్క్ రేవుపట్టణము : 1776లో జనరల్ పలావె ముప్పదివేల సైన్యముతో నోవాస్కోషియా నుండి న్యూయార్క్ రేవు పట్టణము బయలు దేరెను. అప్పటికే న్యూయార్క్ సమీపమునున్న మన్‌హటన్, బ్రూక్లెన్ వద్ద వాషింగ్టన్ తన సైన్యమును ఉంచెను. జనరల్ పలావె అమెరికా సేనలను బ్రూక్లిన్ వద్ద ఓడించి మన్‌హటన్ దీవిని, న్యూయార్క్ రేవు పట్టణమును హస్తగతము చేసికొనెను. ఈ విజయానంతరము పలావె వాషింగ్టన్‌ను దక్షిణ పెన్సిల్వేనియాలోని న్యూజెర్సీకి తరిమివేసెను. ఆ తదుపరి పలావె చలికాలము అచటనె గడిపెను. పరాజితుడైన వాషింగ్టన్ చలికాలము లెఖ్ఖచేయక డెలివేర్ నదిని చిన్న తోపుడు పడవలతో దాటిపోయి ఆంగ్ల సైనిక పటాలములను ట్రెంట్ వద్దకు, ప్రిన్స్టన్ వద్దకు దెబ్బతీసెను. ఈ విజయముతో న్యూజెర్సీ ప్రాంతము నందు అమెరికా ప్రాబల్యము తిరిగి నెలకొనుటయే గాక, అమెరికన్ సేనలకు అపూర్వమైన నైతికశక్తి కల్గెను.
(బి) ఫిలడెల్ఫియా లేక సారటోగా యుద్ధము అక్టోబరు 17, 1777 : 177లో జనరల్ పలావె తన యుద్ధ రంగమును న్యూయార్క్ నుండి ఫిలడెల్ఫియాకు మార్చెను. పలావె న్యూయార్క్ రేవు పట్టణము నుండి బయలుదేరి సముద్ర మార్గమున చెస్‌పేక్ సింధుశాఖ మార్గము గుండా పయనించి వాషింగ్టన్‌ను బ్రాండీవైన్ క్రీక్ జర్మన్‌టౌన్ వద్ద ఓడించి ఫిలడెల్ఫియా నాక్రమించెను. తదుపరి వాషింగ్టన్ ఫిలడెల్ఫియా వాయువ్యముగా 20 మైళ్ళ దూరమునున్న వాలీ ఫోర్జ్ వద్ద తన సైన్యమును సమీకరించి అదను కొరకు వేచియుండెను. ఇట్లుండగ బ్రిటీష్‌వారు హడ్సన్‌నదీ ప్రాంతమును, న్యూయార్క్‌కు హస్తగతము చేసికొని అమెరికా వలసలను రెండుగా చీల్చుటకు ఒక బృహత్తర పథకమును రూపొందించెను. ఈ పథకము ప్రకారము ఆంగ్లేయులు మూడువైపుల నుండి అనగా బర్గోయిన్ నాయకత్వమున కెనడా నుండి, జనరల్ హూవె నాయకత్వమున న్యూయార్క్ రేవుపట్టణము నుండి, సెయింట్ లేజర్ నాయకత్వమున అంటేరియా సరస్సు నుండి బయలుదేరి ఆల్బేనివద్ద కలుసుకొని న్యూయార్క్‌ను ముట్టడించుటను నిర్దేశించిరి. దురదృష్టవశాత్తు ఈ పథకమంతయు విఫలమయ్యెను.
యార్క్ టౌన్ యుద్ధము - అక్టోబర్ 19, 1781 : క్లింటన& సలహా మేరకు కారన్ వాలీస్ జేమ్స్‌టౌన్ సమీపమున నున్న యార్క్‌టౌన్ వద్ద తన సైన్యముతో విడిదిచేసి యుండెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధమున తుది ఘట్టము యార్క్‌టౌన్ వద్ద జరిగెను. ఈ యుద్ధమున ఫ్రెంచి నౌకాదళాధిపతియైన Admiral De Grasse యార్క్‌టౌన్‌కు గల సముద్ర మార్గమును హస్తగతము చేసికొనెను. ఈ లోపల వాషింగ్టన్ నాయకత్వమునున్న అమెరికన్ సేనలు,రోచంబూ నాయక్తవమునున్న ఫ్రెంచి సేనలను కలుపుకొని యార్క్‌టౌన్ పట్టణమును ముట్టడించిరి. శత్రు పరివేష్టితుడైన కారన్ వాలీస్ గత్యంతరము లేక ఏడువేల బ్రిటీష్ సైనికులతో అమెరికన్ సేనలకు లొంగిపోయెను. ఈ యుద్ధముతో అమెరికా స్వాతంత్ర్య యుద్ధము దాదాపుగా ముగిసెను. ఇంకనూ సవన్నా, న్యూయార్క్, చార్లెస్టన్, విల్మింగ్‌టన్ ప్రాంతములు బ్రిటీష్‌వారి ఆధీనమునందుంట వలన ఈ సంఘర్షణ 1783 వరకు నామమాత్రముగా కొనసాగెను.

యార్క్‌టైన్ పరాజయము విన్నంతనే ఇంగ్లండ్ ప్రధానియైన లార్డ్‌నార్త్ రాజీనామా చేయగా జార్జి స్వీయపాలన అంతమయ్యెను. అమెరికాలో పరాజయము పొందినను బ్రిటీష్‌వారు పశ్చిమ ఇండియా దీవులలో ఫ్రెంచివారి నోడించిరి. కాని మైనార్కా నందు స్పానిష్‌వారు ఆంగ్లేయులను తరిమివేసిరి. నాటికే యుద్ధములతో విసిరి వేసారియున్న బ్రిటీష్‌వారు 1783లో అమెరికన్‌లతో పారిస్ సంధిని, ఫ్రాన్స్, స్పెయిన్‌లతో వర్సైల్స్ సంధిని చేసికొనెను.
పారిస్ సంధి 1783 : వలసల తరపున బెంజిమన్ ఫ్రాంక్లిన్, జాన్ ఆడమ్స్, జాన్‌జే పాల్గొని ఫ్రెంచి వారి సహకారముతో పారిస్

సంధిని రూపొందించిరి. ఈ సంధి ప్రకారము.

(1) బ్రిటన్ అమెరికా సంయుక్త రాష్ట్రముల స్వాతంత్ర్యమును గుర్తించెను. ఈ నూతన దేశమునకు ఉత్తరము కెనడా, మహాసరస్సులు, తూర్పున అట్లాంటిక్ తీరము, పశ్చిమమున మిసిసిపీ నది, దక్షిణమున ఫ్లొరిడా ఎల్లలుగ నిర్దేశించబడెను.

(2) కెనడా బ్రిటీష్‌వారి ఆధీనములో నుండుటకు నిర్ణయింపబడెను.

(3) సెయింట్ లారెన్స్ సింధుశాఖ నందు, న్యూఫౌండ్ లాండ్ నందు అమెరికన్‌లు చేపలు పట్టుటకు, నౌకాయనము చేయుటకు అనుమతింపబడెను.

(4) స్వాతంత్ర్య యుద్ధమున ఆంగ్లేయులకు మద్ధతునిచ్చిన అమెరికన్ లాయలిస్ట్‌లను హింసింపరాదని, యుద్ధకాలమున హస్తగతము చేసికొన్న వారి ఆస్తులను తిరగి వారికి పునరుద్ధరింపవలయునని నిర్ణయమయ్యెను.

(5) వలసలు బ్రిటీష్ వర్తకులకు ఇవ్వవలసిన అప్పులను ఆయా రాష్ట్రములు తీర్పవలెను. అప్పులిచ్చినవారు అప్పులను వసూలు చేసికొను హక్కు ఇందు గుర్తింపబడెను. కాని ఈ అప్పులను ఆయా రాష్ట్ర ప్రభుత్వములు చెల్లింపక పోవుటచే 1802లో ఫెడరల్ ప్రభుత్వము వానిని సర్దుబాటు చేసెను.

(6) ఈ యుద్ధమున బ్రిటీష్‌వారి పక్షమున పోరాడిన రెడ్ ఇండియన్‌లు, నీగ్రోలు విషయముపై ఎట్టి నిర్ణయములు గైకొనబడలేదు. వీరు రెండిటికీ చెడ్డలేవరు లైరి.

వర్సైల్స్ సంధి : (1) పెక్కు యుద్ధములకు గురియైన ఫ్రాన్స్ పశ్చిమ ఇండియా దీవులలోని టొబాగో, ఆఫ్రికాలోని సెనిగాల్ వలసలను పొందెను. (2) స్పెయిన్ మైనార్కా దీవిని, అమెరికాలోని ఫ్లొరిడా ద్వీపకల్పమును పొందెను. (3) అమెరికా స్వాతంత్ర్య యుద్ధమున పాల్గొన్న హాలండ్ బ్రిటన్‌తో ప్రత్యేక సంధి చేసుకొని భారతదేశములోని తమ వాణిజ్య కేంద్రమును పొగొట్టుకొనెను.

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము ప్రజాస్వామ్య చరిత్రయందు జరిగిన మహోజ్వల సంఘటన, ప్రతి దేశమునందునూ స్థానికులు విదేశీ పాలన నుండి విముక్తి చెందుటకు పోరాటము సాగింప, అమెరికాలో స్వదేశీయులైన రెడ్ ఇండియన్‌లు గాక, బ్రిటన్ నుండి వలస వచ్చి అమెరికాలో స్థిరపడిన ఆంగ్లేయులు స్వేచ్ఛా స్వాతంత్ర్యము కొరకు తమ మాతృదేశముతోనే సమరము సాగించుట అమెరికా విప్లవ లక్షణము. ఇంకనూ ఈ విప్లవ ప్రాముఖ్యమేమనగా :

(1) పదమూడు ఆంగ్ల వలసలు స్వతంత్రమై ఒకే దేశముగా అదియే అమెరికా సంయుక్త రాష్ట్రములను నూతన దేశము అమెరికా ఖండమున వెలసెను.

(2) ఈ స్వాతంత్ర్య యుద్ధము రాజు దైవాంశ సంభూతుడను భావమును చావదెబ్బ తీసి సార్వభౌమత్వము, జాతీయ ప్రభుత్వము అను నూతన సిద్ధాంతములను ప్రపంచమునకు చాటెను.

(3) ఈ యుద్ధము వలన నిరంకుశత్వమును కూలద్రోయుట ఒక హక్కుగా ప్రజలు గుర్తించిరి.

(4) ఈ యుద్ధమందు పాల్గొనుట వలన ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థ తారుమారయ్యెను. అమెరికా విప్లవ సిద్ధాంతము వలన ప్రభావితులై ఫ్రెంచివారు తమ నిరంకుశరాజరిక వ్యవస్థను కూలద్రోయుటకు సంసిద్ధులైరి. ఇట్లు అమెరికా స్వాతంత్ర్య యుద్ధము పరోక్షముగా ఫ్రెంచివిప్లవమునకు దోహదము చేసెను.

(5) రాయల్, ప్రొప్రయిటరీ మున్నగువారు వలసలలోనున్న పురాతన వ్యవస్థలు రద్దయి అవి రిపబ్లిక్‌లుగా అవతరించెను.

(6) అమెరికన్ వలసలను పొగొట్టుకొనిన పిదప బ్రిటన్ మిగిలిన వలసలతో శాంతియుత, సమన్వయ మార్గములనుసరిచెను. ఈ సమన్వయ మార్గమే బ్రిటీషు కామన్‌వెల్త్ ఆవిర్భావమునకు దోహదము చేసెను.

(7) సమత్వము, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యము మున్నగు సూత్రముల ప్రాతిపదికగా అమెరికన్‌లు నూతన రాజ్యాంగమును రూపొందించుకొనిరి. ఇందు అధ్యక్షతరహా పాలన, ప్రాథమిక హక్కుల ప్రస్తావన - మున్నగునవి చేర్చబడుట వారు వ్యక్తి ఔన్నత్యముకు ఎంతటి విలువనిచ్చుచున్నారో విదితమగుచున్నది.

8) ఇంగ్లండ్‌లో అధికారములోనున్న టోరీ ప్రభుత్వము మూడవ జార్జి నిరంకుశ పాలన అంతమై, రాజ్యాంగ బద్ధమైన విగ్ ప్రభుత్వము అధికారములోనికి వచ్చెను.

9) యుద్ధకాలమున బ్రిటన్‌కు మద్దతునిచ్చిన టోరీలు, లాయలిస్టులు. ఆ సం.రాల నుండి తరిమి వేయబడిరి. సుమారు లక్షమంది లాయలిస్టులు కెనడా ఐరోపాదేశములకు వలసపోయిరి.

10) వలసలందున్న ఆంగ్లికన్ చర్చి రద్దు చేయబడెను. వలస ప్రజలకు పూర్తి మత స్వాతంత్ర్యము లభించెను.

11) విద్యావిధానము ప్రజాస్వామ్య, లౌకిక భావములకు అనుగుణముగా మార్చబడెను.

12) కారాగారములు, శిక్షాస్మృతి మున్నగునవి సంస్కరింపబడెను.

13) యుద్ధకాలమున వలసలందు ఏర్పడిన సంఘీభావము సహకారము అమెరికన్ జాతీయతను తీర్చిదిద్దుటలో బహుముఖపాత్ర వహించెను.

సముద్రాధిపత్యము, సుశిక్షితమైన అపార సైనికబలము, ఆర్థిక వనరులున్న బ్రిటన్, తనకంటె అన్నివిధముల బలహీనముగానున్న వలసలపై విజయము సాధింపకపోవుట శోచనీయము. స్వాతంత్ర్యయుద్ధమలో అమెరికన్ వలసల విజయమునకు బ్రిటన్ పరాజయమునకు దోహదము చేసిన ముఖ్యకారణము లేమనగా :

1) వలసందలి సంఘీభావము :

వలసలన్నియు ఒక సమాఖ్యగా ఏర్పడవలెనని బెంజిమన్ ఫ్రాంక్లిన్ సూచనను 1754లో ఆల్బనీ సమావేశమున ఏడు వలస రాజ్యములు చర్చించుటతో వలసలందు సంఘీభావమునకు శ్రీకారము చుట్టెను. తత్ఫలితముగా 177 ప్రథమ కాంటినెంటల్ కాంగ్రెస్, 1775 రెండవ కాంటినెంటల్ కాంగ్రెస్ సమావేశములందు తెగతెంపులు చేసికొనుటకు, అవసరమైన సంఘర్షణకు సంసిద్ధమయ్యెను.

2) బ్రిటన్ యుద్ధమును చిత్తశుద్ధితో నిర్వహింపకపోవుట : బ్రిటన్ అమెరికా యుద్ధమును చిత్తశుద్ధితో నిర్వహింపలేదు. బ్రిటీష్ మంత్రిమండలి సమర్ధవంతమైనది కాదు. శాంతిసంధి ద్వారా వలసల సమస్య పరిష్కారమగునని జనరల్ హోవె భావించి వలసల పట్ల కఠినముగా వ్యవహరింపలేదు. ఇంగ్లండ్‌లోని మేధావులు, ఉదారవాదులు, వలసలపట్ల సానుభూతి వహించి, రాజు పరాజయమును కాంక్షించిరి. దీనికి తోడు సుమారు ముప్పది వేలమంది హెస్సీ, జర్మన్ సైనికులను కిరాయికి తెచ్చుట ఒక లోపము.

3) యుద్ధమున బ్రిటీష్ సేనానుల మధ్య సరియైన అవగాహన, సహకారము లేకపోవుట : నార్త్ ప్రభుత్వము యుద్ధమున పాల్గొనిన సేనానుల మధ్య అవగాహనను, సహకారమును పెంపొందించలేదు. పైగా యుద్ధ నిర్ణయములను ఆ సేనానులకు వదిలివేయుట వలన యుద్ధ వ్యూహము సరిగా జరగలేదు. ఉదా : జనరల్ హవెన్ కెనడా నుండి అమెరికాను జయించి యత్నంలో బర్గోయిన్‌ను సాయపడకుండా 177లో ఫిలడెల్ఫియా పైదండెత్తుట వలన బర్గోయిన్ సారటోగా యుద్ధమున వలస సైనికుల చేతిలో పరాజయము పొందెను.

4) భౌగోళిక పరిస్థితులు :

(ఎ) వలసల భౌగోళిక పరిస్థితులు గెరిల్లా యుద్ధమునకు అనువుగానున్నవి. కాని బ్రిటీషు సైనికులు మైదానప్రాంత యుద్ధములందు శిక్షణ పొందినవారు. అందువల్ల వారు ఇంతటి యుద్ధులైనను సైనికుల దాటికి తాళలేకపోయిరి.

(బి) ఇంగ్లండ్‌కు అమెరికాకు 3000 మైళ్ల దూరము కలదు. ఈ దూరము వలన వలసపై యుద్ధము చేయుట బ్రిటన్‌కు చాలా ఇబ్బందికరము. ఇది వలసల విజయమునకు ఒక కారణము.

(సి) పదమూడు వలసలు అమెరికాలో ఎక్కువ ప్రాంతమున విస్తరించుట వలన ఈ ప్రాంతమంతటికి సైన్యమును, ఆయుధ ఆహార సరఫరా పంపులు బ్రిటన్‌కు కష్టతరమయ్యెను.

5) విదేశీ ముఖ్యముగా ఫ్రెంచి సహకారము : 18వ శతాబ్దిలో ప్రపంచ వ్యాప్తముగా వలసాధిపత్యము కొరకు ఐరోపా ఆధిక్యతను ఇంగ్లండ్, ఫ్రాన్స్ దేశములు పోటీ పడుచుండెను. అందువలన ఇంగ్లండ్ దెబ్బతాయవలెనడి లక్ష్యముతో ఫ్రాన్స్ 1778లో వలసలతో ఒప్పందము కుదుర్చుకుని, ఆర్థిక, సైనిక సహాయము చేయుటకు ఆంగీకరించెను. ఫ్రెంచి సహకారము లేనిదే వలసలు విజయము సాధించుట దుర్లభ్యము. ఫ్రెంచ్ విన్నంతనే 1780లో స్పెయిన్, హాలండ్, ఉత్తర ఐరోపా రాజ్యాలు, తటస్థ రాజ్య

కూటమి సైతము వలసలకు సాయపడుటకు నిర్దేశించెను.

6) వాషింగ్టన్ వ్యక్తిత్వము, గుణగణములు : వలస సేనాపతిగా జార్జి వాషింగ్టన్ ప్రదర్శించిన ధైర్యసాహసములు, వ్యక్తిత్వము, గుణగణములు వలసల విజయమునకు దోహదము చెసెను. వాలిఫోర్ట్‌లో తలదాచుకున్న వలసల సైన్యము తిండి లేక బాధపడుచున్నపుడు వాషింగ్టన్ శక్తియుక్తులే కార్యదీక్ష వలస సైన్యమునకు అండగా యుండెను. దీని తోడు వాషింగ్టన్ సైన్యము యొక్క బలము బ్రిటన్ తక్కువగా అంచనా వేసెను. ఏనాడు వాషింగ్టన్ చావుదెబ్బతీయుటకు బ్రిటీష్ సేనానులు ధృడముగా వ్యవహరింపలేదు. పైగా పెట్రియార్స్ వలసలకు అండగా ఉండి బ్రిటీష్ సైనికులు, లాయాలిస్ట్‌లు సాధించిన విజయములను వమ్ము చేసిరి.

## పాఠం - 2

## కాన్ఫెడరేట్ ప్రభుత్వము మరియు నూతన రాజ్యాంగము

**2.1 : లక్ష్యం :-**

అమెరికా స్వాతంత్ర్య యుద్ధానంతరం కాన్ఫెడరేట్ ప్రభుత్వము నూతన రాజ్యాంగంను తయారు చేసుకొనిన విధానము మరియు అధ్యక్షులుగా వచ్చిన జార్జివాషింగ్టన్ & జాన్ ఆడమ్స్ పాలనా విధానమును తెలుసుకొనుట ఈ పాఠం లక్ష్యం

2.2. కాన్ఫెడరేట్ ప్రభుత్వ విదేశాంగ విధానము

2.3. నూతన రాజ్యాంగ ఆవిర్భావ విధానం

2.4. అమెరికా అధ్యక్షులుగా - జార్జి వాషింగ్టన్ & జాన్ ఆడమ్స్

విప్లవకాలంలో తొలిరోజులో ఎట్టి రాజకీయ ఆర్థిక, సాంఘిక ఆదర్శము గల ప్రభుత్వ వ్యవస్థ నడవవలెను. విషయముపై అమెరికన్‌లలో తీవ్రవివాదములు తలెత్తెను. ఈ వివాదములను రెండు వర్గములుగా విభజింపవచ్చును అవి ఏమనగా : (1) ప్రజాస్వామ్య వర్గము (లేక) తీవ్రవాద వర్గము (లేక) వ్యవసాయ వర్గము. ఈ వర్గమునకు ముఖ్య నాయకులు శామ్ ఆడమ్స్, పాట్రిక్ హెన్రీ, థామస్ జపర్సన్, ఆండ్రూ జాక్సన్, (2) ధనిక వర్గము (లేక) సంప్రదాయక వర్గము (లేక) పారిశ్రామిక వర్గము. ఈ వర్గమునకు ముఖ్యనాయకుడు అలెగ్జాండర్ హామిల్టన్. ఈ ఇరు వర్గములకు రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయములపై పెక్కు అభిప్రాయ భేదములు కలవు.

**1. రాజకీయ ఆదర్శముల సంఘర్షణ:**

(ఎ) ప్రజాస్వామ్య వాదుల వాదన : ప్రజాస్వామ్యవాదులు, సహజ వాక్కుల సిద్ధాంతమునకు ప్రభావితులైన వ్యక్తి స్వేచ్ఛ, వ్యక్తి ఔన్నత్యమునకు అత్యంత ప్రాధాన్యమిచ్చిరి. వారి రాజకీయ భావము లేమనగా : (1) ప్రభుత్వము ప్రజలందరిది. అందువలను దాని నిర్వహణలో అందరికీ భాగముడవలెను. ధనిక వర్గమును ఎట్టి ప్రత్యేక హక్కులుండరాదు. (2) ప్రజలందరికి రాజకీయ హక్కు లుండవలెను (3) ఆర్థిక స్వేచ్ఛ లేనిదే రాజకీయ హక్కులను భావించులు దుర్లభము గనుక ప్రభుత్వము ప్రతి వ్యక్తి కొంత ఆస్థిని కల్గియుండునట్లు తన విధానమును రూపొందించుకొనవలెను. (4) ప్రభుత్వ మెల్లప్పుడు సామాన్య పౌరుని యోగక్షేమములను శ్రద్ధతో గమనింపవలెను. (5) ప్రజాస్వామ్య మనుగడ చట్టబద్ధమైన పరిపాలను అవసరము. ప్రభుత్వ యంత్రాంగము సామాన్య ప్రజల అదుపులో నుండవలెను. (6) అధికారి కేంద్రీకరణము అనగా పటిష్టమైన కేంద్రప్రభుత్వము ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదము. (7) రాష్ట్రములకు పూర్తి స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికారముండవలెను.

(బి) సాంప్రదాయక వర్గవాదుల వాదన : ఐరోపాలో అనాదిగానున్న పాలనావ్యవస్థకు ప్రభావితులై ధనిక లేక పారిశ్రామిక వర్గమే సాంప్రదాయక వర్గవాదులు. వీరి రాజకీయ భావము లేమనగా : (1) సాధారణముగా సామాన్య ప్రజలు అజ్ఞానులు, క్రమశిక్షణ లేనివారు. అట్టివారు ప్రభుత్వ భాగస్వాములైన వ్యక్తి హక్కులు, నాగరికతా ప్రమాణములు, సభ్యత నాశనమగును. దేశ ప్రగతి కుంటుపడును (2) మెజారిటీ పాలన లేక మూక పాలన ధనవంతుల దోచుకొనుటకు ఉపయోగపడును (3) కనుక సంపన్నులైన, విజ్ఞానవంతులైన కులీనులే ప్రభుత్వ పాలనను నిర్వహింపవలెను. (4) అధికార కేంద్రీకరణ అనగా పటిష్టమైన కేంద్ర ప్రభుత్వము అవసరము. (5) రాష్ట్రములకు సాధ్యమైన తక్కువ అధికారములుండవలెను. రాష్ట్రములపై కేంద్ర ప్రభుత్వాధికారము యుండవలెను. (6) ఇట్టి కులీనుల పాలనలో వర్తక, వాణిజ్యములు, పరిశ్రమలు ప్రోత్సహింపబడ దేశ ప్రగతి సాధింప వీలగును.

**(2) ఆర్థిక ఆదర్శములు సంఘర్షణ :-**

(ఎ) ప్రజాస్వామ్య వాదుల వాదన :- (1) ప్రతి వ్యక్తికి ఆర్థిక స్వేచ్ఛ యుండవలెను. (2) ప్రతి వ్యక్తికి ఆస్తి యుండవలెను లేదా ఆర్తినార్జించు అవకాశములైనను యుండవలెను. (3) పెద్ద పెద్ద ఎస్టేటులను బీదవారికి పంపకము చేయబడునట్టి శాసనములు చేయవలెను. (4) సామాన్యులు పశ్చిమ ప్రాంతములందు స్థిరపడుటకు అనవుగల శాసనములు చేయవలెను. (5) ఋణగ్రస్థులు

తమ అప్పులను సులభముగ, త్వరితముగా తీర్చుకొనుటకు అనువైన ఆర్థిక విధానము ప్రభుత్వము చేపట్టవలెను. (6) వ్యాపారస్థులకు, పెట్టుబడిదారులకు ప్రత్యేక ఆర్థిక హక్కులుగాని, సదుపాయములుగాని యుండరాదు.

**(బి) సాంప్రదాయక వర్గవాదుల వాదన :-** (1) దేశసంపద ధనికుల చేతిలో కేంద్రీకృతమై యుండవలెను. (2) సంపన్నుల, వ్యాపారస్థుల పారిశ్రామికవేత్తల ఆస్తిహక్కులు కాపాడి సర్వదా వారి శ్రేయస్సుకు ప్రభుత్వము కృషి చేయవలెను. (3) పశ్చిమ ప్రాంత విస్తరణలో చట్టా వ్యాపారస్తులకు (Speculators) తగు వసతులు కల్పింపవలెను (4) వర్తక వాణిజ్యాభివృద్ధికి, భారీ పరిశ్రమల పురోగతికి ప్రభుత్వము ఆస్తులు ఇచ్చుట ద్వారా విధించుట ద్వారా నౌకాశాసనములను ప్రశ్నించుట ద్వారా ప్రభుత్వం కృషి చేయవలెను.

**(3) సాంఘిక ఆదర్శముల సంఘర్షణ :-**

(ఎ) ప్రజాస్వామ్యవాదుల వాదలు :- సహజ సిద్ధముగా మానవుడు స్వేచ్ఛాజీవి, సద్గుణ సంపన్నుడు, మానవులందరూ సమానులే, ప్రతివ్యక్తికి ఆర్థిక, రాజకీయ పౌరస్వేచ్ఛలుండవలెను. వర్గహక్కులుండరాదు. ప్రతి మానవుడు కష్టజీవిగా బ్రతకవలెను. మానవుని మహోన్నత సృష్టి పర్యవసానమే నవసమాజ నిర్మాణము.

(బి) సాంప్రదాయక వర్గవాదుల వాదన :- సామాన్య మానవుడు విజ్ఞాన రహితుడు, క్రమశిక్షణ లేనివాడు. ఇట్టివాడు సంఘమునకు చీడపురుగు. కనుక మేధావంతులైన సంపన్నులే నవసమాజమనకు సృష్టికర్తలు. కనుక సంఘ శ్రేయస్సుకు సంపన్న వర్గమవసరము.

**భావ సంఘర్షణ ఫలితములు :-**

ఇట్టి భావ సంఘర్షణ అమెరికన్‌లలో తీవ్ర రాజద్వేషములను, అనైక్యతను ప్రోత్సహింపక, ఆ రెండింటిలోని మేలి కలయికను జోడించి ఆ. సం.రా. ల ప్రగతికి పటిష్టతకు దోమదము చేయుట యుదాహారము. ప్రజాస్వామ్యవాదుల వాదన ఫలితముఆ అ. సం.రాలు ప్రజాస్వామ్య దేశముగా ఆవిర్భవించి, ధనిక బీధవర్గముల మధ్య గల అడ్డుగోడలను తొలగించి సాంఘిక, రాజకీయ ఐక్యతను పెంపొందించుటకు దోహదము చేసెను. స్నేహపూరితమైన భావ సంఘర్షణ ఎంతటి మేలు చేకూర్చునో అ. సం.రా.లు విదితము చేయుట అబ్బురము.

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము కొనసాగుచ్చున్న సమయమునే, 1775లో ఫిలడెల్ఫియాలో సమావేశమైన ద్వితీయ కాంటినెంట్ మహాసభ, (స్వాతంత్ర్య తీర్మానము ఆమోదమునకు ముందుగా) అమెరికాకు ఒక నూతన రాజ్యాంగమును రూపొందించుటకు ఒక కమిటీని నియమించెను. ఈ కమిటీ 1777లో ఒక నూతన రాజ్యాంగమును ("Articles of Confederation") రూపొందించెను. ఈ నూతన రాజ్యాంగ నిర్మాత జాన్ డికెన్‌సన్. ఈ రాజ్యాంగము వలసల ఆమోదమునకు పంపబడెను. పశ్చిమ ప్రాంత విషయమై తలెత్తిన అభిప్రాయ భేదముల వలన వలసలు ఈ రాజ్యాంగమును ఆమోదించుటకు నాల్గు సంవత్సరాలు పట్టెను. తుదకు వలసలున్నియు 1781, మార్చి ఒకటవ తేదీ నాటికి దీనిని ఆమోదించినవి. పశ్చిమ ప్రాంతమంతయు కాన్‌ఫెడరేట్ ప్రభుత్వ ఆధీనమందుంచుటకు అంగీకరించినవి.

**కాన్ ఫెడరేట్ ప్రభుత్వము - ముఖ్య లక్షణములు :-**

అధికార కేంద్రీకరణలో విశ్వాసము లేక రాష్ట్రములకు ఎక్కువ అధికారము శ్రేయవలెనను ఆశయములో ఈ రాజ్యాంగము రూపొందించబడినది. ఈ రాజ్యాంగము అమెరికాలోని 13 రాష్ట్రములను "పటిష్టమైన స్నేహసమితి"గా (FIrm league of Friendship) తీర్చిదిద్దెను. అందరి ముఖ్యలక్షణము లేమనగా : (1) ప్రప్రథముగా అమెరికాకు ఒక కేంద్రప్రభుత్వము అనగా కాన్‌ఫెడరేట్ ప్రభుత్వము ఏర్పడెను. దీని అధికారములు విదేశ వ్యవహారము, రక్షణ, ఋణ సేకరణ, అంతర్‌రాష్ట్ర వివాదముల పరిష్కారము మువానికే పరిమితమయ్యేను. (2) ఈ ప్రభుత్వమునకు అమెరికా దేశమంతటికి పన్నులు విధించు హక్కుగాని (Right to tax) వాణిజ్యపరమైన శాసనములు (Right to regulate trade) చేయు హక్కుగాని లేకపోవుట విశేషము. (3) ఈ ప్రభుత్వ నిర్వహణకు అగు ఖర్చును వివిధ రాష్ట్రముల నుండి వసూలు చేసికొనవలెను. ఏ రాష్ట్రము ఎంత చెల్లింపవలెనో కాన్‌ఫెడరేట్ ప్రభుత్వము నిర్ణయించును. (4) ఈ ప్రభుత్వ అధికారములన్నియు "కాంగ్రెస్" అను సంస్థలో (శాసనశాఖ అనవచ్చును) నుండును. ఈ కాంగ్రెస్ నందు 13 రాష్ట్రముల ప్రతినిధులు సభ్యులుగా ఉందురు. ఒక్కొక్క రాష్ట్రమునకు ఒక్కొక్క ఓటు ఉండును. ముఖ్యమైన నిర్ణయములు గైకొనుటకు తొమ్మిది రాష్ట్ర ప్రతినిధుల అంగీకారముండవలెను. ఈ ప్రభుత్వమున కార్యనిర్వహకశాఖ గాని,

న్యాయశాఖ గాని లేవు. (5) ఈ రాజ్యాంగ సూత్రములను సవరించుటకు అన్ని రాష్ట్రములు (13) ఏకగ్రీవ ఆమోదము కావలెను.

**కాన్ఫెడరేట్ ప్రభుత్వము సాధించిన విజయములు (లేక) ఎదుర్కొనిన సమస్యలు :-**

కాన్ఫెడరేట్ ప్రభుత్వము ఎదుర్కొనిన సమస్యలలో ముఖ్యమైనవి :

(1) ఆర్థిక సమస్య (2) పశ్చిమ ప్రాంత సమస్య.

**(1) ఆర్థిక సమస్య :-** స్వాతంత్ర్య యుద్ధకాలము, యుద్ధానంతరము అమెరికా ఎదుర్కొనికి క్లిష్ట సమస్య ఆర్థిక దుస్థితి యుద్ధము వలన చితికిన అమెరికా ఆర్థిక దుస్థితిలోనై అప్పుల పాలయ్యెను. క్రీ.శ.1763 నాటికి అమెరికా ఋణము దాదాపు 34 మిలియన్ డాలర్లు. ఇట్లుండ దేశీయ, విదేశీయ వాణిజ్యము సైతము అనేక ఇబ్బందులకు గురియయ్యెను. ఇట్టి స్థితిలో కాన్ఫెడరేట్ ప్రభుత్వము ఆర్థిక దుస్థితికి అధిగమించుటకు అనేక చర్యలు గైకొనెను.

(ఎ) ఐరోపా ఖండములోని ముఖ్యమైన దేశములతో అనగా ఫ్రాన్స్, స్వీడన్, ప్రష్యా, హాలండ్ మొదలగున వానితో వాణిజ్య ఒప్పందములు చేసికొనెను.

(బి) ప్రాచ్య దేశములకు, మధ్యధరా ప్రాంత దేశములకు నూతన మార్గము అన్వేషించి, వ్యాపార సంబంధములను పెంపొందించెను. 1784-85 సంవత్సరములో చైనా దేశమునకు "Empress of China" అను వాణిజ్య నౌకను పంపెను.

(సి) బ్రిటీష్ పశ్చిమ ఇండియా దీవులలో వర్తక, వ్యాపారములను బ్రిటన్ నిషేధించినను, అమెరికన్‌లు దొంగ వ్యాపారము ద్వారా తమ అవసరములు తీర్చుకొనిరి.

(డి) రాష్ట్రములు అనుసరించి రక్షణ విధానము (Policy of Protection) వలన దేశీయ పరిశ్రమలు అభివృద్ధి చెందినవి. వివిధ రాష్ట్రముల మధ్య స్వేచ్ఛా వ్యాపారము కొనసాగించుటకు అనేక చర్యలు గైకొనబడెను.

(ఇ) వివిధ రాష్ట్రముల మధ్య రవాణా సౌకర్యములు నెలకొల్పుటకు రహదారులు వంతెనలు నిర్మించుటకు అనేక చర్యలు గైకొనబడెను.

(యఫ్) మొట్టమొదటిసారిగా ఫిలడెల్ఫియా, న్యూయార్క్, బోస్టన్‌లందు వాణిజ్య బ్యాంకులు స్థాపించబడెను.

**2. పశ్చిమ ప్రాంత సమస్య :-** కాన్ఫెడరేట్ ప్రభుత్వము ఎదుర్కొనిన జఠిల సమస్య పశ్చిమ ప్రాంత లేక వ్యాపార ప్రాంత సమస్య.

విప్లవకాలమున, విప్లవానంతరము వివిధ వలసలలో ప్రజలు తండోపతండములు ఆపలేచియన్ పర్వతశ్రేణుల దాటి పశ్చిమముగా తరలివెళ్ళిరి. ఈ ప్రాంతంలో ఓహైయో (ohio) నదికి వాయువ్యముగా, మిసిసిపి నదికి తూర్పుగా మహాసరస్సులకు దక్షిణముగా నున్నది. ఈ ప్రాంతమంతయు కాన్ఫెడరేట్ ప్రభుత్వ ఆధీనములోనికి వచ్చుటచే ఈ ప్రాంతమును రాజకీయముగా ఎట్లు వ్యవస్థీకరింపవలెను. ఆ భూములను ఎట్లు కేటాయింపవలెనను సమస్య ఉత్పన్నమయ్యెను. దీనిని పరిష్కరించుటలో కాన్ఫెడరేట్ కాంగ్రెస్ విజ్ఞతతో విజయవంతమైన మూడు చట్టములను జారీ చేసెను అని ఏమగా : (ఎ) జఫర్సన్ చట్టము (బి) 1785 భూ చట్టము (Land ordinance act of 1785) (సి) వాయువ్య ప్రాంత ఆర్డినెన్సు చట్టము, 1787 (North west ordinace act of 1787).

**(ఎ) జఫర్సన్ చట్టము - 1784 :-** జఫర్సన్ సూత్రముల ప్రాతిపదికగా కాంగ్రెస్ 1784లో ఒక చట్టమును చేసెను. ఈ చట్టప్రకారము పశ్చిమ ప్రాంతవాసులకు స్వపరిపాలన ప్రసాదింపవలెనని, దానిని పది లేక అంతకంటె ఎక్కువ రాష్ట్రములుగా విభజింపవలెనని నిర్ణయించెను. ఈ ప్రాంతమంతయు ప్రజాస్వామ్య సూత్రముల ప్రకారము స్వేచ్ఛా భూమియని జఫరన్ అభిప్రాయము. కాని కాంగ్రెస్ చట్ట వ్యాపారస్థుల (Speculators) ప్రభావమునకు లోనై ఆర్థిక అవసరముల దృష్ట్యా జఫర్సన్ చట్టమునకు విరుద్ధముగా 1785 భూ చట్టమును ప్రవేశపెట్టెను.

**(బి) 1785 భూ చట్టము** (Land ordinance act of 1785) :- ఈ చట్టము ప్రకారము వాయువ్య ప్రాంతమున సర్వే చేసి దానిని 36 చ.మై. విస్తీర్ణము గల పట్టణములుగా విభజింతురు. ఇందు నాల్గు చ.మై. కాన్ఫెడరేట్ ప్రభుత్వ కార్యాలయమునకు 1 చ.మై. పాఠశాలలకు కేటాయింతురు. మిగిలిన 31 చ.మై. ఎకరము ఖరీదు డాలరుకు తగ్గకుండా బహిరంగ వేలమున అమ్ముదురు. కొనుగోలుదారులు కనీసము 640 ఎకరముల భూమికి తక్కువ లేకుండా కొనవలెను. ఈ నిబంధనలు నివాస మేర్పరచుకొన్న

వారికంటె (Settlers) చట్టం వ్యాపారస్థులకు లాభసాటిగా యున్నవి. ఈ నిబంధనల మేరకు కొంతభూమిని సర్వేచేసిన పిమ్మట కాంగ్రెస్ ఆర్థిక దుస్థితిని తక్షణమున అధిగమించుటకు సుమారు 15 లక్షల ఎకరముల భూమిని న్యూఇంగ్లండ్ రాష్ట్రవర్తకుల సంఘములకు అనగా ఓ హైయో కంపెనీ స్కోషియా కంపెనీ (న్యూయార్క్) న్యూజెర్సీ కంపెనీలకు ఎకరము 9 సెంట్లకు తక్కువ కాకుండా అమ్మివెసెను.

**(సి) వాయువ్య ప్రాంత ఆర్డినెన్స్ చట్టము** 1787 (North-west ordinance act of 1787) :- చట్ట వ్యాపార సంస్థలకు అమ్మిన పశ్చిమ లేక వాయవ్య ప్రాంతమునకు ఎట్టి ప్రభుత్వలుండవలెనో నిర్దేశించుటకు వాయవ్య ప్రాంత ఆర్డినెన్స్ చట్టము చేయబడును. ఈ చట్టము ప్రకారము వాయవ్య ప్రాంతము మూడు ప్రాంతములకు తక్కువ గాకుండా, ఐదు ప్రాంతములకు ఎక్కువ మూడు విభక్తమై అవి రాష్ట్ర ప్రతిపత్తిని పొందుటకు మూడు దశలు నిర్ణయింపబడెను. మొదటిదశలో ఇవి కాన్ఫడరేట్ ప్రభుత్వమును గుర్తించి ఒక గవర్నర్‌ను, కొంతమంది న్యాయాధిపతులనూ కల్గియుండును. రెండవదశలో 5000 మంది వయోజనలు కల్గిననాడు పరిమితి అధికారములు గల శాసనసభను ఎన్నుకొనవచ్చు. చివరి దశలో 60 వేల మంది జనాభా కల్గియుండిన సంయుక్త రాష్ట్రములతో సమానముగా రాష్ట్ర ప్రతిపత్తిని పొందవచ్చును.

ఈ చట్టముల మూలముగా అమెరికా వలస విధానములో నూతన పంథాన అనుసరించెను. వీని దృష్టిలో వలస అనునది జాతి (Nation) విస్తరణేకాని, చిరకాలముగా ప్రపంచము అనుసరించు వలస విధానము కాదు. ఇట్టి విధానము వలన తూర్పు, పశ్చిమ ప్రాంతాల మధ్య ఘర్షణ నివారింపబడి, క్రమముగా అమెరికా శాంతియుతముగా పశ్చిమ దిశకు వ్యాప్తి చెందుటకు వీలుకల్గెను.

**(3) వెర్మాంట్, కేంటకీ - టెన్నెసీ ఉధ్యమములు :-** కాన్ఫెడరేట్ ప్రభుత్వ ఆధీనములో లేని కొంతమంది వాయవ్య ప్రాంతవాసులు స్వయంపాలన కొరకు, స్వతంత్ర రాష్ట్ర ప్రతిపత్తి కొరకు ఉద్యమములు ప్రారంభించిరి. 1787లో వెర్మాంట్ ప్రాంత ప్రజలు ఎథన్ ఆలెన్ (Ethan allan) అతని సోదరుని నాయకత్వమున తిరుగుబాటు చేసి తను ప్రాంతమును రాష్ట్రముగా ప్రకటించుకొని, ఒక నూతన రాజ్యాంగము నేర్పాటు చేసికొనిరి. వెర్మాంట్‌లోని కొంతభాగము న్యూయార్క్ ఆధీన మందుండుట వలన, న్యూయార్క్, వ్యతిరేకత వలన దీనిని కాన్ఫెడరేట్ ప్రభుత్వము గుర్తింపలేదు. అటులనే కెంటకీ - టెన్నేసీలు సైతము వర్జీనియా ఉకేరోలినా ఆధీన మందుండట వలన, అచట ఉద్యమమున సైతము కాన్ఫెడరేట్ ప్రభుత్వము లెక్కచేయక వానిని గుర్తింపలేదు.

కాన్ఫెడరేట్ ప్రభుత్వ విదేశంగా విధానము :-

స్వాతంత్ర్య యుద్ధానంతరము సైతము కెనడా బ్రిటన్ ఆధీనమందున, ఫ్లారిడా, లుయిసియానాలు స్పెయిన్ ఆధీనమందున యుండుట వలన, స్వతంత్ర దేశముగా ఆవిర్భవించిన అమెరికా పశ్చిమ ప్రాంత విస్తరణలో ఐరోపా వాసుల సామ్రాజ్యవాదమును ఎదుర్కొనవలసి వచ్చెను.

**1. బ్రిటన్‌తో సంబంధములు :-** స్వాతంత్ర్య యుద్ధమున చావు దెబ్బతినిన ఇంగ్లండ్ ఏవ్విధముననైన అమెరికాను దెబ్బతీయుటకు ప్రయత్నించుండెను. అందుచే పారిస్ సంధి ప్రకారము అమెరికా లాయలిస్టులకు యిచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేదను మిషగా బ్రిటన్ డెట్రాయట్ మహాసరస్సులకు దక్షిణముగా నున్న కొన్ని స్థావరములను ఖాళీ చేయలేదు. పైగా స్థానికులకు దక్షిణముగా నున్న కొన్ని స్థావరములను ఖాళీ చేయలేదు. పైగా స్థానికులకు రెడ్ ఇండియన్‌లతో పొత్తు కుదుర్చుకొని తమ ఉన్ని వ్యాపారముతో వాయవ్య ప్రాంతమును తన ఆధీనమందుంచుకొనుటకు యత్నించు చుండెను. ఇంకనూ పారిస్ సంధి అమెరికాకు, బ్రిటిష్ వారికి ఈశాన్య సరిహద్దును నిర్ధిష్టముగా నిర్ణయింపలేదు. అనగా సెయింట్ క్రాయిక్స్ నదికి గల రెండు శాకలలో ఏ శాఖ నుండి సరిహద్దు రేఖ ప్రారంభమగునో నిర్ణయింపబడలేదు.

**2. స్పెయిన్‌తో సంబంధములు :-** స్వాతంత్ర్య యుద్ధమున అమెరికాకు అండగా నిలిచిన స్పెయిన్ స్వాతంత్ర్య యుద్ధానంతరము తమ వలస రాజ్య విస్తరణకు పరిరక్షణకు పశ్చిమ ప్రాంతమున అమెరికన్‌లకు సంకటముగా పరిణమించెను. పారిస్ సంధినందు అమెరికాకు స్పానిష్ ఫ్లొరిడాకు మధ్య సరిహద్దు నిర్ణయములో బ్రిటన్ అవకతవక పాత్ర వహించుట వలన, స్పెయిన్‌కు అమెరికాకు మధ్య సరిహద్దు వివాదం మేర్పడెను. అమెరికా ఆ సరిహద్దు 31 డిగ్రీల ఉ. అక్షాంశము వద్ద నుండవలెనుగా,

స్పెయిన్ ఈ సరిహద్దు 32 డిగ్రీల ఉ. అక్షాంశము వద్ద నుండవలెనని ఉద్ఘాటించెను, స్వాతంత్ర్య యుద్ధమున స్పెయిన్ ఏర్పరచుకొనిన సైనిక స్థావరములు అనగా నాచేజ్ (Natchez) మొదలగునవి తనకే చెందవలెనని కోరెను.

అటులనే పారిస్ సంధిలో మిసిసిపి నదీ ప్రాంతమున అమెరికన్‌లు స్వేచ్ఛగా వ్యాపారము చేసికొనుటకు అంగీకారము కుదిరినది. స్పెయిన్ లూయిసియానా, ఫ్లోరిడాను పొందుట వలన మిసిసీపీ నంది ప్రాంతమంతయు స్పానిష్ ఆధీనమందుండెను. అసలు బ్రిటన్‌కు మిసిసిపీ నదిలో ప్రవేశించు హక్కు లేదు. గనుక 1783 సంధిలో అమెరికాకు బ్రిటన్ ఈ హక్కును బదిలీ చేసెననుట బూటకమని స్పెయిన్ వాదన. అందువలన మిసిసిపీ నది మార్గములను అమెరికన్‌లకు మూసివేసెను. 1784లో కాన్ఫెడరేట్ ప్రభుత్వము ఇంగ్లండ్‌తో సంధి కుదుర్చుకొనుటకు జాన్ ఆడమ్స్‌ను పంపెను. ఇంగ్లండ్ ధృడవైఖరి వలన ఆప్రయత్నములు విఫలమయ్యెను. ఈ 1786లో జానెజే స్పెయిన్ ప్రభుత్వములో న్యూయార్క్ నందు ఒక ఒప్పందములో కుదుర్చుకొనెను. ఈ ఒప్పందములో స్పెయిన్‌తో వ్యాపారము చేయు అమెరికన్ వర్తకులకు కొన్ని రాయితీలు కల్పించి దానికి బదులు తాత్కాలికముగా మిసిసిపీనది యందు అమెరికన్‌లు ప్రవేశింపరాదని నిర్ణయింపబడెను. ఈ వార్త విన్నంతనే దక్షిణ, పశ్చిమ రాష్ట్రములలో తీవ్ర అలజడులు ప్రారంభమైన ఈ ఒప్పందము రద్దుకానిచో సంయుక్త రాష్ట్రముల నుండి విడిపోవుదమని కూడ హెచ్చరికలు వచ్చినవి అందువలను ఈ ఒప్పందము కార్యరూపము దాల్చలేదు.

కాన్ఫెడరేట్ ప్రభుత్వ పతనమునకు గల కారణములు (లేక) వైఫల్యములు :-

కాన్ఫెడరేట్ ప్రభుత్వము పశ్చిమ ప్రాంత సమస్యా పరిష్కారములోను, ఆర్థిక దుస్థితిని అధిగమించుటలోను కొన్ని విజయములు సాధించినను విదేశాంగ విధానము అనగా పశ్చిమ ప్రాంతమున; బ్రిటన్, స్పెయిన్ కార్యకలాపములను అరికట్టుటలో విఫలమయ్యెను. ఇంకనూ అనేక ఆంతరంగిక లోపముల వలన కాన్ఫెడరేట్ ప్రభుత్వము ఎనిమిది సంవత్సరముల కాలములోనే (1781-89) అంతరించిన కాన్ఫెడరేట్ ప్రభుత్వ పతనమునకు గల కారణము లేమనగా;

(1) కాన్ఫెడరేట్ ప్రభుత్వ పతనమునకు పన్నులు విధించి అధికారముగాని వ్యాపారము క్రమబద్ధము చేయు అధికారముగాని లేకపోవుట వలన అది బలహీనమైనది. దానికి కావలసిన నిధులు రాష్ట్రముల నుండి సక్రమముగా అందలేదు. ఆచరనలో ఈ రాష్ట్రములు సంవత్సరమునకు తమకు కేటాయించిన ధనములో సరాసరి ఆరవవంతు మాత్రమే చెల్లించెడివి.

(2) రాష్ట్రములకిచ్చిన విశేసాధికారముల వలన ఇది నామమాత్రమైన సమితిగా మారెను. రాష్ట్రములు తమ విస్తృత వర్తక, వాణిజ్యాధికారముల వలన పరస్పరము కలహింపసాగెను. కొన్ని రాష్ట్రములు పొరుగు రాష్ట్ర వస్తువులపై పన్నులు విధించెను. ఉదా:- కనెక్టికట్ నుండి వచ్చు వంట చెఱుకుపై, నూజెర్సీ నుండి వచ్చు కాబేజీపై న్యూయార్క్ కాన్ఫెడరేట్‌కు లేవు.

(3) కాన్ఫెడరేట్ ప్రభుత్వములోని సభ్యుల (రాష్ట్రముల) మధ్య సంఘీభావము సమైక్యత కొరవడెను. కనుకే ఇవి యన్నియు "ఇసుకత్రాటితో" బంధింపబడినవి వాషింగ్టన్ విమర్శించెను.

(4) పైగా అమెరికాను ఎదుర్కొనిన ఆర్థిక దుస్థితిని ఈ ప్రభుత్వము పూర్తిగా అధిగమించలేదు. తత్ఫలితమే 1786లో మెసాచుసెట్స్ నందు షేస్ తిరుగుబాటు.

**కాన్ఫెడరేట్ ప్రభుత్వ ప్రాముఖ్యము :-** ఈ ప్రభుత్వమున ఎన్నిలోపములున్నను ఇది నాడు, అంతకముందున్న వ్యవస్థల కంటె మిన్నయని () ఐరోపా ప్రభుత్వములతో పోల్చిన స్వర్గమునకు, నరకమునకు నున్నంత వ్యత్యాసము కందని థామస్ జఫర్సన్ అభిప్రాయము. ప్రథమ రాజ్యాంగముగా ఇందలి ప్రకరణలు రాష్ట్రముల సమైక్యత నశింపకుండ కాపాడగల్గెను. కాన్ఫెడరేట్ ప్రభుత్వ ఆవశ్యకతను గుర్తించునట్లు చేసెను. ఇవ్విధమైన ఇది అమెరికా రాజ్యాంగ పరిణామ చరిత్రలో ఒక గొప్ప మలపురాయి. ఆచార్యబైలీ మంటలతో చెప్పవలెనన్న "నేటి రాజ్యాంగమునకు ఇది ఒక ప్రథమ సోపానము" ("In the words of thomas A. Bailey", Significant stepping stone towards the Present Constitution).

అమెరికా రాజ్యాంగ నిర్మాణమునకు దోహదము చేసిన చారిత్రక సంఘటన లేమనగా :- (1) కాన్ఫెడరేట్ ప్రభుత్వ వైఫల్యములు, (2) ఫెడరలిస్టుల ఉద్యమము (3) నూతన ప్రభుత్వ ఆవశ్యకత, ఆర్థిక సమస్యలు, (4) డేనియల్ షేస్ తిరుగుబాటు, (5) అన్నా పోలీస్ పరిషత్, (6) ఫిలడెల్ఫియా పరిషత్ తీర్మానములు (7) రాజ్యాంగ ధృవీకరణ.

**1. కాన్ఫెడరేట్ ప్రభుత్వ వైఫల్యములు :-** కాన్ఫెడరేట్ ప్రభుత్వము అమెరికా ఎదుర్కొనిన ఆర్థిక దుస్థితి అనగా ఋణభారమున అధిగమించుటలోను, పశ్చిమ ప్రాంతమున బ్రిటన్, స్పెయిన్ దాడులను అరికట్టుటలోను, అంతరాష్ట్ర వివాదములు పరిష్కరించుటలోను పూర్తిగా విఫలమయ్యెను. పైగా కాన్ఫెడరేట్ రాజ్యాంగము బలహీనమైన కేంద్రప్రభుత్వము నేర్పాటు రాజ్యాంగ స్థానమున వేరొక నూతన రాజ్యాంగము లేక బలీయమైన కేంద్రప్రభుత్వము నేర్పాటు చేసికొనవలెననెడి అవశ్యకత ఏర్పెడిను.

**(2) ఫెడరిలిస్టుల ఉద్యమము :-** అమెరికా స్వాతంత్ర్య యుద్ధకాలము నుండి అమెరికాకు బలీయమైన కేంద్రప్రభుత్వము లేక ఫెడరల్ ప్రభుత్వము కావలెనని ఫెడరరలిస్టులు కోరుచుండిరి. ఈ ఫెడరలిస్టు నాయకులు జేమ్స్ మాడిసన్, అలెగ్జాండర్ హామిల్టన్, జాన్‌మార్షల్, మున్నగువారు. వీరు అమెరికా మనుగడకు స్వేచ్ఛకన్న క్రమశిక్షణ, ఐకమత్యము అవసరమని ఉద్ఘాటించిరి. యుద్ధానంతరము ఏర్పడిన కాన్ఫెడరేట్ రాజ్యాంగము ద్వారా అది సాధ్యమగునని వారు ఆశించిరి. దురదృష్టవశాత్తు కాన్ఫెడరేట్ ప్రభుత్వ తీరుతెన్నులు వారి ఆశలను అడియాసచేసెను. అంతట ఫెడరలిస్టులు కాన్ఫేడరేట్ రాజ్యాంగమును సవరించి పటిష్టమైన కేంద్ర ప్రభుత్వమున నెలకొల్ప నెంచిరి. కాన్ఫెడరేట్ రాజ్యాంగమును సవరించి పటిష్టమైన కేంద్ర ప్రభుత్వము నెలకొల్ప నెంచిరి. కాన్ఫెడరేట్ రాజ్యాంగ సవరణకు అన్ని రాష్ట్రముల ఆమోదము అవసరము గనుక, వారు ఆచరణలో దానిలో సాధింపలేకపోయిరి. అందుచే వారు తమ ఆశయముల కనుగుణముగా నూతన ప్రభుత్వమున నెలకొల్పుటకు ధృఢ సంకల్పులైరి.

**(3) నూతన ప్రభుత్వ ఆవశ్యకత - ఆర్థిక సమస్యలు :-** (ఎ) అంతర్ రాష్ట్ర, వివాదములను పరిష్కరించుటకు, (బి) దేశీయ నౌకాయానమును, వాణిజ్యమును, ఉత్పత్తులను రక్షించుటకు, (సి) పశ్చిమ ప్రాంతమున బ్రిటన్, కెనడాల దాడుల నుండి అమెరికాను రక్షించుటకు, (డి) మితిమీరిన ఋణభారమును, కాగితపు కరెన్సీ ముద్రణను అరికట్టుటకు ఒక సమర్ధవంతమైన, పటిష్టమైన ప్రభుత్వము అవసరము భావము సర్వదా వ్యక్తమయ్యెను.

విప్లవ కాలమున, విప్లవానంతరము అమెరికా తన దేశ ప్రజల నుండి, విదేశముల నుండి 1783 నాటికి దాదాపు 34 మిలియన్ డాలర్ల అప్పు చెప్పెను. చివరకు స్వాతంత్ర్య యుద్ధములో పోరాడిన సైనికులకు సైతము జీతభత్యములు చెల్లింప లేకపోయెను. అంతట వాషింగ్టన్ సైనికులను సమాధానపరచి వారికి ధనమునకు బదులు ప్రభుత్వము వద్ద నుండి ఋణపత్రములను (bonds) యిప్పించెను. కాన్ఫెడరేట్ ప్రభుత్వమునకు పన్నులు విధించి వివిధ రాష్ట్రముల మధ్య వాణిజ్యమును క్రమబద్ధము చేయు అధికారములు లేకపోవుట వలన ఈ ఋణములను తీర్చలేకపోయెను. రాష్ట్రములు తమ స్వీయ ప్రయోజనములకు దేశ ప్రయోజనములను బలి చేసెను. అందువలన 1788 సంవత్సరం నాటికి ఈ ఋణభారము 44 మిలియన్ డాలర్లకు పెరిగెను. సైనికుల కిచ్చిన ఋణపత్రములకు ప్రభుత్వము ధనమును చెల్లింపపోవుటచే వానిని స్పెక్యులేటర్లు తక్కువ విలువకు కొనుగోలు చేయుచుండిరి. దీనికితోడు యుద్ధము చివరి రోజులలో ప్రతిరాష్ట్రము బంగారము, వెండి నిధులతో నిమిత్తము లేకుండా అనేక మిలియన్ డాలర్ల కాగిపతు నోట్లను ముద్రించెను. ఈ కాగితపు నోట్ల చెలామణులు నిరుపయోగమగుట వలన వానికి బదులు బంగారము, వెండి వాడవలసి వచ్చెను. తత్ఫలితముగా ప్రజలు అనేక ఇక్కట్లు పాలైరి. ఆర్థిక స్వాతంత్రము లేనిదే ఏ రాజ్య మనుగడయైన దుర్లభమే కదా!

**(4) డేనియల్ షేస్ తిరుగుబాటు 1786 :-** మోసాచుసెట్స్ ప్రభుత్వ నిరంకుశ విధానముల వలన అందలి వ్యవసాయదారులు పన్నుల భారముతో క్రుంగిపోయిరి. ఈ పన్నులను చెల్లింపలేక తిరుగుబాటు తప్ప శరణ్యము లేక వారు మాజీ యుద్ధ సైనికుడైన డెనియల్ షేస్ నాయకత్వమున 1786లో తిరుగుబాటు చేసి స్ప్రింగ్ ఫీల్డులోని ప్రభుత్వ ఆయుధాగారముపై దాడి చేసిరి. ఈ తిరుగుబాటును జాతీయ సైన్యము అణచివేసినను, దీని ప్రభావము అమెరికా రాజకీయములపై ప్రసరించెను. ఈ తిరుగుబాటు అమెరికాలో అంతర్యుద్ధమునకు దారితీయునవి అమెరికన్‌లు బీతి చెందిరి తత్ఫలితముగా ఫెడరలిస్టుల ఉద్యమమునకు బలము చేకూరెను.

**(5) అన్నాపోలీస్ పరిషత్** (Annapolis Convention 1786) :- అంతర్ రాష్ట్రీయ వాణిజ్యమునకు సంబంధించిన సమస్యలను

చర్చించుటకు వర్జీనియా చొరవ మేరకు సంయుక్త రాష్ట్రముల ప్రతినిధుల సెప్టెంబరు, 1786లో మేరీలాండ్‌లోని అన్నాపోలీస్ నందు సమావేశమునకు హాజరైరి. వాణిజ్య సమస్యలనే గాక కాన్ఫెడరేట్‌లో రాజ్యాంగ ప్రకరణలు సైతము మార్చవలెనవి, అందు ఈ పరిషత్ ఎట్టి పరిష్కారము సాధింపలేక పోయెను. ఇట్టి క్లిష్ట పరిస్థితులలో న్యూయార్క్ వాస్తవ్యుడైన అలెగ్జాండర్ హామిల్టన్ ఈ వాణిజ్య సమస్యలనే గాక కాన్ఫెడరేట్‌లో రాజ్యాంగ ప్రకరణలు సైతము మార్చవలెనని, అందుకు మరియొక సమావేశము మరుసటి సంవత్సరము ఫిలడెల్ఫియా నందు ఏర్పాటు చేయుట మంచిదని సూచించెను. ఈ సూచనను కాన్ఫెడరేట్ కాంగ్రెస్ ఆమోదించి తదనుగుణముగా పదమూడు రాష్ట్రములకు ఆహ్వానములు పంపెను.

**(6) ఫిలడెల్ఫియా పరిషత్ తీర్మాణము** (May 25, 1787 to September 17, 1787) :- 1787 మే 25న ప్రారంభమైన ఈ సమావేశమునకు రోజ్ ఐలాండ్ రాష్ట్రము మినహా మిగిలిన 12 రాష్ట్రములు తమ ప్రతినిధులను పంపెను. ఈ సమావేశమునకు 55 మంది ప్రతినిధులు హాజరైరి. వీరిలో పెక్కురు సాంప్రదాయవాదులు, ధనికులు, మేధావులు. వీరిలో 81 సంవత్సరాల వయస్సు వాడైన బెంజిమెన్ ఫ్రాంక్లిన్ తప్ప మిగిలిన వారందరు యువకుడు (సరాసరి 44 సంవత్సరాల వయస్సు గలవారు) సమావస్త్రశమునకు హాజరైన ప్రతినిధులలో ముఖ్యులెవరనగా జార్జివాషింగ్టన్, జేమ్స్ మాడిసన్, బెంజిమన్ ఫ్రాంక్లిన్, జాన్ డికన్‌సన్, అలెగ్జాండర్ హమిల్టన్ మున్నగువారు. విప్లవములో ప్రముఖపాత్ర వహించిన థామస్ జఫర్సన్ ఫ్రాన్స్ నందు, జాన్ ఆడమ్స్ ఇంగ్లండ్ నందు, జాన్‌జీ స్పెయిన్ నందుండుటచే వారు ఇందు పాల్గొనలేదు.

**రాజ్యాంగ పరిషత్ :-**

ఈ సమావేశమునకు హాజరైన రాజ్యాంగ నిర్మాతలు (Founding Fathers) జార్జి వాషింగ్టన్ అధ్యక్షునిగా ఎన్నుకొనిరి. ఈ సమావేశమును గైకొనిన ముఖ్య నిర్ణయములే నూతన రాజ్యాంగముగా రూపొందెను. ఈ సమావేశము మే, 25-1787 నుండి సెప్టెంబరు, 17-1787 వరకు కొనసాగెను. నూతన రాజ్యాంగ నిర్మాణములో జేమ్స్ మాడిసన్ తన ప్రజ్ఞా విశేషములతో అద్వితీయమైన పాత్ర వహించెను.

(ఎ) పరిషత్ తీర్మానము :- నాటి సంయుక్త రాష్ట్రములకు అవసరమైన రీతిలో రాజ్యాంగమును నిర్మించుటకు వారు కొన్ని ముఖ్య తీర్మానములు చేసిరి. అవి ఏమనగా

**(1) బలీయమైన కేంద్ర ప్రభుత్వము :-** సమావేశమునకు హాజరైన పెక్కురు పటిష్టమైన కేంద్రప్రభుత్వము నేర్పాటు చేయుట తమ ప్రథమ కర్తవ్యముగా గుర్తించిరి. దేశమున శాంతి భద్రతలను కాపాడగల్గి, ఋణముల తీర్చి, ఆర్థిక ప్రగతిని సాధించగల్గి, విదేశములలో అమెరికా ప్రభావమును ఇనుమడింపచేయ కల్గిన ప్రభుత్వము కావలెనని వీరి అభిప్రాయము పటిష్టమైన కేంద్రప్రభుత్వమును రూపొందించుటకు రాష్ట్రముల సర్వసత్తాక అధికారమును నిర్మూలింపవలెనని హామిల్టన్ ఉద్ఘాటించెను. కాని కొందరు ప్రతినిధులు రాష్ట్రములకు సర్వసత్తాక అధికారమును తగుపాళ్ళలో నుండునటుల (అధికార విభజన ద్వారా) ఫెడరల్ వ్యవస్థను రూపొందించిరి.

**2. కొన్ని హద్దులకు పరిమితమైన అత్యధిక సంఖ్యాకుల ప్రజాస్వామ్యము సమతుల్యత :-** అత్యధిక సంఖ్యాక అనగా మూక ప్రజాస్వామ్యమున ఆస్తిహక్కులు అపహరింపబడుననియు, చైతన్యవంతమైన, ప్రాజ్ఞనాయకత్వము ధ్వంసము చేయబడునని వీరు భావించిరి. ప్రజాస్వామ్య లోపములైన అవివేకము, కలతలు వలననే అమెరికా అనేక క్లిష్టసమస్యలతో సతమతమగుచున్నదని, అట్టి లోపములను సరిద్దివలెనని వర్జీనియా ప్రతినిధియైన ఎడ్మండ్ రాండాల్ఫ్ ఉద్ఘాటించెను. అటులనే మాడిసన్ "అల్ప సంఖ్యాకులగు ధనవంతులను అధిక సంఖ్యాకుల బారి నుడి కాపాడుట" తమ ఆశయమను ప్రకటించెను.

వాస్తవముగా ప్రజాస్వామ్య విధానములోని లోపములను తొలగించుటే గాని దానిని రూపుమాపి దాని స్థానములో అధికారవాద (Authoritarian) వ్యవస్థను నెలకొల్పులు వీరి అభిమతము కాదు. సమాజమున నున్న అన్ని వర్గముల వారి అనగా బీద, ధనిక, ఋణగ్రస్తులు, అప్పులిఇ్చనవారు, వర్తకుల, ఉత్పత్తిదారులు, వ్యవసాయదారులు మున్నగు వారందరి వారు విశ్వసించిరి. ఆర్థిక ప్రయోజనముల సమతుల్యత (Balance) సాధించినప్పటీ వారికి రక్షణ చేకూరునని వారు విశ్వసించిరి ప్రతినిధిగా నుండవలెను. కాని ఒక వర్గమును హస్తగతము ప్రతినిధిగా నుండరాదని వారి విశ్వాసము. కనుక సమాజము ఒకే వర్గము

అధికారమును హస్తగతము చేసికొని వేరొక వర్గమును అణచుటను వారు వ్యతిరేకించిరి. సృష్టిలోని భిన్న సౌర (భౌతిక) శక్తులను సమతుల్యత ద్వారా భగవంతుడు సమన్వయ పరచునను న్యూటన్ సిద్ధాంతము ఈ రాజ్యాంగ నిర్మాతలపై ప్రసరించుటనే వారును భిన్న వర్గముల మధ్య సమతుల్యతను సాధింపు యత్నించిరి.

**3. అధికార పృధక్కరణ** (Sparation of Powers) :- ఫ్రెంచి తత్వవేత్తయుగా మాంటెస్క్యూ అధికార పృధకరణ సిద్ధాంతమునకు ప్రభావితులై, రాజ్యాంగ నిర్మాతలు ప్రభుత్వాంగములైన శాసనశాఖ, కార్య నిర్వాహక శాఖ, న్యాయశాఖ దేనికది స్వతంత్రముగా నుండవలెని భావించిరి. సహజముగా ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వతంత్రమైన న్యాయవ్యవస్థ ఉండవలెను. కాని బ్రిటీష్ పార్లమెంటరీ విధానము శాసనశాఖ కార్యనిర్వహక శాఖ దేనికది స్వతంత్రముగా నుండనక్కర్లేదని నిరూపించినను అమెరికన్‌లు దానిని పాటింపలేదు బహుశ కాన్‌ఫెడరేట్ ప్రభుత్వ అనుభవము వారిని పటిష్టమైన, స్వతంత్రమైన కార్యనిర్వాహకశాఖ అవశ్యకతను యుండవచ్చును.

**4. ద్విసభా విధానము - ప్రతినిధ్యము :-** కేంద్ర శాసనశాఖలో ప్రతినిధ్యము ఏ ప్రతిపదికపై నుండవలెను. అంశముపై వివిధ రాష్ట్రములో మధ్య వివాదము తలెత్తెను. ఏ ప్రాతిపదికపై పెద్ద రాష్ట్రమైన వర్జీనియా జనసంఖ్యను బట్టి ప్రాతినిధ్యముండవలెనని కోరగా, చిన్న రాష్ట్రమైన న్యూజెర్సీ (జనాభా ప్రాతిపది గాకుండా) అన్ని రాష్ట్రములను అనగా చిన్న, పెద్ద అను తారతమ్యము లేకుండా సమాన సంఖ్యలో ప్రాతినిధ్యముండవలెనని కొరెను. ఈ వివాదము తీవ్రరూపము దాల్చినపుడు కనెక్టికట్ రాష్ట్రము ఒక గొప్ప రాజీ పధకమును (Great Compromise) ను సూచించెను. ఈ రాజీ పధకము ప్రకారము అమెరికా శాసనసభలో ప్రజాప్రతినిధుల సభ (House of Representatives) సెనెట్ (Senete) అను రెండు సభలు యుండును. ప్రజా ప్రతినిధుల సభలో రాష్ట్రములకు జనసంఖ్యను బట్టి, సెనెట్‌లో ప్రతి రాష్ట్రమునకు సమాన సంఖ్యలో సభ్యత్వముండును. ఈ సూచనను సభ ఆమోదించెను.

**5. జనసంఖ్యా ప్రతినిధ్యము - నీగ్రోలు :-** ప్రజాప్రతినిధుల సభలో జన సంఖ్యను గణన చేయునపుడు నిగ్రో (బానిస)లను పరిగణలోనికి తీసికొనవలెనా లేదా అను వివాద ఏర్పడెను. నిగ్రోలను పరిగణలోనికి తీసికొనిన ఉత్తర రాష్ట్రముల జనాభా కంటె దక్షిణ రాష్ట్రముల జనాభా ఎక్కువగును ఇట్టి పరిస్థితులలో బానిసలను బట్టి ఎల్లప్పుడూ దక్షిణ రాష్ట్రముల వారికే ప్రజాప్రతినిధుల సభలో ఎక్కువ ప్రాతినిధ్యముండును. అందుకు ఉత్తర రాష్ట్రములు వ్యతిరేకించెను. తుదకు ఐదుగురు బానిసలను ముగ్గురుగా లెక్కించుటకు అంగీకారము కుదిరి ఈ వివాదము పరిష్కరింపబడెను.

**6. విదేశ వాణిజ్యము - సుంకములు :-** ప్రభుత్వము నౌకాయానమును అభివృద్ధి పరచి విదేశీ వాణిజ్యమును పెంపొందించుటకు, సుంకములు విధించుటకు, వాణిజ్యమును క్రమబద్ధము చేయుటకు అవసరమగు శాసనములను చేయవచ్చును. విషయముపై దక్షిణ రాష్ట్రములు అభ్యంతరము చెప్పెను. దక్షిణ రాష్ట్రముల వ్యవసాయక ఉత్పత్తులపై నిగ్రో వ్యాపారముపై సుంకములు విధించి తమకు నష్టము వాటిల్లునవి వారి భీతి, చివరకు ఉత్పత్తులపై సుంకములు విధింపబడవని దిగుమతి చేయబడిన బానిసలపై ఒక్కొక్కనికి పది డాలర్లు సుంకము మాత్రము విధింపబడునని లేదా 20 సంవత్సరముల వరకు నిగ్రోల దిగుమతిపై ఎట్టి ఆంక్షలుండవని నిర్ణయమయ్యెను.

**(బి) రాజ్యాంగ ధృవీకరణ సూత్రములు :-** కాన్ ఫెడరేట్ రాజ్యాంగమును దృష్టిలో నుంచుకొని అమలులోనికి రాజ్యాంగ నిర్మాతలు కనీసము తొమ్మిది రాష్ట్రముల ఆమోదించిన ఈ రాజ్యాంగము అమలులోకి వచ్చునని నిర్దేసించిరి. ఇంకనూ ఈ రాజ్యాంగము ఆమోదించుటకు రాష్ట్ర శాసనసభల విస్మరించి ప్రతి రాష్ట్రమున ఒక పరిషత్ (Convertion) ఏర్పాటు చేసెను. ఈ రాజ్యాంగ ముసాయిదా సెప్టెంబరు 17, 1787 కు పూర్తి అయ్యెను. ఈ రాజ్యాంగ ముసాయిదా 39 మంది ప్రతినిధులు సంతకము చేసిరి. 51 మంది ప్రతిధులలో 13 మంది మధ్యలో నిష్క్రమింపగా, ముగ్గురు మాత్రము తమ రాష్ట్రములు ఈ ముసాయిదాను అంగీకరింపవను భీతితో సంతకము చేయలేదు. ఈ రాజ్యాంగము రాజ్యాంగ నిర్మాతలందరిని సంతృప్తి పరచకపోయిన నాటి పరిస్థితులలో అంతకంటె మార్గాంతము లేదు. బెంజిమెన్ ఫ్రాంక్లిన్ దీనిపై సంతకమిడుచూ అన్నమాటలు గమనింపదగినవి. " ఇవి ఉత్తమోత్తమమైనది కాకపోయిన, ఇంతకంటె మంచి లేదు. కనుక నేను బెంజిమన్ ఫ్రాంక్లిన్ ("I Consent because expect

no better and because I am not sure that is not the best" - Benjamin Franklin)

**(సి) రాజ్యాంగ ధృవీకరణ :-** రాజ్యాంగము తయారైన పిమ్మట దీనిని రాష్ట్ర పరిషత్‌ల ఆమోదమునకు పంపెను. ఈ రాజ్యాంగమును తీవ్రవాదులైన పాట్రిక్ హెన్రి రిచర్డ్ హెన్రిలీ జార్జి హసన్ మున్నగువారు వ్యతిరేకించిరి. ఈ రాజ్యాంగమున ప్రాథమిక హక్కులు లేవని ఇది పెద్దవారిపై ధనవంతుల నిరంకుశ పాలన నేర్పాటు చేయుటకు పన్నిన కుట్రయాని వీరు ప్రచారము చేసిరి ఈ సవాల్‌ను రాజ్యాంగ నిర్మాతలు ఎదుర్కొనిరి ఇట్లు రాజ్యాంగమును సమర్థించువారు ఫెడరిష్టులుగను వ్యతిరేకించును. ఫెడరిస్టు వ్యతిరేకులు (Anti Federalists)గను ప్రసిద్ధి పొందిరి. ఈ ఉధ్యమములుండు ఫెడరిస్టులే విజయమును సాధించిరి ఇందుకు ముక్య కారణమేమనగా (ఎ) ఎడిసన్ హిమిల్టన్ (బి) నాటి ప్రముఖ వ్యక్తులైన బెంజిమన్ ఫ్రాక్లిన్ జార్జి వాషింగ్టన్ అండ దండలు వీరికుండుట వాషింగ్టన్ రాజ్యాంగము కావలెను లేక అనైతకత కావాలోనో (Constitition or disunion) నిర్ణయించుకోనుడు అని పిలుపు నిచ్చుట (సి) రాజ్యాంగ వ్యతిరేకులలో సమర్ధులైన నాయకులు ప్రచార సాధనములు లేకపోవుట మున్నగునవి. మొదట డెలవేర్ రాష్ట్రము రాజ్యాంగమును డిసెంబరు 1787న ధృవపరచెను కొన్ని రాష్ట్రములు అమెరికన్‌లకు ప్రాథమిక హక్కులను రాజ్యంగమును పొందుపరచ వీలేనను షరతుతో ధృవీకరించెను. 1791లో (Bill of Rights) అను పేరుట ఈ ప్రాథమిక హక్కులు రాజ్యాంగమున దోర్చబడెను. 1787, 1788 సంవత్సరంలో మరొక పది రాష్ట్రములు (పెన్సల్వేనియా న్యూజెర్సీ జార్జియా కనెక్షకట్ మోసాచుసెట్స్ దక్షిణ కెరోలినా న్యుహాంగ్ షైర్ వర్జినీయా న్యూయార్క్ మేరిహాండ్) రాజ్యాంగమును ధృవపరచెను. రాజ్యాంగము అమలులోనికి వచ్చుట తథ్యమని భావించి గత్యంతరము లేక మిగిలిన రాష్ట్రములైన ఉత్తర కెరోలినా (1789) రోడ్ మైండ్ 1790 మే 29 నాటికి రాజ్యాంగమును ఆమెదించెను. 1789 మార్చి 4వ తేదీన రాజ్యంగము అమలులోనికి వచ్చెను. జార్జి వాషింగ్టన్ అ. సం॥రా. ల తొలి అధ్యక్షుడయ్యేను.

**12 అ. సం.రా. ల నూతన రాజ్యాంగ ముఖ్య లక్షణములను వర్తింపుము**

అ.సం.రా.ల నూతన రాజ్యాంగము 1789 మార్చి నాల్గవ తేదీన అమలులోనికి వచ్చినది. ఇది పశ్చిమ గోళములోని ప్రజాస్వామ్య రాజ్యాంగములలో మొదటిది పేరెన్నికగన్నది విలువైనది.

ముఖ్యంక్షణములు :

**(1) లిఖిత రాజ్యాంగము :-** ఇది లిఖిత రాజ్యాంగము ఆధునిక కాలమున లిఖిత రాజ్యాంగములలో కైలోకడు ప్రాచీనమైనది. సంక్షిప్తమైనది. ఇందు ఏడు ప్రకరణములలో (Articles) కును నేటికి 26 సవరణలు చేయబడెను.

**(2) ధృఢ రాజ్యంగము:-** దీనిని సవరించుట కష్టము బహుళ ప్రపంచ రాజ్యాంగములన్నింటిలో కెల్లా ధృఢ (Rigid) మైనది.

**(3) సమఖ్య రాజ్యంగము :-** ఇది సమఖ్య రాజ్యాంగము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల మధ్య అధికార పంపిణి (Division of Powers) చేయబడెను రాజ్యాంగము కేంద్ర ప్రభుత్వ అధికారములను పేర్కొని మిగిలినవానిని రాష్ట్రములకు విడిచి పెట్టెను. దేశరక్షణ విదేశ వ్యవహారములు దేశీయ వాణిజ్యము పన్నులు విధించు అధికారము అంతర్ - రాష్ట్ర వాణిజ్యము మున్నగునవి కేంద్ర ప్రభుత్వ రెడ్ ఫెడరల్ ప్రభుత్వ పరిధిలో నుండును. విద్య ఆరోగ్యము రంగనాయ వివాహము మున్నగునవి రాష్ట్రముల పూర్తి అజమాయిషిలో నుండును. ఆ విశేషాధికారములు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండును.

(4) ప్రాథమిక హక్కులు :- రాజ్యాంగమున వ్యక్తి మౌలిక హక్కులను హామీ ఈయబడెను. తదనుగుణముగా 1791లో "Bill of Rights" అను పది ప్రాథమిక హక్కులు రాజ్యాంగమున పొందుపరచబడింది. అవియే వ్యక్తి తమ ప్రతికా ఆస్థి హక్కులు.

(5) రాజ్యాంగ ఆధిక్యత :- (Supremacy of the Constitution)

రాజ్యాంగమే రాజ్యమున సమున్నతి శాసనము దీనిని కేంద్రము గాని, రాష్ట్రముగాని అతిక్రమించుటకు వీలులేదు.

(6) ప్రజా సార్వభౌమత్వము (Popular Sovereignity):-

అమెరికా రాజ్యాంగము ప్రజాసార్వభౌమత్వమునకు అంకితమైనది. ఈ విషయమును రాజ్యాంగ ప్రస్తావనలో (Preamble) ఇమిడియున్నది. సంయుక్త రాష్ట్రములు ప్రజలయైన పోము పరివ్యర్ష సమఖ్యగా రూపొందించుటకు న్యాయమును స్థాపించుటకు ఆంతరంగికముగా శాంతి సౌభాగ్యములను నిశ్చపరచుకొనుటకు ఉమ్మడి రక్షణకు సాధారణ సంక్షేమమును

అభివృద్ధి చేయుటకు మాకు భావితరముల వారికి స్వేచ్ఛాశీస్సుల సమకూర్చుటకు ఈ రాజ్యాంగమును రూపొందించుకొనుటకు ఏర్పాటు చేసికొంటిమి.

**(7) రిపబ్లికానిజమ్ :-** ఆ. సం.రా. లు ఒక రిపబ్లిక్ దీని అధిపతి ఎన్నికైన అధ్యక్షుడు ప్రజలు నేరుగా అమెరికా అధ్యక్షుని ఎన్నుకోందురు రాష్ట్రము అందును రిపబ్లిక్‌ను ప్రభుత్వమై నున్నది.

**(8) ద్వంద్వ పౌరసత్వము :-** రాజ్యాంగము పౌరులకు ద్వంద్వ పౌరసత్వమును కలుగు చేసెను. ఒక అమెరికన్ అ.సం.రా.ల పౌరుడే గాక తాను నివసించు రాష్ట్ర పౌరుడు కూడా.

**(9) అధికార పృథక్కరణ** (Separation of Powers) :- మాండెస్క్యూ అధికార పృధిక్కరణ సిద్ధాంతము సాధ్యమైనంత వరకు రాజ్యాంగమున పాటింపబడినది. ప్రభుత్వరంగములు పరస్పరాధారములైన వ్యక్తి స్వేచ్ఛను హరించునని మంచి ప్రభుత్వ ప్రయోజనముల దృష్ట్యా వాటిని సాధ్యమైనంత వరకు మేలు చేయుట జరిగినది.

**(ఎ) కార్యనిర్వాహక రేఖ :-** ఈ శాఖకు దేశాధ్యక్షుడు అధిపతి ఇతడు సర్వాధికారి పాలన నిర్వహణలో తనకు సాయపడుటకు కార్యదర్శులను (మంత్రిమండలి) నియమించును దేశాధ్యక్షడు నేరుగా ప్రజలచే ఎన్నుకోబడును. రాష్ట్ర శాసనసభ్యులు ఎన్నుకోనిన నియోజక వర్గసభ్యులు (Electoral College) అధ్యక్షుని ఎన్నుకొనెను.

ఇతని పదవికాలము నాల్గు సంవత్సరములు. దేశాధ్యక్షుడు ఆయన కార్యదర్శులు కాంగ్రెస్ (శాసనసభ) నందు సభ్యులు కాదు దానికి బాధ్యత కలిగి యుండురు. కాంగ్రెస్ వీరిని విశ్వాసంహిత్య తీర్మానముల ద్వారా తొలగించుటకు వీలులేదు. సామాన్యముగా ఒక పార్టీ అధ్యక్షుడే దేశాధ్యక్షడుగను ఇతడు కాంగ్రెస్ చర్చలలో పాల్గొనడు కాంగ్రెస్‌ను రద్దుచేయరాదు.

**(బి) శాసన శాఖ :-** దీనిని కాంగ్రెసే అందురు. ఇందు రెండు సభలు కలవు (ఎ) ప్రజా ప్రతినిధులు సభ, (బి) సెనెటో సభ.

**(ఎ) ప్రజా ప్రతినిధుల సభ :-** ఇవి దిగువ సభ జనసంఖ్య ప్రాతిపదికగా ఆయా రాష్ట్ర ప్రజలు నేరుగా ఈ సభకు ప్రతినిధుల నెన్నుకొందురు. వీరి పదవికాలము రెండు సంవత్సరములల శాసన నిర్మాణములో ఈ సభ ప్రముఖ పాత్ర వహించెను.

**(బి) సెనెటో సభ :-** ఇది ఎగువ సభ సెనెట్ సభ్యులను రాష్ట్ర శాసనసభలు ఎన్నుకోనును. ప్రతి రాష్ట్రము (చిన్న పెద్ద అను తారతమ్యము లేకుండా) ఇద్దరు సభ్యులను ఈ సభకు ఎన్నుకోనును. ఇది శాశ్వత సభ వీరి పదవి కాలము ఆరు సంవత్సరములు ప్రతి రెండు సంవత్సరములకు 1/3వ వంతు సభ్యులు పదవి విరమణ చేయుదురు. ఖాళీయైన స్థానములు భర్తి చేయబడును. ఇందు మేధావులు అనుభవజ్ఞులు యుందురు. దానికి విస్తృత అధికారములు కలవు.

**(సి) న్యాయశాఖ :-** సుప్రీంకోర్టు కాంగ్రెస్ నెలకొల్పి ఇతర న్యాయస్థానములు ఈ శాఖ పరిధిలోనివి సుప్రీంకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తిని ఎనిమిది మంది ఇతర న్యాయమూర్తులను దేశాధ్యక్షుడు సెనెట్ అనుమతితో నియమించెను. సుప్రీంకోర్టు తీర్పు అంతిమ నిర్ణయము. రాజ్యాంగమును రక్షించు బాధ్యత దీని ప్రధాన విధి జాతీయ అంతర్ రాష్ట్రము వివాదములలో తీర్పు లిచ్చును. రాష్ట్ర న్యాయాధిపతులు. కేంద్ర శాసనములను దృష్టిలో నుంచుకొని తీర్పులివ్వవలెను. న్యాయమూర్తులు అవినీతికి పాల్పడెనను వారు రాజ్యాంగ విరుద్ధముగా వ్యవహరించినను వారిని పదవి నుండి తొలగించుటకు గల అధికారము రాజ్యాంగమును కలదు. సుప్రీంకోర్టు తీర్పులలో న్యాయ సమీక్షాధికారము (Judicial Review) మహత్తరమైనది.

**(10) నిరోధ సమతుల్యత పద్ధతి** (System of checks and balances)

ప్రభుత్వాగముల మధ్య గల సాన్నిహిత్యమును గుర్తించి ఒక అంగము మరొక అంగమును అదుపులోనుంచు నిరోధ సమత్యుల్య విధానమును రాజ్యాంగ నిర్మాతలు ప్రవేశపెట్టిరి అది ఎట్లనగా : (ఎ) కాంగ్రెస్ ఆమోదించిన బిల్లులను అధ్యక్షుడు ఇటో చేయవచ్చును. (బి) ఉన్నత ప్రభుత్వోద్యోగులను నియమించు అధికారము అధ్యక్షునిదైనను ఆ నియమకములను సెనేట్ ఆమోదించవలెను అటులనే అధ్యక్షుడు విదేశములలో చేసికున్న ఒడంబడికలను సైతము సెనెట్ ధృవీకరింపవలెను, (సి) అధ్యక్షుడు సెనేట్ ఆమోదముతో సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించును, (డి) న్యాయశాల దేశధ్యక్షడు చర్యలను కాంగ్రెస్ శాసనములను సమున్నత శాసనమునకు విరుద్ధమని ప్రకటించవచ్చును. ఆ నిరోధ సమతుల్యములు పాలనలో నిరంకుశ ధోరణులను అరికట్టుటగు వ్యక్తి స్వేచ్ఛను పరిరక్షించుటకు ఉద్దేశింపబడినది.

**ముగింపు :-** అధ్యక్ష ప్రభుత్వ విధానము పరుచు రాజ్యాంగము ప్రజాసార్వభౌమాధికారములో ఇమిడి యున్నందున నేటికిని అ.సం.రా. లందు ప్రజాస్వామ్య వ్యవస్థ చెదరక నిలిచియున్నది. ఆచార్య యక్స్ లెర్‌హగ్ (Moxlerler) నుండినట్లే అమెరికన్ రాజ్యాంగ నిర్మాతలు రాజ్యంగమునెడి పాత్రను మేధాశక్తితో నింపినారు. కాలక్రమేణ ప్రజలకు రాజ్యాంగము మీద రాజ్యాంగ నిర్మాతలపైన గౌరవ ప్రతిపత్తులు అధికమైనవి.

నూతన రాజ్యాంగమును అనుసరించి జరిగిన ప్రపధమ ఎన్నికలలో అమెరికా స్వాతంత్ర్య యోధుడైన జార్జి వాషింగ్టన్ ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికైయ్యెను. జాన్ ఆడమ్ ఉపాధ్యక్షుడయ్యెను, అమెరికా సంయుక్త రాష్ట్రాల వలన చరిత్రలో ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నిక కాబడిన ఏకైక వ్యక్తి జార్జి వాషింగ్టన్. పదవీ వ్యామోహము లేని వాషింగ్టన్ తన నివాసమైన వెలేంట్‌వెర్న నుండి న్యూయార్క్ పట్టణమునకు తరలి వెళ్ళి అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలను స్వీరించుట ఒక నేరస్తుడు ఉరికంబంను ఎక్కనీయుట అని భావించెను. వాషింగ్టన్ న్యూయార్క్ నగరంలోని వాల్‌స్ట్రీట్‌లోని ఫెడరల్ హాలులో అ.సం.రా.ల తొలి ఉపన్యాసాలలో అమెరికన్‌ల స్వేచ్ఛను కాపాడుట, రిపబ్లికన్ ప్రభుత్వ భవితవ్యమును తీర్చిదిద్దుట తన గురుతర బాధ్యతయని నొక్కి వక్కాణించెను.

**జీవితము :-** పొడగరి, (6'2") స్ఫురద్రూపియైన జార్జి వాషింగ్టన్ వర్జీనియా రాష్ట్రములోని బ్రిడ్జెస్ క్రిక్ (Bridges greek) నందు ఫిబ్రవరి 22, 1732న జన్మించెను. పదకొండు సం॥ల ప్రాయముననే తండ్రిని కోల్పోయి మౌంట్ వెర్నెన్‌లో కొన్నాళ్ల సర్వేయర్‌గా పనిచేసెను. సప్తవర్ష సంగ్రాహము (French-Indian war) ఆంగ్లేయుల పక్షమున పోరాడి ఫ్రెంచి వారిని తరిమివేయుటలో ప్రముఖపాత్ర వహించెను. మాతృదేశముతో సంఘర్షణ ప్రారంభమైన తొలిరోజులలో ప్రథమ, ద్వితీయ కాంటినెంటల్ మహాసభలలో పాల్గొనెను. ద్వితీయ కాంటినెంటల్ మహాసభలో స్వాతంత్ర్య పోరాటమును నడిపించుట వలన సర్వసైన్యాధ్యక్షునిగా నియమితుడయ్యెను. అమెరికా స్వాతంత్ర్య పోరాటములో వాషింగ్టన్ సర్వసైన్యాధక్షుడుగా చేసిన సేవ అద్వితీయమైనది. ఇతనిలోని త్యాగనిరతి, నిస్వార్థసేవ, నిజాయితీ, పట్టుదల, స్వాతంత్ర్య పిపాసి, అమెరికన్‌లనే గాక సైనికులను సైతము ముగ్ధులచేసెను. కనుకనే సైనికులను కనీసము తినుటకు పరియగు ఆహారము గాని, కట్టుకొనుటకు తగు వస్త్రములుగాని లేకపోయినను వారు వాషింగ్టన్ వ్యక్తిత్వము వలననే బ్రిటిష్ వారితో పోరాడి విజయము సాధించిరి. ఇట్టి అమెరికా స్వాతంత్ర్య యుద్ధ విజేతయైన వాషింగ్టన్ పదవీ వ్యామోహము లేక, మానసికముగా, శారీరకముగా అలసట చెంది మౌంట్ వెర్నెన్ నందు విశ్రాంతిని కోరగా ప్రజలకోరిక ననుసరించి రాజ్యాంగ నిర్మాణ సభ అధ్యక్షుడుగా వాషింగ్టన్ కార్యనిరతుడై, తన ధర్మములను వీడక సమర్ధవంతముగా తన బాధ్యతలను నిర్వహించెను.

**వాషింగ్టన్ ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలు :-** తన కృషి వలన జనించిన అమెరికా పసిపాపను, పెంచి పెద్దవానిగా చేయు సంరక్షణా బాధ్యతలను వాషింగ్టన్‌కే అప్పగించుట - అమెరికన్‌ల విజ్ఞతకు నిదర్శనము. వాషింగ్టన్ పదవీ బాధ్యతలు స్వీకరించినవాడు అతని పదవి పూల పాన్పువలె గాక ముళ్ళశయ్యగా నుండెను. బహుశ అ.సం.రా.ల చరిత్రలో ఏ అధ్యక్షుడు కూడా వాషింగ్టన్ ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలను ఎదుర్కొనలేదు. అతడు ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలేమనగా : (ఎ) నూతన రాజ్యాంగమున పొందుపరచిన పెక్కు అంశము ప్రచురణలో ఏవ్విధమున పనిచేయునో తెలికుండెను. (బి) విప్లవ కాలము నుండి దిగజారిపోయిన ఆర్థిక వ్యవస్థను చక్కపరచుట, దేశ ఋణముల తీర్చుట ఒక క్లిష్ట సమస్యగా పరిణమించెను. (సి) వివిధ రాష్ట్రములను ఫెడరల్ ప్రభుత్వముతో బంధించు ఐక్యమత్యము సాధించుట, (డి) విదేశములలో అమెరికా స్వాతంత్ర మనుగడను గుర్తింపచేయుట.

**కార్యదర్శులు :-** రాజ్యాంగమున మంత్రిమడలి ప్రస్తావన లేకపోయినను దేశము ఎదుర్కొనిన సమస్యలను అధిగమించుటకు వాషింగ్టన్, సమర్థవంతులైన నిష్కళంకమైన, అవినీతికి అతీతులైన, నూతన రాజ్యాంగములో ప్రగాఢ విశ్వాసము గల కార్యదర్శులుగా నియమించెను. వారిలో ముఖ్యులెవరనగా: (ఎ) కోశాగార కార్యదర్శి - అలగ్జాండర్ హమెల్టన్; (బి) విదేశాంగ కార్యదర్శి - ధామస్ జఫర్సన్; (సి) రక్షణశాఖ కార్యదర్శి - జనరల్ హెన్రీనాక్స్; (డి) అట్నారీ జనరల్ - ఎడ్మండ్ రాండోల్ఫ్ మున్నగువారు. ఈ ఉన్నత పదవుల నియామకములో వాషింగ్టన్ (Anu Federalists) ను విస్మరించి పూర్తిగా ఫెడరలిస్టులను నియమించినను తీవ్ర

విమర్శకు గురియైనను, వాటికల పరిస్థితులలో అవి సమంజసమని, తప్పనిసరియని చరిత్రకారులు అభిప్రాయపడిరి. తొలిరోజులలో కాంగ్రెస్ రాజ్యాంగ నిర్మాణ సభగా, న్యాయశాఖ చట్టము, (Bill of Rights) వానిని రాజ్యాంగమున పొందుపరచెను.

**1. న్యాయశాఖ చట్టము** 1789 (Judiciary Act of 1789) :- నూతన రాజ్యాంగమున న్యాయపాలన నిర్వాహణ నిర్దిష్టముగా లేకపోవుట వలన, ఈ లోటును భర్తీ చేయుటకు అమెరికన్ కాంగ్రెస్ 1789లో న్యాయశాఖ చట్టమును చేసెను. చట్టము ప్రకారము దోశమునకంతటికీ ఒక ఉన్నత న్యాయస్థానము 13 రాష్ట్రాలకు 13 రాష్ట్ర (బిర్లా) న్యాయస్థానములు, మూడు సంచార న్యాయస్థానములు నెలకొల్పబడెను. సుప్రీం కోర్టు నందు ఒక ప్రధాన న్యాయమూర్తి, ఐదుగురు న్యాయమూర్తులు యుందురు. న్యూయార్క్ న్యాయవాదియైన జాన్ జే సుప్రీంకోర్టు ప్రథమ ప్రధాన న్యాయమూర్తిగా వాషింగ్టన్ నియమించెను. ఈ చట్టము రాజ్యాంగమును అత్యున్నత శాసనముగా నిర్దేశించి, దానిని అమలు పరచు గురుతర బాధ్యతను న్యాయమూర్తుల కప్పగించెను. ఈ సూత్రము ప్రకారము కాంగ్రెస్ గాని, రాష్ట్ర శాసన సభలు గాని రాజ్యాంగమునకు విరుద్ధముగా ఎట్టి శాసనములు చేసినను అవి చెల్లవని త్రోసి పుచ్చు అధికారము న్యాయమూర్తుల కీయబడెను. దీనినే న్యాయ సమీక్షా విధానమందురు. న్యాయ సమీక్షాధికారము 1791, 1792 లో ప్రారంభమై 1803లో "Marbury Vs. Modisom case" లో పరిపూర్ణతను పొందెను.

**2. ప్రాథమిక హక్కులు -** (Bill of Rights - 1791) :- నూతన రాజ్యాంగమును ఆమోదించుటకు కొన్ని రాష్ట్రములు ప్రాథమిక హక్కులు రాజ్యాంగమున పొందవలెనను నిబంధన పెట్టెను. తదనుగుణముగా కాంగ్రెస్ రాజ్యాంగమునకు 12 సవరణలు చేయగా, అందు పదింటిని మాత్రమే రాష్ట్రము ధృవీకరించెను. ఇదియే (Bill of Rights) గా గణనకెక్కెను. ఇందు మత స్వాతంత్ర్యము పత్రికా స్వాతంత్ర్యము, వాక్ స్వాతంత్ర్యము హక్కులు అమెరికన్‌లకు ప్రసాదించబడెను.

**3. ప్రథమ సుంకము చట్టము :-** నూతన ప్రభుత్వ ఖర్చులకు నిధులు సమకూర్చుటకు హామెల్టన్‌కు పూర్వము కాంగ్రెస్ 1789 జేమ్స్ మాడిసన్ చొరవ మేరకు దిగుమతులపై 8% సుంకమును విధించుచూ చట్టమందు చేసెను.

**అలగ్జాండర్ హామిల్టన్ - జీవితము :-** వాషింగ్టన్ అధ్యక్ష పదవీకాలములో అమెరికా అంతరింగక, విదేశాంగ విధానములపై ప్రగాఢ ప్రభావమును కల్గించిన ప్రముఖ వ్యక్తి అలెగ్జాండర్ హామిల్టన్ 1757లో బ్రిటీష్ పశ్చిమ ఇండియా దీవులలో నెవిస్ నందు జన్మించెను. కొన్నాళ్లు గుమస్తాగా పనిచేసినా పిమ్మట న్యూయార్క్ పట్టణము చేరి కింగ్స్ కళాశాలలో విద్యనభ్యసించి, న్యాయశాస్త్రము పట్టభద్రుడయ్యెను. తదుపరి వాషింగ్టన్ వద్ద కార్యదర్శిగా, ఆ తదుపరి కొన్నాళ్ళు న్యాయవాదిగా పనిచేసి విప్లవ కాలమున మార్క్‌టౌన్ యుద్ధమున సైన్యాధ్యక్షుడుగా అసమాన ధైర్య సాహసముల ప్రదర్శించెను. 1786 అన్నా పోలిస్ పరిషత్ నందున న్యూయార్క్ ప్రతినిధిగా పాల్గొనబడుటయే గాక, నూతన, రాజ్యాంగ రచనకు 1787లో ఫెలడెల్ఫియాలో సమావేశము ఏర్పాటు చేయవలెనని సూచించినదతడే. ఫిలడేల్ఫియా పరిషత్ నందు పటిష్టమైన కేంద్రప్రభుత్వ ఆవశ్యకతను ఉద్ఘాటించెను. తదుపరి వాషింగ్టన్ అధ్యక్షుని కాలములో కోశాగార కార్యదర్శిగా నియమింపబడెను. వాషింగ్టన్ కార్యదర్శులలో చిన్నవాడైనను తన ప్రజా నిశేషములతో, శక్తి సామర్థ్యములతో మిగిలిన కార్యదర్శులను సైతము మరుగున పడవైచి ప్రధానమంత్రివలె వ్యవహరించెను.

**హామిల్టన్ మూల సిద్ధాంతములు :-** హామిల్టన్ ధనికవర్గ కుటుంబమునకు చెందిన స్త్రీని వివాహమాడెను. ధనికులు, విజ్ఞానులైన కులీనుల పాలనే అమెరికాకు శ్రేయస్కరమని అతని విశ్వాసము. బ్రిటీష్ రాజకీయ ఆర్థిక వ్యవస్థల వలన ప్రభావితుడై, ఆర్థిక విధానములో ధనిక వర్గ శ్రేయస్సును పెంపొందించి, వారిని ఫెడరల్ ప్రభుత్వమునకు సన్నిహితుల చేసి వారి మద్ధతుతో నూతన ప్రభుత్వమునకు భద్రత, సుస్థిరత ప్రసాదింపనెంచెను.

**ఆర్థిక విధానము :-** అ.సం.రా.లు ఎదుర్కొనెన ఆర్థిక సమస్యలను అధికమించుటకు ధనిక వర్గ, పెట్టుబడిదారుల శ్రేయస్సును పెంపొందించుటకు హామిల్టన్ అనేక చర్యలు గైకొనెను. వానిలలో ముఖ్యమైనవేమనగా :- (1) ప్రభుత్వ ఋణములు తీర్చుట, (2) జాతీయ బ్యాంకు స్థాపన, (3) ఎక్సైజ్ సుంకము లేక విస్కీ తిరుగుబాటు, (4) రక్షణ సుంకము వీనిని ప్రవేశపెట్టుటలో ధామస్ జఫర్సన్, అతని అనుమాయల నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చెనను, హామిల్టెన్ తన శక్తియుక్తులచే వారిని సమాధాన పరచి చట్టములు చేసి, వాటిని పటిష్టవంతముగా అమలు పరచెను.

**(1) ప్రభుత్వ ఋణములు తీర్చుట :-** విప్లవ కాలమున, విప్లవానంతరము అమెరికా మిలియన్ డాలర్లు అమెరికన్ పౌరులకు, వదేశములకు ఋణపడియుండెను. అదికాక ఆయా రాష్ట్రములు 20 మిలియన్ డాలర్లు తమ రాష్ట్ర పౌరుల నుండి అప్పు తీసుకొనెను. ఈ అప్పులన్నింటిని ఫెడరల్ ప్రభుత్వము తీర్చివైచి ఆంతరంగికముగా ధనవంతుల విశ్వాసముగా, విదేశములలో పరపతిని చూరగొననెంచెను. ఫెడరల్ ప్రభుత్వము పన్నులను విధించి తద్వారా మొదటి ధనవంతుల ఋణముల చెల్లించి వారి వద్ద నూతన హామీపత్రముల ద్వారా ధనమును రాబట్టి, దానిని జాతీయ బ్యాంకు నందఋ మదుపు చేసి ప్రజలకు, ప్రభుత్వమునకు ఋణమునిచ్చు సదుపాయమును కల్పించెను. ఈ సదుపాయము వలన దేశమున నూతన పరిశ్రమలు, నూతన వ్యాపార సంస్థలు ప్రోత్సహింపబడి దేశాభివృద్ధికి దోహదము చేయునని హామిల్టన్ విశ్వాసము. కాని జేమ్స్ మాడిసన్, థామస్ జఫర్సన్ అతని అనుయాములు ఈ చర్యలను వ్యతిరేకించిరి. జేమ్స్ మాడిసన్ ప్రభుత్వ ఋణపత్రములను తీర్చుటలో అవి ఆ వ్యక్తులవో? విచారించి చెల్లింపవలెనని కోరెను, ఆచరణలో ఇది సాధ్యము కాదని ఎమిల్టన్ త్రోసిపుచ్చెను. రాష్ట్రముల ఋణములను ఫెడరల్ ప్రభుత్వము తీర్చవలెనున్న హామిల్టన్ ప్రతిపాదనను దక్షిణ రాష్ట్రములవారు అనగా జఫర్సన్ అనుయాములు వ్యతిరేకించిరి. ఇట్టి వ్యతిరేకతకు ముఖ్య కారణమేమనగా : (ఎ) వర్జీనియా మొదలగు రాష్ట్రములు తమ అప్పులను నాటికీ తీర్చెను. (బి) మోసాచుసెట్స్ వంటి రాష్ట్రములు పెద్ద మొత్తములో అప్పులు తీర్చవలసియున్నది. (సి) కొన్ని రాష్ట్రములు కొద్ది మొత్తమును మాత్రమే అప్పుగా కల్గియున్నవి. ఇట్టి పరిస్థితిలో ఫెడరల్ ప్రభుత్వ ఋణములు రాష్ట్రములు తీర్చుట సమంజసమే గాని, కొద్ది రాష్ట్రముల ఋణముల తీర్చుటకు అన్ని రాష్ట్రములపై పన్నులు విధించుట. అన్యాయమని దానిని వ్యతిరేకించిరి. పైగా ఈ చర్య ఉత్తర రాష్ట్రముల వారికి మేలు చేకూర్చునదిగా యుండుట వలన దక్షిణ రాష్ట్రముల వారు వ్యతిరేకించిరి. ఇవ్విధమున అమెరికా రాజధాని 1790లో ఫిలడెల్ఫియాకు, 1800లో వాషింగ్టన్ మారెను.

**2. జాతీయ బ్యాంకు స్థాపన :-** హామిల్టన్ కాలము నాటికి బోస్టన్, ఫిలడెల్ఫియా, న్యూయార్క్ రాష్ట్ర బ్యాంకులు మున్నను దేశమునంతటికి కేంద్ర బ్యాంకు లేదు. అందుకే (Bank of England) పద్ధతిలో ఆం.సం.రా. లకు ఒక జాతీయ బ్యాంకును ఏర్పాటు చేయవలెచెను. జాతీయ బ్యాంకు స్థాపనలోని ముఖ్య లక్షణములేమనగా:-

(ఎ) ప్రభుత్వ నిధులను ఇందు మదుపు చేయుట; ప్రభుత్వ ఖర్చులను దీని ద్వారా చెల్లించుట, (బి) వ్యాపారస్థులకు, పెట్టుబడి దారులకు అవసరమైనప్పుడు ఋణములు మంజూరు చేయుట, (సి) దేశ ఆర్థిక వ్యవస్థపై ఫెడరల్ ప్రభుత్వమునకు అధికారమును కల్పించుట, (డి) కాగితపు కరెన్సీని క్రమబద్ధము చేయుట మున్నగునవి ఈ బ్యాంకులోని మూలధనములో 1/5 వంతు ప్రభుత్వము ధనిక వర్గము పెట్టుబడి పెట్టినను అది ప్రభుత్వ అజమాయిషిలో ఉండును. ఈ Bank Bill ను సైతము జేమ్స్ మాజీ థామస్ జఫర్సన్ వారు దీనిని వ్యతిరేకించి అట్టి వ్యతిరేకతకు ముఖ్య కారణ మేమనగా (ఎ) ఈ బ్యాంకు వలన ధనవంతులకు, వ్యాపారస్థులకు ముఖ్యముగా ఉత్తమ ప్రాంతవాసులకు మేలు చేకూర్చుటకు ఉద్దేశింపబడినదని వ్యవసాయ ప్రధానమైన దక్షిణ రాష్ట్రములకు అన్యాయము జరుగునని వీరు భావించిరి. (బి) ఫెడరల్ ప్రభుత్వము జాతీయ బ్యాంకు ద్వారా బలపడి రాష్ట్రములను తన చేతిలో కీలుబొమ్మలుగా చేసికొనునని భీతిల్లిరి, (సి) జాతీయ బ్యాంకును గూర్చిన వివరణ నూతన రాజ్యాంగము నందు ప్రస్తావింపబడకపోవుట వలన అది రాజ్యాంగ విరుద్దమని వారు ఉద్ఘాటించిరి.

కాని హామిల్టన్ ఈ ఆరోపణలకు ఖండించుచూ సూచితాధికార సిద్ధాంతము ప్రకారము బ్యాంకు స్థాపించు అధికారము ప్రభుత్వమునకున్నదని అది రాజ్యంగ విరుద్ధము కాదని ఉద్ఘాటించెను. ఈ వాదోపవాదములలో వాషింగ్టన్ హామిల్టన్ వాదమును సమర్థించుటతో జాతీయ బ్యాంకు స్థాపనకు ఒక చట్టము చేయును.

**3. ఎక్సైజ్ సుంకము (లేక) విస్కీ తిరుగుబాటు :-**

ఫెడరల్ ప్రభుత్వము దేశ ఋణములను, దాని వడ్డీని తీర్చుటకు ఒక చర్యగా 1791లో విస్కీపై ఎక్సైజ్ సుంకమును విధించుచూ శాసనము చేసెను. ఈ సుంకము మూలముగా ప్రభుత్వ ఆదాయము పెరుగుటయే కాక పశ్చిమ ప్రాంతములలో ప్రభుత్వాధికారుల ధృఢతరము కాగలదని హామిల్టన్ విశ్వసించెను. కాని ఈ సుంకము వలన సిన్సల్వేనియా, వర్జినియా, ఉత్తర కోరోలినా పశ్చిమ ప్రాంతములలో విస్కీ తయారు చేయు సామాన్య రైతులు పన్నుల భారమునకు గురియైరి. ధనికులైన

పెట్టుబడిదారుల పారిశ్రామికవేత్తల పై ఎట్టి పన్నుల భారమునకు గురియైరి. సైనికులైన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలపై ఎట్టి పన్నులు విధింపక, పేదరికముతో అలమటించు సామాన్య రైతులపై పన్ను విధించుట అన్యాయమని వీరు తిరుగుబాటు చేసిరి. ఇదియే అమెరికా చరిత్రలో విస్కీ తిరుగుబాటుగా గణనకెక్కెను. ఈ తిరుగుబాటు నణచుటకు హామిల్టన్ ప్రోద్బలముతో రాష్ట్రముల నుండి సుమారు 15 వేల మంది సైనికులను రప్పించి ఈ తిరుగుబాటు నణచెను. ఈ సైనిక చర్యను పిచ్చుకపై బ్రహ్మాస్త్రమును ప్రయోగించినట్లన్నదని జఫర్సన్ విమర్శించెను.

కాని ఈ తిరుగుబాటు నణచుట వలన జాతీయ ప్రభుత్వమునకు పెక్కు లాభములు సమకూరెను. అవి ఏమనగా :-
(ఎ) జాతీయ ప్రభుత్వ ఆధీనములో లేని పశ్చిమ ప్రాంతముపై పన్ను విధించు అధికారము కేంద్రప్రభుత్వమునకు కలదని నిరూపించెను. కేంద్రప్రభుత్వమును ధిక్కరించిన వారిని ప్రభుత్వమును నిర్ధాక్షిణ్యముగా అణచివేయగలదని లామలిస్టులకు నూతన రాజ్యాంగ వ్యతిరేకులకు ఒక హెచ్చరిక చేసెను.
(బి) రాష్ట్రముల తోడ్పాటుతో ఈ తిరుగుబాటు అణచివేయబడుట వలన కేంద్ర, రాష్ట్రముల మధ్య సహకారము, అవగాహన, బంధము పెరిగెను.

ఇట్లా నూతన ప్రభుత్వము శాంతి భద్రతలకు భంగము కల్గించు ఎట్టి సవాళ్ళనైన నెదుర్కొనగలదని నిరూపించెను.
(4) సురక్ష సుంకము :- హామిల్టన్ ఆర్థికపథకములలో రక్షణ సుంకము ముఖ్యమైనది. అం. సం.రా.లలో నూతన పరిశ్రమలను స్థాపించుటకు దిగుమతులను నిరుత్సాహ పరచుటకు, నిరుద్యోగ సమస్యలను తీర్చుటకు, పరిశ్రమలను, వ్యవసాయమును సమన్వయ పరచి ఆర్థిక ప్రగతిని సాధించుటకు హామిల్టన్ రక్షణ పన్నుల విధానము ననుసరించెను. తత్ఫలితముగా కాంగ్రెస్ 1792లో రక్షణ పన్నుల చట్టమును జారీ చేసెను. దీని వలన దిగుమతులపై పన్ను 1789 చట్టము కంటె పెంచబడినెను. హామిల్టన్ ఆశించిన రీతిలో పెరగలేదు. తత్ఫలితంగా దేశీయ పరిశ్రమలకు రక్షణ సమకూరుటయే గాక, శైశవ దశలోనున్న పరిశ్రమలు కోలుకొని అభివృద్ధి చెందుటకు వీలు కల్గెను. ఈ చర్యను పారిశ్రామికవేత్తలే గాక పెక్కు మందికి ఉపాధి కల్గించునని సామాన్యులు సైతము ఆమోదించిరి.

**రాజకీయ పార్టీల అవతరణ :-**

రాజకీయ పార్టీల నందలి చెడులు దేశమునకు హాని కల్గించునని నూతన రాజ్యంగ నిర్మాతలు భావించెను. అలెగ్జాండర్ హామిల్టన్ థామస్ జపర్సన్‌ల మధ్య ఏర్పడిన రాజకీయ, ఆర్థిక, విదేశాంగ విధానములలోని విభేదములే అమెరికాలో రాజకీయ పార్టీల అవతరణకు దోహదము చేసెను. అలెగ్జాండర్ హామిల్టన్ అనుమయులుగను, ఫెడరిస్టులుగను, జఫర్సన్ అనుయాయులు రిపబ్లికన్‌లు గను వ్యవహరింపబడిరి.

**(1) ఫెడరలిస్టు పార్టీ:-** (ఎ) ఫెడరలిస్ట్‌లు ప్రజాస్వామ్యమునగా అరాజకత్వమని మూకపాలను యని విశ్వసించి, ధనికులు, విజ్ఞులైన కులీనులు ప్రభుత్వ పాలన నిర్వహింపవలెనని ఉద్ఘాటించిరి, (బి) ఆర్థిక విధానములు వ్యాపారస్థులకు పెట్టుబడిదారులకు, సంపన్నులకు మేలు చేకూర్చు విధముగా నుండవలెనని వారి విశ్వాసము. కనుకనే ఆర్థిక పథకములన్ని పెట్టుబడిదారులైన ఉత్తర ప్రాంతవాసులకు శ్రేయోదాయకముగా ఉండునట్లు రూపొందింపవలెను, (సి) విదేశాంగ విధానములో మాతృదేశమైన బ్రిటన్‌తో ధృఢతరమైన స్నేహబంధములు కల్గియుండవలెనని ఫ్రెంచి విప్లవమునకు వ్యతిరేకముగా బ్రిటన్‌కు మద్ధతునిచ్చి, ఫ్రెంచి వారిని దెబ్బతీయవలెనని ఉద్ఘాటించెను.

**(2) రిపబ్లిక్ పార్టీ :-** (ఎ) ప్రజల సర్వసత్తాక అధికారము కల్గిన ప్రజాస్వామ్యము, మానవ హక్కుల సంరక్షణము, (బి) సామాన్య రైతుల స్థితిగతులను మెరుగుపరచి ఆర్థిక వ్యవస్థను చక్కపరచుట ద్వారా దేశపురోభివృద్ధికి సాధింపవలెనని వారు, (సి) విదేశాంగ విధానమున ఫ్రెంచి విప్లవమును సమర్ధించి బ్రిటన్‌కు తగిన విధంగా చేయవలెనని వీరి అభిప్రాయం. ఫెడరలిస్టులు ఉత్తర రాష్ట్రములందు, రిపబ్లికన్‌లు దక్షిణ రాష్ట్రములందు ఎక్కువ ఫెడరలిస్టుల నాయకుడు అలెగ్జాండర్ హామిల్టన్. రిపబ్లికన్ నాయకులు థామస్ జఫర్సన్, మాడిసన్ మున్నగువారు. 1791 నాటికి అమెరికన్ కాంగ్రెస్, రాష్ట్ర శాసన సభలందున్న సభ్యులు రెండు పార్టీలుగా విభక్తమైనను, జార్జివాషింగ్టన్ ఈ పార్టీ రాజకీయములకు అతీతముగా వ్యవహరించెను.

**వాషింగ్టన్ విదేశాంగ విధానము :-** వాషింగ్టన్ అధ్యక్షుడైన కొద్దిమాసములకే ఫ్రెంచి విప్లవము చెలరేగెను. మొదట ఈ విప్లవమును ప్రపంచ దేశములన్నియు సానుభూతితో ఆహ్వానించెను. కానీ విప్లవకారులు 16వ లూయీని, మేరి అంతువానెత్‌ను ఉరితీయుటేగాక ఐరోపాలో ఏఏ తమ సహకారముండునని (Edict of Fraternity) ద్వారా ప్రకటించిరి. ఇట్టి పరిస్థితులలో అం. సం.రా.లు ఎట్టి విధానమును అవలంబించవలెనను క్లిష్ట సమస్య ఉత్పన్నమయ్యెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధమున్న వలసలకు ఫ్రాన్స్ ధన, సైనిక సహాయము చేసి వారి స్వాతంత్ర్యమునకు దోహదము చేసెను. అందుకు ప్రతిఫలంగా ఫ్రాన్స్ ఇప్పుడు అం.సం.రా ల అండదండలు లభించునని భావించెను. ఇట్టి క్లిష్ట సమయమున రిపబ్లికన్లు ఫ్రెంచి విప్లవముల పట్ల మానవ హక్కుల రక్షనార్థము జరుగు పోరాటమని అభివర్ణించి, తమ ప్రభుత్వము ఫ్రాన్స్‌కు మద్ధతిచ్చి బ్రిటన్‌కు తగిన శాస్తి చేయవలెనని ఉద్ఘాటించిరి. 1778లో 16వ లూయీ అమెరికాలో చేసికొన్న సంధి రెండు దేశముల మధ్య జరిగినదని దాని ప్రకారము ఫ్రెంచి మనుగడ ప్రమాద స్థితిలో ఉన్నప్పుడు అమెరికా సాయము చేయుట విధియని రిపబ్లికన్‌లు కోరిరి. ఇందుకు విరుద్ధముగా ఫెడరలిస్ట్‌లు మాతృదేశాభిమానంతో, బ్రిటన్‌కు తమకున్న సాంఘిక, సాంస్కృతిక సంబంధములను విస్మరింపక బ్రిటన్‌కు శత్రువైన ఫ్రాన్స్ తమకు కూడా శత్రువేనని వ్యక్తపరచిరి. ఫ్రెంచి విప్లవకారులు సాగించు భౌతివహ పాలన ప్రజా ప్రభుత్వము సాగించు దారుణ హింసాకాండమని ఏవగించుకొనిరి. అటులనే 1778లో ఫ్రాన్స్‌తో చేసికొన్న ఒప్పందము 16వ లూయీతో చేసికొన్నదని ఫ్రెంచి అతివాదులతో చేసికొన్నది కాదని ఉద్ఘాటించిరి.

**వాషింగ్టన్ తటస్థ విధానము :-**

ఇట్టి భిన్న వైఖరులలో జార్జివాషింగ్టన్ ఫెడరలిస్టుల ఒత్తిడి గానీ, రిపబ్లికన్‌ల ఒత్తిడిగాని, లొంగక తటస్థ విధానము అమెరికా విదేశాంగ విధానమని ప్రకటించెను. వాషింగ్టన్ తటస్థ విధానము ననుసరించుటకు గల ముఖ్యకారణం లేమనగా (1) అమెరికా స్వతంత్ర దేశమని ఏ దేశమునకు తొత్తు కాదని ప్రపంచమునకు తెలియజేయుట (2) అం. సం.రా.ల మనుగడుకు, శ్రేయస్సుకు కొన్నాళ్ళ పాటు అమెరికా ఏ యుద్ధమున పాల్గొనకుండుట (3) ఒకసారి రిపబ్లికన్‌ల ఒత్తిడికి లొంగి ఫ్రాన్స్‌కు సహాయము చేసిన బ్రిటన్‌తో సంఘర్షణ తప్పదు. తమ స్వల్ప సైన్యముతో, ఆర్థిక, దుస్థితిలోనున్న అమెరికా బ్రిటన్‌తో పోరాడి విజయమును సాధించుట దుర్లభమని వాషింగ్టన్ విశ్వాసము. పైగా యుద్ధమును ఆసరాగా గైకొని బ్రిటన్ కెనడా నుండి, స్పెయిన్ లూయీసియానా నుండి అమెరికాపై దండెత్తు ప్రమాదము కలదు. ఈ భావమునే తన వీడ్కోలు సందేశమును వాషింగ్టన్ వ్యక్తపరచెను. ఆయన మాటలలో చెప్పవలెనన్న ఒక దేశమునకు తలబట్ల ఒక రకమైన బానిసత్వమని 1793లో తన తటస్థ విధానమును ప్రకటించెను. దీని ప్రకారం అమెరికా, బ్రిటన్ పక్షముగాని, ఫ్రాన్స్ పక్షముగాని వహింపదని, ఏ దేశము తోను చేతులు కలపదని, ఏ దేశమునకు యుద్ధ సామాగ్రి సరఫరా చేయదని ప్రకటించెను. ఈ ప్రకటన రిపబ్లికన్‌లకు కొంత నిరాశ కల్గించినను పెక్కురు హర్షించిరి.

**(1) సిటిజన్ జెనె** (Citizen Genet) **బహిష్కరణ :-** విప్లవ ఫలితము ఫ్రాన్స్‌లో ఏర్పడిన నూతన రిపబ్లిక్‌ను వాషింగ్టన్ గుర్తించెను. అంతట ఫ్రాన్స్ "సిటిజన్"ను కాలు పెట్టగానే ఆయనకు ఘన స్వాగతము లభించెను. దీనితో ఉన్నతుడై అమెరికన్ ప్రజలు ఫ్రెంచి వారికి అత్యంత అప్రమిత్తులని గ్రహించి బ్రిటన్, స్పెయిన్ నౌకలను దోచుకొనవలసినదిగా ఫ్రెంచి వారిని ప్రోత్సహించెను. చివరకు అమెరికన్ రాజకీయములలో జోక్యము చేసుకుని రిపబ్లికన్‌లతో లాలూచీ పడెను. జెనె చర్యల వలన బ్రిటన్ స్పెయిన్ దేశములతో యుద్ధము సంభవించునని వాషింగ్టన్ అతనిని అమెరికా నుండి బహిష్కరించెను.

**(2) బ్రిటన్‌తో సంఘర్షణ - జాన్ జే ఒప్పందము :-** వాషింగ్టన్ తటస్థ విధానమునకు బ్రిటన్ పెక్కు అవరోధములు కల్గించెను. అవి ఏమనగా :-

(ఎ) అమెరికా తటస్థ విధానమును మన్నింపక బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశముతోగాని, ఫ్రెంచి వలసలతో గాని వ్యాపారము చేయరాదని ఆదేశించి ఫ్రెంచి నౌకలపై నౌకా దిగ్బంధము విధించెను. సామాన్యముగా తటస్థ విధానమనుసరించిన దేశపు నౌకలు మారణాయుధములను తప్ప మరి ఏ ఇతర సామాగ్రినైనను తీసికొని పోవచ్చును. కాని బ్రిటన్ దీని నుల్లంఘించి ఆహార వస్తువులను కొనిపోవు అమెరికన్ నౌకలను సైతము నిర్బంధముగ స్వాధీన పచుకొనెను.

(బి) ఐరోపా యుద్ధములలో పోరాడు అనేకమంది బ్రిటీష్ సైనికులు జీత భత్యములు లేక, తిండి లేక వారు రహస్యముగా పారిపోయి అమెరికా నౌకాలలో చేరుటగాని లేక అమెరికా నౌకాదళములో చేరుట గాని చేయుచుండిరి. ఇట్లా పారిపోయిన వారిని తిరిగి వశపరచుకొనుటకు బ్రిటన్, అమెరికా అనుమతి లేకుండా వారి నౌకలను తనిఖీ చేసి, వారి సైనికులనే గాక, అమెరికాకు చెందిన వారిని కూడా బంధించి తీసికొని పోవుచుండిరి. ఇట్టి దౌర్జన్య చర్యలను అమెరికన్లు గుర్తించిరి.

(సి) పారిస్ సంధి ననుసరించి బ్రిటీష్‌వారు పశ్చిమ, ఉత్తర ప్రాంతం నుండి అనేక స్థావరములను ఖళీ చేయక అచటనున్న రెడ్ ఇండియన్‌లను మరాగతములకు ప్రొత్సహించు చుండిరి. ఇట్టి పరిస్థితులలో బ్రిటన్‌తో యుద్ధము అని వార్యమైనను, వాషింగ్టన్ శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరింపదలచెను. ఇందుకు ముఖ్య కారణమేమనగా అమెరికా బ్రిటన్ నుండి 90% సరుకులను దిగుమతి చేస్తుంది. ఈ దిగుమతులపై విధించు సుంకము వలన అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుచున్నందు వలన వాషింగ్టన్ యుద్ధమునకు సంసిద్ధపడక, శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించుటకు ప్రధాన న్యాయమూర్తియైన జాన్ జే ను బ్రిటన్‌కు రాయబారిగా పంపెను. ఇదే సమయమున న్యాయమూర్తియైన జాన్ జే ను బ్రిటన్‌కు రాయబారిగా పంపెను. ఇదే సమయమున Fallen Timbers యుద్ధమున అమెరికా సేనలు రెడ్ ఇండియన్‌ల నోడించుటలో వాయవ్య ప్రాంతముపై తన అధికారము నిలబెట్టు కొనగలనను నమ్మకము బ్రిటన్‌కు పోయెను.

**జాన్ జే సంధి - 179 :-** జాన్ జే సాంప్రదాయవాదిగా బ్రిటన్‌కు సందర్శించి బ్రిటన్‌తో 1794లో ఒక ఒప్పందమును కుదుర్చుకొనెను. ఇదియే జాన్ జే సంధి.

**ఈ సంధి ప్రకారము :-**

(1) వాయువ్య ప్రాంతము నుండి ఖాళీ చేయుటకు బ్రిటన్ అంగీకరించెను. దీనికి విప్లవమునకు పూర్వము అమెరికన్లు బ్రిటీష్ వర్తకులకు ఇవ్వబడిన ఋణములను తీర్చుటకు అంగీకారం కుదిరెను.

(2) రెండు దేశముల మధ్యనున్న వివాదములను పరిష్కరించుకొనుటకు రెండు దేశ ప్రతినిధులు గల జాయింట్ కమీషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయము జరిగెను. ఈ కమీషన్ ఈ ఋణములు విషయంలో, నష్టపరిహార విషయంలో కెనడా - అమెరికాల సరిహద్దు విషయమున చర్చల జరుపును.

(3) కాని ఈ ఒప్పందము నందు ఫ్రాన్స్‌కు, ఫ్రెంచి వలసలకు ఆహార పదార్థములను కొనిపోవు అమెరికన్ నౌకలను వశపరచుకొనని బ్రిటన్ హామీ ఇవ్వలేదు.

(4) తటస్థ విధానమును అనుసరించి అమెరికా దేశమునకు దిగ్భంధము అను పదము ఎట్లా వర్తించునో స్పష్టీకరింపబడలేదు.

(5) అమెరికన్ సేవలను, ప్రజలను ఎందుకు నిర్బందించినవి? విషయ అనుయయము అసలు ప్రస్తావనకే రాలేదు. కనుకనే ఈ ఒప్పందము బ్రటన్‌కు అమెరికా దోహదమైన విధంగా ఉన్నదని రిపబ్లికనులు అభివర్ణించుటయేగాక, జాన్‌జే బొమ్మలను దగ్ధము చేసిరి. అటులనే జాన్ రాండర్ప్ "Damn George Washington" అను నినాదముతో ఈ ఒప్పందమును వ్యతిరేకించెను. తుదకు స్వల్ప ఆధిక్యతతో ఈ ఒప్పందమును అమెరికన్ సెనేట్ ధృవీకరించెను.

(3) స్పెయిన్‌తో ఒప్పందము (లేక) థామస్ పిన్‌క్నె సంధి 1795 :-

పారిస్ సంధి నాటి నుండి మిసిసిపి నదీ మార్గ విషయములోను ఫ్లొరిడా - అ.సం.రా. ల సరిహద్దు విషయములోను అమెరికాకు స్పెయిన్‌కు మధ్య వివాదము తలెత్తెను. దీనిని పరిష్కరించుకొనుటకు వాషింగ్టన్ అవకాశము కొరకు వేచియుండెను. జాన్‌జీ ఒప్పందముతో బ్రిటన్ తనపై దండెత్తునని స్పెయిన్ బీతిల్లి అమెరికాతో స్నేహమును కాంక్షించెను. ఈ అవకాశమున సద్వినియోగపరచి వాషింగ్టన్ థామస్ పిన్‌క్నెను స్పెయిన్ దేశమునకు పంపెను. పిన్‌క్నెను అమెరికాకు లాభసాటికగా స్పెయిన్‌తో ఒప్పందమును కుదుర్చుకొనెను. ఈ సంధిలోని ముఖ్య షరతులేమనగా (1) అమెరికన్‌లు మిసిసిపీ నదికి నౌకయానమునకు యధేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు. న్యూ ఆర్లియన్ రేవు పట్టణమును తన ఎగుమతులకు, దిగుమతులకు అమెరికా వాడుకొనవచ్చు. (2) ఫ్లొరిడాకు అమెరికాకు మధ్య ఉన్న సరిహద్దు వివాదము ఫ్లొరిడాకు ఉత్తరమును 31 అక్షాంశముగా నిర్ణయించెను. (3) ఫ్లొరిడా అ. సం.రా.ల మధ్య ఉన్న సరిహద్దు ప్రాంతముననున్న రెజ్ ఇండియన్‌లను అదుపులో పెట్టటకు స్పెయిన్ అంగీకరించెను.

(4) మూడు రాష్ట్రములు యూనియన్‌లో చేరుట :- వాషింగ్టన్ పదవీకాలములో వెర్మాంట్, కెంటకీ, టెన్నిసీ అను మూడు కొత్త రాష్ట్రములు అం.సం.రా. లలో చేరెను.

**వాషింగ్టన్ ఘనత :-**

జార్జీ వాషింగ్టన్ పదవీ స్వీకారము నాడు అమెరికన్ ప్రజలలో ఉన్న ఉత్సాహము, సంతోషము 1797లో ఆయన పదవీ విరమణ చేసిననాడు లేదు. వాషింగ్టన్ ఫెడరలిస్ట్‌లకు మద్దతు ఇచ్చి ఆరి&ధక విధానములో రిపబ్లికనఎలకు అన్యాయమును చేసెనని, జాన్ జే ఒప్పందముతో అమెరికా తటస్థ విధానము పరోక్షముగ ఉల్లంఘించి బ్రిటన్‌కు దాసోహమయ్యెనని రిపబ్లికన్‌లు, ఆయనను "American coesar" step-father of history" అని విమర్శించిరి. ఆయన పదవీ విరమణతో అమెరికానందున నియంతృత్వము అంతమైనదని జఫర్సన్ అతని అనుమాయులు ఆనందోత్సహమును వ్యక్తపరచిరి.

వాషింగ్టన్ నందు ఎన్ని లోపములున్నను అతడు నిష్కళంక, దేశభక్తుడు, స్వాతంత్ర్యయోధుడుగా, అమెరికా అధ్యక్షుడుగా అతడు చేసిన సేవ నిరుపమానమైంది. నూతన ఫెడరల్ ప్రభుత్వమును సుస్థిరపరచి, అమెరికా ఎదుర్కొనిన ఆర్థిక సమస్యలను అధిగమించి తన ప్రజా విశేషములతో యుద్ధమును నివారించి అమెరికా మహోజ్జ్వల ప్రగతికి చక్కని పునాదులు వేసెను. తన విధానంలో ఎట్టి లోపమున్నను నాటి కాల పరిస్థితులకు, అవి అత్యంత సమంజసమని చరిత్ర కారుల అభిమనము. అమెరికా తొలి అధ్యక్షుడుగా జార్జి వాషింగ్టన్ తన అసమానమైన సునిశితమైన విచక్షణతో అం.సం.రాలు ప్రపంచములో స్వతంత్ర్య దేశముగా మనుగడ సాధించుటకు దోహదము చేసెను.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో తొలి వృద్ధ నాయాయకులలో ఒకరు ఆడమ్స్ మొదటిగా రాజకీయ పార్టీల ప్రాతికగా 1796లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో జాన్ ఆడమ్స్ ఫెడరలిస్ట్ పార్టీ తరపున పోటీ చేసి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థియైన థామస్ జఫర్సన్‌ను ఓడించి అమెరికా 2వ అధ్యక్షుడయ్యెను. ఆడమ్స్‌కు 71 ఓట్లు జఫర్సన్‌కు 69 ఓట్లు లభించెను. జఫర్సన్ ఉపాధ్యక్షుడయ్యెను.

**జీవితము :-** జాన్ ఆడమ్స్ మెసోచుసెట్స్ రాష్ట్ర వాసి. హార్వర్డ్ విశ్వవిద్యాలయమున న్యాయశాస్త్రమందు పట్టా పుచ్చుకొని, మెసోచుసెట్స్ నందు న్యాయవాది వృత్తి నవలంబించెను. స్వాతంత్ర్య యుద్ధమున స్టాంపుల చట్టమున దుయ్యబుట్టుచూ "Boston Gazette" పత్రికనందు పెక్కు వ్యాసములు వ్రాసెను. స్వాతంత్ర్య యుద్ధానంతరము జరిగిన పారిస్ సంధిలో(1783) పాల్గొనుటయేగాక, కాన్ ఫెడరేట్ ప్రభుత్వ కాలమున బ్రిటన్‌లో విదేశాంగ కార్యదర్శి హోదాలో పనిచేసెను. మెసాచుసెట్స్ రాజ్యాంగమును రూపొందించుటలో ప్రముఖ పాత్ర వహించెను. జార్జివాషింగ్టన్ అధ్యక్షుని కాలమున అనగా ఎనిమిది సంవత్సరములు ఉపాధ్యక్షుడుగా వ్యవహరించెను.

**వ్యక్తిత్వము, భావములు :-** ఆడమ్స్ విజ్ఞాన ధనుడు, నీతి నిజాయితీకి మారు పేరు, నిర్మోహమాటి. రాజనీతి శాస్త్రము, న్యాయశాస్త్రములలో మేధావి. ఇతనిలో రాజహితి చతురత లేదు. సహజముగా తాను ఎవరిని పూర్తిగా నమ్మడు. మెజారిటి పాలనతో కూడి ప్రజాస్వామ్యమునకు వ్యతిరేకి. ఫెడరలిస్ట్‌గా కులీన వర్గమంటే అత్యంత అభిమానము. కాని విచక్షణా జ్ఞానములేని కులీనుల చేతిలో ప్రభుత్వమే నిర్వహింపబడుటకు వ్యతిరేకి, రాజ్యాంగ నిర్మాతలవలె సంపద, సంఖ్య సముచిత సమతౌల్యమున్నపుడే స్వేచ్ఛయుండునని ఆడమ్స్ విశ్వాసము.

**క్లిష్ట సమస్యలు :-** ఆంతరంగిక విదేశాంగ విదానములలో ఆడమ్స్ క్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చెను. ఆంతరంగికముగా తన పార్టీ అధినేతయైన అలెగ్జాండర్ హామిల్టన్ తనకు పూర్తి సహకారము నీయలేదు. పైగా వాషింగ్టన్ కార్యదర్శులనే ఆడమ్స్ కొనసాగించుట వలన వారెల్లప్పుడు హమిల్టన్ చెప్పుచేతిలో మసలిరి. వాషింగ్టన్ కాలమున బ్రిటిష్‌తో మైత్రి నెలకొనుట, ఫ్రెంచివారు తీవ్ర ఆగ్రహావేశులై యుండిరి. ఇట్టి బహిష్కరింపబడుట వలన ఫ్రెంచివారు రాయబారి. ఇట్టి క్లిష్ట సమయమున తన పార్టీ విధానముల కంటే దేశశ్రేయస్సునే ప్రముఖ లక్ష్యముగా నెంచి వారి నధిగమించెను.

**ఆంతరంగిక విధానము :-** 1. ఆర్థిక విధానము : హామిల్టన్ నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొనినను, ఆడమ్స్ అతని ఆర్థిక విధానములనే అనగా పరిశ్రమలను, ధనికుల ప్రోత్సహించుట కొనసాగించెను. Oliver Walcot అతని కోశాగార కార్యదర్శి.

**2. రాజధాని మార్పిడి -1800 :-** 1800 సంవత్సరంలో ఆడమ్స్ అ.సం.రా.ల రాజధానిని ఫిలడెల్ఫియా నుండి దక్షిణమును పొట్‌మోక్ నదీతీరమున మేజర్ ఫియర్ చార్లెస్ ఎన్‌ఫండ్ అను ఫ్రెంచి ఇంజనీరు నిర్మించిన వాషింగ్టన్‌కు మార్చెను. డిసెంబర&, 1800లో కాంగ్రెస్ అను ఫ్రెంచి ఇంజనీరు మొదటి సమావేశము ఇచట జరిగెను.

**3. వైదేశిక, విద్రోహ చర్యల చట్టము -1789 :-** 1790-1800 సంవత్సరములు మధ్యకాలమున అనేకమంది విదేశీయులు అ.సం.రా. లందు స్థిరపడి, వార్తా పత్రికలను స్థాపించి తమ వ్యాసములలో ఫ్రెంచి విప్లవము పట్ల ఫెడరలిస్ట్ వైకతిని దుయ్యబట్టుచుండిరి (స్థాపించి తమ వ్యాసములలో) తత్ఫలితముగా అమెరికనులకు ఫ్రాన్స్ పట్ల సానుభూతి, ఫెడరలిస్ట్‌ల పట్ల ఏవగింపు అధికమయ్యెను. ఈ కార్యకలాపములు ఫెదరిలిస్టులకు, వారి ప్రభుత్వమునకు తీవ్రనష్టము కల్గుననే ఆడమ్స్ 1798లో వైదేశిక, శత్రు, విద్రోహచర్యల చట్టములను (Alien and sedition Acts) జారి చేసెను. వైదేశిక శత్రుచుట్టము ద్వారా విదేశీయులకు ఖైదు చేయుటకు, దేశము నుండి బహిష్కరించుటకు అధ్యక్షునికి అధికారమేయబడెను. సహజీకరణ చట్టము ద్వారా (1798 జూన్ 18) అమెరికన్ పౌరసత్వమునకు గల నివాస అర్హత ఐదు సంవత్సరముల నుండి 14 సంవత్సరములకు పెంచబడెను. ప్రభుత్వ విద్రోహ చర్యల చట్టము ద్వారా ప్రభుత్వమును గాని, అధ్యక్షునిగాని, కాంగ్రెస్‌కు గాని కించపరచు వారిని శిక్షించుటకు ఏరాపటు చేయబడెను. ఈ చట్టములను ఆడమ్స్ సాధ్యమైనంత వరకు అమలు పరచలేదు. కాని రిపబ్లికనులు ఇవి రాజ్యాంగ విరుద్దములని ఏకపార్టీ మంతృత్వమునకు నాందియని ప్రచాము చేసిరి. ఇంకనూ జఫర్సన్ కెంటకి తీర్మానము ద్వారా, ఇవి రాజ్యాంగ విరుద్ధములని, చెల్లనేరవని కెంటకి, వర్జీనియా రాష్ట్రముల ద్వారా "వ్యక్తికరణ సిద్ధాంతమును" ప్రవచించిరి. రిపబ్లికన్‌ల ప్రచారము వలన ఫెడరలిస్ట్‌లు అపఖ్యాతిపాలైరి.

**4. 1800 సం॥ల ఎన్నికలు :-** 1800 సంవత్సరమున జరిగిన అధ్యక్ష ఎన్నికలలో ఫెడరిలిస్ట్‌లలో తలెత్తిన తగాదాల వలన, వైదేశిక, విద్రోహ చర్యల చట్టము వలన ఏర్పడిన విమర్శల వలన ఫెదరిలిస్టులు (అనగా ఆడమ్స్) పరాజితులైరి. రిపబ్లికనులు విజేతలైరి. రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడైన థామస్ జఫర్స్‌కు అమెరికా అధ్యక్షుడయ్యెను.

**5. అర్థరాత్రి న్యాయమూర్తులు** (midnight judges) : 1800 సంవత్సరపు ఎన్నికలలో ఫెడరలిస్ట్‌లు అధ్యక్ష పదవినే గాక, కాంగ్రెస్ నందునూ తమ ఆధిక్యతను కోల్పోయిరి. అందువలన కనీసము న్యాయశాఖనందైనా తన ఆధిక్యతను కోల్పోయిరి. అందువలన కనీసము న్యాయశాఖనందైనా తన ప్రాబల్యమును నెలకొల్పుటకు ఆడమ్స్ తాను పదవీ విరమణ చేయబోవు ముందురోజు అర్ధరాత్రి వరకు అనేకమంది ఫెడరలిస్ట్‌లను న్యాయాధిపతులుగా నియమించుచునేయుండును. జాన్ ఆడమ్స్ 1801, మార్చి మూడవ తేదీ వరకు పదవీలో యుండెను. ఇట్లు నియమింపబడిన ఈ నూతన న్యాయమూర్తులను రిపబ్లికన్‌లు "అర్ధరాత్రి న్యాయమూర్తులలో" (Mid night judges) వ్యంగ్యముగా విమర్శించిరి. ఇట్లు నియమింపబడిన న్యాయమూర్తులలో మరియు ఇతర న్యాయమూర్తులు చారిత్రాత్మకమైన తమ తీర్పుల ద్వారా కేంద్ర ప్రభుత్వాధికారములను విస్తృత పరచుటకు, రాష్ట్రాధికారములను పరిమితము చేయుటకు కృషి చేసిరి. ఇట్లు ఫెడరలిస్ట్‌లు అంతరించినను, వారి భావములు ఈ న్యాయమూర్తుల తీర్పు ద్వారా దాదాపు ముప్పది సంవత్సరములు అ.సం.రా.ల రాజకీయములను ప్రభావితము జేసేను.

**6. విదేశాంగ విధానము :** (a) X-Y-Z Affair : విదేశాంగ విధానములు ఎవరి ఒత్తిడులకు లొంగక ఆడమ్స్ శాంతికాముక విధానము ననుసరించెను. జార్జి వాషింగ్టన్ కాలమున ఆ.సం.రా.లు తమ బుద్ధి విరోధియైన బ్రిటన్‌తో సంధి కుదుర్చుకొనుటయు, స్వాతంత్ర్య యుద్ధమున తమకు అండగా నిలచిన ఫ్రాన్సును అమెరికాలోని ఫ్రెంచి రాయబారియగు "సిటిజెన్ జిన్"ను బహిష్కరించి, అవమానించుట జరిగెను. ఈ సంఘటనలో ఫ్రాన్స్ ఆగ్రహించి అట్లాంటిక్ మహాసముద్రమున పయనించు అమెరికాన్ వాణిజ్య నౌకలను దౌర్జన్యముగా స్వాధీనపరుచుకొను చుండెను. పైగా ఫ్రాన్స్‌లో నున్న అమెరికా రాయబారియగు సి.సి.పిన్‌క్నిను తమ దేశము వదలి వెళ్ళవలసినదిగా ఆదేశించెను. అంతట ఫెడరలిస్ట్‌లు ఫ్రాన్సు పై యుద్ధము ప్రకటించవలసిందని ఆడమ్స్‌పై ఒత్తిడి చేయసాగిరి. ఫ్రాన్స్ అ.సం.రా. లకు తగిన గుణపాఠము చెప్పినదని రిపబ్లికన్‌లు అవహేళన చేసిరి.

ఆడమ్స్ ఏ ఒత్తుడులకు తలబగ్గక ఫ్రాన్స్‌తో శాంతియుత పరిష్కారమును కాంక్షించి ముగ్గురు సభ్యులుగల దౌత్య ప్రతినిధి వర్గమును ఫ్రాన్స్‌కు పంపెను. ఈ ముగ్గురు సభ్యులెవరనగా :

(ఎ) జాన్ మార్షల్, (బి) సి.సి.పిన్క్నె, (సి) ఎల్‌బ్రిడ్జ్‌గెర్రీ నాడు ఫ్రాన్స్‌ను డైరక్టరీ (1795-1799) పాలించుచుండెను. టాలీరాండ్ ఫ్రెంచి విదేశాంగ కార్యదర్శి. ఇతడు లంచగొండి, ఇతడు అమెరికా దౌత్య ప్రతనిధి వర్గమును కలిసికొనక, వారితో సంప్రదింపులకు రెండు అవమానకరమైన షరతులను విధించి ముగ్గురు అనామిక వ్యక్తులను వారి వద్దకు పంపెను. ఆ షరతు లేమనగా : (ఎ) అమెరికన్ ప్రభుత్వము డ్రైరి వ్యక్తులను వారి వద్దకు పంపెను. క్టరికి 2,50,000 డాలర్లు లంచము ఈయవలెను. (బి) కొన్ని మిలియన్ డాలర్లు ఫ్రాన్స్‌కు ఋణముగా ఈయవలెను. ఈ షరతులను విన్నంతనే పిన్క్నె "ఆరు పెన్నీలు కూడా ఇవ్వమని" గర్జించెను. ఈ ముగుర్గరు అనామిక వ్యక్తులను దౌత్య ప్రతినిధి వర్గము తమ రికార్డులలో X,Y,Z గా పేర్కొనుటతో ఇది X.,Y,Z ఉదంతముగా ప్రసిద్ధికెక్కెను. ఈ వార్త విన్నంతనే "అమెరికన్‌లు రక్షణకు మిలియనులు, లంచముగా సెంట్ లేదు. ("Millions for defence, but not one cent for tribute") అను నినాదములు పిక్కటిల్లెను.

**(బి) అప్రకటిత నౌకా యుద్ధము** : ఈ ఉదంతము ముగియగనే ఫెడరలిస్ట్‌లు, రిపబ్లికన్‌లు ఆడమ్స్‌కి పూర్తి సహకారమిచ్చిరి. ఆడమ్స్ యుద్ధము సన్నాహములు చేయసాగెను. "Marine Corps" ను పునరుద్ధరించెను. నౌకాశాఖను ఏర్పాటు చేసెను. సైనికుల సంఖ్యను పెంచెను, ఆ.సం.రా.లు ఫ్రెంచి నౌకాశాఖలను స్వాధీన పరుచుకొనసాగెను. ఇట్లు ఉభయదేశములు మధ్య 1798-1800 సంవత్సరముల మధ్యకాలమున అప్రకటిత నౌక యుద్ధము (undeclared Naval War) కొనసాగెను.

**(సి) ఫ్రాన్స్‌తో సంధి, 1800** : ఈలోపు ఫ్రాన్స్ అ.సం.రా.లతో మైత్రిని కాంక్షించెను. జాన్ ఆడమ్స్ X,Y,Z ఉదంతము పునరావృతము కాదను షరతుతో మరలా అమెరికా దౌత్య ప్రతినిధి వర్గమును ఫ్రాన్స్‌కు పంపెను. అప్పుడే అధికారములోనికి వచ్చిన నెపోలియన్ అ.సం.రా.లు ఫ్రెంచీ 1800 సం॥ల సంధి కుదుర్చుకొనెను. ఈ సంధి ప్రకారము (ఎ) 1800 సంవత్సరమునకు పూర్వము ఉభయ దేశముల మధ్యనున్న ఒప్పందములు రద్దయినవి. (బి) తటస్థదేశ నౌకలలో రవాణాయగు సరుకులను యుద్ధసామాగ్రిగా పరిగణింపరాదు. ఇట్లు ఫ్రాన్స్‌తో అ.సం.రాలు మైత్రిని సాధించెను.

ముగింపు : ఆడమ్స్ విధానముల వలన ఫెడరలిస్ట్ పార్టీ అపఖ్యాతి పాలగుటయే గాక తాను రెండవసారి అధ్యక్షుడుగా ఎన్నికయగు అవకాశమును పోగొట్టుకొనెను. కాని తన వ్యవహరించుట అతని నిష్కళంక జాతీయతకు మచ్చుతునక, భావితరముల వారికి ఆదర్శము.

1800 సంవత్సరములు అధ్యక్ష ఎన్నికలు అ.సం.రా.ల చరిత్రలో ఒక మలుపురాయిగా అభివర్ణింపబడెను. ఎందువలననగ్నా: రాజ్యాంగము అమలులో నున్న కాలము నుండి అధికారములో నున్న ఫెడరలిస్టులు పరాజయము పొందగా, ప్రప్రధముగా రిపబ్లికన్‌లు అధికారమును హస్తగతము చేసుకొనిరి. ఈ ఎన్నికలలో ఫెడరలిస్ట్ అభ్యర్థియైన జాన్ ఆడమ్స్‌కు 65 ఓట్లు రాగా, రిపబ్లికన్ అభ్యర్థులైన థామస్ జఫర్సన్, ఆరన్‌బర్గ్ (Aaron Burr) లకు చెరి 73 ఓట్లు లభించెను. జాన్ ఆడమ్స్ (ఫెడరలిస్ట్) ఓడిపోయెను.

రిపబ్లికన్ అభ్యర్థులైన థామస్ జఫర్సన్, ఆరన్‌బర్గ్‌లకు సమానముగా ఓట్లు లభించుట వలన (సాధారణముగా ఎక్కువ ఓట్లు వచ్చినవారు అధ్యక్షులుగా, తక్కువ వచ్చిన వారు ఉపాధ్యక్షులగుదురు) అధ్యక్షుని ఎన్నిక రాజ్యాంగ ప్రకారము ప్రజాప్రతినిధుల సభ చేయవలెను. ఫెడరలిస్ట్‌లు అధిక సంఖ్యాకులు గల ప్రజాప్రతినిధుల సభ రిపబ్లికన్ అభ్యర్థిని అధ్యక్షునిగా ఎంపిక చేయవలసి రావటం ఒక విపత్కర పరిస్థితి. ముప్పది ఐదు పర్యాయములు ఎన్నిక ప్రతిష్టంభన అనుతరము, తుదకు అలెగ్జాండర్ హమిల్టన్ 36వ సారి తన అనుయాయులను జఫర్సన్‌కు మద్దత్తునీయమని ఆదేశించుటతో బర్ పరాజితుడు కాగ జఫర్సన్ గెలిచెను. ఇట్టి విపత్కర పరిస్థితి మున్ముందు తలెత్తకుండా యుండుటకు రాజ్యాంగమునకు 12వ సవరణ 1804లో చేయబడెను. ఈ సవరణ ప్రకారము అధ్యక్షునికి, ఉపాధ్యక్షునికి వేర్వేరుగా ఓట్లు వేయవలెనని నిర్దేశింపబడెను.

అసంఖ్యాక ప్రజల మద్దతు లేకుండా, అనుకోకుండా జఫర్సన్ అధ్యక్షుడగుట ఆయన భావించినట్లు తన వ్యక్తిగత జీవితములో 1800 సం॥ విప్లవాత్మకమైనదే.

3) ఈ ఎన్నికలలో కేవలము ఫెడరలిస్ట్ పార్టీ ఓడిపోవుటయే గాక, ఆ తదుపరి శాశ్వతముగా అంతరించుట గమన్హారము.

4) ఈ ఎన్నిక పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులైన ఉత్తర ప్రాంతవాసులకు, దక్షిణ, పశ్చిమ ప్రాంతవాసులైన వ్యవసాయక వర్గమునకు మధ్య జరిగిన వర్గ సంఘర్షణ. ఈ వర్గ సంఘర్షణలో వ్యవసాయ వర్గమే విజయమును సాధించి అధికారమును హస్తగతము చేసికొనెను. కనుకనే థామస్ బెలీ "ఈ ఎన్నిక విస్మృత సామాన్యునికి సంతోషదాయకమైనదని" (a gratifying victory for the forgottenman" Thomas A. Bailey) నుడివెను.

5) ఈ ఎన్నిక దర్పణము. ప్రభుత్వాధికారుమ సామాన్యులకు చెందవలె, రాష్ట్రములు శక్తిమంతముగా నుండవలె, ఫ్రాన్స్‌తో మైత్రిని కల్గియుండవలెను. ఫెడరలిస్టుల అధికార పటా టోపము నిర్మూలింపబడవలె - అనెడి నూతన ప్రక్రియలకు శ్రీకారము చుట్టెను. ఒక విధముగా జఫర్సన్ ఐరోపా సాంప్రదాయములకు సంస్కృతికి స్వస్తి జెప్పి నూతన సాంప్రదాయమునకు అనగా సిసలైన ప్రజాస్వామ్య అమెరికన్ సాంప్రదాయములకు పునాదులు వేసెను. ఆచార్య హండ్లిన్ మాటలలో చెప్పవలెనన్న, "ఫెడరలిస్టుల ఓటమి వలన (దేశంలో) జఫర్సన్ ద్వేషించు రాజరికము, కులీనుల పాలన మున్నగు ప్రమాదభరితమైన దృక్పథములు అంతరించెను (The defeat of the Feder-alists had brought to an end the dangerous tendencies towards monarchy and aristocracy which he abhored")

**ముగింపు** : ఏమైనను ఈ ఎన్నిక విప్లవాత్మకమైనదిగా పరిగణింపవచ్చును. ఫెడరలిస్ట్‌లు అ.సం.రా.లలో జాతీయతకు పునాదులు వేయగా, రిపబ్లికన్‌లు దానిపై ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పనెంచిరి. కనుకనే ఎల్సన్ పండితుడు "ఈ రిపబ్లిక్‌కు ఈ రాజకీయ విప్లవము (1800 ఎన్నికలు) కంటె మించిన అదృష్టము లేదని" వక్కాణించెను. ("No great fortune could have come to the republic than this political Revolution" - Elson)

## పాఠం - 3
## థామస్ జఫర్సన్ యొక్క ప్రజాస్వామ్య వ్యవస్థ

3.0 పాఠం లక్ష్యం : అమెరికాలో ప్రజాస్వామ్య వ్యవస్థను

3.1. రూపొందించటమే థామస్ జఫర్సన్ ఆశయము

3.2. లూసియానా కొనుగోలు

3.3 థామస్ మాడిసన్ పద్ధతి

3.4. క్రీ.శ. 1812లో జరిగిన యుద్ధం

3.5. గెంబి ఒప్పందం

**లూయిసియానా కొనుగోలు ఏప్రిల్ 10, 1803 :** జఫర్సన్ విదేశాంగ విధానములో సాధించిన ఘన విజయము, అ.సం.రా.ల చరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపదగినది - లూయిసియానా కొనుగోలు ఘట్టము. మిసిసిపినదికి పశ్చిమముగా రాకి పర్వత శ్రేణులకు తూర్పున న్యూ ఆర్లియన్స్ రేవు పట్టణము వరకు విస్తరించిన ప్రాంతము - లూయిసియానా. తొలుత ఇది ఫ్రెంచి స్థావరము. ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ అనంతరము జరిగిన పారిస్ సంధిలో (1763) ఈ ప్రాంతము స్పెయిన్ వారికి దక్కినది. వాషింగ్టన్ అధ్యక్షుని కాలమున స్పెయిన్‌తో చేసికొన్న పిన్క్ని సంధి ప్రకారము (1795) అమెరికన్‌లు న్యూ ఆర్లియన్స్ రేవును, మిసిసిపీ నదిని, నౌకాయానమునకు యధేచ్ఛగా ఉపయోగించుకొనుటకు హక్కును పొందిరి. కాని 1800 సంవత్సరముగా ఫ్రెంచి చక్రవర్తియగు నెపోలియన్ స్పెయిన్ నుండి లూసియానాను వశపరుచుకొనుటయే గాక ఆ.సం.రా.ల పిన్క్నె సంధి ప్రకారము పొందిన స్వేచ్ఛా వాణిజ్య హక్కులను సైతము రద్దుచేసెను.

ఈ సంఘటనలో జఫర్సన్ భీతిల్లి లూయిసియానాకు గల ప్రాముఖ్యమును గుర్తించి దానిని ఏవ్విధముననైన వశపరుచుకొనవలెనని నిశ్చయించుకొనెను. దీనికి ముఖ్యకారణము లేమనగా :

(ఎ) అ.సం.రా.ల పశ్చిమ దిశ వ్యాప్తికి, వర్తక వ్యాపారాభివృద్ధి ఈ ప్రాంతము అత్యంత ఆవశ్యము.

(బి) మిసిసిపీనది, న్లూ ఆర్లియన్స్ లందు ప్రవేశము లేకుండాన అ.సం.రా.ల అంతర్జాతీయ వాణిజ్యమునకు, ప్రగతికి చావుదెబ్బ నముందుండిన ఎట్టి భయము లేదుగాని, బలీయమైన, సామ్రాజ్యవాదియైన నెపోలియన్ నాయకత్వములోని ఫ్రాంచి ఆధీన మందుండుట అమెరికా మనుగడకే ప్రమాదము.

కనుకనే జఫర్సన్ లూయిసియానా విషయములో దృఢమైన విధానము (నమిం) ననుసరించెను. తొలుత శాంతియుత మార్గములు ద్వారా అనగా పిన్క్నె సంధిలోని అమెరికా హక్కులను తిరిగిపొందుట లేదా లూయిసియానాను కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొనెను. ఇది సాధ్యముకాని సమయమున ఐరోపాలో జరుగు ఆంగ్లో - ఫ్రెంచి - సంఘర్షణలు ఫ్రాన్స్‌కు వ్యతిరేకముగా బ్రిటన్‌కు సాయము చేయదలచెను. జఫర్సన్ మాటలాడి చెప్పవలెనన్న "We must marry ourselves to the British fleet and nation".

**కొనుగోలు :** లూయిసియానా కొనుగోలు నిమిత్తము జఫర్సన్ జేమ్స్ మన్రోమ ఫ్రాన్స్‌కు పంపెను. మన్రో ఫ్రెంచి విదేశాంగ మంత్రియగు టాలీరాండ్‌తోను, ఫ్రాన్స్‌లో అమెరికా రాయబారియగు రాబర్ట్ లివింగ్‌స్టన్‌తోను చర్చలు జరుపగా నెపోలియన్ లూయిసియానాను అమెరికాకు అమ్ముటకు సంసిద్ధత వ్యక్తపరచెను సామ్రాజ్యవాదియైన నెపోలియన్ లూయిసియానాను అమెరికాకు అమ్ముటకు సిద్ధపడునని ఎవరూ ఊహింపలేరు. నెపోలియన్ లూయిసియానాను అ.సం.రా.లు కు అమ్ముటకు గల ముఖ్య కారణములేమనగా :

(ఎ) ఫ్రెంచివారి ఆధీనమందున్న హైమతీ లోని నీగ్రోలు తిరుగుబాటు చేయగా వారి నణచుటకు పంపబడిన ఫ్రెంచి సైన్యము యుద్ధ రంగమున కొందరు ప్రాణములు కోల్పోవగా మిగిలినవారు పసికర్ల వ్యాధికి గురియై సర్వనాశనమైరి. దీనితో

దూరప్రాంతముననున్న ఫ్రెంచి వలసలను కాపాడుటకు చేయు ప్రయత్నములు అధిక వ్యయ, ప్రయాసలతో కూడుకొనినవని భావించెను. ఈ హైయతి దీనికి, ఆహర ధాన్యములు సరఫరా చేయు గిడ్డంగిగా లూయీసియానా ఉపకరించెను. హైయితి దీనిని కోల్పోవుటతో లూయీసియానాపై ఆసక్తి సన్నగిల్లి నెపోలియన్ "Damn Colonies" అని ఆగ్రహించెను.

(బి) నెపోలియన్‌కు బ్రిటన్ బద్ధశత్రువు. బ్రిటన్‌తో యుద్ధము కొనసాగింపదలచుకొన్న నెపోలియన్‌కు లూయీసియానా వలస ఒక సమస్యగా పరిణమించెను. కెనాడాలోని బ్రిటీష్ దాడుల నుండి లూయీసియానాను కాపాడుకొనుటకు కావలసిన ఫ్రెంచి సైన్యము లూయీసియానా నందు లేదు. కనుక బ్రిటిష్ వారు దీనిని ఆక్రమించు కొనక పూర్వమే అ.సం.రా.లకు అమ్ముట శ్రేయస్కరమని నెపోలియన్ భావించెను.

(సి) నూతన ప్రపంచమున బ్రిటిష్‌కు పోటిగా అ.సం.రా.లకు బలీయమైన దేశముగా రూపొందించుటకు నెపోలియన్ నిశ్చయించుకొనెను. ఇట్టి స్థితితో అమెరికా మిత్రత్వమును కాంక్షించి, లూయీసియానాను అతి తక్కువ ధరకు అమ్ముటకు నిశ్చయించుకొనెను.

ఇట్టి కారణముల వలన నెపోలియన్ ఏప్రిల్ 30, 1830లో 2.56 మిలియన్ చ.కి.మీ. గల లూయీసియానాను ఎల్లలు నిర్ధిష్టముగా లేకపోవుట వలన టెక్సాస్ ఈ అమ్మకములో లూయీసియానా కేవలము 15 మిలియన్ డాలర్లకు అమ్మెను. ఫ్లోరిడాలపై స్పెయిన్ తన ఆధిపత్యమును కొనసాగించెను.

విమర్శ :

లూయీసియానాను కొనుగోలు రాజ్యాంగ విరుద్ధమని, పొదుపును పాటించు జఫర్సన్ ప్రభుత్వము ఒక ఎడారి ప్రాంతమును 15 మిలియన్ డాలర్లకు కొనుట అవివేకముగా ఫెడరలిస్టులు దుయ్యబట్టిరి. పైగా వారు దీనిని ప్రతిఘటించుననూ, న్యూ ఇంగ్లండ్, న్యూయార్క్ రాష్ట్రములు యూనియన్ నుండి విడిపోవలెనని ఉద్యమము లేవదీసిరి. కాని జఫర్సన్ సూచితాధికారముల సిద్ధాంతమును అమలు పరచి ఈ కొనుగోలును సెనెట్ చేత ఆమోదింపచేసెను. ఫెడరలిస్టులు సిద్ధాంతమును (అమలు పరచి ఈ కొనుగోలును) విధానము ఆ పార్టీ వినాశమునకు దోహదము చేసెను.

ప్రాముఖ్యము :

లూయీసియానా కొనుగోలు చారిత్రాత్మకమైనది.

(1) ఎట్టి రక్తపాతము లేకుండా ప్రపంచములో కెల్ల సస్యశ్యామలమైన మిసిసిపీనదీ ప్రాంతము పొంది అ.సం.రా.లు ప్రపంచములో అగ్రరాజ్యాముగా ఆవిర్భవించుటకు చక్కని పునాదులు వేసికొనెను.

(2) ఒక విదేశియ రాజ్యమును, ప్రజలను కొనుగోలు చేయు సాంప్రదాయమునకు ఇది నుడికారము చుట్టెను.

(3) () పరిశోధనల వలన ఈ ప్రాంతమున అపార ఖనిజసంపద కలదని విదిత మగుటయే గాక, అమెరికనులకు ఓరిగాన్ ప్రాంతముపై హక్కు ఏర్పడెను.

(4) పశ్చిమ ప్రాంత విస్తరణకు, వర్తకు వాణిజ్యాభివృద్ధికి ఇది దోహదము చేయుటయేగాక అ.సం.రా.ల భూభాగము రెండింతలయ్యెను.

1807లో Embargo చట్టమును ప్రవేశపెట్టెను. ఇట్టి చర్య వలన అనేక సరకులకు అమెరికాపై ఆధారపడిన బ్రిటన్ ఇక్కట్లకు గురియై అమెరికా తటస్థ హక్కులను మన్నించుననని జఫర్సన్ విశ్వాసము. కాని వాస్తవముగా తన దిగుమతులకు ఇతర దేశములపై ఆధారపడిన బ్రిటన్ ఎట్టి యిబ్బందులకు గురి కాలేదు. జఫర్సన్ ఊహింపని రీతిలో ఈ చర్య అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసెను. వస్తువుల ధరలు తగ్గిపోయెను. వర్తకులు దివాలా తీసిరి. దేశ ఉత్పత్తులకు మార్కెటింగ్ లేక ఆర్థిక రంగమున ప్రతిష్టంభన ఏర్పడెను. అంతట ఫెడరలిస్టులే గాక, పెక్కు రిపబ్లికన్‌లు కూడా జఫర్సన్ విధానమును గర్హించిరి. వర్జీనియా వాస్తవ్యుడైన జాన్‌రాండాల్ఫ్ ఈ చర్యను "కాలికి ఏర్పడిన పుండును బాగుచేయుటకు ఆకాలినే తీసివేయమన్నట్లునది" అని వక్కాణించెను. మరికొందరు జఫర్సన్ కంటె మూడవ జార్జి విధానములే మంచివని వక్కాణించెను. ఇట్టి ప్రజామోదము పొందని చట్టమున జఫర్సన్ 1809లో రద్దుచేసి దానికి బదులు (Non-Intercourse) చట్టమును ప్రవేశపెట్టెను. ఈ చట్టము

ప్రకారము బ్రిటన్, ఫ్రాన్స్‌లు మినహా మిగిలిన దేశములన్నింటితో అమెరికా వ్యాపారము చేయు హక్కు కల్పింపబడెను. అయినను ఈ ఆర్థిక దిగ్భంద విధానము 1812 సంవత్సర యుద్ధము వరకు కొనసాగెను.

**ఘనత** : జఫర్సన్ పెక్కు ఫెడరలిస్టులు విధానములకు అనుసరించెనని, అతని (Embargo) చట్టము అమెరికా ఆర్థికవ్యవస్థను నాశనము చేసెనని, నౌకాదళమును నిర్లక్ష్యము చేసి నౌకాదళ బలహీనతకు దోహదము చేసెనని విమర్శించిరి. కాని జఫర్సన్ పదవీకాలము అ.సం.రా.ల చరిత్రలో పెక్కు తెరంగుల మహోజ్జలము లూయీసియానా కొనుగోలు, తటస్థ పరిరక్షణ, సిసలైన ప్రజాస్వామ్య సాంప్రదాయములు నెలకొల్పుట జఫర్సన్ సాధించిన విజయములు. జఫర్సన్ మూడవసారి అధ్యక్ష పదవికీ పోటీచేయవలన నిరాకరించెను. ఈ విషయమున జార్జి వాషింగ్టన్ నెలకొల్పిన సంప్రదాయమును పాటించుటయేగాక, రెండు పర్యాయములు కంటె అధ్యక్షుడుగా నుండుట, నిరంకుశత్వమునకు దోహదము చేయునని వక్కాణించెను. జఫర్సన్ అతని ఫెడరలిస్టు ప్రత్యర్థియైన జాన్ ఆడమ్స్ లిద్దరూ (1826, జులై 14) ఒకే రోజున మరణించినను, ఆచార్య బైలీ నుడివినట్లు "జఫర్సన్ నేటికిని అమెరికా ప్రజాస్వామ్య సిద్ధాంతములలో ఉదార భావములలో సజీవుడైయున్నాడు.

జేమ్స్ మాడిసన్ అధ్యక్షుని కాలమున (1809-1817) అ.సం.రా.ల స్వేం సముద్ర వ్యాపారమునకు, పశ్చిమ ప్రాంత విస్తరణకు అవరోధములు కల్పించి బ్రిటన్‌పై సాగించిన యుద్ధమే 1812 సంశిపు యుద్ధము. ఈ ఉద్ధమున ఆ.సం.రా.లు ఆశించిన రీతిలో కెనడా నుండి బ్రిటన్‌ను, ఫ్లోరిడా నుండి స్పెయిన్‌కు తము వేయుటలో విఫలులై తుదకు తమ మనుగడ కొరకు పోరాడవలసి వచ్చెను. అనేక సమస్యలలో అనగా ఆర్థిక దుస్థితి, సైనిక బలహీనత న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల యుద్ధ వ్యతిరేకత ముశివానితో సతమతమౌ అ.సం.రా.లు ఈ యుద్ధమున రెడ్ ఇండియన్‌లు శిక్షించుటయేగాక; బ్రిటన్ అమెరికా పై సాగించిన దాడులను విజయవంతముగా ఎదుర్కొనుట ముదానహము. కనుకనే చరిత్రకారులు ఈ యుద్ధమును పెక్కుతరంగుల "రెండవ అమెరికా స్వాతంత్ర్య యుద్ధమని" నుడివిరి.

ఈ యుద్ధమునకు గల ముఖ్య కారణము లేమనగా :-

(1) అమెరికా తట్యవాక్కులను ఫ్రాన్స్, ముఖ్యముగా బ్రిటన్ ఉల్లంఘించుట, (2) అ.సం.రా.లు పశ్చిమ ప్రాంత విస్తరణకు బ్రిటన్ అవరోధములు కల్పించుట, (3) రెడ్ ఇండియన్ మాడెసన్ రెండవసారి అధ్యక్షుడగుట, (4) యుద్ధమునకు సంసిద్ధముగా లేని అమెరికా.

**(1) అమెరికా తటస్థ హక్కులను ఫ్రాన్స్, ముఖ్యముగా బ్రిటన్ ఉల్లంఘించుట :**

ఐరోపా యుద్ధరంగమున నెపోలియన్ బెర్లిన్, మిలన్ డిక్రిల ద్వారా, బ్రిటన్ "Order-in-Council" ద్వారా పరస్పర నౌకా, ఆర్థిక దిగ్భంధముల విధించుకొనెను. ఈ దిగ్భంధములో ఉభయ దేశములు తటస్థ దేశమైన అమెరికా హక్కులను మన్నించిన అమెరికా నౌకలను వశపరచుకొనుటయే గాక అమెరికా నావికులను బలవంతముగా తమ నౌకాదళమున చేర్చి వారిచే వెట్టిచాకిరి చేయించుచుండిరి. ఇవ్విధమున 1803, 1812 సంవత్సరములు మధ్యకాలమున ఫ్రాన్స్, 558 నౌకలను, బ్రిటన్ 917 నౌకలను హస్తగతము చేసికొనెను. ఇట్టి స్థితిలో అమెరికా ఉభయదేశములతో యుద్ధము చేయవలెను. కాని అమెరికా ముఖ్యముగా బ్రిటన్‌నే బద్ధ శత్రువుగా భావించెను. దీనికి కారణమేమనగా

(ఎ) జఫర్సన్ నాయకత్వములోని రిపబ్లికన్‌లు సహజ సిద్ధముగా ఫ్రెంచి అనుభూతిపరులు, ఆంగ్ల ద్వేషులు.

(బి) ఫ్రెంచివారు తమకు దగ్గరగా అ.సం.రా.లకు దూరముగా నున్న ప్రాంతములందు అమెరికన్ నౌకలను హస్తగతము చేసికొనగా, బ్రిటీష్‌దారు అమెరికా తీరములంటే అమెరికన్‌లను, వారి నౌకలను నిర్భంధించుచుండిరి. ఉదా : 1807లో అఖాతమున అడ్డగించి అందలి అమెరికన్ పౌరులను నిర్భందించుటచే బ్రిటన్ పట్ల సర్వదా తీవ్ర ఆగ్రహమేగాక యుద్ధప్రకటన చేయవలెనని కూడా వ్యక్తమయ్యెను.

(సి) ఫ్రెంచివారితో యుద్ధముచేయుట వలన అమెరికన్‌ల కెట్టి లాభములేదు. కాని బ్రిటీష్‌వారితో యుద్ధము చేసి, విజేతలైన అ.సం.రా.లకు బ్రిటన్‌కు మధ్యనున్న సులువుగా ఆక్రమించుకొనవచ్చును.

కాని జఫర్సన్ విగ్రహము వహించి బ్రిటన్, ఫ్రాన్స్‌లపై Embargo చట్టము ద్వారా ఆర్థిక దిగ్భంధమును విధించెను.

కాని ఈ చట్టము అమెరికా ఆర్థిక వ్యవస్థలే స్తంభింపచేయుట వలన జఫర్సనం దానిని రద్దు చేసి Non-intercourse చట్టమును ప్రవేశపెట్టెను. ఈ చట్టము బ్రిటన్ ఫ్రాన్స్‌లు మినహా మిగిలిన దేశములన్నింటితో అమెరికన్‌లు వ్యాపారము చేయవచ్చునని పేర్కొనెను. కాని ఈ చట్టమును కూడా న్యూ ఇంగ్లండ్ వర్తకులు ఉల్లంఘించి బ్రిటీష్ వారితో దొంగ వ్యాపారము సాగించుచుండిరి. ఈ లోపల అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో జేమ్స్ మాడిసన్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా, ఫెడరలిస్టు సి.పిన్‌క్నె నోడించి గెలుపొందెను. మాడిసన్ ఈ Non-intercourse చట్టమునకు కూడ రద్దుచేసి, "Macon's Bill Number 2" అను నూతన చట్టమును జారీ చేసెను. ఈ చట్టము ఆర్థిక దిగ్బంధము తొలగించిన దేశముతోనే అమెరికా వ్యాపారము సాగించునని స్పష్టము చేసెను. ఇది విన్నంతనే మోసకారియైన నెపోలియన్ తన డిక్రీలు అమెరికాకు వర్తించునని అమెరికా తటస్థ హక్కులను ఫ్రాన్స్ మన్నించునని ప్రకటించెను. ఈ ప్రకటన చేసినను నెపోలియనం అమెరికన్ నౌకలను నిర్భంధించుట మానలేదు. నెపోలియన్ ఎత్తుగడలను గ్రహింపని మాడిసన్ బ్రిటన్‌పై వాణిజ్య దిగ్బంధము విధించెను. Macon's Bill కు సరియగు సమాధానము బ్రిటన్ ఈయక పోవుటచే బ్రిటన్ అమెరికన్‌ల తీవ్ర ఆగ్రహావేశములకు గురియయ్యెను.

**2. అ.సం.రా.ల పశ్చిమ ప్రాంత విస్తరణకు బ్రిటన్ అవరోధనములు కల్పించుట :** అ.సం.రా.ల పశ్చిమ ప్రాంతముల సారవంతమైనవి. Fallen Timbers (1798) యుద్ధ విజయానంతరము అమెరికన్‌లు పశ్చిమ ప్రాంతమునను్న రెడ్ ఇండియన్‌లను తరిమి వైచి అనేక ప్రాంతములను హస్తగతము చేసికొని స్థిరపడిరి. ఇవ్విధమున జహైయో 1803న రాష్ట్రము కాగా, ఇండియానా మిషిగన్, ఇలినాయ్ లందు వలస ప్రభుత్వము లేర్పడెను. orders-in-Council అను మిషలతో జూన్ 18, 1812లో బ్రిటన్ పై యుద్ధము ప్రకటించెను. కాని యుద్ధ ప్రకటనకు మూలకారణమగు orders-in-council ను బ్రిటన్ యుద్ధ ప్రకటనకు రెండురోజుల క్రితమే రద్దు చేసెను. దురదృష్టవశాత్తు రద్దు చేసిన వార్త అమెరికాకు సకాలములో అందక పోవుట వలన యుద్ధము అనివార్యమయ్యెను. యుద్ధ ప్రకటనను కొంతమంది రిపబ్లికన్‌లు, ఫెడరలిస్టులు ముఖ్యముగా న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల వారు వ్యతిరేకించిరి. వీరు దానిని మాడిసన్ యుద్ధముగా అభివర్ణించిరి.

**(6) మాడిసన్ రెండవసారి అధ్యక్షుడగుట :**

యుద్ధ ప్రకటన ప్రాతిపదికగా 1812లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో తలెత్తిన భేదాభిప్రాయము వలన రిపబ్లికన్ పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులే పోటీ చేయుట విశేషము. జేమ్స్ మాడిసన్, డివిట్ క్లిన్‌టన్ ఇద్దరూ పోటీ చేసిరి. ఫెడరలిస్టులు, యుద్ధమును వ్యతిరేకించిన రిపబ్లికన్‌లు క్లిన్‌టన్‌కు సమర్థించినను, మాడిసన్ పశ్చిమ, దక్షిణ రాష్ట్రముల మద్దతుతో విజయము పొందెను. మాడిసన్‌కు 128, క్లిన్‌టన్‌కు 89 ఓట్లు లభించెను.

**(7) యుద్ధమునకు సంసిద్ధముగా లేని అమెరికా :-** యుద్ధ ప్రకటన ఆవేశపూరితముగా జరిగినదే కాని వాస్తవముగా నాడు అ.సం.రా.లు ఏవ్విధమున యుద్ధమును నిర్వహించు స్థితిలో లేదు. అ.సం.రా.లకు సాధనసంపత్తి, ఆర్థిక స్తోమత లేదు. వీరిలో పెక్కురు వయోవృద్ధులు, వివిధ రాష్ట్రముల నుండి నాల్గు లక్షల మందిని ఫెడరల్ సైన్యము నందు చేరమని ఉత్తర్వు చేయగా ఎవ్వరూ ఖాతరు చేయలేదు. యుద్ధనౌకలు సంఖ్య చాలా తక్కువ. యుద్ధ నిర్వహణకు కావలసినంత ధనము ఫెడరల్ ప్రభుత్వమునకు లేదు. యుద్ధమును వ్యతిరేకించిన పెక్కురు ధనవంతులు ప్రభుత్వమునకు ఋణములీయలేదు. 1811 నాటికి జాతీయ బ్యాంకు కాలపరిమితి ముగిసి అది రద్దయ్యెను. అందువలన బ్యాంకు ద్వారా ఋణమును పొందు అవకాశము లేదు. పన్నుల ద్వారా వచ్చు ధనములకు ఫెడరలిస్టులు యుద్ధమును వ్యతిరేకించిరి. బ్రిటన్‌తో వ్యాపారము చేయుట ఒక తీవ్ర సమస్యగా పరిణమించెను. కాంగ్రెస్ నందు వార్ హక్స్ సంఖ్యాబలము చాల తక్కువ. కాని వార్ హక్స్ తొందరపాటు వలన అనేక యిబ్బందులలో అ.సం.రా.లు 1812 యుద్ధమున పాల్గొనెను. కనుకనే వార్‌హక్స్‌ను "వివేచనా జ్ఞానము లేవి కుర్రకుంకలని "జాన్ రాండాల్ఫ్ తీవ్రముగా విమర్శించెను.

**యుద్ధగమనము (1812-1815) :**

1812 యుద్ధ గమనమునకు నాల్గు భాగములుగా విభజింపవచ్చును. నిష్ఫలమైన కెనడా దండయాత్రలు, (2) మహాసరస్సుల యుద్ధరంగము, చెసాపిక్ అఖాత యుద్ధ రంగము - వాషింగ్టన్ రాజధాని దగ్ధము (4) న్యూ ఆర్లియన్స్ యుద్ధ

రంగము.

**1. నిష్ఫలమైన కెనడా దండయాత్రలు - 1812 :**

బ్రిటీష్ వారు అమెరికా సైన్యం డెట్రాయిట్, నయాగరా లేక్ చాంప్లెయిన్ మార్గముల ద్వారా కెనడాను జయించుట చేసిన యత్నములను బ్రిటిష్‌వారు నమ్ము చేసిరి. బ్రిటిష్‌వారు, కెనాడియును సాయముతో మహాసరస్సుల ఎగువ భాగముననున్న మిషిలి మాకినాక్ దుర్గము హస్తగతము చేసికొనిరి.

**2. మహా సరస్సుల యుద్ధ రంగము (1813-1814) :**

బ్రిటిష్‌వారు యుద్ధమును "దక్షిణా యుద్ధముగా" పరిగణించి యుద్ధమున సంసిద్ధులు కాగా, 1813లో అమెరికన్ నౌకాదళాధిపతి ఆలివర్ హెజార్ పెర్రి బ్రిటిష్ నౌకాదళమును నోడించి లేక్ ఈరీ స్వాధీనపరచుకొనెను. అదే సంవత్సరమున అమెరికన్‌లు మాల్టెన్ డెట్రాయిట్‌ల నుండి బ్రిటిష్‌వారిని తరిమివేయగా, విలియమ్ హెన్రీ హారిసన్ ఇండియన్ నౌకలను థేమ్స్ యుద్ధమున ఓడించెను. ఈ యుద్ధము తెకం సే మరణించెను.

ఈ లోపు అనగా 1814 నాటికి ఐరోపాలో నెపోలియన్ పరాజయము బ్రిటిష్ 10,000 సైన్యముతో లేక చాంప్లెయిన్ మార్గము ద్వారా న్యూయార్క్ ముట్టడించుటకు యత్నించెను. ఇట్లు అ.సం.రా.లు కెనడాను జయించుట ఉద్దేశించిన యుద్ధము తుదకు తమ పరిరక్షణకై పోరాడవలసివచ్చుట అనూ పరిణామము. ఇట్టి క్లిష్ట సమయమున అమెరికా నౌకాదళము థామసం మాకం డోనౌ నాయకత్వమున బ్రిటిషం వారిని ప్లాట్స్‌బర్గ్ యుద్ధమున (సెప్టెంబరు 11, 1814) ఓడించి వారి న్యూయార్క్ ముట్టడి యత్నములను భగ్నము చేసెను. పెర్రీ, హారిసన్, మాక్‌డోనౌగా విజయములు న్యూయార్క్, న్యూ ఇంగ్లండ్ రాష్ట్రములు బ్రిటిష్ దాడుల నుండి కాపాడుటయేగాక, అమెరికన్‌లలో నూతనోత్సాహమును, అపూనైతికశక్తిని కలిగించెను.

**3. చెసాపీక్ అఖాత యుద్ధ రంగము - వాషింగ్టన్ రాజధాని దగ్ధము 1814 :**

1814 ఆగస్టు నెలలో బ్రిటీష్ నౌకాదళము బ్లాడెన్స్‌బర్గ్ యుద్ధము అమెరికన్ నౌకాదళము నోడించి, చెసాపీక్ అఖాతమును హస్తగతము చేసికొనెను.

తదుపరి బ్రిటిష్‌వారు, రాజధానియగు వాషింగ్టన్‌ను, అధ్యక్షుని భవనమును, ఇతర ప్రభుత్వ భవనములను తగుల బెట్టిరి. మాడిసన్ అతని కార్యదర్శులు ఆచార్య బైలీ నుడివినట్లు "బెదరిన కుందేళ్ళ వలె నమిప పర్వతములందు తలదాచుకొనిరి" ఈ చర్యతో బ్రిటన్ పట్ల అమెరికన్‌లుకు గల శత్రుభావము పరాకాష్ట నందుకొనెను. వాషింగ్టన్ దగ్ధము చేసిన పిమ్మట బ్రిటన్ బాల్టిమోర్ పట్టణమును ముట్టడింప యత్నించెను. కాని అమెరికన్‌లు ఆ యత్నమును వమ్ము చేసిరి.

**4. న్యూ ఆర్లియన్స్ యుద్ధము (1815 జనవరి, 8) :**

దక్షిణ ప్రాంతమున నివసించుచున్న క్రిక్ ఇండియన్‌లు తేకం సే ప్రోత్సాహముతో మిసిసిపీ ప్రాంతముపై దాడులు చేయగా టెన్నెసి మిలటరీ నాయకుడైన ఆండ్రూ జాక్సన్ వారిని "Horse shoe Bend" యుద్ధమున చిత్తుగా ఓడించెను. అంతట జాక్సన్ నైబుతే ప్రాంత కేంద్ర సైన్యమునకు నాయకుడుగా నియమింపబడెను. ఇట్టి తరుణమున బ్రిటన్ ఐరోపా యుద్ధరంగములో పేరుమోసిన 8000 మంది సైనికులను కూడగట్టుకొని జుమైకా నుండి బయలుదేరి, మెక్సికో సింధుశాఖ ద్వారా న్యూ ఆర్లియన్స్‌ను బయలుదేరి (మెక్సికో) ముట్టడించిరి. జాక్సన్ దెబ్బ తీసెను. ఈ యుద్ధమున 2000 మంది బ్రిటీష్ సైనికులు మరణించగా, అమెరికన్‌లు కేవలము 70 మంది మాత్రమే మరణించిరి.

**ఘెంట్ సంధి -** December 24, 1814 : న్యూ ఆర్లియన్స్ యుద్ధమునకు కొద్దిరోజులలో క్రితమే బెల్జియమ్‌లోని ఘెంట్ నందు అ.సం.రా.లకు, బ్రిటన్‌కు సంధి కుదిరెను ఘెంట్ సంధితో బ్రిటన్, అ.సం.రా.ల మధ్య చెలరెగిన 1812 యుద్ధము ముగిసినను ఈ వార్త అమెరికా చేరు లోపల న్యూ ఆర్లియన్స్ యుద్ధము జరిగెను.

ఉభయ పక్షములు ఈ యుద్ధమున ఎట్టి ఘన విజయములు సాధింపకపోవుట వలన రెండు దేశములు ఆర్థిక యిబ్బందులకు గురియగుట వలన శాంతి ఒప్పందము కుదిరెను. ఈ సమావేశమున బ్రిటన్ న్యూయార్క లేక సుపరియర్ ప్రాంతములలో కొంతభాగము తమకు దత్తత చేయవలెనని, వాయవ్య ప్రాంతములో కొంత భూభాగమును శాశ్వతముగా రెడ్

ఇండియన్‌ల కీయవలెనని కోరెను. కాని ఈ కోర్కెలను అమెరికా తిరస్కరించెను. ఈ సంధి నందు పాల్గొనిన అమెరికా ప్రతినిధి వర్గ సభ్యులెవరనగా అల్బర్ట్ గెలాటిన్ జాన్‌క్విన్సీ ఆడమ్స్ హెన్రీక్లే మున్నగువారు ఈ శాంతి ఒప్పందములోని అంశము లేవనగా : (1) ఉభయ పక్షములు యుద్ధమును విరమించి, యుద్ధమున ఆక్రమించిన భూభాగములను యుద్ధమునకు పూర్వము ఎవరి ఆధీనమందున్నవో వారికి అప్పగించవలెను.

ఉభయ పక్షములు ఈ యుద్ధమున ఎట్టి ఘన విజయములు సాధింపక పోవుట వలన రెండు దేవములు ఆర్థిక యిబ్బందులకు గురియగుట వలన ఒప్పందము కుదిరెను. ఈ సమావేశమున బ్రిటన్ న్యూయార్క్ లేక సుపీరియర్ ప్రాంతములలో కొంతభాగము తనకు దత్తత చేయవలెనని (2) ఇందు యుద్ధమునకు మూల కారణమైన "Impressment" విషయము ప్రస్తావనకు రాలేదు. (3) ఉభయ దేశములు మధ్యనున్న సరిహద్దు వివాదములు జాయింట్.

జాన్‌క్విన్స్ ఆడమ్స్ మెసాచుసెట్స్ వాసి. నీతి, నిజాయితీకి, గౌరవ ప్రతిపత్తులకు పేరు మోసిన అమెరికా అధ్యక్షుడగు జాన్ ఆడమ్స్ కుమారుడే జాన్‌క్విన్సీ ఆడమ్స్. ఇతడు గొప్పవక్త, మేధావి, తన తండ్రివలె నిజాయితీపరుడు, రిపబ్లికన్ పార్టీలో తరపున పాల్గొనెను. జేమ్స్ మన్రో కాలమున విదేశాంగ కార్యదర్శియై, సుప్రసిద్ధ మన్రో సిద్ధాంతమును రూపకల్పన చేసి అఖండ కీర్తిని సంపాదించెను. 1824 అధ్యక్ష ఎన్నికలలో తలవని తలంపుగా అమెరికా అధ్యక్షుడయ్యెను.

1824 సంవత్సరము అధ్యక్ష ఎన్నికలలో ఫెడరలిస్టు పార్టీవారు పోటీ చేయలేదు. రిపబ్లికన్ పార్టీకి చెందిన నలుగురు అభ్యర్థులు పోటీచేసిరి. వీరెవరనగా : విలియమ్ హెచ్ (కాఫోర్డ్, జాన్‌క్విన్సీ ఆడమ్స్, హెన్రీక్లే, ఆండ్రూ జాక్సన్ ఎన్నికలలో ఎవ్వరికి పూర్తి మెజారిటీ లభింపలేదు. జాక్సన్‌కు 99, ఆడమ్స్‌కు 84, క్రాఫోర్డ్‌కు 41, క్లేకు 37 - ఓట్లు లభించెను. కాని హెన్రీక్లే, ఆడమ్స్‌ల మధ్య కుదిరిన అవగాహన వలన, క్లే పోటి నుండి విరమించుకొని ఆడమ్స్‌కు మద్దత్తునిచ్చుటతో జాన్‌క్విన్సా ఆడమ్స్ అధ్యక్షుడయ్యెను. కనుకనే ఆడమ్స్‌ను ప్రథమ మైనారిటీ అధ్యక్షుడనిరి. అధ్యక్షుడైన పిమ్మట హెన్రీ క్లే ను విదేశాంగ కార్యదర్శిగా ఆడమ్స్ నియమించెను.

**ఆశయములు :**

సదుద్దేశములు కల్గి ఆచరణలో ఏమియు సాధింపలేని అధ్యక్షుడు ఆడమ్స్ తన పదవీ స్వీకార సందర్భమున జాతీయ విశ్వవిద్యాలయము, నౌకా ఆకాడమీ, జాతీయ, ఇగోళ పరిశోధనాశాల మున్నగు వానిని స్థాపించుట తన ధ్యేయమని ప్రవచించెను. కాని వీని స్థాపనకు తానెట్టి చొరవ తీసికొనలేదు. పైగా వీనిని "దుబారా" భావించిరి.

విధానములలో పూర్తి విజయమును సాధింపక.

**1. అంతరంగిక విధానము : (ఎ) రవాణా సౌకర్యములు :**

దేశమున రవాణా సౌకర్యములు నభివృద్ధి పరచుటకు, హెన్రీక్లే సూచించిన "American System" అనుసరించెను. రవాణా సౌకర్యముల అభివృద్ధికి తగినంత ధనమును కేటాయింపవలసిందని కాంగ్రెస్‌ను కోరెను. కాని ఆ ధనము ఆశించినంతగా మంజూరు కాలేదు.

**(బి) క్రీక్ ఇండియన్‌ల తగాదా :**

1825 సంధి ప్రకారము క్రిక్ ఇండియన్‌లు, జార్జియా రాష్ట్రము వదలి వెళ్లవలెను. కాని ఈ సంధి తమ తమ అనుమతి లేకుండా జరిగినదని వారు మన్నింపలేదు. అంతట ఆడమ్స్ వారితో వాషింగ్టన్ సంధి చేసుకొని వారు జార్జియాకు తమ భూములను అప్పగించి వెళ్ళినందుకు ఎక్కువ నష్టపరిహారమును చెల్లించుటకు అంగీకరించెను. ఈ చర్యను జార్జియా రాష్ట్రవాసులు, ఆడమ్స్ వ్యతిరేకులు తీవ్రముగా గర్హించిరి.

**(సి) సుంక విషయ వాగ్వివాదము :**

ఈశాన్య, మధ్య ప్రాంత రాష్ట్రముల ఒత్తిడుల మేరకు హెన్రీక్లే సూచనల మేరకు ఆడమ్స్ హెచ్చు రక్షణ పన్నులను విధించెను. ఇవ్విధమున 1816లో దిగుమతులపై నున్న 25% పన్నును, మన్రో 1824లో 37%కు, జె.క్యూ. ఆడమ్స్ 1828లో 45% కు పెంచెను. తత్ఫలితముగా దిగుమతులు తగ్గి దక్షిణ రాష్ట్రములు ముడిసరుకుల ఎగుమతులు తగ్గెను. ఈ సుంకములు ఉత్తర

మధ్య ప్రాంత రాష్ట్రముల ఆర్థిక దుస్థితికి గురియగు దక్షిణ రాష్ట్రములు ముఖ్యముగా దక్షిణ కెరోలినా 1828 సుంక చట్టమును "Tariff of Abnorminations" గా గర్హించెను. జాన్ సి. కాల్హూన్ "South carolina Explotation" అను పత్రము ద్వారా 1828 సుంక చట్టము అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రహక్కుల పరిరక్షనకు ఫెడరల్ ప్రభుత్వము జారీ చేసిన చట్టములు తన రాష్ట్రమున చెల్లనేరవను "వ్యర్థికరణ సిద్ధాంతము" ను ప్రవచించెను.

**(డి) రాజకీయ శక్తుల సమీకరణ : నేషనల్ రిపబ్లికన్, డిమొక్రాట్ రిపబ్లికన్ పక్షముల అవతరణ:**

1824 ఎన్నికలనాడు నాల్గు వర్గములుగా చీలిపోయిన రిపబ్లికన్ పార్టీ మరల రెండు ప్రముఖ రాజకీయ పక్షములుగా ఆవిర్భవించుట - ఆడమ్స్ అధ్యక్షునికాలమున తదుపరి హెన్రీక్లే విదేశాంగా కార్యదర్శిగా ఆడమ్స్ నియమించుట "గోప్ప అవినీతికరమైన బేరముగా అతని ప్రత్యర్థులు అభివర్ణించిరి. ఈ సంఘటనతో జాక్సన్, కాల్హూన్, క్రాఫోర్డులు తమ విభేదముల విస్మరించి ఒక వర్గముగా ఏర్పడిరి. దీనికి ప్రతిగా ఆడమ్స్, క్లే లు వేరొక వర్గముగా ఏర్పడిరి. జాక్సన్ అనుయాయులు డెమోక్రాట్ రిపబ్లికన్ పక్షముగా ఆడమ్స్ అనుయాయులు నేషనల్ రిపబ్లికన్.

పక్షముగా ఏర్పడిరి. నేషనల్ రిపబ్లికన్ పార్టీ ఫెడరిలిస్టు విధానములు ననుసరించుట వలన ధనికుల, ఉత్తర రాష్ట్రముల మద్దతును సంపాదించెను. డెమోక్రాట్ రిపబ్లికన్ పార్టీ జఫర్సన్ ప్రజాస్వామ్య భావములకు ప్రాధాన్యతనిచ్చుట వలన వ్యవసాయ రాష్ట్రములైన పశ్చిమ, దక్షిణ, రాష్ట్రములు, మద్దతును సంపాదించెను.

**2. విదేశాంగ విధానము :**

అంతరంగిక విధానము నందే గాక, విదేశాంగ విధానము ఇండియా ఆడమ్స్ విఫలుడయ్యెను.

(ఎ) స్వాతంత్ర్య యుద్ధానంతరము నుండి అ.సం.రా.లకు బ్రిటిష్ పశ్చిమ ఇండియా దీవులతో వ్యాపార సంబంధములు ఆగిపోయెను. వీనిని పునరుద్ధరించుటకు 1826లో ఆడమ్స్ ప్రయత్నింపగా బ్రిటీష్ ప్రధానియగు కానింగ్ తృశీకరించెను.

(బి) స్వాతంత్ర్యము ప్రకటించిన లాటిన్ అమెరికా రాజ్యములు Simon Boliver విప్లవవీరుని ప్రోత్సహము వలన 1826లో పనామానందు ఒక సమావేశము నేర్పాటు చేసెను. ఈ సమావేశమున సమిష్ట భద్రత శాంతియుత సహజీవనము చర్చించబడునని నిర్దేశింపబడెను. ఆడమ్స్, క్లేలు ఈ సమావేశమునకు హాజరై లాటిన్ ఆమెరికా దేశములతో స్నేహ సంబంధములకు నెలకొల్పుకొనవలెనని ఆశించెను. అందుకు వారు కాంగ్రెస్ అనుమతిని కోరిరి. కాని దాక్షిణాత్యులు ఈ సమావేశము క్యూబా, పోర్టోరికోలో విప్లవములు చెలరేగుటకు, తదుపరి తమ ఆధీనమందున్న బానిసలు విముక్తి పోరాటమునకు దోహదము చేయునని వ్యతిరేకించిరి. వారిలో ఒక వ్యక్తి మార్గమధ్యమున మరణింపగా, రెండవ వ్యక్తి పనామా చేరు లోపల ఆ సమావేశము ముగిసిపోయెను. ఆడమ్స్ నవ్వుల పాలయ్యెను. లాటిన్ ఆమెరికా దేశములతో స్నేహ సంబంధములు నెలకొల్పుటకు అ.సం.రా. లకు చాలాకాలము పట్టెను.

**ముగింపు:**

ఆడమ్స్ అవినీతి పరుడు గాకపోయినను క్లే మద్దతుతో అధ్యక్షుడగుటలో అతడు తీవ్ర విమర్శలకు గురియయ్యెను. ఆంతరంగిక విదేశాంగ విధానములలో ఎట్టి విజయమును సాధింపక పోవుట వలన, ఆడమ్స్ రెండవ పర్యాయము అధ్యక్షుడు కాలేక అధ్యక్షుడుగా తీవ్ర అపఖ్యాతి పాలగుట దురదృష్టము.

కొనుగోలు :

లూయిసియానా కొనుగోలు నిమిత్తము జఫర్సన్ జేమ్స్ మన్రోను ఫ్రాన్స్‌కు పంపెను. మన్రో ఫ్రెంచి విదేశాంగ మంత్రియగు టాలీరాండ్‌తోను, ఫ్రాన్స్‌లో అమెరికా రాయబారియగు రాబర్ట్ లివింగ్‌స్టన్‌తోను చర్చలు జరుపగా నెపోలియన్ లూయిసియానాను అమెరికాకు అమ్ముటకు, సంసిద్ధత వ్యక్తపరచు సామ్రాజ్యవాదియైన నెపోలియన్ లూయిసియానాను అమెరికాకు అమ్ముటకు సిద్ధపడునని ఎవరూ ఊహింపలేరు. నెపోలియన్ లూయిసియానాను అ.సం.రా.లు కు అమ్ముటకు గల ముఖ్య కారణము లేమనగా :

(ఎ) ఫ్రెంచి వారి ఆధీనమందున్న హైయతి లోని నీగ్రోలు తిరగబాటు చేయగా వారి నణచుటకు పంపబడిన ఫ్రెంచి సైన్యము

యుద్ధ రంగమున కొందరు ప్రాణములు కొల్పోవగా మిగిలినవారు పసికిర్ల వ్యాధికి గురియై సర్వనాశనమైరి. దీనితో దూర ప్రాంతముననున్న ఫ్రెంచి వలసలను కాపాడుటకు చేయు దూరప్రాంతమున నున్న ఫ్రెంచి వలసలను, కాపాడుటకు చేయు యత్నములు అధిక వ్యయ, ప్రయాసలతో కూడుకొనినవని భావించెను. ఈ హైయతీ దీనికి, ఆహార ధాన్యములు సరఫరా చేయు గిడ్డంగిగా లూయిసియానా ఉపకరించెను. హైయితీ దీనిని కోల్పోవుటతో లూయిసియానా పై ఆసక్తి సన్నగిల్లి నెపోలియన్ "Damn colonies" అని ఆగ్రహించెను.

(బి) నెపోలియన్‌కు బ్రిటన్ బద్ధశత్రువు. బ్రిటన్‌తో యుద్ధము కొనసాగింపదలుచుకొన్న నెపోలియన్‌కు లూయిసియానా వలస ఒక సమస్యగా పరిణమించెను. కెనాడాలోని బ్రిటిష్ దాడుల నుండి లూయిసియానాను నందు కాపాడుకొనుటకు కావలసిన ఫ్రెంచి సైన్యము లూయిసియానానందు లేదు కనుక బ్రిటిష్ వారు శ్రేయస్కరమని నెపోలియన్ భావించెను.

(సి) నూతన ప్రపంచమున బ్రిటిష్‌కు పోటీగా అ.సం.రా.లకు బలీయమైన దేశముగా రూపొందించుటకు నెపోలియన్ నిశ్చయించుకొనెను. ఇట్టి స్థితిలో అమెరికా మిత్రత్వమును కాంక్షించి, లూయిసియానాను అతి తక్కువ ధరకు అమ్ముటకు నిశ్చయించుకొనెను.

ఇట్టి కారణముల వలన నెపోలియన్ ఏప్రిల్ 30, 1830లో 2.56 మిలియన్ చ.కి.మీ. గల లూయిసియానాను ఎల్లలు నిర్ధిష్టముగా లేకపోవుట వలన టెక్సాస్ ఈ అమ్మకములో లూయిసియానా కేవలము 15 మిలియన్ డాలర్లకు అమ్మెను ఫ్లొరిడాల పై స్పెయిన్ తన ఆధిపత్యమును కొనసాగించును.

**ప్రాముఖ్యము :**

లూయిసియానా కొనుగోలు చారిత్రాత్మకమైనది.

(1) ఎట్టి రక్తపాతము లేకుండా ప్రపంచములో కెల్ల సన్యాశ్యామలమైన మిసిసిపీ నదీ ప్రాంతము పొంది అ.సం.రా.లు ప్రపంచములో అగ్రరాజ్యముగా ఆవిర్భవించుటకు చక్కని పునాదులు వేసికొనెను.

(2) ఒక విదేశియ రాజ్యమునకు, ప్రజలనుకొనుగోలు చేయు సాంప్రదాయమునకు ఇది నుడికారము చట్టెము.

(3) Lewis Z.M. Pike పరిశోధనల వలన ఈ ప్రాంతమున అపార ఖనిజసంపద కలదని విదిత మసటయే గాక, అమెరికనులకు ఒరిగాన్ ప్రాంతముపై హక్కు ఏర్పడెను.

(4) పశ్చిమ ప్రాంత విస్తరణకు, వర్తక వాణిజ్యాభివృద్ధికి ఇది దోహదము చేయుటయే గాక అ.సం.రా.ల భూభాగము రెండింతలయ్యెను.

(5) జఫర్సన్ నాయకత్వములోని రిపబ్లికన్‌లు సహజ సిద్ధముగా ఫ్రెంచి అనుభూమితపరులు, ఆంగ్ల ద్వేషులు.

## పాఠం -4

## మన్రో, ఆండ్రూ జాక్సన్ మరియు జేమ్స్‌ఫోక్ ప్రవేశపెట్టిన రిపబ్లికన్ సిద్ధాంతాలు

4.1. లక్ష్యం :

పాత ప్రపంచ సామ్రాజ్య కాంక్ష నుండి అమెరికాను కాపాడి దానికి సుస్థిర, శాశ్వత రక్షణను సమకూర్చుకొనుటకు ఏర్పాటు చేసిన రిపబ్లికన్ సిద్ధాంతాలు వీరి అంతిమ లక్ష్యం.

4.1. మన్రో ప్రవేశపెట్టిన రిపబ్లికన్ సిద్ధాంతం

4.2. ఆండ్రూ జాక్సన్ ప్రవేశపెట్టిన సిద్ధాంతం

4.3. జేమ్స్ ఫోక్ ప్రవేశపెట్టిన సిద్ధాంతం

ఫెడరలిస్ట్ పార్టీ పతనానంతరము (1816 ఎన్నికలు) రిపబ్లికన్ పార్టీలోని విభేదములే పరాకాష్ట నందుకొని 1828 నాటికి రెండుగా చీలిపోయెను. జాక్క్విన్స్ ఆడమ్స్ నాయకత్వంలోని రిపబ్లికన్‌లు నేషనల్ రిపబ్లికన్ పార్టీగాను (Whigs) ఆండ్రూ జాక్సన్ నాయకత్వములోని రిపబ్లికన్‌లు డెమోక్రాటిక్ రిపబ్లికన్ పార్టీగాను ఆవిర్భవించెను. 1828 సంవత్సరమున జరిగిన అధ్యక్ష ఎన్నికలలో ఆడమ్స్ నేషనల్ రిపబ్లికన్ పార్టీ తరపున జాక్సన్ డెమోక్రాటిక్ పార్టీ తరపున పోటీ చేసిరి. ఈ ఎన్నికల రాజకీయ ఆర్థిక పరమైన అంశములపై గాక అభ్యర్థుల వ్యక్తిగత విషయములపై, ప్రవర్తనలపై పరస్పర నిందలతో జరుగుట గమనార్హము. ఆడమ్స్ అవినీతి పరుడని ఆడంబరుడని తన విలాసములకు ప్రజా ధనమును వెచ్చించెనని, జాక్సన్ అనుయాయులు విమర్శింపగా: జాక్సన్ పశ్చిమ, దక్షిణ ప్రాంత వాసుల, తూర్పు ప్రాంతమందలి కష్టజీవులు మద్ధతును పొందగా, ఆడమ్స్ న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల మద్దతును పొందెను. జాక్సన్ కష్టజీవులకు, సామాన్య వ్యవసాయదారులకు, మధ్యతరగతి వర్గమునకు ప్రతీక. ఆడమ్స్ ధనికులకు, ఫెడరలిస్ట్ భావములకు ప్రతీక. ఇవ్విధమున జరిగిన ఎన్నికలలో ఆండ్రూ జాక్సన్ గెలుపొందెను. (జాక్సన్ 178, ఆడమ్స్ 83 ఓట్లు).

**జీవితము :-** ఆండ్రూ జాక్సన్ స్కాట్ - ఐరిష్ జాతికి చెందినవాడు. ఇతడు 1767లో ఉభయ కెరోలినాల సరిహద్దుననున్న వాక్సా అనుచోట జన్మించెను. 14 సంవత్సరాల ప్రాయముననే ఇల్లు వదలి తుంటరిగా తిరుగుతూ, కేవలము తన అంకుంఠిత ధైర్య సాహసములతో, కార్యదీక్షతో, మహోన్నతమైన సాధనము నలంకరించెను. ఉపాధ్యాయుడుగా జీవితము ప్రారంభించి, న్యాయశాస్త్రము నభ్యసించి కొన్నాళ్ళు టెన్నెసి రాష్ట్రములోని నాష్‌దిల్లీ జిల్లా న్యాయస్థానమున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసెను. తదుపరి కాంగ్రెసుకు ఎన్నికయ్యెను. జాక్సన్ జీవితమునకు మాయనిమచ్చ రాషెల్ రోబర్ట్స్‌తో అతని వివాహము. రాషెల్‌రోబర్ట్స్ తన పూర్వపు భర్త నుండి విడాకులు పొందకమునుపే జాక్సన్‌ను వివాహము చేసికొనుట అతని భావి జీవితమునకు సంకటముగా పరిణమించెను. కనుకనే ప్రభుత్వ ఉద్యోగములకు ఓచుకొనక, ప్రత్తిపండుచూ వ్యవసాయదారునిగా పందెపు గుర్రములను పెంచువానిగా, చిన్న వ్యాపారిగా కొన్నా.

**1828 విప్లవము :-** 1828 సంవత్సరమున జాక్సన్ అ.సం.రా.ల అధ్యక్షుడుగా ఎన్నికయగుట "విప్లవమని చరిత్రకారుల అభిప్రాయము. ఎందువలననగా ప్రప్రథమముగా రాజకీయాధికారము: (ఎ) కులినుల నుండి సామాన్య ప్రజానికమునకు (బి) తూర్పు తీర ప్రాంతము నుండి పశ్చిమ పర్వత ప్రాంతము బదిలీయయ్యెను. అధ్యక్షులుగా ఎన్నిక యగువారు ధనవంతులు, విద్యావంతులు కానక్కరలేదని శక్తి, సామర్థ్యములు చాలునని ఈ ఎన్నిక ఋజువు చేసెను. సామాన్య ప్రజానికమునకు ప్రతీకగా (చిహ్నము) గణనకెక్కిన ఆండ్రూ జాక్సన్ పదవి స్వీకార మహోత్సవము అద్భుతము. దేశనలు మూలల నుండి వేల సంఖ్యలో సామాన్య ప్రజానీకము వాషింగ్టన్ చేరుకొని వారు వెంట రాగా జాక్సన్ (White House) నందు పదవీ స్వీకారము చేసెను. వేడుకగా వారికి "పంచ్" మధ్యమును అందించుటలోను జాక్సన్ కరచాలము నిచ్చుటలోను జరిగిన కొలాహలములో అధ్యక్షుని భవనము నందరి ఖరిదైన గాజు సామాగ్రి, త్వాసీలు నశించునని ఫ్రెంచి విప్లవ ఛాయలు ఆరంభమయ్యెనని భావించిరి. (Amostendall) అను పాత్రికేయుడు జాక్సన్ "ప్రజా అధ్యక్షుడు" ("General Jacksonis their own PResident") అని

అభివర్ణించగా, Josephstory అను న్యాయమూర్తి "మూక రాజపాలన ప్రారంభమయ్యెనని" (The reign of king 'Mob' Seemed triumphant) వక్కాణించెను.

**జాక్సన్ ఆదర్శములు (లేక) ప్రజాస్వామ్య భావములు :-**

ఆంద్రూ జాక్సన్ రాజనీతి వేత్త కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా అధ్యక్షుడైన జాక్సన్, ప్రజాస్వామ్యమున కెట్టి నూతన బాష్యము చెప్పలేదు. కాని సామాన్య ప్రజల సంక్షేమమును దృష్టిలో నుంచుకొని కొన్ని భావములను పదవీ విరమణ చేయు వీడ్కోలు సభలో వ్యక్తపరచెను. ఈ భావములే జాక్సన్ ప్రజాస్వామ్య భావముగా గణ వీడ్కోలు సభలో వ్యక్త పరచెను. ఈ భావములే జాక్సన్ ప్రజాస్వామ్య భావములుగా గణనకెక్కెను అవి స్థూలముగా ఏమనగా:

(1) ప్రభుత్వము దేశములో అధిక సంఖ్యాకులైన అనగా శ్రామిక జీవలైన తోటమాలి రైతు, యంత్రములలో పనివాండ్రు, కార్మికుడు మున్నగువారి సంక్షేమమునకే అని జాక్సన్ విశ్వాసము (The Govt was nleant for the welfare of the planter farmer the mechanic and the labour" JACKSON)

(2) ధనిక వర్గము తమకున్న ప్రత్యేక హక్కులు, సౌకర్యముల ద్వారా ప్రభుత్వ వ్యవస్థలైన బ్యాంకింగ్, వ్యాపారము, పరిశ్రమలు మున్నగు వానిపై ఆజమాయిషి కల్గియుండి ప్రభుత్వముపై సామాన్య ప్రజల ప్రభావమును తుడిచివేయు చుండును. కనుక వ్యవసాయ కూలీలు, కార్మిక వర్గము సమైక్యమై ధనిక వర్గ ప్రాబల్యము నుండి తమ్ముతాము కాపాడుకొనుటకు సర్వదా కృషి చేయుచుండవలెను. స్వల్ప ఆదాయము గల వారిని రక్షించుటకు ప్రభుత్వము ధనికులకు ఉత్పత్తి, బ్యాంకింగ్ మున్నగు సౌకర్యములను మంజూరు చేయరాదు.

(3) ఉన్నత పదవుల నలంకరించుటకు విద్యాబుద్ధులు, ధనము, అనుభవము ఉండ నక్కరలేదు. సామాన్య మానవుడైనా శక్తి సామార్ధ్యములు వున్న ఉన్నత పదవుల నలంకరింప అర్హుడేనని జాక్సన్ విశ్వాసము.

(4) జాక్సన్ జాతీయవాది అ.సం.రా.ల సమగ్రతను, సమైక్యతను పరిరక్షించుట ఆయన ధ్యేయము. కనుకనే తన కాలమున చేలరేగిన ప్రాంతీయ తత్వమును అణచుటకు కృషి చేసెను. ఉదా:- దక్షిణ కెరోలినా నందు చెలరేగిన వ్యష్టికరణ సిద్ధాంతము.

(5) రాజ్యాంగపు విశేషాధికారము వలన ఫెడరల్ అధికారములు పరిమితమైనవని అతని విశ్వాసము.

ఒక మాటలో చెప్పవలెనన్న సామాన్య ప్రజల సంక్షేమము, అనగా వారిని విద్యావంతులు చేయుట, ఋణ బాధల నుండి విముక్తి చేయుట, మానవతా సంస్కరణలు ప్రవేశ పెట్టుట, ఆయన లక్ష్యములు.

**జాక్సన్ ఆంతరంగిక విధానము :**

1. Spoils System:- ఎన్నికలలో ఒక వ్యక్తి లేక పార్టీ విజయమునకు కారకులైన మద్దత్తుదారులకు, విజయానంతరము ప్రభుత్వ ఉద్యోగముల కట్టబెట్టు విధానమును "స్పాయిల్స్ పద్ధతి" అందురు. ఈ భావము చాలా పురాతనమైనను, 1832లో సెనెటర్ మార్సి (Marcy) విజేతకే నష్టపరిహారము లేక లాభము (To the Victor belong the Spoils of the enemy) అని నొక్కి చెప్పుటతో అది బహుళ ప్రచారములోనికి వచ్చెను.

వాస్తవముగా ఈ పద్ధతి వాషింగ్టన్ కాలముననే ప్రారంభమయ్యెనని చెప్పవచ్చును. జార్జి వాషింగ్టన్ పదవులన్నింటిని ఫెడరలిస్టులకే యిచ్చెను. జఫర్సన్ అధ్యక్షుడైన పిమ్మట కొంతమంది ఫెడరలిస్టులను, తొలగించి రిపబ్లికన్‌లను నియమించెను. జెఫర్సన్ కాలము నుండి రిపబ్లికన్లఏ అధికారములో నుండుట వలన ఎట్టి మార్పులు అవసరము లేదు. కాని జాక్సన్ పార్టీ విజయమునకు కారకులైన వారికే ప్రభుత్వ ఉద్యోగము లియవలెననెడి సూత్రమును ఉద్దేశించి అమలు పరచెను. "ప్రతివ్యక్తి సమర్థుడే అందరూ సమానులే" అని జాక్సన్ విశ్వాసము ఇవ్విధమున ప్రభుత్వ ఉద్యోగులైన 11,000 మందిలో 900 మందిని తొలగించి కొత్తవారిని, తన అనుయాయులను నియమమించెను. పైగా కొన్ని ఉద్యోగములకు "Rotation" పద్ధతిని ప్రవేశ పెట్టెను. ఇట్లు ఉద్యోగమునకు ఒక వ్యక్తి ప్రతిభా విశేషములు, అర్హత, సామర్థ్యము బట్టి గాక, కేవలము పార్టీ సేవ జాక్సన్‌కు విధేయత ప్రామాణికముగా నెంచుట వలన పరిపాలనలో అవినీతి పరులు (Samuel Swart wout) చోటు చేసికొనుటయేగాక పరిపాలనా దక్షత కుంటుబడెను. ఈ స్పాయిల్స్ పద్ధతి ద్వారా ఉద్యోగము పొందని ఒక వ్యక్తి అధ్యక్షుడైన జేమ్స్ గార్ ఫిల్డను

కాల్చి చంపుటతో పరాకాష్ట నందుకొనెను. ఈ సంఘటనానంతరము ఆ పద్ధతికి స్వస్తి చెప్పబడి కేవలము కార్యదర్శులు, రాయబారుల పదవులే పార్టీ అనుయాముల కిచ్చుట సంప్రదాయమయ్యెను.

**(2) Kitchen Cabinet వంటగది మంత్రిమండలి :-**

జాక్సన్ కార్యదర్శులలో విదేశాంగ కార్యదర్శియైన మార్టిన్ వాన్ బూరెన్ తప్ప మిగిలిన వారందరూ అసమర్థుల వాస్తవముగా వారు జాక్సన్ గుమాస్తాలు, జాక్సన్ ప్రభుత్వ సమస్యలను మంత్రివర్గ సభ్యులలోగాక, సర్వదా, సుమారు 13 మంది స్నేహితులతో చర్చించి నిర్ణయములు గైనోనెడివారు. వీరు ఎప్పుడు వంటగదిలో సమావేశము కానప్పటికి జాక్సన్ శత్రువులు వీరిని "Kitchen Cabinet" వంటగది మంత్రిమండలిగా అభివర్ణించిరి. ఈటన్ ఉదంతములో ("Eaton malaria") జాక్సన్ మంత్రి మండలి విచ్ఛిన్నమయ్యెను.

(3) The Protective Tariff Controversy or the Nullification Crisis. (రక్షణ సుంక వాగ్వివాదము (లేక) వ్యర్థీకరణ సమస్య) 1833 రాజీ రక్షణ సుంకము. (The Compromise Tariff) :

జాక్సన్ ప్రథమ అధ్యక్ష పదవీకాలములో ఎదుర్కొనిన జటిల సమస్య రక్షణ సుంక వాగ్వివాదము దేశీయ పరిశ్రమలను పరిరక్షించు నిమిత్తము 1816లో (మాడిసన్ కాలమున) విదేశీ దిగుమతులపై 25% సుంకము విధింపబడెను. ఈ సుంకము మన్రో కాలమున అనగా 1824లో 37%కు, 1828లో జె.క్యూ. ఆడమ్స్ కాలమునకు 45%కు పెంచబడెను. తత్ఫలితముగా విదేశ వస్తువుల దిగుమతులు తగ్గి దక్షిణ రాష్ట్రములందున్న ముడి సరుకుల ఎగుమతులు సైతము తగ్గెను. 1828లో విధింపబడిన సుంకము ఉత్తర, వాయువ్య రాష్ట్రముల ఆర్థిక నష్టమును కాపాడేనే గాని దక్షిణ రాష్ట్రముల కెట్టిమేలు చేకూర్చలేదు. ప్రత్తి పంటకు ధరలు తగ్గుట మన భూముల కొరత వలన, భారీ పరిశ్రమలు లేకపోవుట వలన బానిస సమస్య వలన దక్షిణ రాష్ట్రములు ముఖ్యముగా దక్షిణ కెరోలినా 1828 సుంక చట్టమును "Tariff of Abnomination"గా గర్హించెను. అంతట జాన్. సి కాల్హూన్ South Carolina Exposition అను పత్రము ద్వారా 1833 సుంక చట్టము అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర హక్కుల పరిరక్షణ మిషగా, ఫెడరల్ ప్రభుత్వము జారీ చేసిన చట్టముల తన రాష్ట్రమున చెల్లనేరవను వ్యవర్థికరణ సిద్ధాంతమును (Doctrine Olnullification) ప్రవచించెను. 1828 సంవత్సరపు ఎన్నికలలో కెరోలినాకు చెందిన ఆండ్రూ జాక్సన్ అధ్యక్షుడుగను, కాల్హూన్ ఉపాధ్యక్షుడగుటతో ఈ వ్యవస్థీకరణ సిద్ధాంతము బలమును పుంజుకొనలేదు.

కాని 1829-30 సంవత్సరము లందు సెనెట్ సమావేశములందు ప్రాంతీయ భావములు తలెత్తెను కనెక్టికట్‌కు చెందిన ఆగస్టస్ పూడే (Augustus Foote) తమ ప్రాంత కార్మికులు పశ్చిమ ప్రాంతమునకు వలస వెళ్ళుదురను భీతితో భూముల అమ్మకమును నిలుపుదల చేయవలసిందిగా కోరెను. దక్షిణ కెరోలినాకు చెందిన రాబర్ట్ వై హై నే (Robert Y. Hayne) 1828 సుంకమును విమర్శించుచూ, దక్షిణ కెరోలినా రాష్ట్ర హక్కులు కాపాడబడవలెనని వ్యవస్థీకరణమును ఉద్ఘాటించెను. అంతట న్యూ ఇంగ్లండ్‌కు చెందిన వెబ్‌స్టర్ ప్రధాన న్యాయమూర్తి మార్షల్ వలె యూనియన్ పరిరక్షింపబడవలెను. వ్యవస్థీకరణ సూత్రమును తీవ్రముగా ఖండించెను. రాష్ట్రముల పట్ల సానుభూతి కల్గి జాక్సన్ 1830లో మేస్‌విల్ రహదారికి ఫెడరల్ ప్రభుత్వము ఆర్థిక సహాయము చేయ నుద్దేశించిన బిల్లును వీటో చేసెను. 1830లో జెఫర్‌సన్ జన్మదినోత్సవ సభలో కాల్హూన్ అతని అనుయాయులు వ్యవస్థీకరణ సిద్ధాంతమునకు మద్దతుగా ప్రసంగింప జాక్సన్ కాల్హూన్ వైపు చూస్తూ "మన సమాఖ్య సౌష్టవమును కాపాడక తప్పదని" (Our union, It must be Preserved) నొక్కి వక్కాణించెను. దక్షిణ కెరోలినా వాదమును దృష్టిలో నుంచుకొని కాంగ్రెస్ 1832లో సుంకమును 45% నుండి 35% తగ్గించెను. వ్యక్తిగత రాజకీయ విభేదములను కాల్హూన్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసి, కొలంబియాలో సమావేశమై వ్యవస్థీకరణ సూత్రమును దక్షిణ కెరోలినా నందు అమలు పరచదలచెను. ఒకసారి ఫెడరల్ ప్రభుత్వము బలప్రయోగము చేసిన యూనియన్ నుండి దక్షిణ కెరోలినా విడిపోగలదని కూడ కాల్హూన్ బెదరించెను. అంతట జాక్సన్ సమాఖ్య పరిరక్షణ సైనిక చర్యలు గైకొనుటకు (50,000 సైనికులను పంపుటకు) కాంగ్రెస్ అనుమతిని కోరెను. ఓటమి తప్పదని గ్రహించిన కాల్హూన్ తన వ్యవస్థీకరణ సిద్ధాంతమును విస్మరింపగా జాక్సన్‌కు అఖండ కీర్తిప్రతిష్టలు లభించుట గిట్టని హెన్రీ క్లే 1833లో రాజీ సుంకము ప్రతిపాదించెను. దీని ప్రకారము 1832 నాటి కంటె (35%) 10% సుంకమును

ప్రతిపాదించెను. దీని ప్రకారము తగ్గింపబడెను. రక్షణ సుంక వాగ్వివాదము ముగిసెను. జాక్సన్ యూనియన్ పరిరక్షింపబడినవి సంతసింపగా కాల్హూన్ తన సిద్ధాంతము వలన దక్షిణ కెరోలినాకు కొన్ని లాభములు సమకూరెనని సంతసించెను. ఈ రాజీ సుంకము అంగీకరించుట అవివేకమని అదులగాక జాక్సర్ పజ కెరోలినా వేర్పాడు ఉద్యమమును విష సర్పమును తొలిదశలో చంపివేసిన అంతర్యుద్ధమందు అపారరక్తపాతము జరిగియుండెడిది కాదని విమర్శకుల అభిప్రాయము.

**4. రెండవ జాతీయ బ్యాంక్ ఉద్ధంతము :** 1819 ఆర్థిక సంక్షోభ కాలము నుండి పశ్చిమ ప్రాంత వాసులు బ్యాంకింగ్ వ్యవస్థ తూర్పు రాష్ట్రముల వారి శ్రేయస్సును పెంపొందించి, తమను సర్వదా ఋణగ్రస్తులుగా నుంచుటకై నెలకొల్పబడినవి ఏవగించుకొనుచుండిరి. సహజ సిద్ధముగా జాక్సన్ బ్యాంకింగ్ వ్యవస్థను ఏవగించుకొనక పోయినము అది పనిచేయు తీరు తెన్నులు ఆయనకు గిట్టలేదు. బ్యాంకింగ్ కొంతమంది పెట్టుబడులు శ్రేయస్సుకు నెలకొల్పబడినవి. ఇది ఒక గుత్తాధికార సంస్థయని శ్రామిక జీవుల కెట్టి మేలు చేకూర్చునని ఒక అవినీతియను హైడ్రా క్రూరమృగముగా పరిణమించెను. రెండవ సాతీయ బ్యాంకులు జాక్సన్ రద్దు చేయనను బీతితో బదిలి కాంగ్రెస్ సభ్యులకు పత్రికలవారికి అప్పులిచ్చి వానిని తిరిగి చెల్లించవలసిందిగా ఆదేశించక వారి మద్దతును పొందసాగెను. ఇట్టి అవినీతి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని రెండవ జాతీయ బ్యాంకులు జాక్సన్ రద్దు చేయనను బీతితో బిడిల్ కాంగ్రెస్ సభ్యులకు పత్రికలవారికి అప్పులిచ్చి వానిని తిరిగి చెల్లింపవలసినదని ఆదేశింపక వారి మద్ధతును పొందసాగెను. ఇట్టి అవినీతి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని జాక్సన్ విశ్వసించిన కాంగ్రెస్ బడిల్‌ను రాష్యా చక్రవర్తియగు జాన్ మొదటి నికోలస్ అని విమర్శించెను. అంతట 1836తో అంతమగు రెండవ జాతీయ బ్యాంకు కాలపరిమితిని పొడగించుచూ హెన్రిక్లే 1832లో ప్రవేశపెట్టిన బిల్లును కాంగ్రెస్ ఆమోదించినను జాక్సన్ వీటో చేసెను.

1832 అధ్యక్ష ఎన్నికలలో బ్యాంకు ఉదంతము ప్రధానమైన సమస్యగా వర్ణింపబడెను. బిడిల్ నేషనల్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా హెన్రీక్లేను నిలబెట్టగా జాక్సన్ వర్గాలు డెమ్కోఆటిక్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసెను. ఈ ఎన్నికలలో జాక్సన్ విజయమును సాధించెను. ఈ విజయానంతరము జాక్సన్ జాతీయ బ్యాంకు నందలి ప్రభుత్వ ధనమును పూర్తిగా ఉపసంహరించెను. ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని మార్షల్ తీర్పునిచ్చినను జాక్సన్ లెక్కచేయలేదు. రెండవ జాతీయ బ్యాంకు మూతబడెను.

జాతీయ ద్రవ్య వినిమయ బాధ్యత రాష్ట్ర బ్యాంకులు వహించుటతో అవి కరెన్సీ అమితముగా అచ్చువేయుట వలన ద్రవ్యోల్బణం ఏర్పడి భూముల పరిశ్రమల ధరలు విపరీతముగా పెరిగెను. ఈ ద్రవ్యోల్బణం నరికట్టుటకు జాక్సన్ 1836లో (Specie Circular) ను జారీచేసెను ఈ ఉత్తర్వు ప్రకారము ప్రభుత్వ భూములను కొనుగోలు చేయువారు కాగితపు కరెన్సీకి బదులు వెండి బంగారములు చెల్లింపవలెనని ఆదేశించెను. ఏమైనను జాక్సన్ పదవీ విరమణ చేయు నాటికి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమయ్యెను.

**5. జాక్సన్ - న్యాయశాఖ :** జాక్సన్ కాలమున న్యాయశాఖ యందునూ కొన్ని మార్పులు జరిగెను. జాన్ మార్షల్ పదవీ విరమణ పిమ్మట జాక్సన్ మేరిలాండ్‌కు చెందిన రోగల్ టానీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించెను. మార్షల్ ఫెడరల్ ప్రభుత్వాధికారములకు పటిష్టము చేయనెంచగా టానీ రాష్ట్ర హక్కులు పరిరక్షణకు పాటుపడెను. ఇవ్విధమున న్యాయశాఖలో ఫెడరల్ పాలన అంతమై జాక్సన్ ప్రజాస్వామ్య యుగము చోటు చేసుకొనెను.

**6. జార్జియా చెరోకీ ఇండియన్‌ల సమస్య ఫ్లారిడా సెమినోల్ ఇండియన్‌ల సమస్య :** దక్షిణ రాష్ట్రమందలి ఇండియన్‌లందరినీ మిసిసిపీ నదికి అవతల నున్న యార పశ్చిమ ప్రాంతములకు తరలింపవలెను జాక్సన్ నిశ్చయము: జార్జియా రాష్ట్రము చెరొకి ఇండియన్‌లను పశ్చిమ ప్రాంతమునకు తరలి వెళ్ళవలసినదని ప్రభుత్వము ఆధీనమందున్నామని జార్జియా రాష్ట్ర ఆదేశములు చెల్లవని తీర్పును సుప్రీంకోర్టు నుండి పొందిరి. జాక్సన్ సుప్రీంకోర్టును ఖాతారు చేయక జార్జియా రాష్ట్ర వైఖరిని సమర్థించెను. దీనిని ప్రతిఘటించుచూ జరిగిన బ్లా హక్స్ యుద్ధమున చెరొకి ఇండియన్‌లు చిత్తుగా ఓడిరి. అందులనే ఫ్లారిడాలోని సెమినోల్ ఇండియనులు గారిల్లా యుద్ధము కొనసాగింపగా 1838లో వారి నాయకుడైన ఓస్కిలాను ఫెడరల్ ప్రభుత్వము నిర్భందించెను. తమ పరివారు ఓక్లహమా నందు స్థిరపడిరి. ఇట్లు జాక్సన్ పదవీకాలము ముగియునాటికి అన్ని తెగల ఇండియనులు పశ్చిమ

ప్రాంతములకు తరలిపోయిరి.

**జాక్సన్ విదేశాంగ విధానము :**

1. పశ్చిమ ఇండియా దీవులతో వ్యాపారము : ఆంగ్లేయులకు బద్ధ విరోధియైన జాక్సన్ మితవాద ధోరణిలో బ్రిటీష్ ప్రభుత్వముతో చర్చలు జరిపి మామూలు సుంకమును చెల్లించి పశ్చిమ ఇండియా దీవులతో అమెరికా వ్యాపారములు చేయుటకు అనుమతిని సంపాదించెను.

**2. ఫ్రాన్స్ నుండి నష్ట పరిహారము పొందుట :** నెపోలియన్ భూఖండ విధానము సమలు పరచినపుడు అనేక అమెరికన్ నౌకలను ఫ్రెంచివారు హస్తగతము చేసికొనిరి. దీనికి 25 మిలియన్ ఫ్రాంకులు నష్టపరిహారము చెల్లింపవలసినదని జాక్సన్ కోరగా 1831లో ఫ్రెంచి ప్రభుత్వము అంగీకరించెను. కాని ఈ పరిహారము చెల్లించుటలో జాప్యము జరుగుటలో జాక్సన్ ఉగ్రుడై ఫ్రెంచి ప్రభుత్వము నష్టపరిహారము తప్పకొమనని బెదిరించెను. ఈ ప్రకటన ఫ్రెంచి ప్రభుత్వము కించపరచినవని అందుకు జాక్సన్ క్షమాపణ చెప్పలేదు. కాని అమెరికన్ కాంగ్రెస్‌లో జాక్సన్ చేసిన ప్రసంగము సమాధాన పడు ధోరణిలో నున్నామని వానినే క్షమాపణగా భావించి ఫ్రాన్స్ యుద్ధ నష్టపరిహారమును చెల్లించెను.

**3. టెక్సాస్ రిపబ్లిక్ గుర్తింపు :** స్పెయిన్ ఆధీనము నుండి స్వతంత్రమైన మెక్సికో 1823లో జేఫిన్ ఆస్టిన్ అను అమెరికా పౌరులకు డిక్సాస్ నందు 300 ల అమెరికన్ కుటుంబములలో స్థిరపడుటకు రోమన్ కాధలిక్కు మతమును మాత్రమే అవలంబించుటకు అనుమతి నిచ్చెను. తదనుగుణముగా 1835 నాటికి సుమారు 30,000 మంది అమెరికన్‌లు టెక్సాస్ నందు స్థిరపడిరి. కాని క్రమముగా టెక్సాస్‌లోని అమెరికన్‌లకు, మెక్సికో ప్రభుత్వమునకు మధ్య సంఘర్షణ ప్రారంభమయ్యెను.

**మెక్సికో ప్రభుత్వము :** (ఎ) టెక్సాస్‌కు అమెరికన్‌లు వలస వచ్చుటను నిషేదించుట, (బి) బానిస వ్యవస్థను నిషేదించుట, (సి) వారికి స్వయం పాలనను ప్రసాదింపకుండుట మొదలగు కారణముల వలన ఈ సంఘర్షణ అనివార్యమయ్యెను. మెక్సికో అధ్యక్షుడగు శాంత అన్నా (Santa Anna) టెక్సాస్ వలసకు 1823లో ఇచ్చిన చాప్టర్‌ను రద్దు చేసి టెక్సాస్‌ను మెక్సికో నందు విలీనము చేయదలచెను. అంతట టెక్సాస్ ప్రజల శామ్‌హస్టన్ (Sam Houstan) నాయకత్వమును స్వాతంత్ర్య పోరాటమును సాగించిరి. తొలుత ఈ యుద్ధమున మెక్సికో ప్రభుత్వమును కొన్ని విజయములు సాధించినను శామ్ హస్టన్ నాయకత్వంలోని టెక్సాస్ సైన్యము శాన్‌జాకింట (1836) పట్టుకొనిరి. శాంత అన్నా టెక్సాస్‌లో సంధి చేసికొని, మెక్సికన్ సైన్యమును టెక్సాస్ నుండి ఉపసంహరించుకొనెను. టెక్సాస్ స్వతంత్రమయ్యెను. నూతన రిపబ్లిక్‌గా అవతరించిన టెక్సాస్ అ.సం.రా.లలో చేరుటకు దరఖాస్తు వెట్టికొనెను. కాని జాక్సన్ టెక్సాప్ అ.సం.రా.లలో చేర్చుకొనిన మెక్సికో యుద్దము అనివార్యమగునని బీతిచెందెను. పైగా జాత్తరాహులు బానిస వ్యవస్థ గల టెక్సాస్ రాష్ట్రమును యూనియన్‌లో చర్చలు కనుటను ప్రతిఘటించిరి. గత్యంతరము లేక జక్సన్ టెక్సాస్ అభ్యర్ధనను త్రోసిపుచ్చు టెక్సాస్ రిపబ్లికన్ (1837) గుర్తించెను.

**ఘనత :** జక్సన్ సామాన్య ప్రజానీకమునకు కేవలము సామాన్య ప్రజల సంక్షేమమునే దృష్టిలో నుంచుకొని కాంగ్రెస్ తీసుకొన్న నిర్ణయములను వీటో చేయుటయేగాక తుదకు సుప్రీంకోర్టు తీర్పులను సైతము త్రోసిపుచ్చెను. తన పూర్వపు తొలి ఆరుగురు అధ్యక్షులందరూ 10 సార్లు కాంగ్రెస్ నిర్ణయములకు వీటో ఏయగా జాక్సన్ తన పదవీ కాలములో 12 సార్లు కాంగ్రెస్ నిర్ణయములు వీటో చెప్పెను. సేనాని గనుక ప్రభుత్వ శాఖ లన్ని విధేయత కల్గి యుండవలెనని ఆశించెను. కనుకనే శత్రువులు ఆయనను మొదటి ఆంధ్రూ చక్రవర్తి అని పిలిచిరి జాక్సన్ ప్రజాస్వామ్య భావములు వలన 1837 నుండి రాజకీయ నాయకులు తమ జాక్సన్ ప్రజాస్వామ్య భావముల వలన 1837 నుండి రాజకీయ గాయకులు తమ ఎన్నికల ప్రచారములో దేశము ఎదుర్కొనుచున్న సమస్యలు చర్చించుట మాని సామాన్య ప్రజల అభిమానము చూరగొనుటకు కావలసిన శక్తియుక్తులను వాగ్దానములను అనుసరించుట గమనార్హము. ఇట్లు జాక్సన్ అధ్యక్షుని అధికారమును అతి శక్తివంతమైనవిగా చేసి సామాన్య ప్రజలను దేశ రాజకీయములలో భాగస్వామ్యులుగా అతిశక్తియుతమైనదిగా చేసిన సామాన్య ప్రజలను దేశ రాజకీయములలో భాగస్వామ్యులుగా చేసి వారిని డెమోక్రటిక్ పార్టీ నందు సమైక్యము చేసెను. కాని అతడు ప్రవేశ పెట్టిన స్పాయిలస్ సిస్టమ్, జాతీయ బ్యాంకు రద్దు దేశమునకు మేలు కంటె ఎక్కువ కీడు చేసెననుడి సత్యము.

జాతీయ భావము పెంపొందించుటకు గల కారణములు :

**1. రాజకీయ పరిణామములు** : తొలుత అమెరికాలోని రాజకీయ పక్షములైన ఫెడరిలిస్టులు పటిష్టమైన కేంద్రప్రభుత్వమును స్థాపింపనెంచగా రిపబ్లికన్‌లు పటిష్టమైన రాష్ట్రప్రభుత్వములను స్థాపింపనెంచిరి. కాని 1812 యుద్ధానంతరము రిపబ్లికన్‌లు తమ పూర్వ వైఖరి మార్చుకొని ఫెడరలిస్టులు భావములకు అనుగుణముగా పటిష్టమైన కేంద్రప్రభుత్వము దేశ సమైక్యతకు ప్రాణప్రదమైన జాతీయ భావమును పెంపొందించుటకు అనేక చర్యలు గైకొనిరి. అవి ఏమనగా దేశరక్షణకు అనేక నిధుల మంజూరు చేయుట. 1816లో రెండవ జాతీయ బ్యాంకు స్థాపన స్వేచ్ఛా వ్యాపార పద్ధతి 1816 రక్షణ సుంకపు బిల్లు మున్నగునవి. ఈ చర్యల వలన దేశములో సనాతనత్వము దేశాభిమానము రెండునూ మిళితమయ్యెను.

**2. ఆర్థిక ప్రగతి** : 1812 యుద్ధ కాలమున ఐరోపా నుండి దిగుమతులు ఆగిపోవుటనే ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు అమెరికన్‌లను స్వయం సమృద్ధి సాధించుటకు కార్పోరేషనులు చేసెను. తత్ఫలితముగా న్యూయార్క్ న్యూ ఇంగ్లండ్ పెన్సల్వేనియాను రాష్ట్రములతో బట్టలు పరిశ్రమలు, ఇనుప కార్మాగారములు విరివిగా ఏర్పడెను. 1793లో విట్నె కాటన్ జివా యంత్రమును కనిపెట్టుటతో ప్రత్తి పంట విస్తృతమయ్యెను. దక్షిణ ప్రాంతవాసులు నీగ్రోల సాయముతో ప్రత్తిని విస్తారముగా పండించి వారు దానిని ఎగుమతి చేయగల స్థాయికి వచ్చిరి. అందులనే ఉత్తర ప్రాంతము గోదుమకు ఓ హైయో లోయ ప్రాంతము యొక్క జొన్నకు, కిందకి పోగాకుకు మధ్య ఉత్పత్తి కేంద్రములయ్యెను.

భిన్న ప్రాంతముల ఆర్థికావసరములు వానిలో పరస్పర సహకారము, అవగాహనను పెంపొందించెను. పారిశ్రామిక రాష్ట్రముల ముడి పదార్థములకు దక్షిణ రాష్ట్రములపై ఆధారపడగా : పారిశ్రామిక ఉత్పత్తులకు దక్షిణ రాష్ట్రములు ఉత్తర ప్రాంతముపై ఆధారపడవలసి వచ్చెను. అదులనే ఈ ఉభయ ప్రాంతములు తమ ఆహార పదార్థములకు పశ్చిమ ప్రాంతములపై ఆధారపడవలసి వచ్చెను. ఇట్టి ఆయా ప్రాంతముల పంటలోని మిగులు ఇతర ప్రాంతములలో విక్రయింపవలసి వచ్చుట వలన జాతీయ భావము వృద్ధి చెందుటకు దోహదము చేసెను.

**3. రవాణా సౌకర్యములు** :- (ఎ) రహదారులు : బిన్న ప్రాంతయుల ఆర్థికావసరముల తీర్చుటకు అత్యంత ఆవశ్యకమైనవి - రవాణా సౌకర్యములు. ఇట్టి ఆవశ్యకతను గుర్తించియే 1800-1825 సంవత్సరముల మధ్యకాలమున అనేక ప్రైవేటు కంపెనీలు అనేక రహదార్లను నిర్మించెను. కనుకనే ఈ కాలమును "రోడ్లు నిర్మించు శకముగా" (Turnpike Era) అభివర్ణించిరి. వీనిలో ముఖ్యమైనది నది - కోస్తా ప్రాంతమును ఓహైయో నదిని కలుపుతూ ఫెడరల్ ప్రభుత్వము నిర్మించిన కంబర్ లాండ్ రహదారి.
**(బి) కాలువ** : దేశములో భిన్న నదీ జలములు కలుపుతూ, పడవల ద్వారా సరుకుల రవాణాను చేయుటకు అనేక కాలువలు త్రవ్వబడెను. 1816 నాడు అమెరికాలోని కాలువల మొత్తము పొడవు 160 కి.మీ. నుండగా 1840 నాటికి దాని పొడవు 5322 కి.మీ. అయ్యెను. నాటి కాలువ త్రవ్వకములలో ముఖ్యమైనవి : (1) హడ్రన్ నదిని ఋరీ (Srie) సరస్సును కలుపుతూ న్యూయార్క్ రాష్ట్రము నిర్మించిన 581 కి.మీ. కాలువ (2) ఓహైయో రాష్ట్రము నిర్మించిన 493 కి.మీ. పొడవు గల "ఓహైయో ఈరీ కాలువ" మున్నగునవి. (సి) రైల్వేలు : అటులనే 1840 నాటికి భిన్న ప్రాంతములు కలుపుతూ 5345 కి.మీ. పొడవు గల రైలు మార్గములు నిర్మింపబడెను.

ఇట్టి రవాణా సౌకర్యముల వలన భిన్న ప్రాంత ప్రజలు ఒకరికొకరి సన్నిహితులై జాతీయ దృక్పథము నలవరచుకొనుటకు తోడ్పడెను.

**(4) పశ్చిమ దిశ విస్తరణ** : - 1812 యుద్ధమున రెడ్ ఇండియన్‌లు పరిజితులుట వలన (Battles of theems Horse shoe Bend) అమెరికనులు పశ్చిమదిశగా విస్తరించుటకు వీలు కల్గెను. పశ్చిమ ప్రాంత భూములను కొనుగోలు చేయట వలనె ప్రభుత్వము ఋణ సౌకర్యముల కల్పించుటనే ఈ విస్తరణ కార్యక్రమము చురుకుగా సాగెను. తత్ఫలితముగా అమెరికనులు అధిక సంఖ్యలో పశ్చిమ దిశకు వలస వెళ్ళి స్థిరపడి ఇండియానా, ఇలినాయ్, మిసిసిపి, ఆలబాయా మున్నగు రాష్ట్రముల నేర్పాటు చేసికొని యూనియన్‌లో చేరిరి. ఈ నూతన రాష్ట్రములందు స్థిరపడిన అమెరికన్‌లు భిన్న ప్రాంతముల వారగుటచే వారు జాతీయ జీవన స్రవంతిలో భాగస్వాములైరి.

**(5) జాన్ మార్షల్ తీర్పులు :-** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జాన్ మార్షల్ తన పదవీకాలములో ఇచ్చిన తీర్పులు అనగా ఫెడరల్ ప్రభుత్వ అధికారములను వృద్ధి చేయుచూ, రాష్ట్రాధికారములను తగ్గించుచూ గైకొన్న న్యాయనిర్ణయములు పరోక్షముగా జాతీయ భావముగా పెంపొందించుటకు దోహదము చేసెను.

ఉదా :- (ఎ) మేక్కుల్లో - మేరీలాండ్ కేసు (1819), బాల్టిమోర్ నందు జాతీయ బ్యాంకు బ్రాంచిని స్థాపించుటకు వీలులేదని మేరిలాండ్ శాసనసభ గైకొన్న నిర్ణయము చెల్లనేరదని మార్షల్ తీర్పునిచ్చెను. (బి) గిబ్బన్ ఓగ్డన్ కేసు (1824), ఈ కేసులో అంతర్ రాష్ట్ర వ్యాపార సంబంధముల విషయములో ఏ రాష్ట్రము జోక్యము చేసుకొనకూడదని తీర్పునించింది, (సి) ఫ్లెచర్ పై కేసు (1810) ఈ కేసులో రాజ్యాంగ సూత్రములకు విరుద్ధముగా నున్న రాష్ట్ర చట్టములు చెల్లనేరవని తీర్పు నిచ్చింది.

ప్రాంతీయ వాదము వృద్ధి చెందుటకు గల కారణము :-

జాతీయ భావంతో బాటు ప్రాంతీయ వాదము కూడా వృద్ధి చెందుట ఆ సంవత్సరాలలో ఒక వినూత్నమైన పరిణామము. ఇట్టి ప్రాంతీయ వాదము వృద్ధి చెందుటకు గల కారణాలు ఏమనగా : (1) చిన్న ప్రాంతముల సహజ సంపదలు, ఆర్థిక వ్యవస్థలు, (2) బానిస సమస్యలు, (3) వ్యక్తిగత, ప్రాంతీయ పార్టీ రాజకీయము.

**1. చిన్న ప్రాంతముల సహజ సంసదలు, ఆర్థిక వ్యవస్థలు :** ఆ.సం.రా.లు. భిన్నమైన సహజ సంపదలకు నిలయము. ఒక్కొక్క ప్రాంతము తన సహజ సంపదకు అనుగుణముగా తమ ఆర్థిక వ్యవస్థను రూపొందించుకొనును. ఉదా: ఉత్తర, ఈశాన్య రాష్ట్రములు పారిశ్రామిక ప్రాంతములుగా దక్షిణ, పశ్చిమ అమెరికా రాష్ట్రముల ఈ రెండింటి మిశ్రమ ప్రాంతములయ్యెను. ఇట్లు ఈ ప్రాంతవాసులు తమ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకొనుటకు అనువైన చట్టములు కావలెనని వారు కోరిరి. ఉదా॥ పారిశ్రామిక రాష్ట్రముల వారు దానిని వ్యతిరేకించిరి. అటులనే పశ్చిమ ప్రాంతవాసులు రవాణా సౌకర్యములను అభివృద్ధి చేయవలెనని, అన్యాక్రమిత భూములను చౌకగా విక్రయింపవలెనని కోరిరి. వీనిని మిగిలినవారు వ్యతిరేకించిరి. ఇట్లు భిన్న ప్రాంతముల ఆర్థిక వ్యవస్థల సంఘర్షణ పడుటచే జాతీయ ఆర్థిక వ్యవస్థకు బదులు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ నెలకొని ప్రాంతీయతా భావమునకు దోహదము చేసెను.

**2. బానిస సమస్య :-** ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్య గల భేదములను తీవ్రతరము చేసినది బానిస సమస్య. బానిసత్వమును సంపూర్ణముగా నిర్మూలింపవలెనని ఉత్తర రాష్ట్రములు కోరగా, దానిని పరిరక్షించుకొనవలెనని, తప్ప ఆర్థిక సౌష్టవము వారిపై ఆధారపడి యున్నదని దక్షిణ రాష్ట్రములు పట్టుబట్టెను. ఈ సమస్య మిస్సోరీ రాష్ట్రమును యూనియన్‌లో చేర్చుకొనుటలో తలెత్తెను. 1820 మిస్సోరీ రాజీ సమస్యను తాత్కాలికముగా పరిష్కరించినను మూల సమస్య మాత్రము అపరిష్కృతముగా మిగిలి దేశముగా మున్ముందు జటిల సమస్యగా పరిణమించెను.

**3. వ్యక్తిగత, ప్రాంతీయ పార్టీ రాజకీయము**

1. చిన్న ప్రాంతముల సహజ సంపదలు, ఆర్థిక వ్యవస్థలు : ఆ.సం.రా.లు భిన్నమైన సహజ సంపదలకు నిలయము. ఒక్కొక ప్రాంతము తన సహజ సంపదకు అనుగుణముగా తమ ఆర్థిక వ్యవస్థను రూపొందించుకొనును. ఉదా: ఉత్తర, ఈశాన్య రాష్ట్రములు పారిశ్రామిక ప్రాంతాములుకగా దక్షిణ, పశ్చిమ అమెరికా రాష్ట్రముల ఈ రెండింటి మిశ్రమ ప్రాంతములయ్యెను. ఇట్లు ఈ ప్రాంతవాసులు తమ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకొనుటకు అనువైన చట్టములు కావలెనని వారు కోరిరి. ఉదా॥ పారిశ్రామిక రాష్ట్రముల వారు దానిని వ్యతిరేకించిరి. అటలనే పశ్చిమ ప్రాంతవాసులు రవాణా సౌకర్యములను అభివృద్ధి చేయవలెనని, అనాక్రమిత భూములను చౌకగా విక్రయింపవలెనని కోరిరి. వీనిని మిగిలినవారు వ్యతిరేకించిరి. ఇట్లు భిన్న ప్రాంతముల ఆర్థిక వ్యవస్థల సంఘర్షణ పడుటచే జాతీయ ఆర్థిక వ్యవస్థకు బదులు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ నెలకొని ప్రాంతీయతా భావమునకు దోహదము చేసెను.

2. బానిస సమస్య:- ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్యగల భేదములను తీవ్రతరము చేసినది బానిస సమస్య. బానిసత్వమును సంపూర్ణముగా నిర్మూలింపవలెనని ఉత్తర రాష్ట్రములు కోరగా, దానిని పరిరక్షించుకొనవలెనని, తప్ప ఆర్థిక సౌష్టవము వారిపై ఆధారపడి యున్నదని దక్షిణ రాష్ట్రములు పట్టుబట్టెను. ఈ సమస్య మిస్సోరీ రాష్ట్రమును యూనియన్‌లో చేర్చుకొనుటలో

తలెత్తెను. 1820 మిస్సోరీ రాజీ సమస్యను తాత్కాలికముగా పరిష్కరించినను మూలసమస్య మాత్రము అపరిష్కృతముగా మిగిలి దేశముగా మున్ముందు జటల సమస్యగా పరిణమించెను.

3. వ్యక్తిగత, ప్రాంతీయ పార్టీ రాజకీయములు :- ఇట్టి ప్రాంతీయ భావనలు పెచ్చు పెరిగి 1824 అధ్యక్ష ఎన్నికలలో వ్యక్తిగత, ప్రాంతీయ పార్టీ రాజకీయములకు దోహదము చేసెను. ఈ ఎన్నికల నాటికి ఫెడరలిస్టు పార్టీ అంతరించగా, రిపబ్లికన్ పార్టీయె నాల్గు ప్రాంతీయ ముఠాలుగా చీలిపోవుటచే నల్గురు పోటి చేసిరి. వారెవరనగా : 1) జార్జియాకు చెందిన W.l+ Crawford (2) ఈశాన్య ప్రాంతమునకు చెందిన మోసాచుసెట్స్ వాఇయైన జానిక్వేన్సీ ఆడమ్స్ (3) కెంటకికీ చెందిన హైన్రీక్లీ (4) టెన్నెసికీ చెందిన ఆండ్రూ జాక్సన్.

**ఫలితములు :-**

ఇట్టి జాతీయ, ప్రాంతీయ భావములు వృద్ధి చెందుటతో పరస్పరము సంఘర్షపడి, సామరస్యముతో మనుగడ సాగింపలేక, తుదకు అ.సం.రా.లతో అంతర్యుద్ధమునకు (Civil War) దోహదము చేసెను. మితిమీరిన ప్రాంతీయతా వాదము దేశ సమైకత్యము ఎంతటి అశని పాతమో అ.సం.రా.లు చరిత్ర లోకవిదితము చేసెను.

పశ్చిమ దిశ విస్తరణ & మెక్సికో యుద్ధము

19వ శతాబ్దిలో అమెరికన్‌లు పశ్చిమ దిశ విస్తరణకు ఆ తదుపరి సామ్రాజ్య పథంలో కాలిడుటకు ప్రేరేపించిన భావోధ్యమమును "Manifest Destiny" అందురు. దీనిని తొలుత "Manifest desire" అని పిలిచెడివారు. "Manifest Destiny" అనగా “కనిపించే విధి” లేక ఋజువైన గమ్యము లేక దైవము మోపబడిన కార్య భారము అని కూడా పిలుతురు.

"Manifest Destiny" అను మాటను తొలుత ప్రవచించినవాడు - న్యూయార్క్ పాత్రికేయుడైన John o Sullivane Dernocrutic Review పత్రికలలో ఈ Manifest Destiny భావమును ప్రవచించెను. ఆయన మాటలలో చెప్పవలెనన్న “ప్రతి సంవత్సరము పెరుగుచున్న బిలియన్ల జనాభా ఆర్థిక ప్రగతికి ఖండమంతటా విస్తరించుట మనపై దైవము మోపబడిన కార్యభారము” (our Manifest Destiny (is) to overspread the continent allotted by providence for the development of our yearly multiplying millions sulliva)

ఇంకనూ ఈ భావోద్యమములోని ముఖ్యాంశములేమనగా :

(1) ప్రతి అమెరికన్ పౌరుడు తనదేశము అన్ని రంగములలోను పురోగమించినదని వైభవ, ప్రభవములతో తులతూగుచున్నదని విశ్వసించుట.

(2) మహోత్కృష్టమై అమెరికన్ ప్రజాస్వామ్యమును దశదిశల విస్తరింపచేయవలె ఇట్లు చేయుటలో ఖాళీగానున్న భూములను ఆక్రమించుకొని, ప్రజాస్వామ్యమును నెలకొల్పుట తమ హక్కుగా భావించుట.

(3) అమెరికన్ సంస్కృతి లేక అమెరికన్ ప్రజాస్వామ్యమును దశదిశల విస్తరింపచేయ జాతి ఛత్రము క్రింద పశ్చిమార్ధ గోళమునంతటివి అనగా పశ్చిమ ప్రాంతము, కెనడా, మెక్సికో, దక్షిణ అమెరికాలను తన ఆధీనములోనికి తెవలెననెడి కాంక్ష.

(4) ఇట్టి విస్తరణలో ఎట్టి మార్గముననైనా అనుసరింప వచ్చుననెడి భావము కనుకనే హెచ్.బి పార్క్స్ పండితుడు, భూముల ఆక్రమణ, రాజకీయ ఆదర్శముల జోడించి (విస్తరణ వాదులు), ప్రజాస్వామ్య వ్యవస్థల సత్ఫలితములను, వారి జీవన విధానమును సాధ్యమైనంత అవధులకు విస్తరించుట అ.సం.రా.ల పై దైవము మోపబడిన కార్యభారముగా వారు భావించిరి”. (Combining the land grabing with political idealism they (the Expansionists) proclaimed that it was the manifest destiny of the united states to extend the benefits of the democratic institutions and way of life over as wide as area as possible" - H.B. Parkes)

**పశ్చిమ దిశవ్యాప్తిపై మ్యానిఫెస్ట్ డెస్టీనీ ప్రభావము :**

(1) ప్రప్రథమముగా పశ్చిమ దిశ విస్తరణలో జాన్‌టలర్ అధ్యక్షుని కాలమున టెక్సాస్ 1845లో ఉమ్మడి ఒప్పందము ద్వారా యూనియన్‌లో చేరెను.

(2) టెక్సాస్ విలీనము వ్యతిరేకించుచున్న మెక్సికోను దెబ్బతీయుటకై మ్యానిఫెస్ట్ డెస్టెనీ భావము 1844 అధ్యక్ష ఎన్నికలలో ప్రచారము చేయబడి డెమోక్రాట& అభ్యర్థియైన James K. Polk విజయమునకు దోహదము చేసెను. తదనంతరము జరిగిన మెక్సికో యుద్ధమున (1840-48) అ.సం.రా. లు విజేతయై టెక్సాస్‌తో బాటు, న్యూమెక్సికో, కాలిఫోర్నియాలను సైతము ఆక్రమించుకొని యూనియన్‌లో విలీనము చేసికొనెను.

(3) ఓరిగాన్ ప్రాంతముపై బ్రిటన్‌కు, అ.సం.రా.లకు గల ఉమ్మడి హక్కును త్రోసిపుచ్చుటలో ఆర్.సి. విథ్రోస్ (R.C. Winthrope) మ్యానిఫెస్ట్ డెస్టీనీని పునరుద్ఘాటించి అమెరికా ఖండముపై అ.సం.రా. లకే పూర్తి అధికారము యుండవలెనని ఉద్ఘాటించెను.

(4) అంతర్యుద్ధ కాలమున ఈ భావోద్యమము వెనుకంజ వేసినను 1890 నాటికి ఆ భావము నూతన జీవనమును పొంది అమెరికా రక్షనాళములలో జీర్ణించుకొని పోయెను. ఆ తదుపరి జనాభా పెరుగుదల, ఆర్థిక ప్రగతి, భారీ పారిశ్రామికాభివృద్ధి ఈ భావోద్యమమును తీవ్రతరము చేసి అ.సం.రా.లు 19, 20 శతాబ్ది లందు సామ్రాజ్య పథంలో కాలిడుటకు దోహదము చేసెను.

**ముగింపు :** కనుకనే "విస్తరణ లేక అన్వేషణ" (Expand or Explore) అను నినాదముతో దూరప్రాచ్యమును సైతము తన ఆధీనములోనికి తెచ్చుకొనవలెనని నిర్దేశించుకొనెను. ఈ భావము వలన అ.సం.రా.లు విదేశాంగ విధానమున ఏకాంత విధానముకు స్వస్తి జెప్పి సామ్రాజ్య విస్తరణలో మునిగిపోవుట జరిగెను. ఏమైనను ఈ భావోద్యమము స్వస్తి జెప్పి అమెరికన్‌లలో ఆత్మ విశ్వాసము కంటె తాము గొప్పవారమని, తమ సంస్కృతి గొప్పదనము అహంకారమును పెంపొందించెను.

అమెరికా సంయుక్త రాష్ట్రముల చరిత్రను బహుళముగా ప్రభావితము చేసిన మహత్తర సంఘటన "పశ్చిమ దిశ విస్తరణ (Westward Movement) అమెరికా నందు వలసలు స్థాపింపబడిననాడే వలస ప్రజలు పశ్చిమ దిశకు తరలి వెళ్ళవలెనని ఉవ్విళ్ళూరు చుండిరి. కాని వారి యత్నములను మొదట ఫ్రెంచి వారు, తదుపరి బ్రిటిష్ వారు వమ్ము చేసిరి. కాని వారి యత్నములను మొదట ఫ్రెంచి వారు, వలసలు స్వాతంత్రమును పొందుటలో ఈ అవరోధములు తొలగిపోయెను. ఆచార్య హెచ్.బి. పార్క్స్ మాటలలో చెప్పవలనన్న పశ్చిమ దిశ విస్తరణ 19వ శతాబ్ది అంతము వలన అ.సం.రా.ల చరిత్రలో ప్రముఖమైన ఘట్టము. అమెరికన్ జాతీయతను తీర్చిదిద్దుటలో ముఖ్యమైనది (The West ward movemet - regarded as the central theme of American History down to the end of the 19th Century and as the main factor in shaping of the American nationality- H.B. Parkes)

**పశ్చిమ దిశ విస్తరణకు గల కారణాలు :** పశ్చిమ దిశ విస్తరణకు గల కారణములు బహుళము తొలుత నూతన భూములు పొందవలెను ధ్యేయముతో ప్రారంభమై కనిపించే విధి (Manifest Destiny) అను ధ్యేయముతో బలమును పుంజుకొని తుదకు దూర ప్రాచ్యము సహితము పొందుటకు ప్రోత్సహించెను. అందువలన పశ్చిమ దిశ విస్తరణకుగల కారణములు 19వ శతాబ్ది అంతట ఒకేరీతిగా లేవు. ఏమైనను ఈ కారణములను స్థూలముగా 7వ శీర్షికలుగా విభజించవచ్చును. (1) పశ్చిమ ప్రాంత సహజ సంపద, నీటి వనరులు, (2) ఫెడరల్ ప్రభుత్వము వహించిన పాత్ర, (3) ఆర్థిక కారణములు, (4) రవాణా సౌకర్యములు, (5) కనిపించే నిధి (Manifest Destiny), (6) అమెరికన్‌లలో పెల్లుబిగిన నూతనోత్సాహము, (7) పారిశ్రామిక వ్యవసాయక విప్లవములు.

**1. పశ్చిమ ప్రాంత సహజ సంపద, నీటి వనరులు :** నూతన భూముల అన్వేషణలో పశ్చిమ ప్రాంతము సారవంతమైనదిని అచట అపార సహజ సంపద కలదని విదితమయ్యెను. మిసిసిపి, మిస్సోరి నదుల పరివాహక ప్రాంతము సస్యశ్యామలమైనది. కాలిఫోర్నియా నందు బంగారు గనులు, నెవడ నందు వెండి నిక్షేపములు కలవు. వీటికి తోడు ఈ ప్రాంతము ఉన్ని వ్యాపారముకు సుప్రసిద్ధమైనది. ఇట్టి సహజ సంపద అమెరికన్‌ల నాకర్షించింది.

**2. ఫెడరల్ ప్రభుత్వము వహించిన పాత్ర :-** స్వాతంత్ర్య యుద్ధము ముగియు నాటికీ వర్జీనియా, ఉత్తర కెరోలినాలు పశ్చిమముగా తరలి కెంటకీ, టెన్నెసీల యందు తమ స్థావరములను ఏర్పరచుకొనిరి. స్వాతంత్ర్య యుద్ధానంతరము కాన్‌ఫెడరేట్ ప్రభుత్వము. తదుపరి ఫెడరల్ ప్రభుత్వము పశ్చిమదిశ విస్తరణను ప్రోత్సాహించి అందుకు అనుగుణంగా అనేక చట్టములు చేసెను. మొదటి కాన్ ఫెడరేట్ ప్రభుత్వము 1785లో భూ చట్టమును జారీ చేసి భూమిని సర్వేచేసి పట్టణములుగా విభజించి, ఒక్కొక్క వ్యక్తి 640

ఎకరములకు తక్కువ కాకుండ కొనవలె అని ఎకరము ఖరీదు డాలర్‌కు తక్కువ కాకుండా బహిరంగ వేలమున అమ్మవలెనని ఆదేశించెను. తదుపరి ఫెడరల్ ప్రభుత్వము 1796లో ఎకరము ఖరీదును రెండు డాలర్లకు పెంచగా, 1800 సంవత్సరమున విలియమ్ హెన్రీ హారిసన్ చొరవ మేరకు కాంగ్రెస్ జారీ చేసిన చట్ట ప్రకారము ఒక వ్యక్తి కొనుగోలు చేయు భూమి 320 ఎకరములకు తగ్గించబడెను. పశ్చిమ భూములను కొనుగోలు చేయు వానికి ఋణముల నిచ్చిరి. జఫర్సన్ కాలమున లూయిసియానా కొనుగోలు చేయుట వలన పశ్చిమ దిశ విస్తరణ చూరుకుగా సాగెను. 1804లో ఆల్బర్ట్ గెలాటిన్ చొరవ మేరకు కాంగ్రెస్ ఒక వ్యక్తి కొనుగోలు చేయు భూమి 160 ఎకరములకు ఖరీదు అర డాలరుకు తగ్గింపబడెను. అనేక పర్యాయములు కాంగ్రెస్ పశ్చిమదిశ విస్తరణ వాదులకు ఋణములను చెల్లించి కాలపరిమితిని పెంచుట, మరికొన్ని సందర్భములలో ఋణములను మాఫీ చేయుట జరిగెను. 1820 నాటికి ఒక వ్యక్తి కొనుగోలు చేయు భూమి 80 ఎకరములకు తగ్గింపబడగా దాని ఖరీదు ఎకరము ఒకటి బావు (11/4) డాలర్లుగా నిర్ణయించబడెను.

ఇంకనూ పశ్చిమ దిశ విస్తరణలో అమెరికన్‌ల వ్యాప్తికి అవరోధమును కల్పించు రెడ్ ఇండియన్‌లను ప్రభుత్వము శిక్షించెను. ఇట్టి వానిలో ముఖ్యమైనవి థేమ్స్, హార్స్ షూ టెండ్ యుద్ధములు T.H. Benton కృషి మేరకు అన్యాక్రాంతముగా పశ్చిమ దిశ విస్తరణ జరిపిన "Squatlers" కు 160 ఎకరములగు బూమి ఎకరము పన్నెండున్నర సెంట్స్‌కు అమ్ముటకు 1854లో కాంగ్రెస్ చట్టము చేసెను. ఇట్లా అమెరికా అధ్యక్షులందరూ పశ్చిమ దిశ విస్తరణలో శ్రద్ధ వహించి, ఆ విస్తరణకు గల అవరోధములు తొలగించి, 1812 యుద్ధము, మెక్సికో యుద్ధము చేసే, యింకనూ మిగిలిన రెడ్ ఇండియన్లను డాస్ చట్టము (1887) ద్వారా, 1906 "Burke Act" ద్వారా అమెరికన్ పౌరులుగా తీర్చిదిద్దెను. అమెరికన్ పౌరులు పశ్చిమముగా తరలివెళుటకు వారు రాష్ట్ర ప్రతిపత్తిని పొందుటకు ఆ తదుపరి ఆ రాష్ట్రమును యూనియన్‌లో చేర్చుకొనుటకు ఫెడరల్ ప్రభుత్వము వహించిన పాత్ర గణనీయమైనది. వాస్తవముగా పశ్చిమ దిశ విస్తరణ ఆ.సం.రా.ల ప్రముఖ ఆంతరంగిక ప్రవేశంగా విధాన మయ్యెను.

**3. ఆర్థిక కారణములు :-** (ఎ) అమెరికా జనాభ పెరుగుట (బి) 1840 వాటికి సస్యశ్యామలమైన మిసిసిపి ప్రాంతము ఆక్రమణ పూర్తియగును (సి) కాలిఫోర్నియా ఒరిగాన్, టెక్సాస్, న్యూమెక్సికోల సహజ సంపద (డి) 1837-40 సంవత్సరాల ఆర్థిక మాంధ్యము వలన పన్నులు చెల్లింపవలెనివారు అంతర్యుద్ధమున రాజకీయ ఆర్థిక ఇబ్బందులకు గురియైనవారు (ఇ) బేవరికమ్ ఆర్థిక కారణములు కూడా పశ్చిమదిశ విస్తరణకు దోహదము చేసెను.

**4) రవాణా సౌకర్యములు** : కాలవల త్రవ్వకమే, రైల్వేల నిర్మాణము, రహదారులు వేయుట మొదలగు రవాణా సౌకర్యములు సైతము, పశ్చిమదిశ విస్తరణకు వరవడిని కల్పించును. ఉదా:- 1861 నాటికి 48000 కి.మీ. గల రైలు మార్గములుండగా 1900 సం॥ల నాటికి 3,08,800 కి.మీ. రైలు మార్గము ఏరాపటు చేయబడెను. అటలనా రహదారులు, కాలవలు త్రవ్వకములు సైతము పశ్చిమ దిశ విస్తరణకు దోహదము చేసెరు.

**5) కనిపించే విధి తాక్ దైవము మోపబడిన కార్యభారము:** పశ్చిమదిశ విస్తరణకు మరొక బలీయమైన నకారము 19వ శతాబ్దమయవ్య భాగమును జనించిన 'Manifest Desting' అను భావోద్యమును మహోత్సవమున అమెరికన్ ప్రజాస్వామ్యము దశదిశల విస్తరింపవలెనవి. అమెరికా సంస్కృతి అను ఛాత్రయ క్రింది పశ్చిమార్ధ గోళము నంతటిని తేవలయునని స్థిత్గిఆనున్న భూములను ఆక్రమించిరి. తమ హక్కుయని అమెరికన్‌ల భవించిరి. ఇట్లు అమెరికా సంస్కృత విస్తరణ దైవము తమపై మోపబడిన కార్యభారమని అమెరికన్‌లు విశ్వసించిరి.

6) అమెరికన్‌లలో పిల్వబడిన నూతనోత్సామము కనిపించే విధి ప్రభావము నూతన ప్రాంతములు అన్వేషింపవరేనవడి ఉత్సామము, ధైర్య సాహసాలు స్థితియే వాదిగా విస్తరణకు దోహదము చేసెను.

**7) పారిశ్రామిక, వ్యవసాయక విప్లవములు :-** పారిశ్రామిక విప్లవము వలన తమ ముడి సరుకులకు, తమ ఉత్పత్తులు విపణివాదులకు నూతన ప్రాంతములు పొందుట అవశ్యకము అపలన వ్యవసాయక విప్లవము సైతము పశ్చిమ ప్రాంతమందు ఆహార పదార్థముల ఉత్పత్తులు పెంచెను. ఇట్లు ఈ రెండు విప్లవములు పశ్చిమ దిశ విస్తరణకు అత్యంత అవశ్యకముగా చేసెను.

పశ్చిమదిశ విస్తరణవాని వివిధ ఘట్టములు:-

పశ్చిమ దిశ విస్తరణావ్యయములను ప్రముఖముగా రెండు ఘట్టములుగా విభజింపవచ్చును. (ఎ) అంతర్యుధ్యమునకు పూర్వము ఘట్టము (1789-1861), (బి) అంతర్యుద్ధనంతర ఘట్టము (1861-1912)

**(ఎ) అంతర్యుద్ధమునకు పూర్వపు ఘట్టము (1789-1861):-**

అంతర్యుద్ధమునకు పూర్వము పశ్చిమ దిశ విస్తరణ కార్యక్రమము మూడు దశలుగా జరిగెను.

**1. 1791-1800 సం॥ల మధ్యకాలము :-** తొలి రోజులలో పశ్చిమ దిశ విస్తరణ ప్రముఖముగా న్యూ ఇంగ్లండ్, వర్జీనియా, దక్షిణ కెరోలినా రాష్ట్రముల నుండి జరిగెను. ఈ విస్తరణ నిరాటంకముగా జరుగలేదు. ఈ విస్తరణలో అనేక ఇబ్బందుల నెదుర్కొని, అనేక కష్టముల నధిగమించిరి.

ప్రప్రధముగా వర్జీనియా, ఉత్తర కెరోలినా రాష్ట్రవాసులు పశ్చిమముగా తరలి మిసిసిపీ నదిని తాకుతూ కెంటకీ, టెన్నెసీ అను రెండు రాష్ట్రముల నేర్పాటు చేసిరి. ఈ కాలముననే వెర్మాంట్, న్యూహంప్ షైర్ నుండి వేరై స్వతంత్ర రాష్ట్రమయ్యెను. ఇట్లా వెర్మాంట్ 1991 కెంటకీ 1792 టెన్నెసీ, 1796 రాష్ట్రములు జార్జ్ వాషింగ్టన్ కాలమున యూనియన్‌లో చేరెను.

**2. 1801-1821 సం॥ల మధ్య కాలమున :-** న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల వారి పశ్చిమ విస్తరణలో ఓహైయో కంపెనీ చొరవ తీసుకుని 1795 నాటికీ ఓహైయో ప్రాంతమును తమ ఆధీనములోనికి తెచ్చుకొనెను. ఇట్లు ఓహైయో 1803లో యూనియన్‌లో చేరెను తదుపరి వీరు ఇండియానా, ఇలినాయ్ నందు స్థిరపడిరి. విలియమ్ హెన్రీ హరిసన్ ఇండియానా గవర్నర్ రెడ్ ఇండియన్‌లను థాయ్స్ యుద్ధమున అణచివేసెను. ఇట్లా ఇండియాను 1816 ఇలినాయ్ 1818 జేమ్స్ మన్రో కాలమున యూనియన్‌లో చేరెను.

దక్షిణమున జాఫర్సన్ లూయిసియానాను కొనుగోలు చేయగా అది 1812లో రాష్ట్రముగా యూనియన్‌లో చేరెను. దక్షిణ, పశ్చిమ విస్తరణలో మిసిసిపీ 1817 యూనియన్‌లో చేరెను. 1819లో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందుల వలన పశ్చిమ విస్తరణ ఒక సంవత్సరము పాటు కుంటుపడెను.

**3. 1822-1861 సంవత్సరముల మధ్య కాలము :-** 1820 నుండి పశ్చిమ విస్తరణ కార్యక్రమములు కొనసాగెను. 1825లో ఈరీ కాలువ నిర్మాణము వలన న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల వారు మెషిగన్ 1837లో రాష్ట్రముగా యూనియన్‌లో చేరెను. 1832లో బ్లాక్ యుద్ధమున రెడ్ ఇండియన్ అణచివేయుటతో న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల వారు మిసిసిపీ నదిని దాటి అయోవా నందు స్థిరపడిరి. అయోవా 1846లో రాష్ట్రముగా యూనియన్‌లో చేరెను. తదుపరి విస్కాన్సిన్ 1848లో మినెన్నసోటా 1850లో రాష్ట్రములుగా యూనియన్‌లో చేరెను. తదుపరి 1821లో మిస్సౌరి, 1836లో ఆర్కాన్సాస్ రాష్ట్రములుగా యూనియన్‌లో చేరెను.

1840-50 సం॥ల మధ్యకాలమున టెక్సాస్ 1846 John Jaylor అధ్యక్షుని కాలమున యూనియన్‌లో చేరెను. James K. Polk అధ్యక్షుని కాలమున అమెరికన్‌లు కాలిఫోర్నియా 1850లో రాష్ట్రముగా యూనియన్‌లో చేరెను. ఒరిగాన్ తొలుత బ్రిటీష్ వారు, అమెరికన్‌లు ఉమ్మడిగా ఆక్రమించుటకొనుటకు నిశ్చయించు బడెను. తదుపరి బ్రిటీష్‌వారు తమ ఇబ్బందులు వలన 1846లో అ.సం.రా.లలో కదుర్చుకొనిన ఒరిగాన్ సంధి వలన ఒరిగాన్‌ను వదిలి వెళ్ళిరి. 1859లో ఒరిగాన్ యూనియన్‌లో రాష్ట్రముగా చేరెను. ఇట్లు అంతర్యద్ధము నాటికి పశ్చిమదిశ విస్తరణలో 17 రాష్ట్రములు యూనియన్‌లో చేరెను.

**(బి) అంతర్యుద్ధానంతర ఘట్టము (1861-1912) :-** అంతర్యుద్ధానంతరము పైక్స్‌ఫిక్, కెనడా, మున్నగు ప్రాంతములలో బంగారము, వెండి నిక్షేపముల కలవని పశ్చిమ దిశ విస్తరణ పసిఫిక్ తీరము, కెనడా సరిహద్దుల వరకు జరిగెను. క్రమముగా మూడు దశాబ్దములలో ఈ ప్రాంతమున జనాభా పెరిగి (73 1/2 లక్షలు), రాష్ట్రములుగా ఏర్పడి యూనియన్‌లో చేరెను. ఇట్లు 1861లో కాన్యావస్, 1864లో నెవడా, 1867లో నెబ్రాస్కా, 1876లో కొలరెడో, 1889 లో మోంటానా, వాషింగ్టన్, ఉభయ డకోటాలు, 1890లో వైయోమింగ్, ఇడాహెూలు, 1896లో ఉటా, 1907లో ఓక్లహోమా, 1912 ఆరిజోనా, న్యూ మెక్సికో యూనియన్‌లో చేరెను.

**పశ్చిమ దిశ విస్తరణ ఫలితములు :**

పశ్చిమ విస్తరణ ఫలితములను బేరీజు వేయుటలో విస్కాన్సిన్ విశ్వవిద్యాలయ చరిత్రకారుడైన ఫ్రెడరిక్ జాక్సన్ టర్నన్

అభియములు అమూల్యమైనవి. ఆయన మాటలలో చెప్పవలెనన్న "నేటి వరకు (1893) అ.సం.రాలు ఐరోపా దేశముల వలస విస్తరణకాగా పశ్చిమ, దిశ విస్తరణ అమెరికా అభివృద్ధికి తార్కాణము.

పశ్చిమ దిశ విస్తరణ ఫలితములు అ.సం.రా.ల నాగరిక సాంస్కృతిక పరిణామ చరిత్రలో ప్రముఖమైనవి. ఆ ఫలితము లేమనగా :

(1) అ.సం.రా.ల భూభాగము విస్తృతమయ్యెను. దీని సరిహద్దుల అట్లాంటిక్ తీరము నుండి పసిఫిక్ తీరమునకు వ్యాపించెను. స్వాతంత్ర్య సముపార్జనా నాడు 13 రాష్ట్రములతో జనించిన అ.సం.రా.లు 1912 నాటికి 48 రాష్ట్రములతో కూడిన సువిశాల దేశమయ్యెను.

(2) విశాల భూభాగముతో బాటు అపార సహజ సంపద వనరులు, ఖనిజ సంపదలు అ.సం.రా.లకు లభించెను. వీనికి వ్యవసాయక విప్లవము, పారిశ్రామిక విప్లవములు తోడుగుటతో అ.సం.రా.లు స్వయం సమృద్ధి గల, సంపన్న దేశముగా ఆవిర్భవంచుటకు దోహదము చేసెను.

(3) సరిహద్దు మార్పుతో అమెరికన్‌ల సాంఘిక, సాంస్కృతి రంగములందునూ విప్లవాత్మకమైన మార్పు సంభవించెను. ఈ మార్పే అమెరికారికన్ జాతీయతకు, ప్రజాస్వామ్య వ్యవస్థలు అభివృద్ధి చెందుటకు మొక్కవోని వ్యక్తిత్వ వికాసమునకు ప్రాణ ప్రదమయ్యెను.

(4) తూర్పు నుండి పశ్చిమ దిశకు విస్తరించిన కొలది అమెరికాన్‌ల పై ఐరోపా విభావము సన్నగిల్లి వారి జీవితము నూతనత్వమును సంతరించుకొనెను.

(5) పశ్చిమ దిశకు విస్తరణ వలన ఉత్తర, దక్షిణ, రాష్ట్రముల ప్రాంతీయ దురభిమానమున సమైక్యతను పెంపొందించెను.

(6) అధిక జనాభా, నిరుద్యోగ సమస్య మున్నగు సమస్యలు పరిష్కారమయ్యెను.

(7) పారిశ్రామిక వేత్తల దౌర్జన్యములకు గురియైన కార్మికులు, తోట యజమానుల దురాగతములకు గురియైన బానిసలు పశ్చిమదిశకు తరలి పోవుటచే ఈ యజమానాలు అనేక ఇక్కట్లకు గురియైరి. అందువలన మీరు కార్మికులు పట్ల బానిసల పట్ల సమన్వయ ధోరణి ప్రదర్శించిరి.

**ముగింపు :** పశ్చిమ దిశ విస్తరణ వలన ఎన్ని సత్ఫలితములు కల్గించను అది వారిలో స్వార్ధము, వ్యక్తి వాదము, ఔత్సాహకారములను ప్రోత్సహించినుటలో సందేహము లేదు.

1844 అధ్యక్షుని ఎన్నికలలో అమెరికన్ ప్రజలలో పెల్లుబికిన (ఎ) "ఋజువైన గమ్యము" అనగా ఉత్తర అమెరికా నంతటిని తమ ఆధీనములోనికి తెచ్చుకొని జాక్సన్ ప్రజాస్వామ్యమును విస్తరింపవలెననెడి భావము పొందవలెననెడి (బి) సరిహద్దు ప్రాంతవాసులు పశ్చిమ దిశగా విస్తరించి అనేక నూతన ప్రాంతములను పొందవలెననెడి ఆకాంక్ష :

(సి) దూర ప్రాచ్యముతో వర్తక వ్యాపారమున సాగించుటకు పసిఫిక్ తీర ప్రాంతమును తమ ఆధిపత్యములోనికి తెచ్చుకొన లక్ష్యము - 19వ శతాబ్ది పూర్వార్ధమున అమెరికా పశ్చిమదిశగా విస్తరించుటకు ప్రేరేపించెను. ఈ విస్తరణలో మెక్సికో ఆధీనమందున్న న్యూమెక్సికో, కాలిఫోర్నియా, టెక్సాస్ మున్నగు వానిని హస్తగతము చేసికొననెంచుటతో మెక్సికో యుద్ధము, అనివార్యమయ్యెను. మెక్సికో యుద్ధము జేమ్స్ కే. పోక్ అధ్యక్షుని కాలమున (1845-49) జరిగెను.

**మెక్సికో యుద్ధ కారణములు: -**

మెక్సికో యుద్ధ కారణము లేమనగా : (1) టెక్సాస్ సమస్య (2) మెక్సికో టెక్సాస్‌లు మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదము, (3) మెక్సికో లేని అమెరికన్‌లకు నష్టపరిహారము చెల్లించుటలో జాప్యము, (4) కాలిఫోర్నియాను హస్తగతము చేసికొనవలెననెడి అమెరికా దృఢ నిశ్చయము, (5) మెక్సికో అ.సం.రా.లు సైనిక సంపత్తి తక్కువగా అంచనావేయుట, విదేశి సహకారము లభించును విశ్వాసము, (6) జాన్ స్లైడెల్ రాయబార విఫలము.

**1. టెక్సాస్ సమస్య :** టెక్సాస్ నందు స్థిరపడిన అమెరికన్లు మెక్సికో ప్రభుత్వముపై తిరుగుబాటు చేసి, 1836లో స్వతంత్రులై, అ.సం.రా.ల లో చేరుటకు అభ్యర్థించిరి. కాని నాటి అధ్యక్షుడగు ఆండ్రూజాక్సన్ టెక్సాస్ యూనియన్‌లో చేర్చుకొనిన ఉత్తర

రాష్ట్రములవారు వ్యతిరేకింతరుని మెక్సికోతో యుద్ధము అనివార్యమని ఈ అభ్యర్థినను త్రోసిపుచ్చి 1837లో టెక్సాస్ రిపబ్లిక్‌గా అనగా స్వతంత్ర దేశముగా గుర్తించెను. నాటి నుండి మెక్సికో, అమెరికాల మధ్య టెక్సాస్ విషయముపై అభిప్రాయ భేదము లేర్పడెను. టెక్సాస్‌లోని తిరుగుబాటుకు అమెరికాల ప్రోత్సామము కలదనియు, కనుకనే సామ్రాజ్య వాదియైన అమెరికా జాన్ టేలర్ అధ్యక్షుని కాలమున ద్వైపాక్షిక తీర్మాన 145లో టెక్సాస్‌ను యూనియన్‌లో చేరుకొనుట జరిగినది మెక్సికన్‌ల విశ్వాసము.

## పాఠం - 5
## అమెరికా అంతిమ లక్ష్యం

5.1. లక్ష్యం :

ప్రపంచదేశాలలో అమెరికా గొప్ప శక్తిగా ఆవిర్భవించటమే దీని ప్రథమ లక్ష్యం.

5.2. మెక్సికోతో యుద్ధం

5.3. కాలిఫోర్నియా ఆక్రమణ

**మెక్సికో యుద్ధ కారణములు :-** మెక్సికో యుద్ధ కారణము లేమనగా : (1) టెక్సాస్ సమస్య (2) మెక్సికో టెక్సాస్‌ల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదము (3) మెక్సికోలోని అమెరికన్‌లకు నష్టపరిహారము చెల్లించుటలోని జాప్యము (4) కాలిఫోర్నియాను హస్తగతము చేసికొనవలెననెడి అమెరికా దృఢనిశ్చయము (5) మెక్సికో అ.సం.రా.ల (6) జాన్‌స్లైడెల్ రాయబార విఫలము.

**1. టెక్సాస్ సమస్య :** టెక్సాస్ నందు స్థిరపడిన అమెరికన్లు మెక్సికో ప్రభుత్వముపై తిరుగుబాటు చేసి, 1836లో స్వతంత్రులై, అ.సం.రా.లలో చేరుటకు అభ్యర్థించిరి. కాని నాటి అధ్యక్షుడగు ఆండ్రూ జాక్సన్ టెక్సాస్ యూనియన్‌లో చేర్చుకొనిన ఉత్తర రాష్ట్రముల వారు వ్యతిరేకింతురని (టెక్సాస్ బానిస వ్యవస్థ గల రాష్ట్రము) మెక్సికోతో యుద్ధము అనివార్యమని ఈ అభ్యర్థనను త్రోసిపుచ్చి 1837లో టెక్సాస్‌ను రిపబ్లికన్ అనగా స్వతంత్ర దేశముగా గుర్తించెను. నాటి నుండి మెక్సికో, అమెరికా మధ్య టెక్సాస్ విషయముపై అభిప్రాయ భేదము లేర్పడెను. టెక్సాస్‌లోని తిరుగుబాటుకు అమెరికన్‌ల ప్రోత్సాహము కలదనియు, కనుకనే సామాజిక వాదియైన అమెరికా జాన్ టేలర్ అధ్యక్షుడు కాలమున ద్వైపాక్షిక తీర్మానించింది. (Joint Resolution) 1845లో టెక్సాస్‌ను యూనియన్‌లో చేర్చుకొనుట జరిగింది. మెక్సికన్‌ల విశ్వాసము ఇంకను ఇదే రీతిలో మెక్సికో ఆధీనమందున్న న్యూ మెక్సికో, కాలిఫోర్నియాలను పొంది తుదకు మెక్సికోనే దోచుకొనుటను భీతి, ఆందోళనలతో మెక్సికో ప్రభుత్వము టెక్సాస్‌ను స్వదేశమునకు పిలిపించి దానితో దౌత్య సంబంధములను తెగతెంపులు చేసికొనెను. టెక్సాస్ స్వాతంత్ర్యమును అమెరికాయే గాక, అనేక ఐరోపా రాజ్యములు గుర్తించుట వలన టెక్సాస్ యూనియన్‌లో చేరుట. న్యాయసమ్మతమేనని అది అమెరికా సామ్రాజ్యవాదమునకు తార్కాణము కాదని అమెరికన్‌ల వాదము.

**2. టెక్సాస్, మెక్సికోల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదము:** టెక్సాస్ యూనియన్‌లో చేరిన తదుపరి టెక్సాస్ దక్షిణ సరిహద్దు విషయమై మెక్సికోతో వివాదము తలెత్తినది. చిరకాలముగా (స్పానిష్ వలసలు ఏర్పడిన నాటి నుండి) టెక్సాస్ నైఋతి సరిహద్దు న్యూసెస్ (Nueces) నదిగా గుర్తింపబడినది. కాని దురాశ పరులైన టెక్సకన్‌లు రియోగ్రాండ్ (Riogrande) నదిని దక్షిణ సరిహద్దుగా గుర్తించుమని మెక్సికో ప్రభుత్వము కోరెను. టెక్సాస్ యూనియన్‌లో చేరుట వలన న్యూసెన్ రియో గ్రాండ్ నదుల మధ్య ప్రాంతము అ.సం.రా.ల మెక్సికోల మధ్య వివాదాస్పదమైన భూభాగమయ్యెను. ఈ ప్రాంతమును పొందుటకు అ.సం.రా.లు గైకొనిన ప్రతిచర్య మెక్సికన్‌లలో తీవ్ర రాగద్వేషములు కల్గించి తమ ఉనికికే ప్రమాదమన్న భీతి పెచ్చు పెరిగెను.

**3. మెక్సికోలోని అమెరికన్ ప్రజల ఆస్తులకు నష్టపరిహారము చెల్లించుటలో జాప్యము :** స్పానిష్ అధికారము నుండి విముక్తి చెందిన మెక్సికో దేశమును బలహీనులు, అసమర్ధులైనవారు పాలించుట వలన అచట తిరుగుబాట్లు నిత్యములయ్యెను. ఇట్టి విప్లవ సమయములలో మెక్సికన్‌లు మెక్సికోలో నివసించు అమెరికన్‌ల ఆస్థిపాస్తులను కాపాడుటలో విఫలమైన మెక్సికో ప్రభుత్వము అమెరికన్ ఆస్థిపాస్తులకు నష్టపరిహారముగా మూడు మిలియన్లు డాలర్లు చెల్లింపమని అమెరికా కోరెను. కాని మెక్సికో ప్రభుత్వము తీవ్ర ఆర్థిక దుస్థితికి గురియగుట వలన కొద్ది మొత్తమును మాత్రమే చెల్లించి, మిగిలిన పరిహారమును చెల్లింపలేదు.

**4. కాలిఫోర్నియాను ఏవ్విధముగనైనను హస్తగతము చేసి కొనవలెననెడి అమెరికా ధృఢ నిచేయము :** కాలిఫోర్నియా సస్యశ్యామలమైన ప్రాంతము. దీనికి పశ్చిమమున పసిఫిక్ మహాసముద్రము కలదు. ఇందు శాన్ ఫ్రాన్సిస్కో అను కీలకమైన రేవు పట్టణము కలదు. ఈ రేవు పట్టణము పసిఫిక్ మహాసముద్రమునకు ముఖద్వారామున నుండుట వలన, అమెరికా, చైనా, జపాన్ మున్నగు ఆసియా రాజ్యములతో వాణిజ్యము కొనసాగించుటకు దోహదము చేయును. కాలిఫోర్నియాకు గల కీలక స్థానము గుర్తించి,

బ్రిటన్ దీనిని హస్తగతము చేసికొనుటకు ఆరాటపడుచుండెను. ఋజువైన గమ్య సిద్ధాంతమునకు అంకితుడైన పోక్ దీనిని ఏవ్విధమునైనను పొందవలెను. దృఢ సంకల్పుడై యుండెను. బ్రిటన్ కాలిఫోర్నియాను కొనుగోలు చేయునచో వదంతి వ్యాపించుటతో ఈ చర్య మన్రో సిద్ధాంతమునకు విరుద్ధమని పోక్ దీనికి తీవ్రముగా ప్రతిఘటింపదలచెను.

**5. మెక్సికో అ.సం.రా ల సైనిక సంపత్తిని తక్కువగా అంచనా వేయుట విదేశీ సహకారము లభించునను విశ్వాసము** : అమెరికా సైన్యము కంటె మెక్సికో సైన్యము పదిరెట్లు ఎక్కువ. మెక్సికో పర్వతములతో, అరణ్యములతో, ఎడారులతో నిండియుండుట వలన అమెరికన్‌లు మెక్సికోపై దండెత్తి విజేతలగుట దుర్లభమని మెక్సికన్ విశ్వాసము. పైగా ఈ యుద్ధమున బానిస వ్యవస్థను వ్యవతిరేకించు ఉత్తర రాష్ట్రము వారు, అ.సం.రా.ల చేతిలో రెండుసార్లు పరాజయము పొందిన బ్రిటన్ తనకు సాయపడునని మెక్సికో భావించెను.

**6. జాన్‌స్లైడెల్ (John slidell) రాయబార విఫలము** : యుద్ధము కంటే న్యూ మెక్సికో, కాలిఫోర్నియాలు పొందుటయే ధ్యేయముగా నెంచిన పోక్ మెక్సికో ప్రభుత్వముతోనున్న వివాదమును శాంతియుతముగా పరిష్కరించు కొనుటకు జాన్‌స్లైడెల్ ఆయ రాయబారిని మెక్సికో పంపెను. ఈ రాయబారములోని ముఖ్యాంశము లేమనగా (1) టెక్సాస్ దక్షిణ సరిహద్దుగా రియోగ్రాండ్ నదిని గుర్తించుట, (బి) న్యూమెక్సికో ఐదు మిలియన్ డాలర్లకు, కాలిఫోర్నియా ఇరువది మిలియన్ డాలర్లకు అమ్ముటకు మెక్సికో అంగీకరించుట, (సి) వీనికి మెక్సికో ప్రభుత్వము సమ్మతించిన అమెరికన్‌లకు బాకీపడిన నష్టపరిహార ఋణములను అ.సం.రా.లు మాఫీ చేయుట, అనగా ఋణములు అమెరికాయే చెల్లించెను. కాని మెక్సికో ప్రభుత్వము స్లైడెల్ రాయబారములోని ముఖ్యాంశములను గ్రహింపకయే తిరస్కరించెను.

స్లైడెల్ రాయబారము విఫలమగుటలో యుద్ధము తప్ప మార్గాంతము లేదని పోక్, జాకరీ టేలర్ నాయకత్వములో (నాల్గు వేల సైన్యము) అమెరికన్ సైన్యమును వివాదములోనున్న రియోగ్రాండ్, న్యూసెస్‌ల నదుల మధ్యకు తరలించెను. మెక్సికో దళములు (ఏప్రిల్ 25, 1846) రియోగ్రాండ్ నదిని దాటి అమెరికా సైన్యముపై దాడి చేసెను. ఈ దాడిలో పదహారు నుండి అమెరికన్ సైనికులు మరణించిరి. సమయము మెక్సికోపై యుద్ధము ప్రకటించెను.

**స్థల తీర్మానము (Spot Resolution)** : పోక్ చర్యను న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల వారు వ్యతిరేకించిరి. పోక్‌ను సందేహించుచూ, వాస్తవముగా మెక్సికన్‌లు అమెరికా భష్ట్రభాగముపై దండెత్తినది లేనిది ఖచ్చితముగా తెలిసికొనవలెనని అబ్రహాం లింకన్ అమెరికా భూభాగముపై అమెరికన్ రక్తము (ఏ స్థలములో) చిందినదో తెలుపవలసిందని పోక్ కోరెను. దీనినే స్థల తీర్మానమందురు (Spot Resolution) నాటి నుండి లింకన్ “Spotty Lincoln” గా గణన కెక్కెను.

**మెక్సికో యుద్ధము - ఏప్రిల్ 25, 1846 నుండి సెప్టెంబరు 13, 1847** : మెక్సికో యుద్ధ గమనమును నాల్గుదశలుగా విభజింపవచ్చును. అవి ఏమనగా : (1) మాంటెర్రీ, బ్యూనావిస్టాల ఆక్రమణ 1846, 1847 (2) శాంతాఫె ఆక్రమణ 1840, (3) కాలిఫోర్నియా హస్తగతము 1846, (4) మెక్సికో నగరముపై దాడి సెప్టెంబరు 13, 1847.

**1. హంటెర్రీ, బ్యూనావిస్టాల ఆక్రమణ 1846, 1847** : జాకరీటేలర్ నాయకత్వములోని అమెరికన్ సైన్యము టెక్సాస్ నుండి దక్షిణముగా పయనించి మెక్సికన్‌ల నోడించి మాంటెర్రీ (1846), బ్యూనావిస్టా (1847) పట్టణములను స్వాధీనపరచుకొనెను. ఈ విజయానంతరము మెక్సికో నగరమును స్వాధీనపరచుకొనుటకు సుగమమైన మార్గమేర్పడినను పోక్ అందుల కంగీకరింపక ఆ రెండు పట్టణములనే జాగ్రత్తగా కాపాడవలసిందిగా టేలర్‌ను కోరెను.

**2. శాంతాఫే ఆక్రమణ, 1846** : 1846లో జనరల్ స్టీఫెన్ డబ్ల్యుకీర్నీ (S.W. Kearney) పదిహేడు వందల అమెరికన్ సైన్యముతో లీవెన్ వర్త్ (Levan worth) దుర్గము నుండి బయలుదేరి న్యూ మెక్సికోలోని శాంతాఫే పట్టణమును స్వాధీనపరచుకొనెను. తదుపరి కీర్నీ కాలిఫోర్నియా ముట్టడికి పయనించెను.

**3. కాలిఫోర్నియా హస్తగతము, 1846:** మెక్సికో యుద్ధము ప్రారంభము కాక మునుపే కాలిఫోర్నియాలోని అమెరికన్‌లు తిరుగుబాటు చేసిరి. జాన్ సి. ఫ్రెమాంట్ కొంత సైన్యముతో శాక్రమెంటో నుండి బయలుదేరి మెక్సికన్‌లను లాస్ ఏంజెల్స్ వద్ద నోడించి కాలిఫోర్నియాను హస్తగతము చేసికొనెను.

**4. మెక్సికో నగరముపై దాడి - సెప్టెంబరు 13, 1847 :** మెక్సికో సైన్యము ఉత్తర, దక్షిణ సరిహద్దులో నిమగ్నమై యుండునట్లు చేసి, జనరల్ విన్‌ఫీల్డ్ స్కాట్ (Winfield Scott) నాయకత్వములో అమెరికన్ సైన్యము వీరాక్రజ్ మార్గము గుండా మెక్సికో నగరముపై దండెత్తెను. ఈ యుద్ధములో స్కాట్ అనేక యిబ్బందులకు గురియై సెప్టెంబరు 13, 1847 నాటికి మెక్సికో నగరమును స్వాధీనము చేసికొనెను. మెక్సికో అధినేతయైన శాంతా అన్నా పరాజితుడై, ప్రాణరక్షణార్థము క్యూబాకు పారిపోయెను.

**5. గూడలూప్ హిడాల్గో సంధి (Treaty of Guadalupe Hidalgo) ఫిబ్రవరి 2,1848 :** యుద్ధమున విజేతలైన అమెరికన్‌లు మెక్సికో ప్రభుత్వముపై కఠిన షరతులను విధించు అవకాశము కల్గినను, జనరల్ స్కాట్, అమెరికా విదేశాంగశాఖ ఉద్యోగియైన నికలస్ హిట్రిస్ట్, మెక్సికో అధ్యక్షుడైన శాంతా అన్నాకు పదివేల డాలర్ల ధనము నిచ్చి సంధికి ఒప్పించుట శోచనీయము. తుదకు మెక్సికో యుద్ధము సడలూపు హిడాల్ సంధితో ముగిసెను. ఈ సంధిలోని ముఖ్యాంశము లేమనగా : (1) టెక్సాస్ అ.సం.రా.లలో అంతర్భాగముగా, టెక్సాస్ దక్షిణ సరిహద్దు రియోగ్రాండ్ నదిగా మెక్సికో ప్రభుత్వము గుర్తించెను. (2) న్యూ మెక్సికో, కాలిఫోర్నియా, మెక్సికో పశ్చిమ ప్రాంతములు అ.సం.రా.ల పరము చేసినందుకు మెక్సికోకు అ.సం.రా.లు పదిహేను మిలియన్ డాలర్ల సొమ్ము చెల్లించును. (3) మెక్సికో అమెరికన్ పౌరులకు ఋణ పడియున్న నష్టపరిహారము (32,50,000 డాలర్లు) అం.సం.రా.లే. చెల్లించును.

**6. 1850 సంవత్సరం రాజీకి దోహదము చేసిన పరిస్థితులు :**

(1) విలేమట్ ప్రావిజో అనంతరము బానిస సమస్యపై అమెరికన్ కాంగ్రెస్ నందు ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్య ఏర్పడిన వివాదము జాకరీ కాలమున తీవ్రతమగుట.

(2) మెక్సికో యుద్ధమున పొందిన కాలిఫోర్నియా, న్యూమెక్సికో ప్రాంతములను బానిస వ్యవస్థపై తగు నిర్ణయములు గైకొని, నూతన రాజ్యాంగమును రూపొందించుకొని యూనియన్‌లో చేరుటకు సంసిద్ధమయ్యెను.

ఈ వార్త విన్నంతనే దక్షిణ రాష్ట్రముల వారు తీవ్ర అభ్యంతరమును లిపిరి (ఎ) బానిస వ్యవస్థను నిర్మూలించుట రాజ్యాంగ విరుద్ధమని, (బి) బానిస వ్యవస్థలేని రాష్ట్రములను ఒకేసారి యూనియన్ చేర్చుకొనుట మిస్సోరి రాజీకి విరుద్ధమని ఉద్ఘాటించిరి, (సి) ఇట్టి చర్యల వలన అమెరికన్ కాంగ్రెస్‌లోని ఉభయసభలలో బానిస వ్యవస్థలేని రాష్ట్రముల ప్రాబల్యము, సంఖ్యాబలము పెరుగునని భీతిచెంది, కాలిఫోర్నియా, న్యూమెక్సికోలను యూనియన్‌లో చేర్చుకొనిన తాము యూనియన్ నుండి విడిపోగలమని జార్జియా ప్రకటించెను. ఇట్లు యూనియన్ మనుగడకే ప్రమాదమేర్పడెను.

(3) మెక్సికో యుద్ధమున జయించిన ప్రాంతములో టెక్సాస్ రాష్ట్రము $42^0$ ఉత్తర అక్షాంశమునకు ఉత్తరముగానున్న ప్రాంతము తమకు దత్తత చేయవలసిందిగా ఫెడరల్ ప్రభుత్వమును కోరుట.

(4) కొలంబియా జిల్లాలో బానిస వ్యవస్థను నిర్మూలింపవలెనని ఉత్తర రాష్ట్రముల వారు కోరుట, ఇందుకు దాక్షిణాత్యులు ఆందోళన చెందుట. ఇట్టి స్థితిలో బానిస రాష్ట్రములైన మేరిలాండ&; వర్జీనియా తమ సరిహద్దున 10 చ.మై. భూభాగము బానిస వ్యవస్థ లేని ప్రాంతముగా నిర్ణయించుటను దాక్షిణాత్యులు వ్యతిరేకించిరి.

(5) దక్షిణ రాష్ట్రములందున్న బానిసలు తమ యజమానులను వదలి దొంగచాటుగా పారిపోవుటకు ఉత్తర రాష్ట్రముల వారు ప్రోత్సహించుట. అట్లు పారిపోయినవారికి వారు ఆశ్రయమిచ్చుట వలన నాలుగు మిలియన్ల జనాభా కల్గిన బానిసలలో సాలుకు రెండువేల మంది దక్షిణ రాష్ట్రముల నుండి వలసపోవుట. అంతట దక్షిణ రాష్ట్రముల వారు అట్లు పారిపోవు బానిసలను అరికట్టుటకు కట్టుదిట్టమైన శాసనములు చేయవలెనని ఫెడరల్ ప్రభుత్వమును అర్థించిరి.

ఇవ్విధమున కాంగ్రెస్ నందు బానిస సమస్యపై తీవ్ర వాదోపవాదములు చెలరేగెను. దాక్షిణాత్యలైన జాన్. సి. కాల్హూన్ బానిస వ్యవస్థకు తగు రక్షణ లేవిచే దక్షిణ రాష్ట్రము మనుగడే దుర్లభమనగా, న్యూయార్క్ ప్రతినిధియైన విలియన్ హెచ్. సెవార్డ్ బానిసత్వమును నిర్మూలింపవలెనని తీవ్రముగా వాదించెను. ఇట్టి విషయ స్థితిలో విజ్ఞాన, మితవాదులైన యూనియన్ పరిరక్షకులుగా, రాజీదారులుగా పేరుమోసిన హెన్రీకెంటకీ, డెనియల్ వెబ్‌స్టర్, స్టీఫెన్ ఎ. డగ్లస్ ముకేవారు ఉత్తర దక్షిణ రాష్ట్రముల వారి కోరికలను మన్నించుటకు, మెక్సికో నుండి పొందిన ప్రాంతములను పునర్వ్యవస్థీకరించుటకు ఒక రాజా పథకమును తయారు చేసిరి. ఈ రాజీ పథకము అనేక తర్జన, భర్జనలు జరిగి తుదకు అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించెను. ఈ రాజీ పథకము

ఆమోదము పొందు నాటికి జాకర్‌టేలర్ (1849-50) మరణించగా, ఆ స్థానము ఇచ్చిన నూతన అధ్యక్షుడైన మిల్లర్డ్ ఫిల్‌మోర్ (Milliard Fillmore) (1850-53) 1850లో దీనిని ఆమోదించెను. ఇదియే అ.సం.రా.ల చరిత్రలో 1850 రాజీగా గణనకెక్కెను.

**1850 రాజీ ముఖ్యాంశములు :**

(1) కాలిఫోర్నియా బానిస వ్యవస్థ లేని రాష్ట్రముగా యూనియన్‌లో చేరును.

(2) మెక్సికో నుండి పొందిన ప్రాంతమును ఉటా (uath), న్యూమెక్సికో అనే రెండు రాష్ట్రములుగా విభజింపబడెను. ఈ ప్రాంతము నందు బానిస వ్యవస్థపై ఆంక్షలు లేవు. ఈ ప్రాంత ప్రజలు బానిస వ్యవస్థ విషయమున తమకు నచ్చిన నిర్ణయములు (Popular Sovereignth) గై కొనవచ్చును.

(3) టెక్సాస్, న్యూమెక్సికోల మధ్య వివాదాస్పదమైన భూభాగము (టెక్సాస్ పశ్చిమ ప్రాంతము) న్యూమెక్సికోకు దత్తత చేయబడును. ఇట్లు టెక్సాస్‌కు నష్టమును తీర్చుటకు ఫెడరల్ ప్రభుత్వము టెక్సాస్ రాష్ట్రమునకు పది మిలియన్ డాలర్లు చెల్లించును.

(4) న్యూ మెక్సికోతో కలిపిన టెక్సాస్ పశ్చిమ ప్రాంతము బానిస వ్యవస్థ ప్రాంతము కాగా, మిగిలిన టెక్సాస్ నందు బానిస వ్యవస్థ కొనసాగును.

(5) కొలంబియా జిల్లాలో బానిస వ్యాపారము నిషేధింపబడెను. కాని వ్యవస్థ మాత్రము కొనసాగును.

(6) దక్షిణ రాష్ట్రముల నుండి పారిపోవు బానిసల విషయములపై, పారిపోవుటకు ప్రోత్సహించు ఉత్తర రాష్ట్రముల వారిపై కట్టుదిట్టమైన చర్యలు గైకొనది.

ఇట్లు (New Fugitive Slave law) ప్రవేశ పెట్టబడెను. దీని ప్రకారము దక్షిణ రాష్ట్రముల నుండి పారిపోయిన బానిసల న్యాయస్థానములకు వెళ్ళుట నిషేధింపబడినది. వీరిని పారిపోవుటకు ప్రోత్సహించిన వారికి జరిమానాయే గాక, కఠిన కారాగార దక్షకూడా విధింపబడెను. పారిపోయిన బానిసలను బంధించుటలో విఫలులైన పోలీస్ సిబ్బందిని (Marslals) శిక్షించుట కూడా జరిగెను.

**ముగింపు :** ఈ రాజీ ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్య చెలరేగిన వివాదమును తాత్కాలికముగా పరిష్కరించినను, దక్షిణ రాష్ట్రముల వారికి ఈ రాజీ తీరని అన్యాయమును కలుగజేసెను. కాలిఫోర్నియా బానిస వ్యవస్థలేని రాష్ట్రముగా యూనియన్‌లో చేరుట, న్యూమెక్సికో, ఉటా రాష్ట్రములు సైతము తుదకు బానిస వ్యవస్థలేని రాష్ట్రములగుట వలన కాంగ్రెస్ ఉభయ సభలందు దక్షిణ రాష్ట్రముల ప్రాతినిధ్యము తగ్గి, ఉత్తర రాష్ట్రముల ప్రాతినిధ్యము ప్రాబల్యము అధికమయ్యెను. ప్రాబల్య తుల్యతకు మున్ముందు బానిస వ్యవస్థ గల రాష్ట్రములు యూనియన్‌లో చేరు అవకాశము లేదు. ఇట్లు శాశ్వతముగా అ.సం.రా.లలో ఉత్తర రాష్ట్రముల వారిదే పై చేయిగా, వారిదే అధికారముగా చెలామణి యగుటకు దోహదము చేసెను. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన "New Fugidive slave Law" చాలా అవమానకరమైనదని ఉత్తర ప్రాంతవాసులు గుర్తించిరి. పెక్కు ఉత్తర రాష్ట్రములు, ఈ శాసనమును అమలు పరచలేదు. ఇవ్విధమున 1850 రాజీ బానిస విషయముపై శాశ్వత పరిష్కారమును గైకొనుటలో విఫలమగుట వలన అమెరికాలో అంతర్యుద్ధము అనివార్యమయ్యెను.

అమెరికా సంయుక్త రాష్ట్రముల చరిత్రను బహుళముగా ప్రభావితము చేసిన మహత్తర సంఘటన పశ్చిమ దిశ విస్తరణ (Westward movement) అమెరికా నందు వలసలు స్థాపింపబడిననాడే వలస ప్రజలు పశ్చిమ దిశకు తరలి వెళ్ళవలెనని ఉ ద్విళ్ళూరుచుండిరి. కాని వారి యత్నములను మొదట ఫ్రెంచి వారు, తదుపరి బ్రిటిష్ వారు వమ్ము చేసేరి. కాని వలసలు స్వాతంత్ర్యమును పొందుటలో ఈ అవరోధములు తొలగిపోయెను. ఆచార్య హెచ్.బి. పార్క్స్ మాటలలో చెప్పవలెనన్న పశ్చిమ దిశ విస్తరణ 19వ శతాబ్ది అంతము వరకు అ.సం.రా.ల చరిత్రలో ప్రముఖమైన ఘట్టము, అమెరికన్ జాతీయతను తీర్చిదిద్దుటలో ముఖ్యమైనది. (The westward movement - regarded as the central theme of American history down to the end of the 19th century and as the main factor in shaping of the American nationality" H.B. Parkes)

పశ్చిమ దిశ విస్తరణకు గల కారణములు :

పశ్చిమ దిశ విస్తరణకు గల కారణములు బహుళము, తొలుత నూతన భూముల పొందవలెనను ధ్యేయముతో ప్రారంభమై,

కనిపించ విధి (Manifest Destiny) అను ధ్యేయముతో బలమును పుంజుకొని తుదకు మార ప్రాచ్యమును సైతము పొందుటకు ప్రోత్సహించెను. అందువలన పశ్చిమ దిశ విస్తరణకు గల కారణములు 19వ శతాబ్ది అంతటా ఒకే రీతిగా లేవు. ఏమైనను ఈ కారణములను స్థూలముగా ఏడు శీర్షికలుగా విభజింప వచ్చును. (1) పశ్చిమ ప్రాంత సహజ సంపద, నీటి వనరులు, (2) ఫెడరల్ ప్రభుత్వము వహించిన పాత్ర, (3) ఆర్థిక కారణములు, (4) రవాణా సౌకర్యములు, (5) కనిపించే విధి (Manifest Destiny) , (6) అమెరికన్‌లలో పెల్లుబికిన నూతనోత్సాహము, (7) పారిశ్రామిక, వ్యవసాయక విప్లవములు.

**1. పశ్చిమ ప్రాంత సహజ సంపద, నీటి వనరులు :** నూతన భూముల అన్వేషణలో పశ్చిమ ప్రాంతము సారవంతమైనదని, అంచట అపార సహజ సంపద కలదని నిదితమయ్యెను. మిసిసిపీ, మిస్సౌరి మున్నగు నదుల పరివాహక ప్రాంతము సస్యశ్యామలమైనది. కాలిఫోర్నియా నందుబంగారు గనులు, నెవడా నందు వెండి నిక్షేపములు కలవు. వీనికి తోడు ఈ ప్రాంతము ఉన్ని వ్యాపారమునకు సుప్రసిద్ధమైనది. ఇట్టి సహజ సంపద అమెరికన్‌ల నాకర్షించినది.

**2. ఫెడరల్ ప్రభుత్వము వహించిన పాత్ర :** స్వాతంత్ర్య యుద్ధము ముగియు నాటికే వర్జీనియా, ఉత్తర కెరోలినావాలు పశ్చిమముగా తరలి కెంటకీ, టెన్నెసీ తమ స్థావరములను ఏర్పరచుకొనిరి. స్వాతంత్ర్య యుద్ధానంతరము కాన్ ఫెడరేట్ ప్రభుత్వము, తదుపరి ఫెడరల్ ప్రభుత్వము పశ్చిమ దిశ విస్తరణను ప్రోత్సహించి అందుకు అనుగుణముగా అనేక చట్టములు చేసెను. మొదట కాన్ ఫెడరేట్ ప్రభుత్వము 1785లో భూచట్టమును (Land ordinance Act) జారీ చేసి భూమిని సర్వేచేసి పట్టణములుగా విభజించి, ఒక్కొక్క వ్యక్తి 640 ఎకరములకు తక్కువ గాకుండా కొనవలెనని, ఎకరము ఖరీదు డాలర్‌కు తక్కువ గాకుండా బహిరంగ వేలమున అమ్మవలెనని ఆదేశించెను. తదుపరి ఫెడరల్ ప్రభుత్వము (జార్జి వాషింగ్టన్ కాలమున) 1796లో ఎకరము ఖరీదును రెండు డాలర్లకు పెంచగా, 1800 సం॥న విలియమ్ హెన్రీ హారిసన్ చొరవ మేరకు (జాన్ ఆడమ్స్ కాలమున) కాంగ్రెస్ జారీ చేసిన చట్ట ప్రకారము ఒక వ్యక్తి కొనుగోలు చేయు భూమి 320 ఎకరములకు తగ్గించబడెను. పశ్చిమ భూములను కొనుగోలు చేయు వానికి ఋణముల నిచ్చిరి. జఫర్సన్ కాలమున లూయిసియానా కొనుగోలు చేయుట వలన పశ్చిమ దిశ విస్తరణ చురుకుగా కాంగ్రెస్ ఒక వ్యక్తి కొనుగోలు చేయు భూమి 160 ఎకరములకు, ఖరీదు అర డాలరుకు తగ్గింప బడెను. అనేక పర్యాయములు కాంగ్రెస్ పశ్చిమదిశ విస్తరణ వాదులకు ఋణములను చెల్లించు కాలపరిమితిని పెంచుట, మరికొన్ని సందర్భములలో ఋణములను మాఫీ చేయుట జరిగెను. 1820 నాటికి ఒక వ్యక్తి కొనుగోలు చేయు భూమి 80 ఎకరములకు తగ్గించబడగా దాని ఖరీదు ఎకరము ఒకటి చొప్పు (1 1/4) డాలర్లుగా నిర్ణయింపబడెను.

ఇంకనూ పశ్చిమ దిశ విస్తరణలో అమెరికన్‌ల వ్యాప్తికి అవరోధమును కల్పించు రెడ్ ఇండియన్‌లను ప్రభుత్వము శిక్షించెను. ఇట్టి వానిలో ముఖ్యమైనవి థేమ్స్, హార్స్ ఘా లెండ్ యుద్ధములు (T.H. Benton) కృషి మేరకు అన్యాక్రాంతముగా పశ్చిమ దిశ విస్తరణ జరిపిన ("Squatters") (పశ్చిమమున మొదట కాలిడిన వారు) కు 160 ఎకరములు గల భూమి ఎకరము పన్నెండున్నర సెంట్స్‌కు అమ్ముటకు 1854లో కాంగ్రెస్ చట్టము చేసెను. ఇట్లు అమెరికా అధ్యక్షులందరూ పశ్చిమ దిశ విస్తరణలో శ్రద్ధ వహించి, ఆ విస్తరణకు గల అవరోధములు తొలగించి 1812 యుద్ధము, మెక్సికో యుద్ధము చేసిన యింకనూ మిగిలిన రెడ్ ఇండియన్‌లను డాస్ చట్టము (1887) ద్వారా 1906 "Burke Act" ద్వారా అమెరికన్ పౌరులుగా తీర్చిదిద్దెను.

పశ్చిమ దిశవ్యాప్తిపై మ్యానిఫెస్ట్ డెస్టినీ ప్రభావము :

(1) ప్రప్రథమముగా పశ్చిమ దిశ విస్తరణలో జాన్‌టెలర్ అధ్యక్షుని కాలమున టెక్సాస్ 1845లో ఉమ్మడి ఒప్పందము ద్వారా యూనియన్‌లో చేరెను.

(2) టెక్సాస్ విలీనము వ్యతిరేకించుచున్న మెక్సికోను దెబ్బతీయుటకై మ్యానిఫెస్ట్ డెస్టెనీ భావము 1844 అధ్యక్ష ఎన్నికలలో ప్రచారము చేయబడి, డెమోక్రాట్ అభ్యర్థియైన James K. Polk విజయమునకు దోహదము చేసెను. తదనంతరము జరిగిన మెక్సికో యుద్ధమున (1846-48) అ.సం.రా.లు విజేతయైన టెక్సాస్‌తో బాటు, న్యూమెక్సికో, కాలిఫోర్నియాలను సైతము ఆక్రమించుకొని యూనియన్‌లో విలీనము చేసికొనెను.

(3) ఒరిగాన్ ప్రాంతముపై బ్రిటన్‌కు, అ.సం.రా.లకు గల ఉమ్మడి హక్కును త్రోసిపుచ్చుటలో ఆర్.సి. విత్రోప్ (R.C. Winthrope)

మ్యానిఫెస్ట్ డెస్టినీని పునరుద్ఘాటించి అమెరికా ఖండముపై అ.సం.రా.లకే పూర్తి అధికారము యుండవలెనని ఉద్ఘాటించెను. (4) అంతర్యుద్ధ కాలమున ఈ భావోద్యమము వెనుకంజ వేసినను 1890 నాటికి ఆ భావము నూతన జీవనమును పొంది అమెరికన్ రక్తనాళములలో జీర్ణించుకొని పోయెను. ఆ తదుపరి జనాభా పెరుగుదల, ఆర్థిక ప్రగతి, భారీ పారిశ్రామికాభివృద్ధి ఈ భావోద్యమమును తీవ్రతరము చేసి అ.సం.రా.లు 19, 20 శతాబ్దిలందు సామ్రాజ్య పథంలో కాలిడుటకు దోహదము చేసెను.

**ముగింపు :** కనుకనే "విస్తరణ లేక అన్వేషణ" (Expand or Explore) అను నినాదముతో దూర ప్రాచ్యమును సైతము తన అధీనములోనికి తెచ్చుకొనవలెనని నిర్దేశించుకొనెను. ఈ భావము వలన అ.సం.రా.లు విదేశాంగ విధానమున ఏకాంత విధానమునకు స్వస్తి జెప్పి సామ్రాజ్య విస్తరణలో మునిగిపోవుట జరిగెను. ఏమైనను ఈ భావోద్యమము అమెరికన్‌లలో ఆత్మ విశ్వాసము కంటే తాము గొప్ప వారమని, తమ సంస్కృతి గొప్పదను అహంకారమును పెంపొందించెను.

**ఆర్థిక కారణములు :** (ఎ) అమెరికా జనాభా పెరుగుట (బి) 1840 నాటిక సస్యశ్యామలమైన మిసిసిపి ప్రాంతము ఆక్రమణ పూర్తియగుట, (సి) కాలిఫోర్నియా, ఒరిగాన్, టెక్సాస్, న్యూ మెక్సికోల సహజ సంపద, (డి) 1837-40 సం॥ల ఆర్థిక మాంద్యము వలస పన్నులు చెల్లింపలేనివారు అంతర్యుద్ధమున రాజకీయ, ఆర్థిక ఇబ్బందులకు గురియైనవారు, (ఇ) బీదరికము ఆర్థిక కారణములు కూడా పశ్చిమ దిశ విస్తరణకు దోహదము చేసెను.

**రవాణా సౌకర్యములు :** కాలవల త్రవ్వకము, రైల్వేల నిర్మాణము రహదారులు వేయుట మున్నగు రవాణా సౌకర్యములు సైతము పశ్చిమ దిశ విస్తరణకు వరవడిని కల్పించెను. ఉదా: 1861 నాటికి 48,000 కి.మీ. గల రైలు మార్గములుండగా 1900 సం॥లు నాటికి 3,08,800 (మూడు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల) కి.మీ. రైలు మార్గము ఏర్పాటు చేయబడెను. అటులనే రహదారులు, కాలువల త్రవ్వకముల సైతము పశ్చిమ దిశ విస్తరణకు దోహదము చేసెను.

**కనిపించే విధి (Manifest Destiny) లేక దైవము మోపబడిన కార్యభారము :** పశ్చిమ దిశ విస్తరణకు మరొక బలియమైన కారణము 19వ శతాబ్ది మధ్య భాగమున జనించిన Manifest Destiny అను భావోద్యమము మహోత్కృష్టమైన అమెరికన్ ప్రజాస్వామ్యమును దశదిశల విస్తరింప చేయవలెనని, అమెరికా సంస్కృతులను ఛత్రము క్రింద పశ్చిమార్ధ గోళము వంతటిది తేవలయునని, ఖాళీగానున్న భూములను ఆక్రమించుట తమ హక్కుయని అమెరికన్‌లు భావించిరి. ఇట్లు అమెరికా సంస్కృతీ విస్తరణ దైవము తమపై మోపబడిన కార్యభారమని అమెరికన్‌లు విశ్వసించిరి.

అమెరికన్‌లలో పెల్లుబికిన నూతనోత్సాహము : కనిపించే విధి ప్రభావము నూతన ప్రాంతముల అన్వేషింపవలెననడి ఉత్సాహము, ధైర్య సాహసములు సైతము పశ్చిమదిశ విస్తరణకు దోహదము చేసెను.

**పారిశ్రామిక, వ్యవసాయక విప్లవములు :** పారిశ్రామిక విప్లవము వలన తొలి ముడి సరుకులకు, తమ ఉత్పత్తుల విపణి వీధులకు (Markets) నూతన ప్రాంతము పొందుట ఆవశ్యకము అటులనే వ్యవసాయక విప్లవము సైతము పశ్చిమ ప్రాంతము ఆహారము పదార్థముల ఉత్పత్తులు పెంచెను. ఇట్లు ఈ రెండు విప్లవములు పశ్చిమ విస్తరణను అత్యంత ఆవశ్యకముగా చేసెను.

1832లో బ్లాక్ హాక్ (Black Howk) యుద్ధమున రెడ్ ఇండియన్‌లను అణచివేయుటతో న్యూ ఇంగ్లండ్ రాష్ట్రముల వారు మిసిసిపీ నదిని దాటి నందు స్థిరపడిరి.

అమెరికా సంయుక్త రాష్ట్రములు ఆవిర్భవించిన కాలము నాటి నుండి ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్య ప్రకృతి సిద్ధముగా ఏర్పడిన ఆర్థిక వ్యత్యాసములు, బానిస వ్యవస్థపై తలెత్తిన విభేదములే 1861లో సంభవించిన అంతర్యుద్ధమునకు ముఖ్యకారణము. ఉభయ ప్రాంతవాసుల మధ్య చెలరేగిన వివాదములు అనేక రాజీ పథకముల ద్వారా (ఉదా : 1820, 1850 రాజీలు) సమన్వయ పరచబడినను ఇరువురి మధ్య బయాందోళనలు పూర్తిగా తొలగక పోవుటచే ప్రాంతీయ శక్తులు తీవ్ర రూపము దాల్చి యూనియన్ మనుగడకే ముప్పు వాటిల్ల చేసెను. ఆచార్య (H.B. Parkes) మాటలలో చెప్పవలెనన్న ఈ అంతర్యుద్ధము "చరిత్రలో జరిగిన గొప్ప అంతర్యుద్ధము, పారిశ్రామిక బలమునకే విజయము తథ్యమని నిరూపించిన తొలి ఆధునిక యుద్ధము ("The greatest civil war in history and the first modern war in which victory depended primarily on industrial strength")

**ఈ అంతర్యుద్ధమునకు గల కారణము లేమనగా :**

(1) ఆర్థిక, రాజకీయ రంగములందు ప్రబలిన ప్రాంతీయ తత్వము, (2) బానిస వ్యవస్థపై చెలరేగిన వివాదములు, (3) స్టోన్ (stowe), హెల్పర్ (Helper) మున్నగు వారి సారస్వత రచనలు, (4) కాన్సాస్ రక్తపాతము, (5) రిపబ్లికన్ పార్టీ ఆవిర్భావము, (6) డ్రెడ్‌స్కాట్ ఉదంతము, (7) ఆర్థిక సంక్షోభము 1857, (8) లింకన్ డగ్లస్ చర్చలు, (9) జాన్‌బ్రౌన్ కార్యకలాపములు, (10) 1860 ఎన్నికలలో అబ్రహాం లింకనే అధ్యక్షుడగుట, (11) దక్షిణ కెరోలినా, మిసిసిపీ మున్నగు దక్షిణ రాష్ట్రములు యూనియన్ నుండి విడిపోవుట, (12) సమ్‌టర్ దుర్గమును వశపరచుకొనుట.

**1. ఆర్థిక, రాజకీయ రంగములందు ప్రబలిన ప్రాంతీయ తత్వము :**

భౌగోళిక పరిస్థితుల ప్రభావము వలన ఉత్తర రాష్ట్రములు పారిశ్రామిక ప్రాంతముగా, దక్షిణ రాష్ట్రములు వ్యవసాయక ప్రాంతముగా అభివృద్ధి చెందెను. యూనియన్ ఏర్పడే నాటి నుండి వీరు తమ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి పరచుకొనుటకు, పరిరక్షించుకొనుట ప్రయత్నించుటతో అ.సం.రా.లలో ప్రాంతీయ తత్వము జనించెను. ఉదా: ఉత్తర రాష్ట్రముల వారు పారిశ్రామికవేత్తలగుట వలన వారు పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన బ్యాంకింగ్ వ్యవస్థ, పరపతి సౌకర్యములు, రక్షణ పన్నులు (Protective tafiff) రవాణా సౌకర్యముల అభివృద్ధి కావలెనని ఫెడరల్ ప్రభుత్వమును కోరుచుండిరి. దీనిని విభిన్నముగా దక్షిణ రాష్ట్రముల వారు బ్యాంకింగ్ వ్యవస్థను, రక్షణ పన్నులను ప్రతిఘటించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు కావలెనని, కేవలము ఆదాయముపై మాత్రమే పన్ను విధింపవలెనని కోరిరి. ఇట్లు జనించిన ఆర్థికపరమైన ప్రాంతీయత క్రమముగా మిగిలిన రంగములకు ముఖ్యముగా బానిస వ్యవస్థకు వ్యాపించెను.

అంతర్యుద్ధమునకు పూర్వము యూనియన్ అధ్యక్షులైన వారిలో పెక్కున దక్షిణ రాష్ట్రముల వారగుట వలన దక్షిణ రాష్ట్రముల శ్రేయస్సు పెంపొందింపబడెను. ఇందుకు ఉత్తర రాష్ట్రముల వారు, పశ్చిమ ప్రాంత వాసుల వారు ప్రాంతీయతత్వముతో ఏవగించుకొని ఏ విధమునైన తాము రాజకీయాధికారము హస్తగతము చేసికొనవలెను యత్నించి, 1860 ఎన్నికలలో సాధించిరని కొందరి చరిత్రకారుల అభిప్రాయము కనుకనే (Charles A. Beard) అంతర్యుద్ధమును, "రెండవ అమెరికా విప్లవమని" (Second American Revolution) అభివర్ణించెను.

**2. బానిస వ్యవస్థపై చెలరేగిన వివాదములు** : అంతర్యుద్ధమునకు అతి ముఖ్యమైన కారణము బానిస వ్యవస్థపై ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్య చెలరేగిన తీవ్ర వాదోపవాదములు, తత్ఫలితములు. బానిస వ్యవస్థ దక్షిణ రాష్ట్రముల వారికి ఆర్థికముగా ఒక విధమైన ఆస్థియైనను, ఈ సమస్య నైతిక, సాంఘిక సమస్యగా మారుట వలన అవి క్లిష్టమైన సమస్యగా పరిణమించెను. దక్షిణ రాష్ట్రముల వారు ఆర్థిక, రాజకీయ, జాతి ఆధిక్యత (White Supremacy) మున్నగు కారణముల వలన బానిస వ్యవస్థ అత్యంత ఆవశ్యకమని, అది రాజ్యాంగబద్ధమని, దానిని నూతన రాష్ట్రముల యందును నెలకొల్పి, దాని పరిరక్షణకు తగు చర్యలు గైకొనవలెనని ఉద్ఘాటించుచూ, అందుకు వారు అవసరమైనచో యూనియన్ నుండి విడిపోవుటకు సంసిద్ధులగు చుండిరి. కాని ఉత్తర రాష్ట్రముల వారు బానిస వ్యవస్థ నైతికముగా, మానవతా దృష్టితో సమర్థనీయము కానది, క్రైస్తవ సిద్ధాంతములకు విరుద్ధమని నాగరిక ప్రపంచమునకు మాయనిమచ్చయని భావించి నూతన ప్రాంతములందు దాని విస్తరణను అరికట్టి దానిని నిర్మూలించుటకు కాంగ్రెస్ తగిన చట్టములు చేయవలెనని కోరుచుండిరి. కొందరు తీవ్రవాదులు ఉత్తర రాష్ట్రములందు బానిసత్వ నిర్మూలన సంఘముల నేర్పాటు చేసి, దక్షిణ రాష్ట్రములకు పారిపోయి రావలసిందిగా ప్రోత్సహించుచుండిరి. ఇట్లు సాలుకు రెండు వేల బానిసత్వ నిర్మూలన సంఘము లేర్పడెను. ఈ సంఘ సభ్యుల సంఖ్య దినదినాభివృద్ధి చెందుతూ తుదకు వీరు (Liberty Party - (J.B. Birney), Free Soil Party, (Martin van Burer) అను పేరుతో 1844, 1848 అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసిరి. ఇట్లు బానిస సమస్యపై ఉత్తర దక్షిణ రాష్ట్రముల మధ్య ఏర్పడిన విభేదములు మెక్సికో యుద్ధానంతరము తీవ్రరూపము దాల్చెను. కాని 1850 రాజీ ఉభయ ప్రాంతముల మధ్య సామరస్యమును నెలకొల్పెనను. అది అతి కీలకమైన బానిస సమస్యను శాశ్వతముగా పరిష్కరించుటలో విఫలమయ్యెను. ఈ రాజీలో (ఎ) బానిసత్వ విషయము ప్రజా నిర్ణయమునకు వదలివేయుట, (బి) బానిస వ్యవస్థలేని కాలిఫోర్నియా, న్యూ మెక్సికో, ఉటాము, రాష్ట్రములు యూనియన్‌లో చేరుటతో కాంగ్రెస్‌లో దక్షిణ రాష్ట్రముల బలము తగ్గుట, (సి) ఉత్తర రాష్ట్రముల వారు 1850

(Fugitive Slave Law) ను ఉల్లంఘించుట మున్నగు లోపములు బానిస సమస్యను క్లిష్టమైన సమస్యగా మార్చెను. ఇట్లు రాజమార్గాల సమస్యను పరిష్కరించుటలో విఫలమై, బానిస వ్యవస్థ పూర్తిగా నిర్మూలింపబడవలెనని దక్షిణ రాష్ట్రము వారు ధృఢ సంకల్పులై తుదకు ప్రాణముల సైతము సంఘర్షణ అనివార్యమయ్యెను.

3. స్టోవ్, హెల్పర్ - మొదలగున వారి సారస్వత రచనలు : బానిసలు అనుభవాలు దుర్భరమైన జీవితమును హృదయ విదారకముగా Mrs. Harrist Baecher Stowe "Uncle Tom's Cabin" అను నవల నందు (1852) వర్ణించెను. ఈ నవల అ. సం.రా.లలో వైజ్ఞానిక విప్లవమును ప్రారంభించెను. ఈ నవల పతనము వలన బానిస నిర్మూలన ఉధ్యమము అసంఖ్యాకుల సానుభూతి పొందగల్గెను. కనుకనే అబ్రహాం లింకన్ ("You are the little woman who wrote the book that made this great war") "ఒక సామాన్య స్త్రీ వ్రాసిన చిన్న పుస్తకము గొప్ప యుద్ధమును ప్రారంభించినదని వక్కాణించెను. అటులనే 1857లో (Hinton R. Helper) వ్రాసిన (The Impending Crisis of the South) అను పుస్తకము కూడా బానిస వ్యవస్థను దుయ్యబట్టెను. ఈ రెండు పుస్తకములు దక్షిణ రాష్ట్రములందు నిషేధింపబడగా రిపబ్లికన్ పార్టీ వారికి బైబిల్ గ్రంథముగా ఉ పకరించెను.

4.కాన్సాస్ రక్తపాతము : 1850 రాజీతో సర్దుమణిగిన బానిస వివాదము 1854లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన కాన్సాస్ - నెబ్రాస్కా చట్టము ద్వారా తిరిగి ప్రజ్వరిల్లెను సెనెటర్ స్టీఫెన్ ఎ. డగ్లస్ మిస్సోరి రాజీని రద్దుపరచి కాన్సాస్, నెబ్రాస్కా రాష్ట్రములందు బానిస వ్యవస్థను ప్రజల నిర్ణయమునకు వదలి వేయుటతో ఈ ప్రాంతములలో ఉత్తర దక్షిణ రాష్ట్రముల వారు సంఘర్షణకు దిగిరి. నెబ్రాస్కా నందు బానిస వ్యవస్థ కొనసాగించుటకు అనువగు పరిస్థితులు లేవు. అందువలన కాన్సాస్ నందు బానిస వ్యవస్థను కొనసాగించుటకు దక్షిణ రాష్ట్రముల బానిస యజమానులు ప్రయత్నించగా వానిని నిర్మూలించుటకు ఉత్తర రాష్ట్రముల వారు ప్రయత్నించిరి.

1856 కాన్సాస్ నందు జరిగిన రాష్ట్ర ఎన్నికలలో దొంగ ఓట్ల ద్వారా బానిస వ్యవస్థ మద్ధతుదారులు విజేతలై, బానిస నిర్మూలన వాదులను అదుపులో పెట్టుటకు కఠిన శాసనములు చేసిరి.

ఉదా: బానిసలను పారిపోవుటకు ప్రోత్సహించిన వారికి మరణ శిక్ష విధింపబడెను. అంతట బానిస నిర్మూలన వాదులు టొపెకా వద్ద సమావేశమై పోటీ ప్రభుత్వమును నెలకొల్పిరి. ఇట్లు ఈ రెండు ప్రభుత్వములు దక్షిణ, ఉత్తర రాష్ట్రముల నుండి ఆయుధములు సమకూర్చుకొని ప్రత్యక్ష చర్యలకు పాల్పడిరి. జాన్‌బ్రౌన్ అను బానిసల నిర్మూలన వాది బానిస యజమానుల కేంద్రమైన పొట్టావటోమీ క్రీక్‌పై (Pottawatomic creek) దాడిచేసి ఐదుగురిని వధించెను. దీనితో కాన్సాస్ నందు అంతర్యుద్ధము ప్రారంభమైన దోపిడీలు, హత్యలు నిత్యకృత్యములయ్యెను. ఈ అంతర్యుద్ధమున సుమారు రెండు వందల మంది మరణించిరి. ఫెడరల్ ప్రభుత్వము సైన్యమును పంపి శాంతి, భద్రతలను నెలకొల్పెను. కాని కాన్సాస్ నందు బానిస సమస్య అపరిష్కృతముగా మిగిలెను. చరిత్రకారులు నుడివినట్లు కాన్సాస్ రక్తపాతమే అంతర్యుద్ధమునకు నాంది.

**5. రిపబ్లికన్ పార్టీ ఆవిర్భావము :-** కాన్సాస్ రక్తపాతము అమెరికా రెండు ప్రాంతీయ పార్టీలు జనించుటకు దోహదము చేసెను. కాన్సాస్ - నెబ్రాస్కా చట్టమును ఇల పరచు దక్షిణ ప్రాంతవాదులు డెమోక్రాట్స్‌గా, ఈ చట్టమును వ్యతిరేకించు బానిస నిర్మూలన వాదులు, ఉత్తర రాష్ట్రముల వారు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థియైన జేమ్స్‌లుకనన్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థియైన జాన్‌సీన్ ఫ్రెమాంట్‌పై స్వల్ప ఆధిపత్యను సంపాదించి నెగ్గెను. ఈ ఎన్నికలలో పోటీ చేయగా, డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థియైన జేమ్స్‌లుకసన్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థియైన జాన్‌సీన్ ఫ్రెమాంట్‌కు పదకొండు దక్షిణ రాష్ట్రములలో ఒక ఓటు కూడా లభింపబడకుండుట గమనార్హము. రెండు సంవత్సరముల క్రితమే జనించిన రిపబ్లికన్ పార్టీ వటవృక్షము వలె పాతుకొనిన డెమొక్రాటిక్ పార్టీ కంటె ఎంత బలము పుంజుకొనినదో ఈ ఎన్నికలు ఋజువు చేసినవి. కనుకనే చరిత్రకారులు రిపబ్లికన్‌లకు ఈ ఎన్నికలు "Victorious defeat" అని వక్కాణించిరి.

6. డ్రెడ్ స్కాట్ ఉదంతము : డ్రెడ్‌స్కాట్ అనువాడు మిస్సోరికి చెందిన ఒక బానిస. ఇతడు తన యజమానితో నాల్గు సంవత్సరములు బానిస వ్యవస్థలేని ఇలినాయే రాష్ట్రమందు, విస్ కాన్సిస్ నందు నివసించి మరల మిస్సోరి నందు స్థిరపడెను. తాను కొన్నాళ్ళు

బానిస వ్యవస్థ లేని ప్రాంతమందు నివసించుట వలన తనను స్వేచ్ఛా పౌరునిగా గుర్తించి పౌరహక్కులు ప్రసాదింపవలసినదిగా డ్రెడ్‌స్కాట్ సుప్రింకోర్టుకు అప్పీలు చేసెను. బానిస నిర్మూలన హద్దులు ఇతనికి ధనసహాయము చేసిరి. సుప్రీమ్‌కోర్టు డ్రెడ్ స్కాట్ బానిసగా మిస్కారికీ చెందినవాడని, అప్పీలు చేయునాడు మిస్సోరినం నివసించుచున్నాడని, కొన్నాళ్ళు బానిస వ్యవస్థ లేని ప్రాంత మందుండినంత మాత్రము విముక్తి పొందజాలడని తీర్పు చెప్పెను. నాడు సుప్రీంకోర్టు నందున్న తొమ్మిది మంది న్యాయమూర్తులలో ప్రధాన న్యాయమూర్తియైన టానీ (Taney)తో సహా ఏడుగురు డెమోక్రాట్‌లు అందులో ఐదుగురు దక్షిణ ప్రాంతవాసులు. సుప్రీంకోర్టు అంతట తృప్తి చెందక కొన్ని వ్యాఖ్యలు చేసెను. అవి ఏమనగా : (1) డ్రెడ్‌స్కాట్ నీగ్రో ఇతర అమెరికన్ పౌరుడు కానందున అసలు ఈ కేసును సుప్రీంకోర్టు పరిశీలింపనవసరము లేదు.

(2) బానిసలు ఒక వ్యక్తి ఆస్థి. అందువలన అతడు దేశములో ఏ ప్రాంతమునకైన స్వేచ్ఛగా తన బానిసలను (తన ఆస్థిగా) తీసుకొని పోవచ్చును. దీనిని నిరోధించుట కాంగ్రెస్‌కు ఎట్టి అధికారము లేదు.

(3) మిస్సోరి రాజీ రాజ్యాంగ విరుద్దము మున్నగునవి ఈ తీర్పు వలన ఉత్తర ప్రాంతవాసులు రాజ్యాంగ పద్ధతుల ద్వారా బానిస వ్యవస్థ నిర్మూలింపజాలమని గ్రహించి ప్రత్యక్ష చర్యలకు పూనుకొనిరి.

**7. 1857 ఆర్థిక సంక్షభము :** కాలిఫోర్నియా బంగారపు నిల్వల ఏర్పడిన ద్రవ్యోల్బణము, క్రిమియా యుద్ధము వలన ధాన్యమునకు పెరిగిన పారిశ్రామిక వ్యాపార సంస్థలు, తీవ్ర ఆర్థిక సంక్షోభమునకు గురియయ్యెను.

**8. లింకన్ - డగ్లస్ చర్యలు :-** 1858లో ఇలియాన రాష్ట్రము నుండి జరుగు ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరపున అబ్రహాం లింకన్, డెమోక్రాటిన్ పార్టీ మాజీ సెనెటర్ స్టీవెన్ ఎం. డగ్లస్ Sitting member పోటీ చేసిరి. ఈ ఎన్నికల లింకన్ బానిసత్వ విషయముపై తనలో చర్చలు జరుపుటకు ఒకే డగ్లస్‌ను సవాలు చేసెను. డగ్లస్ ఈ సవాలును ఎదుర్కొనెను. జరిగిన ఏడు చర్చావేదికలలో ఫ్రిపోర్ట్ (Freeport) వద్ద జరిగిన సమావేశ చరిత్రాత్మకమైనది. ఈ వేదికపై లింకన్ బానిస వ్యవస్థపై ప్రజా నిర్ణయము లేక సార్వభౌమత్వము అను సూత్రము, డ్రెడ్‌స్కాట్ కేసులో సుప్రీమ్ కోర్టు యిచ్చిన ఏవ్విధమున సమర్ధనీయము? అవి పరస్పర విరుద్ధములు కావా? అని డగ్లస్‌ను ప్రవేశించెను. సున్నితమైన ఈ ప్రశ్నకు డగ్లస్ సమాధానము అత్యంత కీలకమైనది. సుప్రీమ్‌కోర్టు తీర్పు ఎటుల నున్నను ప్రజాసార్వభౌమత్వ సూత్రప్రకారము ఒక ప్రాంత ప్రజలు బానిస వ్యవస్థను వ్యతిరేకించిన, వారు బానిస వ్యవస్థను నిషేధించుటమాని దానికి అనుకూలముగా చట్టములను జారీ చేయకుండా ఉండవచ్చునని డగ్లస్ పలికెను. ప్రజామోదము లేనిదే ఏ చట్టమునైన అమలుపరచుట దుర్లభమని డగ్లస్ విశ్వాసము కాని పరోక్షముగా ఈ సమాధానము బానిస యజమానులు బానిసలనెడి ఆస్థిని పరిరక్షించుకొనుటకు తగు శాసనములు పొందలేరని విదితము చేసెను. సెనెట్ ఎన్నికలలో డగ్లస్ విజేతయైనను అతని ఫ్రిపోర్ట్ సమాధానము, బుకసన్ కాన్సాస్ నందు ప్రవేశపెట్టిన (బానిస వ్యవస్థకు మద్ధతునిచ్చు) లెకాంప్టన్ రాజ్యాంగమును (Lecompton Constitution) వ్యతిరేకించుట దక్షిణ ప్రాంత డెమోక్రాట్‌లలో తీవ్ర భయాందోళనను కల్గించెను. వ్యతిరేకించుట దక్షిణ ప్రాంత డెమోక్రాట్‌లలో తీవ్రభయాంధోళనను కల్గించెను. కనుకనే వారు 1860 అధ్యక్ష ఎన్నికలలో డగ్లస్‌తో పోటీగా జాన్ సి. బ్రెకిన్ రిడ్జ్ (John E. Breckinridge) ను నిలబెట్టిరి. ఇవ్విధమున లింకన్ - డగ్లస్ చర్చలు డెమోక్రాట్ పార్టీ విచ్ఛిన్నతకే గాక యూనియన్ విచ్ఛిన్నతకు కూడా దోహదము చేసెను. ఈ చర్చావేదికలు ఆచార్య బైలీ నుడివినట్లు "అంతర్యుద్ధ తొలియుద్ధ వేదికలయ్యెను" (One of the Priliminary battle fields of the civil war" Bailey)

**9. జాన్ బ్రౌన్ కార్యకలాపములు :** కాన్సాస్ రక్తపాతానంతరము జాన్‌బ్రౌన్ అను బానిస నిర్మూలనవాది కొంతమది సాయముతో రహస్యముగా దక్షిణ రాష్ట్రములపై దాడిచేసి, బానిసలను తన యజమానులపై తిరుగుబాటు చేయుటకు ప్రోత్సహించిన బానిసలు విముక్తి పొందుదురని ఒక పథకమును రూపొందించెను. ఉత్తర ప్రాంత బానిస నిర్మూలన వాదుల నుండి ధనసహాయము పొందిన పిమ్మట బ్రౌన్ 18 మంది సాయముతో (October, 1859) వర్జీనియాలోని హార్పర్స్ ఫెర్రీ (Harper's Fern) వద్దనున్న ఫెడరల్ ప్రభుత్వము ఆయుధాగారమును హస్తగతము చేసికొనెను. ఈ దాడిలో ఐదుగురు మరణించిరి. కాని తాను ఆశించినట్టు ఉత్తర ప్రాంతవాసులు గాని, బానిసలు గాని ఇందు చేరలేదు. బ్రౌన్ పథకము విఫలమయ్యెను. రాబర్ట్ ఇ.లీ. నాయకత్వములో ఫెడరల్ సైన్యముబ్రౌన్‌ను బంధించెను. దేశ ద్రోహ నేరము, హత్యాకాండ జరిపించినాడని బ్రౌన్‌కు ఉరిశిక్ష విధింపబడెను. జాన్

బ్రౌన్ అంతరించినను ఈ సంఘటన ఉత్తర, దక్షిణ ప్రాంతముల మధ్య నున్న అఘాతమును విస్తృత పరచెను. ఉత్తర ప్రాంత వాసులు జాన్ బ్రౌన్ గొప్ప యోగి, మృత విరుడని (Saint and a marty) స్తుతింప, రాల్ఫోవాల్డో ఎవార్సన్ కవి అతనిని ఏసుక్రీస్తు అంతటి వాడని శ్లాఘించెను. ఈ సంఘటన దక్షిణ రాష్ట్ర వాసులలో తీవ్రభయాలు దోశన కల్గించెను. ఉత్తర ప్రాంత వాసులు బానిసల తిరుగుబాటును ప్రోత్సహించి తమపై అత్యాచారములు సాగించిన తాము యూనియన్ నుండి విడిపోవుట తప్పదని భావించిరి.

## పాఠం - 6

# అమెరికా బానిసత్వ సమస్య

6.1. లక్ష్యం : అమెరికాలో బానిసత్వ సమస్య లేకుండా సమానత్వ పోకడలతో ముందంజలో ఉండటమే దీని ముఖ్యలక్ష్యం.

6.2. క్రీ.శ. 1850లో జరిగిన ఒప్పందం

6.3. అమెరికా అధ్యక్షుడుగా అబ్రహాం లింకన్

6.4. పౌర వ్యతిరేక యుద్ధం

**కాన్సాస్ రక్తపాతము:-** 1850 రాజీతో సద్దుమణిగిన బానిస వివాదము 1854లో కాంగ్రెస్ ప్రవేశపెట్టి కాన్సాస్ - నెబ్రాస్కా చట్టము ద్వారా తిరిగి ప్రజ్వరిల్లెప సెనేటర్ స్టీఫెన్ ఎ డగ్లస్ మిస్సోరి రాజీని రద్దుపరచి కాన్సాస్, బెబ్రాస్కా రాష్ట్రముల బానిస వ్యవస్థను ప్రజల నిర్ణయమునకు వదలివేయుటలో ఈ ప్రాంతములలో దక్షిణ రాష్ట్రములవారు సంఘర్ణణకు వదలి వేయుటలో ఈ ప్రాంతములలో ఉత్తీర్ణత దిగిరి. నెబ్రాస్కా నదు బానిస వ్యవస్థ కొనసాగించుటకు  అనువస పరిస్థితులు లేవు. అందువలన కాన్సాస్ నందు బానిస వ్యవస్థను కొనసాగించుటకు దక్షిణ రాష్ట్రముల బానిస యజమానులు ప్రయత్నించు దానిని నిర్మూలించుటకు ఉత్తర రాష్ట్రముల వారు ప్రయత్నించిరి. 1856 కాన్సాస్ నందు జరిగిన రాష్ట్ర ఎన్నికలలో దొంగబట్ల ద్వారా బానిస వ్యవస్థ మద్దతుదారులు విజేతులై, బానిస నిర్మూలన వాదులను అదుపులో పెట్టుటకు కఠిన శాసనములు చేసిరి. ఉదా:- బానిసలను పారిపోవుటకు ప్రోత్సహించిన వారికి మరణశిక్ష విధించబడెను. బానిస నిర్మూలన వాదులు టాపెకా వద్ద సమావేశమై పోటీ ప్రభుత్వమును నెలకొల్పిరి. ఇట్లా ఈ రెండు ప్రభుత్వములు దక్షిణ, ఉత్తర రాష్ట్రముల నుండి ఆయుధములు సమకూర్చుకొని ప్రత్యక్ష చర్యలను పాల్పడిరి. జాన్‌బ్రాల్ అను బానిసల నిర్మూలన వాది బానిస యజమానులను కేంద్రమైన పొట్టావటోయే క్రీక్ పై దాడిచేసి ఐదుగురిని వధించెను. దీనితో కాన్సాస్ నందు అంతర్యుద్ధము ప్రారంభమైన దోపిడీలు, హత్యలు నిత్యకృత్యములయ్యెను. ఈ అంతర్యుద్ధమున సుమారు రెండు వందల మంది మరణించిరి. ఫెడరల్ ప్రభుత్వము సైన్యమును పంపి శాంతిభద్రతలను నెలకొల్పెను.  కాని, కాన్సాస్ నందు బానిస సమస్య ఆవిష్కృతముగా మెగిలెను. చరిత్రకారులు నుడివినట్లు కాన్సాస్ రక్తపాతమే అంతర్యాద్ధమునకు నాంది.

**రిపబ్లిక్ పార్టీ ఆవిర్భావము:-** కాన్సాస్ రక్తపాతము అమెరికాలో రెండు ప్రాంతీయ పార్టీలో జనించుటకు దోహదము చేసెను. కాన్సాస్ - నెబ్రాస్కా చట్టమును బలపరచు దక్షిణ ప్రాంతవాసులు డెమోక్రాట్స్‌గా, ఈ చట్టమును వ్యతిరేకించు బానిస నిర్మూలనవాదులు, ఉత్తర రాష్ట్రముల వారు రిపబ్లికన్ పార్టీగా ఏర్పడిరి. ఈ ప్రాంతీయ పార్టీలే 1856 సం॥ అధ్యక్ష ఎన్నికలల్లో పోటీచేయగా, డెమోక్రాటిక్ పార్టీ, అభ్యర్థియైన జేమ్స్‌బుకసన్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థియైన జాన్‌సీన్ ఫ్రమాంట్‌పై స్వల్ప ఆధిక్యతను సంపాదించి నెగ్గెను. ఈ ఎన్నికలలో బుకనన్ 174 ఓట్లు, ఫ్రమాంట్‌కు 114, ఓట్లు లభించెను. ఫ్రమాంట్‌కు పదకొండ దక్షిణ రాష్ట్రములలో ఒక ఓటు కూడా లభింపబడకుండుట గమనార్హము. రెండు సం॥ల క్రితమే జనించిన రిపబ్లికన్ పార్టీ వటవృక్షమువలె పాతుకొనిన డెమొక్రాటిక్ పార్టీ కంటే ఎంతబలము ఉంది. ఈ ఎన్నికలు ఋజువు చేసినవి. కనుకనే చరిత్రకారులు రిపబ్లికన్‌లకు ఈ ఎన్నికలు “Victories defeat” అని వక్కాణించిరి. పైగా ఈ రెండు ప్రాంతీయ పార్టీలు బానిస వ్యవస్థపై దృఢవైఖరి నవలంభించుటతో, రాజీమార్గము మృగ్యమై సంఘర్షణ అనివార్యమగు పరిస్థితులేర్పడెను.

**డ్రెడ్ స్కాట్ ఉద్ధంతము:-** డ్రెడ్ స్కాట్ అనువాడు మిస్సోరికి చెందిన ఒక బానిస. ఇతడు తన యజమానితో నాల్గు సంవత్సరములు బానిస వ్యవస్థ లేని ఇలినాయ్ రాష్ట్రమందు విస్ కాన్సిస్ నందు నివసించి మరల మిస్సోరి నందు స్థిరపడెను. తాను కొన్నాళ్ళు బానిస వ్యవస్థ లేని ప్రాంతమందు నివసించుటకు తనను స్వేచ్ఛ పౌరునిగా గుర్తించి పౌరహక్కులు ప్రసాదింపవలసిందిగా డ్రెడ్ స్కాట్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేసెను.

స్కాట్ బానిసగా మిస్సోరికి చెందినవాడని, అప్పీలు చేయునాడు, మిస్సోరి నందు నివసించుచున్నాడని కొన్నాళ్ళు బానిస వ్యవస్థ లేని ప్రాంతమందుండినంత మాత్రమే విముక్తి పొందజాలడని తీర్పు చెప్పెను. నాడు సుప్రీంకోర్టు నందున్న తొమ్మిది మంది నాయమూర్తులలో ప్రధానమూర్తియైన టానీతో సహా ఏడుగురు డెమోక్రాట్‌లు అందులో ఐదుగురు దక్షిణ ప్రాంత వాసులు. సుప్రీంకోర్టు అంతటితో తృప్తిచెందక కొన్ని వ్యాఖ్యలు చేసెను. అవి ఏమనగా 1. డ్రెడ్ స్కాట్ నీగ్రో ఇతను అమెరికన్ పౌరుడు కానందున అసలు ఈ కేసును సుప్రీంకోర్టు పరిశీలింప అవసరం లేదు. 2. బానిసలు ఒక వ్యక్తి ఆస్తి, అందువలన అండ దేశములో ఏ ప్రాంతమునకైన స్వేచ్ఛగా తన బానిసలను తీసికొని పోవచ్చును. దీనిని నిరోధించుటకు కాంగ్రెస్‌కు అధికారం లేదు. 3. మిస్సోరి రాజీ రాజ్యాంగ విరుద్ధమున ఈ తీర్పు వలన ఉత్తరవాసులు రాజ్యంగ పద్ధతుల ద్వారా బానిస వ్యవస్థను నిర్మూలింపజాలమని గ్రహించి ప్రత్యక్ష చర్యలకు పూనుకొనిరి. ఆచార్య బైక్ నుడివినట్లు ఈ తీర్పు అమెరికా అంతర్యుద్ధమునకు పేల్చబడిన కాగితపు తూటలు.

**1857 ఆర్థిక సంక్షోభము:-** కాలిఫోర్నియా బంగారపు నిల్వల వలన ఏర్పడిన ద్రవ్యోల్బణం, క్రిమియా యుద్ధము వలన ధ్యానమునకు పెరిగిన గిరాకి మున్నగు కారణం వలన 1857లో ఉత్తర రాష్ట్రములందున్న సుమారు ఐదువేల పారిశ్రామిక వ్యాపారస్థులు, తీవ్ర ఆర్థిక సంక్షోభమునకు గురి అయ్యెను. అంతట వారు బాగుగా నష్టపోయిన వారికి భూములను, దేశీయ వ్యాపారమును రక్షించుటకు రక్షణ పన్నును పెంచవలసినదిగా ఫెడరల్ ప్రభుత్వమును కోరిరి. కాని అధ్యక్షుడైన బుకనన్ ఈ కోర్కెను మన్నింపక, రక్షణ పన్నును దగ్గించెను. దీనితో ఉత్తర ప్రాంతవాసులు ఆగ్రహావేరులై ఆర్థిక రక్షణకు ఎట్టి చర్యకైన తుదకు యూనియన్ నుండీ విడిపోవుటకు కూడా సంసిద్ధులైరి. ఆర్థిక సంక్షోభమును బుకనన్ సమర్థవంతముగా పరిష్కరించుటకు అంతర్యుద్ధమును ఒక కారణంగా పరిగణించెను.

**లింకన్-డగ్లస్ చర్యలు:-** 1858లో ఇలినాయ్ రాష్ట్రం నుండి సెనెట్‌కు జరుగు ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరపున అబ్రహాం లింకన్, డెమోక్రాటిక్ పార్టీ తరపున మాజీ సెనెటర్ స్టీఫెన్ ఎ. డగ్లస్ పోటీ చేసిరి. ఈ ఎన్నికల ప్రచారంలో లింకన్ బానిసత్వ విషయముపై తనతో చర్యలు జరుపుటకు ఒకే వేదికపై రావలసిందిగా డగ్లస్‌ను సవాలు చేసెను. డగ్లస్ ఈ సవాలును ఎదుర్కొనెను.

జరిగిన ఏడు చర్చ వేదికలలో ఫ్రీపార్టీ వద్ద జరిగిన సమావేశం చరిత్రాత్మకమైంది. ఈ వేదికపై లింకన్ బానిస వ్యవస్థపై ప్రజా నిర్ణయము లేక ప్రజా సార్వభౌమత్యము అను సూత్రం డ్రెడ్‌స్కాట్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరూ పాటించెను.

అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన వెంటనే (1860) దక్షిణ రాష్ట్రములు యూనియన్ నుండి విడిపోయి రిచ్‌మండ్ రాజధానిగా జఫర్సన్ డేవిస్ అధ్యక్షునిగా ఆవిర్భవించెను. కాన్‌ఫడరేట్ ప్రభుత్వ ఆధీనమందున్న సమటర్ దుర్గయునందున్న ఫెడరల్ సేనలకు ఆహార పదార్థములు సరఫరా చేయుటకు లింకన్ యత్నించుటలో అంతర్యుద్ధము ప్రారంభమయ్యెను. సమటర్ దుర్గము నందున్న సైనికులకు ఎట్టి నిత్య అవసర వస్తువులు సరఫరా చేసినా ఉద్రిక్తులైయున్న దాక్షిణాత్యులు సహింపరు. అందువలన లింకన్ ఫెడరల్ సైన్యమునకు సాయము చేయని యెడల కాన్‌ఫెడరేట్ ప్రభుత్వమును గుర్తించినట్లగును. కనుక యుద్ధమునకు ఫెడరల్ ప్రభుత్వము కాలుదువ్వట లేదని విదితము చేయుటకు, వారికి నిత్యవసర వస్తువులు సరఫరా చేయుచూ అందు ఎట్టి యుద్ధసామగ్రి లేదని ప్రకటించెను. కాని కాన్ ఫెడరసీ ఫిరంగి దళములు Pierce G.T. Beauregard నాయకత్వంలో డెవిస్ ఆదేశము మేరకు 1861 ఏప్రిల్ 12న సమ్‌టర్ దుర్గముపై దాడిచేసి వశపరచుకొనెను. వార్త విన్నతనే లింకన్ యూనియన్ శాసనముల అమలు పరుచుటకు 75,000 స్వచ్ఛంద సైనికులకు కావలెనని కోరి, కాన్ ఫెడరేటి నౌకాశ్రయములపై దిగ్బంధము విధించెను. అంతట అంతర్యుద్ధము ప్రారంభమయ్యెను.

**యుద్ధ లక్ష్యములు:-** బానిస వ్యవస్థను కాపాడుటకు దక్షిణ రాష్ట్రములు యూనియన్ నుండి విడిపోవగా యూనియన్‌ను పరిరక్షించుటకు ఉత్తర రాష్ట్రముల యుద్ధము చేసిరి. ఈ యుద్ధ పర్యవసానము బానిసత్వ నిర్మూలనమైయైనను అబ్రహాం లింకన్ యూనియన్ ఐక్యత, మనుగడ ముఖ్యమని, బానిస వ్యవస్థ పరిరక్షణ లేక బానిస నిర్మూలన తన ధ్యేయము కాదని ప్రకటించెను. పైగా ప్రజా ప్రభుత్వము దేశ సమస్యల నెదుర్కొనలేదను వాదము వమ్ము చేయుట లింకన్ మరో లక్ష్యము. యుద్ధమున పదకొండ దక్షిణ రాష్ట్రములు ఒక పక్షముగా, పందొమ్మిది పశ్చిమ, ఉత్తర రాష్ట్రములు ఒక పక్షముగా పోరాడెను.

మేరీలాండ్, వెలవేర్, కెంటకీ, మిస్సోరి రాష్ట్రము యూనియన్ నందుండెనను యుద్ధమున దక్షిణాత్యుల పక్షము వహించెను.

యుద్ధ గమనము:- యుద్ధమునకు సంసిద్ధముగా లేని ఉభయ పక్షములు అనేక ఆర్థిక, సైనిక అంతరంగిక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చుటతో ఈ యుద్ధము సుమారు నాలుగు సంవత్సరాలు జరిగెను. ఈ యుద్ధ గమనమును ఆరుదళాలుగా విభజింపవచ్చు. 1) మొదటి బుల్ రన్ యుద్ధము - 1861, 2) పశ్చిమ యుద్ధ రంగము - 1865, 3) తూర్పు యుద్ధ రంగము - 1862, 4) గెటిస్ బర్గ్ యుద్ధము - 1863, 5) 1864 యుద్ధగమనము, 6) అపోయటోక్స్ కోర్ట్ హౌస్ యుద్ధరంగము.

**మొదటి బులరన్ యుద్ధము - జులై 21, 1861 :-** వర్జీనియా హస్తగతం చేసుకొనవలెనని జాత్తరాహులు చలో రిజ్‌మండ్ అను నినాదముతో జనరల్ ఇర్విన్ మెక్‌డొవెల్ నాయకత్వమున వర్జినియాపై దాడి చేసిరి. ఫెడరల్ సెనలు బ్యూరోగార్డ్, జాన్‌స్టెన్ బిరుదులను పొందిన థామస్ జె. జాక్సన్ నాయకత్వమున యూనియన్ సైన్యము బుల్‌రన్ యుద్ధమున తరిమికొట్టెను. ఈ వార్త విన్నంతనే లింకన్ మెకోడొవెల్ స్థాపమున మెక్సికో యుద్ధమున తరిమికొట్టెను. పాల్గొనిన జార్జి బి. మెక్లెలాన్‌ను తూర్పు ప్రాంత యూనియన్ దళమునకు నాయకుడిగా నియమించెను. కాన్‌ఫడరేట్‌పై దిగ్బంధము గట్టిగా అమలు పరచెను. కాన్‌ఫెడరేట్ ప్రభుత్వము గుర్తింపచేయుటకు జేమ్స్ యం.మేసన్, జాన్ స్లైడెల్ బ్రిటీష్ నౌకయగు సౌథాంప్టిన్‌కు పయనించుచుండగా యూనియన్ నౌక వానిని బంధించెను. ఈ సంఘటనతో బ్రిటన్ ఆగ్రమమును వ్యక్తము చేయగా, విజ్ఞతతో లింకన్ వారిని విడుదల చేసెను.

**2. పశ్చిమ యుద్ధ రంగము - 1862 :-** కాన్ ఫెడరసీలోని తూర్పు, పశ్చిమ ప్రాంతముల మధ్యనున్న సంబంధముల విచ్ఛిన్నము చేయుటకు టెన్నిసీ, మెసిసిపీలలోని కాన్‌ఫెడలేట్ కీలక స్థాపములను హస్తగతము చేసుకొనుటకు లింకన్ St. Lousis, Cincirmati వద్ద సైనిక స్థావరము లేర్పరచెను. 1862లో యూనియన్ సేవలు ఉలిసిన్ గ్రాంట్ నాయకత్వములో డొనెల్సన్ కోట, హెన్రీకోట, నాష్‌విల్ ప్రాంతముల చేజిక్కించుకొని పశ్చిమ టెన్నెసీపై యూనియన్ ఆధిపత్యమును నెలకొల్పెను. ఈ లోపల అడ్మిరల్ ఫెర్రాగట్ మెక్సికో సింధు శాఖ ద్వారా న్యూ ఆర్లియన్స్‌ను ఆక్రమించి మెసిసిపీ నదీ మార్గమున విక్స్‌బర్గ్ కోటను చేరెను.

**3. తూర్పు యుద్ధరంగము:-** 1862 ఏప్రిల్ నందు సేనానియైన మెక్లెల్లాన్ పోటోమాక్ సైన్యముతో సముద్రము మీదుగా రించ్‌మండ్‌కు ఐదు మైళ్ళు దూరమునకు చేరుకొనెరి. అంతట రాబర్ట్ ఇ.లే. నాయకత్వంలో కాన్ ఫెడరేట్ సైన్యము ఏడు రోజులు (June 26 to July 1) జరిగిన యుద్ధముననే యూనియన్ సైన్యములను తరిమికొట్టెను. విజేతయైన లీ ఉత్తరముగా పయనించి రెండవ బుల్‌రన్ యుద్ధమున జాన్‌పోప్ నాయకత్వంలోని యూనియన్ సైన్యమును ఓడించెను. పరాజితుడైన పోప్ వాషింగ్టన్‌కు తరలివెళ్లెను. ఆ తదుపరి లీ పోటోమాక్‌ను దాటి మేరీలాండ్‌లోనికి చొచ్చుకొని రాగా యూనియన్ సేనానియైన మెక్లెల్లాన్ అతనిని ఆందీటమ్ వద్ద అడ్డెను. ఇచ్చట ఎవ్వరూ విజేతలు కానప్పటికి వర్జీనియోలోనికి ఉపసంహరించుకొనెను.

**బానిస విముక్తి, ప్రకటన - 1863, జనవరి:-** అంతర్యుద్ధమున నీగ్రోల సేవలను వినియోగించుకొనుటకు, ఐరోపా దేశముల సానుభూతిని పొందుటకు లింకన్ తిరుగబాటులోనున్న రాష్ట్రములతో 1863 జనవరి, 1వ తేది నుండి బానిసలు దాస్య విముక్తి పొందుదురని సెప్టెంబరు 22, 1862న ప్రకటించెను.

బానిస విముక్తి ప్రకటనానంతరము యూనియన్ సేనలను ఫ్రెడరిన్స్‌బర్గ్ యుద్ధమున Burnside యూనియన్ సేనాని (1862), ఛాన్సెలర్స్ విల్ యుద్ధమున కాన్ ఫక్రీడరేట్ సైన్యాధిపతియగు లీ చేతిలో ఓడెను. కాని ఛాన్సెలర్స్ విల్ యుద్ధము కాన్ ఫెడరేట్ సేనలే తమ సేనా నాయకుడైన sonewall Jacksonను పొరపాటున చీకటి కమ్ముతున్నప్పుడు కాల్చి చంపిరి.

**4. గెటిస్ బర్గ్ యుద్ధము జులై 3, 1863:-** అంతర్యుద్ధ గతిని మార్చిన గెటిస్ బర్గ్ యుద్ధము ఫ్రెడరిక్స్ బర్గ, చాన్సెలర్స్‌విల్ యుద్ధ విజయోత్సహంతో ఇ.లీ. 75,000 సైనికులతో ఉత్తర రాష్ట్రములను దెబ్బతీయనెంచగా, జార్జి జి. మీద నాయకత్వంలోని యూనియన్ సేవలు అతనిని గెటిస్ బర్గ్ వద్ద ఘటించి తరిమికొట్టెనె. అత్యంత కీలకమైన ఈ యుద్ధములో సుమారు 50,000 వేల మంది మరణించారు. దాక్షిణాత్యులు ఘోరపరాజము పొందిరి. జులై 4, 1863 ఉత్తర రాష్ట్రముల వారు వైభవోపేతముగా స్వాతంత్ర్య దినోత్సవమును చేసికొనిరి.

ఇలా ఉండగా పశ్చిమ ప్రాంతమున విక్స్‌బర్గ్ వద్ద జరిగిన యుద్ధమున కాక ఫెడరేట్ సేనలు పరాజితులై, యూనియన్ సేనాధిపతియైన గ్రాంట్‌కు లొంగిపోయెను. మిసిసిపీ నదీ ప్రాంతము పూర్తిగా యూనియన్‌కు దక్కెను. కింటకీ రాష్ట్రంలోని చట్టనూగా తూర్పు, పశ్చిమ ప్రాంత బానిస రాష్ట్రములకు ముఖ్యరవాణా, కీలక కేంద్రము. దీనిని వశపరచుకొనుటకు యూనియన్ సేనానియైన రాజ్‌క్రాన్స్ ప్రయత్నములు శాశ్వత ఫలితము లేయలేదు. అంతట నవంబరు 1863లో గ్రాంట్ కాన్ ఫెడరేట్ దళాధిపతి యైన బ్రాగ్ నోడించి చట్టనుగా నాక్రమించెను. దీనితో తూర్పు, పశ్చిమ ప్రాంతములకు గల సంబంధములు విచ్ఛిన్నమయ్యెను. తదుపరి షెర్మాన్ చట్టనూగా నంచి 60,000 సైన్యముతో బయలుదేరి జార్జియా రాష్ట్రముల గుండా అట్లాంటిక్ తీరముచేరి మార్గమధ్యములో విధ్వంసకాండ జరిపి దక్షిణ రాష్ట్రములలో భయభ్రాంతులను కల్గించెను.

గెటిస్ బర్గ్, విక్స్‌బర్గ్, చట్టనూ యుద్ధములు అంతర్యుద్ధ గతిని అనగా యూనియన్ విజయమును, కాన్ ఫెడరేట్ పరాజయమును విదితము చేసెను. కనుకనే లింకన్ గెటిస్ బర్గ్ వద్ద మృతవీరుల స్మారక చిహ్నం వద్ద ఇచ్చిన ఉపన్యాసములో "ప్రజలదైన ప్రజలచే, ప్రజల కొరకు ఏర్పడిన ప్రభుత్వము పుడమి నుండి అంతర్ధానము కాదు" అని ప్రజాస్వామ్య వ్యవస్థకు చక్కని నిర్వచనము నిచ్చెను.

**1864 - యుద్ధ గమనము:-** పశ్చిమ ప్రాంత విజయనంతరం యూనియన్ సేనలు తూర్పు ప్రాంతము నందే కేంద్రీకృతమయ్యెను. యూనియన్ సైన్యాధ్యుడైన గ్రాంట్ తూర్పు రంగమున కాన్ ఫెడరేట్ సేనలను () యుద్ధములందు ఓడించి రిచ్‌మండ్‌ను సమీపించెను. కాని లే రిచ్‌మండ్‌ను కాపాడెను. ఈ సంఘర్షణలో సుమారు 60,000 మంది యూనియన్ సేనలు హతమయ్యెను. తదుపరి సుమారు తొమ్మిది నెలలు ఉభయ పక్షములు మిన్నకుండెను.

దాస్య శృంఖలముల నుండి విముక్తి పొందిన బానిసలను తమ స్వేచ్ఛను ఎటుల ఉపయోగించుకొనవలెనో తెలియక బాధ్యత రహితులై తిరుగుట ప్రారంభించిరి. తమకు యూనియన్ భూమిని, పశువులను పంచి పట్టనని ఆశతో మసలిరి. ఇవ్విధమున్ వారి శక్తి నిరుపయోగమై, చివరకు వారు ఆకలిదప్పులతో అలమటించి ప్రాణములనే కోల్పోయిన సంఘటనలు లేకపోలేదు. ఇవ్విధమున యుద్ధము బానిస వ్యవస్థ నిర్మూలించినను, బానిసలను ఉద్ధరింపలేదు. వీరిని అమెరికన్ పౌరులతో సమానంగా ఎంచుటకు చాలా కాలము పట్టెను.

అ సంవత్సరాల ఆవిర్భావము ఒక ఎత్తు, దాని మనుగడ, పరిరక్షణ మరొక ఎత్తు. ఆ సంవత్సరాల ఆవిర్భావమునకు బెంజుమన్ ఫ్రాంక్లిన్, జఫర్సన్, వాషింగ్టన్ మొదలగున వారు కృషి చేసిన, దాని మనుగడకు తన జీవితమే త్యాగము చేసిన మహాపురుషుడు - అబ్రహాం లింకన్, అ సంవత్సరాల మనుగడకు క్లిష్టమైన గండముగా పరిణమించిన బానిస వ్యవస్థ నిర్మూలించటమే గాక, ప్రజాస్వామ్య ప్రభుత్వము మహోన్నతమైనదని, అది ఎట్టి క్లిష్ట సమస్యనైనను పరిష్కరింప గలదని ప్రపంచమునకు చాటిన ప్రజాస్వామ్యవాది. చూచుటకు మొదటగా కన్పించినను అతడు మృదు స్వభావి, దయార్ధ హృదయుడు. నిరుపేద కుటుంబమున జన్మించి జీవితంలో అనేక కష్ట నిష్టురములను అనుభవించి, సమత్వము, సౌభ్రతృత్వము మొదలగున సిద్ధాంతములకు అంకితమైన ఒక మహామనిషి లింకన్.

**జీవితము:-** అబ్రహాం లింకన్ 1809, ఫిబ్రవరి 12వ తేదీన కెంటకీ రాష్ట్రమున హార్టిన్ అనుచోట అడవుల వరకు ఒక బీద వ్యవసాయ కుటుంబమున జన్మించెను. భిన్నత్వంలో తల్లిదండ్రులకు కట్టెలు కొట్టటంలో, వ్యవసాయంలో సాయపడుట వలన అతని విద్య సక్రమముగా సాగలేదు. లింకన్ స్వయంకృషి వల్ల విద్యాభ్యాసం చేసెను. పెద్దవాడైన తదుపరి ఇలినాయ్ రాష్ట్రమునకు వెళ్ళి, అచట కొన్నాళ్ళు పోస్టమాస్టర్‌గా పనిచేయుచూ న్యాయశాస్త్రమందు పట్టభద్రుడయ్యెను. గత జీవితము విశిష్టమైనది కాదు. 6'4 ఎత్తు కల్గిన లింకన్ మోటుగా విందుడై జిగిబిగి వెంట్రుకలను కల్గి చూచుటకు అసహ్యముగా నుండెడివాడు. ఇతడు కెంటకీ రాష్ట్రములో ఉన్నత కుటుంబమునకు చెందిన స్త్రీని వివాహమాడీ, ఆమె కోపతాపములకు, కూలిన దర్పమునకు గురి అయ్యెను.

"She Wolf" గా పేరు మోసిన ఆమె వలన లింకన్ ఓర్పు, క్షయతను మహోన్నత గుణములను జీర్ణించుకొనగల్గెను. లింకన్ చక్కని కట్టు కథ చెప్పుటలో దిట్ట న్యాయ పట్టభద్రుడైన పిమ్మట ఇలినాయ్ నందు న్యాయవాద వృత్తిని చేపట్టి గౌరవనీయుడై "అబ్రహాం లింకన్" అని పేరు మోసెను.

**రాజకీయ జీవితము:-** లింకన్ రాజకీయ జీవితంలో రాకెట్ వలె విజృంభించెను. మొదట ఇలినాయ్ రాష్ట్ర శాసన సభ యందు విగ్ పార్టీ ప్రతినిధిగా యుండెను. 1847-49 సంవత్సరాల మధ్యకాలమున ఇలినాయ్ రాష్ట్రము నుండి కాంగ్రెస్‌కు ఎన్నికయై, పోక్ అధ్యక్షుడుగా నున్నపుడు మెక్సికో యుద్ధారంభమున "సుప్రసిద్ధ స్థల తీర్మానము" ద్వారా ప్రముఖుడయ్యెను. 1854, కాన్సాజ్ -నెబ్రాస్కా చట్టమును వ్యతిరేకించి, రిపబ్లిక్ పార్టీ ఉపాధ్యక్ష పదవికి పోటి చేసెను. 1858 సెనెట్ ఎన్నికలలో ఇలినాయ్ రాష్ట్రము నుండి రిపబ్లికన్ పార్టీ తరపున లింకన్, డెమోక్రాట్ పార్టీ తరపున డగ్లస్ పోటి చేసిరి. ఈ ఎన్నికల ప్రచారములో బానిస వ్యవస్థ విషయమై లింకన్, డగ్లస్‌ను ఒకే చర్చావేదికపై చర్చలకు రమ్మని సవాలు చేసెను. ఈ ఎన్నికలలో లింకన్ ఓడిపోయినను బానిస సమస్యపై తాను వెలిబుచ్చిన అభిప్రాయముతో అతనికి అఖండ పేరు ప్రతిష్టలను నార్జించి పెట్టుటయే గాక, 1860 ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్షుడుగా పోటీ చేసి విజేత అగు సైతము దోహదము చేసెను.

**లింకన్ భావములు:-** అ. సంవత్సరాల నాగరికతకు మాయని మచ్చగా పరిణమించిన బానిస వ్యవస్థను నిర్మూలించి, సిసైన ప్రజాస్వామ్యవాదిగా బానిసలకు అమెరికన్ పౌరులతో బాటు స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వం ప్రసాదించుటే లింకన్ ధ్యేయము. బానిస సమస్యలో ఇమిడి ఉన్న తీవ్రతను గ్రహించి దానిని సత్వరము పరిష్కరింపవలె అని, లేని యెడల యూనియన్ మనుగడకే ప్రమాదమని గ్రహించిన విజ్ఞుడు. కనుకనే లింకన్ డగ్లస్ చర్చలలో లింకన్, ఈ ప్రభుత్వము సగము బానిసగా, సగము స్వేచ్ఛగా వ్యవహరించు ప్రస్తుత పరిస్థితి శాశ్వతంగా మనజాలదని స్పష్టం చేసెను. అందువల్ల అం. సంవత్సరాలు పూర్తిగా బానిస వ్యవస్థ గల దేశముగా గాని లేక పూర్తిగా బానిస వ్యవస్థలేని రాష్ట్రము గాని కొనసాగవలె అని అతని ధ్యేయము.

ఇతడు నిష్కలంగా దేశభక్తుడు, గొప్ప జాతీయవాది. దేశ సమైఖ్యతను కాపాడుటయే అతని లక్ష్యం. అంతర్యుద్ధము ప్రారంభమైన వెంటనే యూనియన్ పరిరక్షన తన ధ్యేయమని, బానిస వ్యవస్థను నిర్మూలించుట లేక బానిస వ్యవస్థ పరిరక్షణ కాదని ఉద్ఘాటించెను.

ఇతడు గొప్ప ప్రజాస్వామ్యవాది అంతర్యుద్ధము ప్రజాస్వామ్యమునకు సవాలు వంటిదని భావించి దృఢనిశ్చయంతో యుద్ధమును కొనసాగించి, యూనియన్‌ను పరిరక్షించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎట్టి క్లిష్ట పరిస్థితులను ప్రపంచమునకు చాటెను. తన మంత్రివర్గ సభ్యులు తమకు బద్ధ విరోధులైనను సహించెను. అటులనే డెమోక్రాట్ల విమర్శలను సంతోషంగా స్వీకరించిన సమతావాది.

**1860 ఎన్నికలు - లింకన్ అధ్యక్షుడగుట:-** 1860 అధ్యక్ష ఎన్నికలలో లింకన్ రిపబ్లికన్ పార్టీ తరపున పోటీచేసి డెమోక్రాట్ అభ్యర్థిని ఓడించి విజేత అయ్యెను. సామాన్య ఓటర్ల సంఖ్యలో 40% లింకన్‌కు రాగా, 60% తన ప్రత్యర్థులకు వచ్చెను. దక్షిణ రాష్ట్రంలో ఒక్క ఓటు కూడా లింకన్‌కు రాలేదు. అందువలన ఆయన Disuntted States అధ్యక్షుడని, "ఏకపక్ష అధ్యక్షడని" విమర్శకులు అభివర్ణించిరి. లింకన్ బానిస వ్యవస్థపై వెలిబుచ్చిన అభిప్రాయంలతో భౌతిల్లి దక్షిణ రాష్ట్రంలో యూనియన్ నుండి విడిపోయెను. తన పదవీ స్వీకార మహోత్సవమున దాక్షిణాత్యుల పట్ల సమరసభావంతో వ్యవహరించిరి, "భౌతికంగా, అధ్యాత్మికంగా, రాజకీయంగా మనం అవిభాజ్యము. కనుక యూనియన్ విభజన అసంభవమని" వక్కాణించెను.

**అంతర్యుద్ధము:-** లింకన్ సమటర్ దుర్గమందున్న యూనియన్ సైనికులకు ఆహార పదార్థములు మాత్రమే సరఫరా చేయుచున్నామని, యుద్ధ సామాగ్రి కాదని ప్రకటించినను, దక్షిణ రాష్ట్రములు తొందరపడి సమటర్ దుర్గమును హస్తగతము చేసికొనెను. దక్షిణ రాష్ట్రములు తొందపడి సమటర్ దుర్గమును హస్తగతము చేసికొనెను. అంతట లింకన్ 75,000 మంది స్వచ్ఛంద సైన్యంను సమకూర్చిరి.

**మంత్రివర్గము:-** లింకన్ మంత్రివర్గంలో W.H. Scward విదేశాంగ కార్యదర్శి, Salmon P chase కోశాగార కార్యదర్శి, Edwin M. Stanton రక్షణ కార్యదర్శి. వీరెప్పుడు లింకన్‌కు విధేయులుగా మసలలేదు. కనుక లింకన్ కార్యదర్శుల యుద్ధమును అంతర్యుద్ధమును ఎదుర్కొవలసి వచ్చెను.

**అంతర్యుద్ధ గమనము:-** సరైన ఆర్థిక వనరులు, సేనానులు, సైనిక దళము లేక లింకన్ యూనియన్‌ను కాపాడుటకు ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చెను. విజ్ఞతతో విదేశీయులతో జోక్యమును నివారించి, తొలుత కొన్ని అపజయములను పొందినను

భౌతిల్లక, దృఢనిశ్చయంతో యుద్ధమును కొనసాగించెను. పశ్చిమ ప్రాంతమందున్న టెన్నిసీలోని డొనెల్సన్, నాష్‌విల్, మిసిసిపీ నది ప్రాంతముననున్న నూ ఆర్లియన్స్, విక్సీబర్గ్‌ల 1862లో హస్తగతను చేసికొని తూర్పు, పశ్చిమ రాష్ట్రముల మధ్యగల సంబంధములను విచ్ఛిన్నము చేసెను.

**బానిస విముక్తి ప్రకటన:-** ఆంటేటమ్ విజయానంతరము తిరుగుబాటుతో నున్న కాన్ ఫెడరేట్ రాష్ట్రములలోని బానిసలు 1763, జనవరి 1 నుండి దాస్య విముక్తి పొందుదురని ప్రకటించెను. యుద్ధనంతరము ఈ ప్రకటనను ప్రాతిపదికగా చేసికొని 13వ రాజ్యాంగ సవరణ యందు బానిస వ్యవస్థను అ. సంవత్సరాలలో సమ్మూలనముగా నిర్మూలించెను.

**గెటిస్ బర్గ్ యుద్ధము - లింకన్ ప్రసంగము:-** 1863 జులై, 3న గేటిస్‌బర్గ్ యుద్ధమున యూనియన్ సేనలు విజయం పొందెను. ఈ భీకర యుద్ధమున 50 వేల మంది యూనియన్ సేనలు ప్రాణాలు కోల్పోయిరి. మరణించిన వారికి గెటిస్ బర్గ్ వద్ద నిర్మించిన స్మారక చిహ్నము వద్ద లింకన్ ఇచ్చిన ఉపన్యాసము చారిత్రాత్మకమైనది. ఇచ్చట ప్రజా ప్రభుత్వమునకు ఇచ్చిన నిర్వచనము నేటికిని ప్రపంచంలో మహోన్నతమైందిగా గుర్తింపబడెను. ఆ నిర్వచనం ఏమనగా "ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలకై నెలకొన్న ప్రభుత్వము పుడమి నుండి అంతర్ధానము కాదు"

**1864 ఎన్నికలు - లింకన్ మరల అధ్యక్షుడగుట:-** 1864 ఎన్నికలలో లింకన్ డెమోక్రాట్ అభ్యర్థియైన మెక్లెల్లాన్‌ను ఓడించి మరల అధ్యక్షుడయ్యెను. ఈ ఎన్నికలలో లింకన్ టెన్నెసీ రాష్ట్ర వాసియైన ఆండ్రు జాన్సన్‌ను రిపబ్లికన్ పార్టీ తరపున ఉపాధ్యక్షుడుగా ఎంపిక చేసి అతని విజయమునకు కృషి చేయుట ఒక విశిష్టత, జాన్సన్ ద్వారా దక్షిణ రాష్ట్రముల సమన్వయ పరచవలె అని లింకన్ ధ్యేయము. ఈ చర్చను పెక్కు, రిపబ్లికన్ తీవ్రవాదులు నిరసించినను లెక్కచేయలేదు.

**లింకన్ పునర్నిర్మాణ పథకము:-** రెండవ పర్యాయము అధ్యక్షుడైన పిమ్మట అంతర్యుద్ధ దుష్ఫలితములు గ్రహించి, యుద్ధము వలన అమెరికన్‌లకు తగిలిన గాయములను మాన్పుట, దేశ ప్రజలకు శాంతి, సౌభాగ్యములను సాధించుట తన ధ్యేయమని ప్రకటించెను. దీనికి అనుగుణంగా ఉభయ ప్రాంతముల మధ్య సామరస్యమును క్షయతాభావమును పెంపొందించవలెను. దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయవలెనను అని లింకన్ ఉద్ఘాటించెను. అందువలనే 1864లో కాంగ్రెసు దక్షిణాది రాష్ట్రము పగ సాధింపు శాసనమును ప్రవేశ పెట్టినపుడు లింకన్ వీటో చేసెను. పైగా అంతర్యుద్ధమును యూనియన్ నుండి విడిపోయిన రాష్ట్రముల ప్రతిపత్తిని నిర్ణయించు అధికారం అధ్యక్షునిదేనని లింకన్ విశ్వాసము.

**లింకన్ హత్యం:-** కాన్ ఫెడరేట్ సేనలు రాబర్టు ఇ.లీ. నాయకత్వంలో అపోమాటోక్స్ వద్ద యూనియన్ సేనలకు లొంగిపోయిన అయిదురోజులకే అనగా గుడ్‌ఫ్రైడే రోజున వాషింగ్టన్‌లోని ఫోర్ట్ నాటకశాలలో మన అమెరికన్ సోదరులు "అను నాటకమును తిలకించు సమయమును జాన్ విల్క్సుమోత్ అను నటుడు లింకన్‌ను తుపాకీతో కాల్చెను. తుపాకీ గుండ్లకు స్పృహ కోల్పోయి ఆ మరునాడు 15-4-1865న లింకన్ అసువుల బాసెను.

**ఘనత:-** లింకన్ మరణ వార్త విన్నంతనే పెక్కు దాక్షిణ్యాత్యులు, జేత్రరాహులలోని పెక్కు డెమోక్రాట్ల సంతరించిరి. కాని కాలగమనములో దక్షిణాత్యులు లింకన్‌లోని ఉదారత, దయ, జేత్రరాహుల పగసాధింపు ధోరణుల నుండి తమకు తగు రక్షణ కల్పించియుండెడిదని, లింకన్ మరణము తమకు తీవ్ర విషత్రలని భావించిరి. లింకన్ హత్యలో జెఫర్సన్ డేవిస్‌కు పాత్ర యున్నదని తప్పుడు వదంతి వ్యాపించుటతో ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్యనున్న రాగద్వేషములు శత్రుత్వము పెచ్చు పెరిగెను.

లింకన్ మరణము వలన అతనిలోని లోపములు మరుగునపడి అతడు చేసిన పొరపాట్లకు అతని అనంతరము అధ్యక్షుడైన అంద్రు జాన్సన్ కాంగ్రెస్‌ను వ్యతిరేకతకు అంభిశంసనకు ఎరకావలసి వచ్చినదని కొందరి చరిత్రకారులు అభిప్రాయము.

ఈ భావములో కొంత సత్యమునున్న, జాన్సన్ కంటె లింకన్ శక్తియుక్తులలో, గుణ గణములలో ఎన్నోరెట్లు మిన్న, ఏమైనను అంతర్యుద్ధ విజేతయై అతని కీర్తి ప్రతిష్టలు మిన్ను ముట్టిన శుభసమయమున లింకన్ మరణించుట అతని జీవితంలో మహోజ్వల ఘట్టము. అటులగాక లింకన్ మరికొన్ని సంవత్సరాలు బ్రతికి ఉండిన అంతటి కీర్తి ప్రతిష్టలను పొందియుండెడి

వాడు కాదు. ఎట్టైన గొప్ప ప్రజాస్వామ్యవాదిగా, ఉదారవాదిగా, జాతీయవాదిగా, బానిస విముక్తునిగా, మానవతవాదిగా లింకన్ చరితార్థుడయ్యెను. లింకన్ రోణ కార్యదర్శియైన ఎడ్విన్ ఎమ్. స్టాంటన్ నుడి వినట్లు అవుతాడు. నేడు అన్ని యుగములకు చెందినవాడు అనగా యుగ పురుషుడు "Now he belong to the ages Edwin M. Stawon".

**ఆర్థిక, రాజకీయ రంగములందు బలిన ప్రాంతీయ తత్వము:-** భౌగోళిక పరిస్థితులు ప్రభావము వల్ల ఉత్తర రాష్ట్రములు, పారిశ్రామిక ప్రాంతముగా, దక్షిణ రాష్ట్రములు వ్యవసాయక ప్రాంతము అభివృద్ధి చెందును. యునివల్ ఏర్పడిన నాటి నుండి వీరు తమ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి పరచుకొనుటకు, పరిరక్షించుకొనుటకు ప్రయత్నించుటలో అ. సంవత్సరాలలో ప్రాంతీయత్వము జనించెను.

**బానిస వ్యవస్థపై చెలరేగిన వివాదము:-** అంతర్యుద్ధమునకు అతి ముఖ్యమైన కారణమును బానిస వ్యవస్థపై ఉత్తర, దక్షిణ రాష్ట్రముల మధ్య చెలరేగిన తీవ్రవాదోపవాదములు, తత్ఫలితము బానిస వ్యవస్థ దక్షిణ రాష్ట్రముల వారికి ఆర్థికమగును. ఒక విధమైన ఆస్థియైనను, ఈ సమస్య నైతిక సాంఘిక సమస్యగా మారుట వలన అది క్లిష్టమైన సమస్యగా పరిణమించెను. దక్షిణ రాష్ట్రముల వారు ఆర్థిక, రాజకీయ, జాతి ఆధిక్యత మొదలగున కారణముల వలన బానిస వ్యవస్థ అత్యంత ఆవశ్యకమని అది రాజ్యాంగబద్ధమని, దానిని నూతన రాష్ట్రముల యుందును నెలకొల్పి, దాని పరిరక్షణకు తగు చర్యలు గైకొనవలెనని ఉద్ఘాటించుచు అందుకు వారు అవసరమైనచో యూనియన్ నుండి విడిపోవుటకు సంసిద్ధులగుచుండిరి.

కాని ఉత్తర రాష్ట్రముల వారు బానిస వ్యవస్థ నైతికముగా, మానవత దృష్టితో సమర్థనీయము కాదని, క్రైస్తవ సిద్ధాంతములకు విరుద్ధమని నాగరిక ప్రపంచమునకు మాయనిచ్చయని భావించి నూతన ప్రాంతములందు దాని విస్తరణను అరికట్టి దానిని నిర్మూలించుటకు కాంగ్రెస్ తగు చట్టములు చేయవలెనని కోరుచుండిరి.

**కాన్సస్ రక్తపాతము:-** 1850 రాజీతో సద్దుమణిగిన బానిస వివాదము 1854లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన కాన్సాస్ - నెబ్రాస్కా చట్టము ద్వారా తిరిగి ప్రజ్వరిల్లిన సెనేటర్ స్టీఫెన్ ఎ. డగ్లస్ మిస్సౌరి, రాజీని రద్దుపరచి కాన్సాస్, నెబ్రాస్కా రాష్ట్రములయందు బానిస వ్యవస్థను ప్రజల నిర్ణయమునకు వదలి వేయుటతో ఈ ప్రాంతములలో ఉత్తర దక్షిణ రాష్ట్రములవారు సంఘర్షణకు దిగిరి.

నెబ్రాస్కా నందు బానిస వ్యవస్థను కొనసాగించుటకు అనువగు పరిస్థితులు లేవు. అందువలన కాన్సాస్ నందు బానిస వ్యవస్థ కొనసాగించుటకు అనువగు పరిస్థితులు లేవు. అందువలన కాన్సాస్ నందు బానిస యజమానులు ప్రయత్నించ దానిని నిర్మూలించుటకు ఉత్తర రాష్ట్రముల వారు ప్రయత్నించిరి.

నెబ్రాస్కా నందు బానిస వ్యవస్థను కొనసాగించుటకు అనువగు పరిస్థితులు లేవు. అందువలన కాన్సాస్ నందు బానిస వ్యవస్థ కొనసాగించుటకు అనువగు పరిస్థితులు లేవు. అందువలన కాన్సాస్ నందు బానిస యజమానులు ప్రయత్నించేదానిని నిర్మూలించుటకు ఉత్తర రాష్ట్రముల వారు ప్రయత్నించిరి.

కాన్సాస్ నందు జరిగిన రాష్ట్ర ఎన్నికలలో దొంగ ఓట్ల ద్వారా బానిస వ్యవస్థ మద్ధతుదారులు విజేతులై, బానిస నిర్మూలన వాదులను అదుపులో పెట్టుటకు కఠిన శాసనములు చేసిరి. ఇట్లా ఈ రెండు ప్రభుత్వముల దక్షిణ, ఉత్తర రాష్ట్రముల నుండి ఆయుధములు సమకూర్చిన ప్రత్యక్ష చర్యలకు పాల్పడిరి. జాన్ బ్రౌన్ అను బానిసల నిర్మూలవాది బానిస యజమానుల కేంద్రమైన పొట్టావటోమేక్రిక్ పై దాడిచేసి ఐదుగురిని వధించెను.

దీనితో కాన్సాస్ నందు అంతర్యుద్ధము ప్రారంభమై దోపిడిలు, హత్యలు నిత్యకృత్యములయ్యెను. ఈ అంతర్యుద్ధమైన సుమారు రెండువందల మంది మరణించిరి ఫెడరల్ ప్రభుత్వము సైన్యమును పంపి శాంతి, భద్రతలను నెలకొల్పెను, కానీ కాన్సాస్ నందు బానిస సమస్య బానిస సమస్య అపరిష్కృతముగా మిగిలెను. చరిత్రకారులు నుడివినట్లు కాన్సాస్ రక్తపాతమే అంతర్యుద్ధమునకు నాంది.

**రిపబ్లిక్ పార్టీ:-** కాన్సాస్ రక్తపాతము అమెరికాలో రెండు ప్రాంతీయ పార్టీలు జనించుటకు దోహదము చేసెను. కాన్సాస్ - నెబ్రస్కా చట్టమును బలపరుచు దక్షిణ ప్రాంతవాసులు డెమోక్రాట్స్‌గా ఈ చట్టమును వ్యతిరేకించు బానిస నిర్మూలనవాదులు, ఉత్తర రాష్ట్రముల వారు రిపబ్లికన్ పార్టీగా ఏర్పడిరి. ఈ ప్రాంతీయ పార్టీలే 1856 సంవత్సరానికి అధ్యక్ష ఎన్నికలలో పోటీచేయగా, డెమోక్రాటిక్ పార్టీ అభిమర్ధి అయన జేమ్స్‌బుకనన్ రిపబ్లికన్ పార్టీ అయిన జాన్ సీన్ ఫ్రెమాంట్‌పై స్వల్ప ఆధిక్యతను సంపాదించి నెగ్గెను. ఈ ఎన్నికలలో యికనన్‌కు 174 ఓట్లు, ఫ్రెమాంట్‌కు 114 ఓట్లు లభించెను. ఫ్రెమాంట్‌కు పదకొండు దక్షిణ రాష్ట్రములలో ఓట్లు కూడా లభింపకుండుట గమనార్హాము. రెండు సంవత్సరాల క్రితమే జనించిన రిపబ్లికన్ పార్టీ వటవృక్షములే పాతుకానిక డెమొక్రాటిక్ పార్టీ కంటే ఎంతబలము పుంజుకొనినదో ఈ ఎన్నికలు ఋజువు చేసినవి.

**డ్రెడ్ స్కాట్ ఉదంతము:-** డ్రెడ్‌స్కాట్ అనువాడు మిస్సోరికి చెందిన ఒక బానిస. ఇతడు తన యజమానితో నాలుగు సంవత్సరాలు బానిస వ్యవస్థ లేని ఇలినాయ్ రాష్ట్రమందు, విస్‌కాన్సిస్ నందు నివసించి మరల మిస్సోరి నందు స్థిరపడెను. తను కొన్నాళ్ళు బానిస వ్యవస్థలేని ప్రాంతమందు నివసించుట వలన తనను స్వేచ్ఛ పౌరునిగా గుర్తించి పౌరహక్కులు ప్రసాదింపవలసినదిగా డ్రెడ్‌స్కాట్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేసెను. బానిస నిర్మూలనవాదులు ఇతనికి ధన సహాయము చేసిరి. సుప్రీం కోర్టు డ్రెడ్‌స్కాట్ బానిసగా మిస్సోరికి చెందినవాడని, అప్పీలు చేయునాడు మిస్సోరి నందు నివసించుచున్నాడని, కొన్నాళ్ళు బానిస వ్యవస్థ లేని ప్రాంతముందుండినంత మాత్రము విముక్తి పొందజాలడని తీర్పు చెప్పెను.

కొన్నాళ్ళు బానిస వ్యవస్థ లేని ప్రాంతముందుండినంత మాత్రము విముక్తి పొందజాలడని తీర్పు చెప్పెను. నాడు సుప్రీంకోర్టునందున్న తొమ్మిదిమంది న్యాయమూర్తులలో ప్రధానమూర్తిగా టానీతో సహా ఏడుగురు డెమోక్రాట్‌లు అందులో ఐదుగురు దక్షిణ ప్రాంత వాసులు, సుప్రీంకోర్టు అంతటితో తృప్తి చెందక కొన్ని వ్యాఖ్యాలు చేసెను. అవి ఏమనగా

1. డ్రెడ్‌స్కాట్ నీగ్రో
2. బానిసలు ఒక వ్యక్తి ఆస్థి
3. మిస్సోరి రాజ్యంగ విరుద్ధం

**ఆర్థిక సంక్షోభము:-** కాలిఫోర్నియా బంగారపు నిల్వల వలన ఏర్పడిన ద్రవ్యోల్బణము, క్రిమియా యుద్ధము వలన ధాన్యమునకు పెరిగిన గిరాకీ మున్నగు కార్యము వలన 1857లో ఉత్తర రాష్ట్రములందున్న సుమారు ఐదువేల పారిశ్రామిక వ్యాపారస్థులు, తీవ్ర ఆర్థిక సంక్షోభవమునకు గురి అయ్యెను. అంతట వారు బాగుగా నష్టపోయిన వారికి భూములను, దేశీయ వ్యాపారమును రక్షించుటకు రక్షణ పన్నును పెంచవలసినదిగా ఫెడరల్ ప్రభుత్వమును కోరిరి. కాని అధ్యక్షుడైన బుకనన్ ఈ కోర్కెను మన్నింపక, రక్షణ పన్నును తగ్గించెను. దీనితో ఉత్తర ప్రాంతవాసులు ఆగ్రహావేశులై ఆర్థిక రక్షణకు ఎట్టి చర్యకైన తుదకు యూనియన్ నుండి విడిపోవుటకు కూడా సంసిద్ధులైరి. ఆర్థిక సంక్షభమును బుకనన్ సమర్ధవంతమని పరిష్కరింపకుండుట అంతర్యుద్ధమును ఒక కారణంగా పరిణమించెను.

**లింకన్ - డగ్గస్ చర్యలు:-** 1858లో ఇలినాయ్ రాష్ట్రము నుండి సెనెట్‌కు జరుగు ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ సెనెటర్ స్టీఫెన్ ఎ. డగ్లస్ పోటీ చేసిరి. ఈ ఎన్నికల ప్రచారంలో లింకన్ బానిసత్వ విషయముపై తనతో చర్చలు జరుపుటకు ఒకే వేదికపై రావలసినదిగా ఎదుర్కొనెను. ఈ వివాదమున జరిగిన ఏడు చర్చావేదికలలో ఫ్రిపోర్ట్ వద్ద జరిగిన సమావేశము చరిత్రాత్మకమైనవి.

**జాన్ బ్రౌన్ కార్యకలాపములు:-** కాన్సాస్ రక్తపాతనంతరం జాన్‌బ్రౌన్ అను బానిస నిర్మూలనవాది కొంతమంది సాయముతో రహస్యంగా దక్షిణ రాష్ట్రములపై దాడిచేసి, బానిసలను తను యజమానులపై తిరుగుబాటు చేయుటకు ప్రోత్సహించిన బానిసలు విముక్తి పొందుదురని ఒక పథకమును రూపొందించెను.

ఉత్తర ప్రాంత బానిస నిర్మూలన వాదుల నుండి ధనసహాయము పొందిన పిమ్మట బ్రౌన్ 18 మంది సాయంతో వర్జీనియాలోని హర్పర్స్ ఫెర్రి వద్దనున్న ఫెడరల్ ప్రభుత్వ ఆయుధగారమును హస్తగతము చేసికొనెను. ఈ దాడిలో ఏడుగురు మరణించిరి.

పశ్చిమ ప్రాంత విజయానంతరము యూనియన్ సేవలు తూర్పు ప్రాంతమునందే కేంద్రీకృతమయ్యెను. యూనియన్ సైన్యాధ్యక్షుడైన గ్రాంటే తూర్పు రంగమున కాన్‌ఫెడరేట్ సెనలను యుద్ధములందు ఓడించేసి రిచ్‌మండ్‌ను సమీపించెను. కానీ రిచ్‌మండ్‌ను కాపాడెను. ఈ సంఘర్షణలలో సుమారు 60,000 మంది యూనియన్ సేవలు హతమయ్యెను. తదుపరి సుమారు తొమ్మిది నెలలు ఉభయ పక్షములు మిన్నకుండెను. ఈ లోపల 1864 అధ్యక్ష ఎన్నికలలో అబ్రహాం లింకన్ మరల అధ్యక్షుడగుట, హంప్టన్ రోడ్డు వద్ద లింకన్, కాన్ ఫెడరేట్‌లో యుద్ధము తిరిగి కొనసాగెను.

పాఠం - 7

# సమాఖ్య విధానం లొంగుబాటు

7.1. లక్ష్యం : ప్రజాస్వామ్య వ్యవస్థకు ముఖ్యమైన లక్షణం సమాఖ్య విధానం. దీని పటిష్టతకు, కొనసాగింపుకు అమెరికా ప్రయత్నమే ముఖ్య లక్ష్యం.

7.2. అమెరికా అనంతర పౌరయుద్ధం

7.3. రాజ్యాంగ పునర్ నిర్మాణం

**అంతర్యుద్ధగనము:-** సరియైన ఆర్థిక వనరులు, సేవానులు, సైనిక దళము, లేక లింకన్ యూనియన్‌కు కాపాడుటకు ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చెను. విజ్ఞతతో విదేశీయుల జోక్యమును నివారించి తొలుత కొన్ని అపజయములను పొందినను భీతిల్లక, దృఢనిశ్చయములతో యుద్ధమును కొనసాగించెను. పశ్చిమ ప్రాంతమందున్న టెన్నెసిలోని డెనెల్సన్, నాషివిల్, యసిసిపి నది ప్రాంతముననున్న నూఆర్లియన్, విక్స్‌బర్గ్‌ల 1862లో హస్తగతము చేసికొని తూర్పు, పశ్చిమ రాష్ట్రముల మధ్యగల సంబంధములను విచ్ఛిన్నము చేసెను.

బానిస విముక్తి ప్రకటన (Emancipation Proclamation) ... జనవరి, 1 ఆంటీటమ్ విజయానంతరము తిరుగుబాటులోనున్న కాన్ మార్కెట్ రాష్ట్రములలోని బానిసలు 1763, జనవరి 1 నుండి దాస్య విముక్తి పొందుదురని ప్రకటించెను, యుద్ధానంతరము ఈ ప్రకటన ప్రతి వేదికగా చేసికొని 13వ రాజ్యాంగ సవరణయందు బానిస వ్యవస్థను సంవత్సరాలలో సమ్మూలనముగా నిర్మూలించెను.

**గెటస్ బర్గ్ యుద్ధము - లింకన్ ప్రసంగము :-** 1863 జూలై, 3 న గెటస్ బర్గ్ యుద్ధమున యూనియన్ సేవలు విజయము పొందెను. ఈ భీకర యుద్ధమున 50 వేల మంది యూనియన్ సేవలు ప్రాణములు కోల్పోయిరి. మరణించిన వారికి గెటస్‌బర్గ్ వద్ద నిర్మించిన స్మారక చిహ్నము వద్ద అపన్ యిచ్చిన ఉపన్యాసము చారిత్రాత్మకమైనది. ఇచట ప్రజా ప్రభుత్వమునకు ఇచ్చిన నిర్వచనము నేటికిని ప్రపంచములో మహోన్నతమైనదిగా గుర్తింపబడెను. ఆ నిర్వచనమేయునగా "ప్రజలచేత" ప్రజలకొరకు, ప్రజలకై నెలకొన్న ప్రభుత్వ పుడమి నుండి అంతర్థానము కాదు".

**1864 ఎన్నికలు - లింకన్ మరల అధ్యక్షుడగుట :-** 1864 ఎన్నికలలో లింకన్ డెమోక్రాట్ అభ్యర్థియైన మెక్లెల్లాన్‌ను ఓడించి మరల అధ్యక్షుడయ్యెను. ఈ ఎన్నికలలో లింకన్ టెన్నెసి రాష్ట్ర (బానిస రాష్ట్రము) వాసియైన ఆండ్రు జాన్సన్‌కు రిపబ్లిక్ పార్టీ తరుపున ఉపాధ్యక్షుడుగా ఎంపిక చేసి అతని విజయమునకు కృషి చేయుట ఒక విశిష్టత. జాన్సన్ ద్వారా దక్షిణ రాష్ట్రముల సమన్వయపరచవలెనని లింకన్ ధ్యేయము. ఈ చర్చను పెక్కు రిపబ్లికన్ తీవ్రవాదులు నిరసన చేయలేదు.

**లింకన్ పునర్నిర్మాణ పథకము:-** రెండవ పర్యాయము అధ్యక్షుడైన పిమ్మట అంతర్యుద్ధ దుష్ఫలితములను గ్రహించి, యుద్ధము వలన అమెరికన్‌లకు తగిలిన గాయములను మాన్పుట, దేశ ప్రజలకు శాంతి, సౌభాగ్యములకు సాధించుట తన ధేయమని ప్రకటించెను. దీని కనుగుణముగా ఉభయ ప్రాంతముల మధ్య సామరస్యమున క్షమతాభావమును పెంపొందించవలెనని, దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయవలెనని లింకన్ ఉద్ఘాటించెను. అందువలననే 1864లో కాంగ్రెస్ దక్షిణాది రాష్ట్రములపై పగసాధింపు శాసనమును ప్రవేశ పెట్టినప్పుడు లింకన్ వీటో చేసెను. పైగా అంతర్యుద్ధమును యూనియన్ నుండి విడిపోయిన రాష్ట్రముల ప్రతిపత్తిని నిర్ణయించు అధికార అధ్యక్షునిదేనని లింకన్ విశ్వాసము, ఏమైనను లింకన్ పునర్నిర్మాణ పథకం కార్యరూపము దాల్చకమునుపే ఆమెరికన్‌లు అతనిని బలిచేసిరి.

**లింకన్ హత్య:-** కాన్ ఫెడరేట్ సేవలు రాబర్టు ఇ.లీ నాయకత్వములో ఆపోమటోక్స్ వద్ద యూనియన్ సేవలకు లొంగిపోయిన (1865 ఏప్రియల్, 9వ అయిదు రోజులకే అనగా గుడ్‌ఫ్రైడే రోజున వాషింగ్టన్‌లోని ఫోర్డ్ నాటకశాలలో "మన అమెరికన్

సోదరులు" అను నాటకమును తిలకించి సమయమున జాన్ విల్క్సుబూత్ అను నటుడు లింకన్‌ను తుపాకితో కాల్చెను (14-4-1865) తుపాకి గుండ్లకు స్పృహ కోల్పోయి ఆ మరునాడు 15-4-1865న లింకన్ అసువుల బాసెను.

**ఘనత :-** లింకన్ మరణవార్త విన్నంతనే పెక్కు దాక్షిణ్యాత్యులు, జాత్రరావులలో పెక్కు డెమోక్రాట్లు సంతసించిరి. కాని కాలగమనములో దక్షిణాత్యులు లింకన్‌లోని ఉదారత, దయ జాత్రరాహుల పగసాధింపు ధోరణుల నుండి తమకు తగు రక్షణ కల్పించి యుండెడిదని, లింకన్ మరణము తమకు తీవ్ర విపత్తుయని భావించిరి. లింకన్ హత్యలో జెఫర్సన్ డేవిస్‌కు పాత్రయున్నదని తప్పుడు వదంతి వ్యాపించుటతో ఉత్తర, దక్షిణ రాష్ట్రము మధ్యనున్న రాగద్వేసాలు, శత్రుత్వము హెచ్చు పెరిగెను.

లింకన్ మరణము వలన అతనిలోని లోపములు మరుగపడి అతడు చేసిన పొరపాట్లకు అతని అనంతరము అధ్యక్షుడైన కొందని ఆండ్రూ జాన్సన్ కాంగ్రెసు వ్యతిరేకతకు, అంభిశంసనకు ఎరకావలసి వచ్చినదని కొందరి చిత్రకారులు అభిప్రాయము. ఈ భావములో కొంత సత్యమున్నను, జాన్సన్ కంటె లింకన్ శక్తియుక్తులలో, గుణగణములలో ఎన్నోరెట్లు మిన్న, ఏమైనను అంతర్యుద్ధ విజేతయై అతని కీర్తిప్రతిష్టలు మిన్న ముట్టము శుభసమయమున లింకన్ మరణించుట అతని జీవితములో మరికొన్ని సంవత్సరములు బ్రతికియుండిన అంతటకీర్తి ప్రతిష్టలను పొందియుండెడి వాడు కాదు. ఎట్టైన గొప్ప ప్రజాస్వామ్యవాదిగా, ఉదారవాదిగా, జాతీయవాదిగా, బానిస విముక్తిదారునిగా, మనవతావాదిగా లింకన్ చరితార్థుడయ్యెను. లింకన్ రక్షణ కార్యదర్శియైన ఎడ్విన్ ఎమ్. స్టాంబన్ నుడివినట్లు, ఇతడు నేడు అన్ని యుగములకు చెందినవాడు అనగా యుగపురుషుడు (Now he belongs to the ages)

ఆంతర్యుద్ధము యూనియన్ పరిరక్షించినను, అంతర్యుద్ధము వలన అమెరికన్‌లకు తగిలిన గాయములను మాన్పుట ఒక జటిల సమస్యగా పరిణమించెను.

అంతర్యుద్ధము వలన అమెరికన్‌లు అంతరంగికముగా అనేక రాజకీయ సాంఘిక ఆర్థిక సమస్యలనే గాక, బ్రిటన్, ఫ్రాన్స్ మొదలగున విదేశముల సవాళ్ళను సైతము ఎదుర్కొనవలసి వచ్చెను.

**అంతర్యుద్ధము వలన ఏర్పడిన అంతరంగిక సమస్యలు:-**

**(1) రాజకీయ సమస్య:-** (ఎ) యూనియన్ నుండి విడిపోయిన దక్షిణ రాష్ట్రముల మరల యూనియన్‌తో ఎట్లు చేరవలెను? ఎట్లు చేర్చుకొనవలెను? (బి) విముక్తులైన బానిసల స్వాతంత్ర్యమును గుర్తించుట, వారికి పౌర, రాజకీయ హక్కులు ప్రసాదించుట ఎట్లు? (సి) ఆంతర్యుద్ధమున కాన్ ఫెడరేట్ ప్రభుత్వము తరుపున పోరాడిన సేనానులు, సెనెటర్లు, ఉపాధ్యక్షుడు, అధ్యక్షుడు మొదలగున వారికి క్షయాబిక్ష ప్రసాదింపవలెనా లేక శిక్షింపవలెనా?

**(2) సాంఘిక సమస్యలు:-** ఆంతర్యుద్ధము ప్రసాదించిన స్వేచ్ఛను ఎటుల ఉపయోగించుకొనవలెనో తెలియక పెక్కు బానిసలు ధ్యేయరహితులై దేశదిమ్మరుల వలె తిరుగుచుండిరి. వీరిలో పెక్కురు ఆకలి, దప్పులకు గురియై తమ ప్రాణములనే కోల్పోవుచుండిరి. అట్టి స్థితిలో వారిని ఆకలి దప్పుల నుండి కాపాడి వారికి ఆర్థిక సౌష్టవము కల్పించుట ఒక సమస్య? పైగా వీరు సంఘమున హీనజాతిగా పరిగణింపబడుట మరొక సాంఘిక సమస్య.

**(3) ఆర్థిక సమస్యలు:-** ఆంతర్యుద్ధము వలన ఉభయ ప్రాంతములు అనగా ఉత్తర, దక్షిణ రాష్ట్రములు తీవ్ర ఆర్థిక సంక్షోభమునకు గురియయ్యెను. యుద్ధము వలన ఉత్తర రాష్ట్రముల వారి జాతీయ ఋణము 54 మిలియన్ల డాలర్ల నుండి మూడువేల మిలియన్ డాలర్లకు పెరిగెను. యుద్ధమునకు అనుగుణముగా మారిన పరిశ్రమలను ప్రజావసరముల తీర్చుటకు పునర్నింపవలెను. ఇట్లుండ యుద్ధమునకు ముఖ్యకేంద్రమైన దక్షిణ రాష్ట్రములందు, యువతరము పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయెను. చార్లెస్టన్, రిచ్‌మండ్ వంటి పట్టణములు ధ్వంసమయ్యెను. రైలు, రహదారి మార్గములు విచ్చిన్నమయ్యెను. వ్యవసాయోత్పత్తులు కుంటుపడగా, పరిశ్రమలు మూలపడెను. పునర్నిర్మాణమునకు ధనము కొరవడెను. బ్యాంకులు, భీమా సంస్థలు దివాలా తీసెను. ప్రజలకు బ్రతుకు తెరువుయే జీవన్మరణ సమస్య ఆయ్యెను.

**విదేశీ సవాళ్ళు :-** అంతర్యుద్ధ కాలమున మన్రో సిద్ధాంతము నుల్లంఘించి ఫ్రాన్స్ చక్రవర్తియగు మూడవ నెపోలియన్ 1764లో మెక్సికోపై దండెత్తి ఆస్ట్రియా యువరాజైన మాక్సిమిలన్‌ను దాని పాలకునిగా చేసెను. అటులనే బ్రిటన్ అంతర్యుద్ధకాలమున

కాన్‌ఫెడరేట్ ప్రభుత్వము పట్ల సానుభూతి వహించి, సాయపడెను.

ఇట్లు అ సంవత్సరాలు ఎదుర్కొచిన అంతర్యుద్ధ పునర్నిర్మాణమును జటిల సమస్యను, విదేశీ సవాళ్ళను అధిగమించుటకు గైకొనిన చర్యలను నాల్గు దశలుగా విభజింపవచ్చు. అవి ఏమనగా (1) లింకన్ 10% పథకము 1864-65 (2) జాన్సన్ ప్రణాళిక 1865, 66 (3) పదునాల్గవ రాజ్యాంగ సవరణ 1868 (4) అతివాదుల పునర్నిర్మాణ ప్రణాళిక లేక సైనిక పునర్నిర్మాణ పథకము 1867, 70.

**1. లింకన్ 10% పథకము 1864-65 :-** అబ్రహాం లింకన్ 1864 ఎన్నికలలో రెండవ సారి అధ్యక్షుడైన వెంటనే అంతర్యుద్ధ పరిణామముల గుర్తెరిగి అమెరికన్ జాతికి కల్గిన విపత్తును దృష్టిలో నుంచుకొని తన పదవీస్వీకార సందర్భమున పలికిన మాటలు గణనీయమైనవి. ఆ పలుకులేమన "ఎవరి పట్ల ఎట్టి ద్వేషము లేకుండా ఉదార భావముతో యుద్ధమున మరణించిన వారి కుటుంబములకు రక్షణ కల్గించి, జాతికి తగిలిన గాయములను మాన్పి అందరి మధ్య శాశ్వతమైన శాంతి, సాహర్ధములను నెలకొల్పుటకు శాయశక్తుల కృషిచేద్దాము. ఈ మాటలలోనే లింకన్ తన పునర్నిర్మాణ పథకము సూచించెను. యూనియన్ నుండి విడిపోయిన రాష్ట్రములను తిరిగి యూనియన్‌లో చేర్చుకొను అధికారమును అధ్యక్షునిదేగాని, కాంగ్రెస్‌ది కాదని లింకన్ అభిప్రాయము అందువలనే లింకన్ 10% పథకమును ప్రతిపాదించెను. ఈ పథకము ప్రకారము యూనియన్ విధేయత కల్గిన ప్రభుత్వము నేర్పరచిన అట్టి ప్రభుత్వమును గుర్తించి ఆ రాష్ట్రమును యూనియన్‌తో చేర్చుకొనుట జరుగును. ఇవ్విధమున యుద్ధము ముగిన మునుపే వర్జీనియా, టెన్నెసీ ఆర్కాన్సాస్, లుయిసియానా, యూనియన్‌లో భాగస్వాములైనవి. లింకన్ పథకము తమ రాజకీయ ప్రయోజనములను దెబ్బతీయు యూనియన్‌లో భాగస్వాములైనవి. లింకన్ పథకము తమ రాజకీయ ప్రయోజనములను దెబ్బతీయునవి ఉత్తర రాష్ట్రముల వారు భావించి, దక్షిణ రాష్ట్రములపై పగసాధింపు ధోరణిలో 1864లో కఠోరమైన శాసనము చేసిరి. కాని లింకన్ ఈ శాసనము లింకన్ 1864 ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రవాసియైన ఆండ్రూ జాన్సన్‌ను ఉపాధ్యక్ష పదవికి నిలబెట్టి గెలిపించెను. లింకన్ అకాలమరణము వలన అతని పునర్నిర్మాణ ప్రణాళిక ఎట్టి కార్యరూపము దాల్చలేదు.

**(2) ఆండ్రూ జాన్సన్ (1865-69) :-** లింకన్ మరణము వలన పునర్నిర్మాణ కార్యక్రమము అతని అనంతరము అధ్యక్షుడైన ఆండ్రూ జాన్సన్‌పై బడెను. ఆండ్రూ జాన్సన్ కడు దరిద్ర యనుభవించు బీద కుటుంబమున జన్మించి దర్జీవానిగా పనిచేసి, భార్య వద్ద చదువుట, వ్రాయుట నేర్చుకొనెను. టెన్నెసి రాష్ట్రము నుండి కాంగ్రెస్‌కు ఎన్నికయై అంతర్యుద్ధమున యూనియన్‌కు విధేయుడై కొన్నాళ్ళు టెన్నెసీ రాష్ట్రమునకు మిలటరీ గవర్నర్‌గా పనిచేసెను. 1864 ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరుపున ఉపాధ్యక్షుడుగా ఎన్నికయై లింకన్ హత్యతో అమెరికా అధ్యక్షుడయ్యెను. ఇతనిలో ఋజువర్తన, కార్యదీక్ష, జాతీయ భావము మొదలగు సద్గుణములున్నన, దేశాధ్యక్షునికి ఉండవలసిన నాయకత్వ గుణములు లోపించుట వలన, అతడు ప్రజాను రంజకుడు కాలేకపోయెను. పైగా అతనిలోని దుడుకు తనము, జగడాలమారి స్వభావము వలన రిపబ్లికన్ పార్టీలోని తీవ్రవాదులు అతనికి బద్ధ విరోధులైరి. ఇట్లు పదవీకాలమంతయు (1865-69) తీవ్రవాదుల తీవ్ర ప్రతిఘటనలే గాక తుదుకు అభిశంసనను కూడా ఎదుర్కొనవలసి వచ్చెను. దీనికి తోడు అతడు దక్షిణాత్యుడగుట జాత్తరాహులకు గిట్టలేదు. ఆచార్య బైలి నుడివినట్లు "అమెరికా అధ్యక్షులలో ఆండ్రూ జాన్సన్ ఎదుర్కొనవలసి వచ్చిన క్లిష్టసమస్యలను మరే అధ్యక్షుడు ఎదుర్కొనలేదు. ("Few President have ever been faced with a more perplexing sea of troubles than that conforting Andrew Johson-Bailey)

**జాన్సన్ ప్రణాళిక 1856, 66:-** జాన్సన్, లింకన్ అడుగుజాడలలో 1865లో తన పునర్నిర్మాణ ప్రణాళికను రూపొందించెను. ఈ ప్రణాళిక ప్రకారము.

(ఎ) అంతర్యుద్ధమున పాల్గొనిన రాష్ట్రములకు గవర్నర్‌లు నియమింపబడిరి. వీరు మారిన పరిణామాల దృష్ట్యా తమ రాజ్యాంగములకు మార్పు చేయుటకు (Consultation, Conventions) రాజ్యాంగ సమ్మేళనముల నేర్పాటు చేయవలెను.

(బి) ఈ సమ్మేళనములు తమ వేర్పాటు చట్టములను మార్పు చేయుటకు (యూనియన్ నుండి విడిపోవు చట్టములు) రద్దు చేయవలెను. అంతర్యుద్ధ ఋణములను ఎగవేయవలెను. యూనియన్‌కు విధేయత కల్గియుండవలెను. బానిసత్వము నిర్మూలించుటకు ఉద్దేశించిన పదమూడవ రాజ్యాంగ సవరణకు ధృవపరచవలెను.

(సి) 20,000 డాలర్లు పైబడిన ఆస్తిగల వారకి తప్ప మిగిలిన దక్షిణాత్యులకు 1860 ఎన్నికల నాటి ఓటర్ల జాబితా ప్రకారము ఓటుహక్కు కల్పింపబడెను.

(డి) విద్యావంతులైన, ఆస్తిగల నిగ్రోలకు ఓటు హక్కును ప్రసాదించుట భావ్యమని సూచించి, వారి భవితవ్యమునకు అనుగుణమగు చట్టములు ఆ రాష్ట్రములు చేయవలెనని వ్యక్తిపరచెను. జాన్సన్ ప్రణాళికను దక్షిణ రాష్ట్రములు ఆచరణలో పెట్టెను. మి.సి.సి.పీ రాష్ట్రము తప్ప మిగిలిన రాష్ట్రములన్ని పదమూడవ రాజ్యాంగ సవరణను ధృవీకరించినవి. ఈ ప్రణాళిక అమలు పరచి పిమ్మట రాష్ట్ర శాసనసభలకు, గవర్నర్‌లకు, కాంగ్రెస్‌కు ఎన్నికలు జరిగెను. ఇవ్విధమున కాంగ్రెస్‌కు ఎన్నికైన వారిలో అంతర్యుద్ధమున పాల్గొనిన నల్గురు జనరల్స్, ఐదుగురు కర్నల్స్, 78 మంది కాన్ ఫెడరేట్ కాంగ్రెస్ సభ్యులు, ఉపాధ్యక్షుడైన అలెగ్జాండర్ సిఫెన్స్ యుండుట గమనార్హము.

**(3) పదునాల్గవ రాజ్యాంగ సవరణ - 1868 :-** జాన్సన్ ప్రణాళిక రిపబ్లికన్‌లు ఆశించిన రీతిలో లేకపోవుట వలన వారు అసంతృప్తి చెందిరి. ఇట్లుండ 1865లో స్థాపించబడిన ఫ్రీడ్‌మెన్ బ్యూరో (Feed men Bureau) బానిసోద్ధరణకు కృషి చేసినను దక్షిణ రాష్ట్రములు పదమూడవ రాజ్యాంగ సవరణకు ధృవీకరించినను వారి స్థితిగతులు మెరుగుపడలేదు. దక్షిణాత్యులు జాతివిచక్షణను పాటించి అనేక చెడ్డ శాసనములు (Black Codes) చేసి బానిసలను హింసింపసాగిరి, ఉదా:- అవిధేయులైన వారికి శారీరక దండన, పారిపోయిన వారికి జరిమానాలు, ఖైదు శిక్ష సర్వసాధారణమైనవి. ఈ పరిమాణమును రిపబ్లికన్ పార్టీలో అతివాదులు గర్హించిరి. రాజ్యాంగ సమ్మేళనాంతరము జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ నందు దక్షిణాత్యుల సంఖ్య పెరుగుటలో జాత్తరాహులు తమ రాజకీయ ప్రబాల్యము నశించునని భీతి చెందిరి. దక్షిణాత్యుల 'Black Codes' బానిసలను తిరిగి దాస్య శృంఖలములలోనికి కొనిపోవుట అంతర్యుధ ఆశయమునకే విరుద్ధమని వారిలో తీవ్ర మనస్థాపము కల్గించెను. అంతట రిపబ్లికన్‌లలోని అతివాదులు పెన్సిల్వేనియా ప్రతినిధియైనట్టి స్టీవెన్స్ (Thaddeus Stevens) నాయకత్వములో ఒక సంఘముగా ఏర్పడి, విజేతలకే లాభములు అను విశ్వాసముతో పరాజిత (దక్షిణ) రాష్ట్రములపై పగసాధింపు ధోరణితో జాన్సన్ చర్యలను ప్రతిఘటించెను.

ఫిబ్రవరి 1866లో ఫ్రిడ్‌మెన్ బ్యూరో కాలపరిమితి పొడిగించుటకు, మార్చి 1866లో బానిసలకు రాజకీయ పౌరహక్కులను ప్రసాదించి Black Codes రద్దు వేయుటకు అతివాదులు ఆమోదించినబిల్లును జాన్సన్ విటో చేయుటతో కాంగ్రెస్‌కు జాన్సన్‌కు మధ్య సంఘర్షణ ప్రారంభమయ్యెను. పౌర రాజకీయ హక్కుల చట్టమును, ముమ్ముందు దక్షిణాత్యులు తమ సంఖ్యాబలముతో రద్దుచేయు ప్రమాదము గలదని తీవ్రవాదులు వానిని పదునాల్గవ రాజ్యాంగ సవరణ అమలు పరచనెంచెను. ఈ సవరణలోని ముఖ్యాంశము లేమనగా.

(1) నీగ్రోలకు అమెరికన్ పౌరసత్వమే గాక, అమెరికన్‌లతో బాటు అన్ని పౌర, రాజకీయ హక్కులు, రక్షణలు ప్రసాదింపబడెను. అందువలనే ఈ సవరణలో, "ఒక వ్యక్తి ఆస్తిపాస్తులను గాని, స్వేచ్ఛనుగాని చట్టరీత్యా విచారింపబడే హస్తగతము చేసికొనరాదని" నిర్దేశింపబడెను.

(2) రాజ్యాంగ తోలి ప్రకరణలో పేర్కొనబడిన నిగ్రోలు 3:5 సూత్రమును ఉపాధ్యక్షులు మున్నగు నాయకులకు ఓటు హక్కు రద్దు చేయబడెను. వారు యూనియన్ ప్రభుత్వము నుండి క్షమాబిక్ష పొందినదే రాష్ట్ర, యూనియన్ ఎన్నికలందు పోటీ చేయరాదుజ

(3) రాజ్యాంగ తొలి ప్రకరణలో పేర్కొనబడిన నిగ్రోలు 3:5 సూత్రము రద్దు చేసి అందరికి సమాన నిష్పత్తి 1:1 ఓటు మక్కు ప్రసాదింపబడెను. ఏ రాష్ట్రమైన నిగ్రోలకు ఓటుహక్కు నిరాకరించిన, వారి ఓటుల లెక్కించి ఆ లెక్క ప్రకారము వారిని మినహాయింపగా వచ్చిన దామాషా ప్రకారము ఆయా రాష్ట్ర ప్రతినిధుల సంఖ్య తగ్గింపబడును.

(4) అంతర్యుద్ధమున యూనియన్ చేసిన ఋణములు మాత్రము చట్టబద్ధమైనవి కాన్‌ఫెడరేట్ ఋణములు చెల్లనేరవు. ఈ

సవరణ జూన్ 1866లో రాష్ట్ర ఆమోదమునకు పంపబడగా 1868లో ఆమోదింపబడెను.

**జాన్సన్ వర్సెస్ అతివాదులు:-** 14వ రాజ్యాంగ సవరణను ఆమోదింపవలదు జాన్సన్‌ను దక్షిణ రాష్ట్రములు కోరుటతో జాన్సన్ తీవ్రవాదుల మధ్య సంఘర్షణ తీవ్రరూపము దాల్చెను. 1866లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికలలో 14వ రాజ్యాంగ సవరణను ప్రాతిపదికగా చేసికొని జాన్సన్, అతివాదులు ప్రచారము చేసిరి. ఈ ఎన్నికలలో అతివాదులు కాంగ్రెస్‌లో 2/3 మెజారిటి పొంది అధ్యక్షుని అధికారములో అపహరించు చర్యలను గైకొని జాన్సన్ ప్రణాళికను వమ్ము చేసిరి.

**(4) అతివాదుల సైనిక పునర్నిర్మాణ ప్రణాళిక (లేక) సైనిక పునర్నిర్మాణ పథకము 1867, 70:-** అతివాదుల 1867లో సైనిక పునర్నిర్మాణ చట్టమును ప్రవేశపెట్టి జాన్సన్ ప్రణాళికను, తద్వారా ఏర్పడిన రాష్ట్రప్రభుత్వములను రద్దు చేసెను. దాని స్థానములో పదునాల్గవ రాజ్యాంగ సవరణను ఆమోదించిన టెన్నెసీ రాష్ట్రము మినహా మిగిలిన దక్షిణ రాష్ట్రములను ఐదు విభాగములుగా చేసి ఒక్కొక్క దానిని ఒక్కొక్క మిలటరీ జనరల్‌ను గవర్నర్‌గా నియమించెను. ఈ ప్రాంతములో ఎన్నికలో జరిపించాలి, ఎన్నికైన నూతన ప్రతినిధుల ద్వారా పదునాల్గవ రాజ్యాంగ సవరణను ఆమోదించి నూతన రాజ్యాంగమును తయారు చేయవలెను. ఇట్లు నిగ్రోలు ఓటు హక్కును గుర్తించిన రాష్ట్రములే (14వ రాజ్యాంగ సవరణను ఆమోదించిన రాష్ట్రములే) యూనియన్‌లో చేర్చుకొనుట జరుగును. తీవ్రాదుల చర్యలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు వారించినను, వారు ఖాతరు చేయలేదు. తుదకు 1870 నాటికి దక్షిణ రాష్ట్రములన్ని 14వ రాజ్యాంగ సవరణను ధృవీకరించి యూనియన్‌లో అంతర్భాగములయ్యెను. నిగ్రోలకు పౌర, రాజకీయ హక్కులు రాజ్యాంగ రీత్యా ప్రసాదింపబడెను.

**పదునైదవ రాజ్యాంగ సవరణ - 1870:-** రాజ్యాంగ పద్ధతుల ద్వారా నిగ్రోలు స్వేచ్ఛను, పౌరహక్కులను ప్రతిఘటించుటలో విఫలులైన కొందరు దాక్షిణాత్య యువకులు T.B. Forest నాయకత్వములో కుక్లన్స్ క్లాన్ (Ku Klux Klan) అను ఉ ద్యమమును ప్రారంభించి, నిగ్రోలను బెదిరించి హింసింపసాగిరి. ఇట్టి స్థితిలో కాంగ్రెస్ పదునైదవ రాజ్యాంగ సవరణ ద్వారా "జాతిరంగు వలన గాని ఒకప్పుడు దాస్యవృత్తి చేపట్టినందుకు గాని పౌరులు (నిగ్రోల) ఓటు హక్కును ఎవరూ భంగపరచరాదని శాసించెను. "ఈ సవరణము అమలు పరచుటకు కాంగ్రెస్ కొన్ని కఠిన శాసనములు కూడా చేసెను.

విదేశీ సవాళ్ళు :- అంతర్యుద్ధ కాలమున అమెరికా ఖండమున జోక్యము చేసికొనిన ఫ్రాన్స్, ఇంగ్లండ్‌లకు అతివాదులు, జాన్సన్ చక్కని గుణపాఠములు నేర్పిరి. 1867లో మెక్సికోనందలి ఆస్ట్రియా యువరాజును మెక్సికో దళములచే హతునిగావించి, ఫ్రెంచి వారిని మెక్సికో నుండి తరిమివైచి కాంగ్రెస్ మన్రో సిద్ధాంతము పునరుద్ఘాటించెను. అటులనే బ్రిటీష్‌వారిని శిక్షించుటకు అమెరికన్‌లు "Green Shirts" అను పేరుతో కెనడాపై దాడి చేసిరి.

**ఆలస్కా కొనుగోలు 1867:-** అంతరంగిక విధానములో తీవ్రవాదులు జాన్సన్‌ను ప్రతిఘటించినను, విదేశాంగ విధానమున ఆయనకు అండగా నిలిచిరి. దురదృష్టకరమైన జాన్సన్ అధ్యక్షుని పదవీకాలములో మహోజ్జ్వల సంఘటన ఆలస్కా కొనుగోలు బ్రిటన్‌ను ప్రతిఘటించు కార్యక్రమములో అలాస్కాను అ. సంవత్సరాలకు అమ్ముటకు అంతట చేయుటకు రష్యా తన ఆధీనమందున్న అలాస్కాను అ. సంవత్సరాలకు అమ్ముటకు నిర్ణయించెను. అంతట జాన్సన్ విదేశాంగ కార్యదర్శియగు స్యేవార్డ్ (Seward) 1867లో రష్యాతో సంధి చేసికొని అలాస్కాను 75 లక్షల డాలర్లకు కొనుగోలు చేసెను.

**పునర్నిర్మాణ ఫలితములు:-** ఆ. సంవత్సరాలలో బానిసత్వ నిర్మూలనను బానిసలకు అమెరికన్ పౌరసత్వము ప్రసాదించి, రాజకీయ, పౌరహక్కులు ప్రసాధించుట, దక్షిణ రాష్ట్రములు యూనియన్‌లో చేర్చుకొనబడుట పునర్నిర్మాణ సత్ఫలితములు బానిసోద్ధరణకు ఫ్రీడ్‌మెన్ బ్యూరో, బుకర్ వాషింగ్టన్ ప్రారంభించిన నయాగారా ఉద్యమము తీవ్రకృషి చేసినను, కుక్లక్స్‌క్లాన్ అను రహస్య సంస్థ సాగించిన అరాచకములు, దాక్షిణాత్యుల "Black Codes" వారి పురోభివృద్ధికి అడ్డుగా నిలిచెను. పునర్నిర్మాణ పథకము వలన జఫర్సన్ డేవిస్ వంటి కాన్ ఫెడరేట్ నాయకులకు క్షమాబిక్ష ప్రసాధింపబడెను. సాంఘిక, ఆర్థిక రంగములలో కొంత ప్రగతి సాధింపబడెను. ఏమైనను దక్షిణ రాష్ట్రములు నిగ్రోలను తమతో సమానముగా గుర్తించుటకు, అంతర్యుద్ధ దుస్థితిని అధిగమించుటకు కొంతకాలము పట్టెను.

**జాన్సన్ అభిశంసన మే 16, 1868 :-** తన పార్టీ తరుపున అధ్యక్షుడై ఎట్టి నేరములు చేయక, కేవలము తన పార్టీలోని తీవ్రవాదులతో

ఏర్పడిన సంఘర్షణ మూలముగా అభిశంసన అను కరవాలమునకు గురియైన ఏకైక అమెరికా అధ్యక్షుడు. రిపబ్లికన్ ఆండ్రూ జాన్సన్, ఫ్రీడ్‌మెన్ బ్యూరో కాలపరిమితిని పొడిగించుటకు నీగ్రోలకు, పౌర రాజకీయ హక్కులను ప్రసాదించుటకు ఉద్దేశించిన బిల్లులను జాన్సన్, వీటో చేయుటలో జాన్సన్‌కు తన పార్టీలోని తీవ్రవాదులతో సంఘర్షణ ప్రారంభమయ్యెను. పదునాల్గవ రాజ్యాంగ సవరణను ఆమోదింపవలదని దక్షిణ రాష్ట్రములను జాన్సన్ ఆదేశించుటలో ఈ సంఘర్షణ తీవ్రతరమై 1866 కాంగ్రెస్ ఎన్నికలలో పతాకస్థాయికి చేరుకొనెను. ఈ ఎన్నికలలో తీవ్రవాదులు కాంగ్రెస్ నందు 2/3 మెజారిటీని సంపాదించిరి. తమకు ప్రత్యర్థిగా నిలిచిన జాన్సన్ పై ప్రతీకారము గైకొనుటకు తీవ్రవాదులు టి. స్టీవెన్స్ నాయకత్వమున అతనిని అభిశంసించుటకు కంకణము గట్టుకొనిరి. సామాన్యముగా దేశద్రోహ నేరము, చట్టము నుల్లఘించుట మొదలగు నేరములకు దేశాధ్యక్షునిపై మహాభియోగము చేయబడును. ఈ మహాభియోగమును దిగువసభ 2/3 మెజారిటిలో నేరస్తుడని తీర్పునిచ్చిన అధ్యక్షుడు పదవీ బ్రష్టుడగును. జాన్సన్ చట్టముల నుల్లఘింపచేయుటకు కాంగ్రెస్ అతని అధికారములను 1867లో 'Tenure of Office' చట్టము ద్వారా, సైనికాధిపత్య చట్టము ద్వారా (Command of office) అపహరించెను.

Tenure of Office చట్టము ద్వారా అధ్యక్షుడు ఏ ఉద్యోగిని, తుదకు తన కార్యదర్శులను సైతము సెనెట్ అనుమతి లేనిదే తొలగింపరాదు. సైనికాధిపత్య చట్టము ద్వారా అధ్యక్షునికి గల సైనికాధిపత్యము తొలగింపబడింది. ఈ చట్టములు రాజ్యాంగ విరుద్ధమైనను వారు ఖాతారు చేయలేదు. తన రక్షణశాఖ కార్యదర్శియగు స్టాండన్ తీవ్రవాదులతో చేతులు కలుపుచున్నాడను నెపమును జాన్సన్ 'Tenure of Office' చట్టము నుల్లంఘించినడాని, వ్యభిచారిగా తిరుగుచున్నాడని, మొదలగు నేరములు మోపి అతనిపై దిగువసభలో అభిశంసన తీర్మానమును (126 to 47 votes) ఆమోదింపచేసిరి. సెనెట్ ఈ నేరములను విచారించెను. కాని ఒక్క ఓటు తేడాతో జాన్సన్ అభిశంసనా కరవాలము నుండి తప్పించుకొనెను. అనగా 2/3 మెజారిటీకి ఒక్క ఓటు తగ్గెను. కొందరు రిపబ్లికన్‌లు జాన్సన్ నిజముగా నిర్దోషియని తమ ఆత్మసాక్షిగా పార్టీ రాజకీయములకు అతీతముగా వ్యవహరించుటతో జాన్సన్ నెగ్గెను. తుదకు న్యాయమే గెలిచెను. తీవ్రవాదుల చర్యలకు అవరోధముగా నుండెటీ జాన్సనే చేసిన నేరము. వాస్తవముగా అతడు ఎట్టి నేరము చేయలేదు. ఈ అభిశంసన వీగిపవుట అ. సంవత్సరాలను కాంగ్రెస్ నియంతృత్వాధికార ప్రమాదము తప్పెను.

19వ శతాబ్ది రెండవ అర్ధ భాగమున, ముఖ్యముగా 1865-1900 సంవత్సరాల మధ్యకాలమున (అంతర్యుద్ధానంతరము అమెరికా సంయుక్త రాష్ట్రముల చరిత్రలో ముఖ్యమైన, అధ్యాయము - భారీ పారిశ్రామికాభివృద్ధికి దోహదము చేసిన పరిస్థితులు లేక ఆర్థిక విప్లవము (1) సహజ వనరులు (2) పెట్టుబడి శ్రామిక ప్రవృత్తి (3) సాంకేతిక పరిజ్ఞానము (4) ప్రజల శ్రామిక ప్రవృత్తి (5) సమర్థవంతులైన పారిశ్రామిక నిర్వహకులు (6) అంతర్యుద్ధానంతర పరిణామములు (7) ప్రభుత్వ రక్షణ (8) సుప్రీంకోర్టు న్యాయ నిర్ణయములు (9) నూతన శాస్త్రీయ పరిశోధనలు (10) రైల్వేల అభివృద్ధి.

**(1) సహజ వనరులు:-** అమెరికా పారిశ్రామిక ప్రగతికి ముఖ్యకారణము దాని సహజ సంపద. అమెరికా సంయుక్త రాష్ట్రములకు సారవంతమైన భూములు, అపార ఖనిజ సంపద కలదు. ఇనుప ఖనిజము లేక్‌సుపీరియర్, పెన్సల్వేనియా నందు, బొగ్గుగనులు ఇలినాయ్, ఓహైయో, అలబాయా రాష్ట్రములందు తైల సంపద కాలిఫోర్నియా నందు కలవు. ఇంకనూ రాగి, సీసము, తగరము, సున్నపురాయి గంధకము వంటి ముడి సరుకులు పుష్కలముగా లభ్యమగును. ఇట్లు పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన ముడిసరుకులన్నియు దాదాపు అ.సం.రా. లందు లభించుట వలన పార్టిశామికాభివృద్ధి సాధ్యమయ్యెను.

**(2) పెట్టుబడి** (Capital):- పరిశ్రమ స్థాపనకు ప్రాణ ప్రదమైనది - మూలధనము లేక, పెట్టుబడి, అంతర్యుద్ధ కాలమున విదేశీ వ్యాపారము చేయుటకు వీలులేనందున అట్టి వ్యాపారస్థులందరూ ఆక్రమ వ్యాపారమును సాగించి అధిక లాభాలను గడించి ఆ ధనమును పరిశ్రమల స్థాపనకు వినియోగించిరి. దీనికి తోడు అనేకమంది విదేశీయ పెట్టుబడిదారులు కూడా అమెరికాలో తమ ధనము వినియోగించి పరిశ్రమలను స్థాపించిరి. వీరికి తోడు ప్రైవేటు బ్యాంకులు అనగా ట్రస్టును పారిశ్రామికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర వహించినవి.

**(3) సాంకేతిక పరిజ్ఞానము:-** సాంకేతిక పరిజ్ఞానము లేనదే పారిశ్రామికాభ్యుదయము అసాధ్యము. జర్మనీ, ఇంగ్లండ్ మొదలగు

ఐరోపా దేశముల నుండి సాంకేతిక పరిజ్ఞానము గల పెక్కురు అమెరికానందు స్థిరపడిరి. వీరు శాస్త్రీయ పద్ధతులను పారిశ్రామిక, వ్యవసాయ రంగములందు ప్రవేశపెట్టిరి.

**(4) ప్రజల శ్రామిక ప్రవృత్తి:-** 17వ శతాబ్ది కాల్వినిజమ్, 18వ శతాబ్దిలో ఆడమ్‌స్మిత్ ప్రవచించిన ఆర్థిక స్వేచ్ఛ, ఉదార భావములను ప్రభావితులై అమెరికన్‌ల ఆర్థిక ప్రగతిని సాధింపవలెననెడు దృఢనిశ్చయము వారిలో జీర్ణించుకొనిపోయెను. శ్రమించి పనిచేయుట, సంపాదన, పొదుపు, దేశ ఆర్థికాభ్యుదయము వారి ప్రముఖ ఆశయములు. ఉన్నదానితో తృప్తిపడి సోమరులుగా జీవించుట వారికి గిట్టదు, స్వయంకృషి స్వశక్తిపై అంచల విశ్వాసముతో వారు పురోగతికి సాధింపవలెను ఉవ్విళ్ళూరు చుండెడివారు. ఇట్టి ఆత్మస్థైర్యమే వారి ప్రగతికి మూల కారణము.

(5) సమర్థవంతమైన పారిశ్రామిక నిర్వహకులు (Captains of industry):-

వీరికి తోడు పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహింపగల వ్యక్తులు లభించుట ఆ. సం.రాల అదృష్టము. నాటి పారిశ్రామిక నిర్వాహకులలో సుప్రసిద్ధులెవరనగా:-

(ఎ) రైల్వేలు - వాండర్ బల్ట్, హిల్, గౌల్డ్ (J. Gould) హటంగటన్

(బి) నూనె పరిశ్రమ - జాన్ డి, రాక్ ఫెల్లర్

(సి) ఉక్కు పరిశ్రమ ఆంధ్రూ కార్నెగీ.

(డి) మాంసమ ప్యాకింగ్ - ఫిలప్ ఆర్మర్, నెల్సన్, యోరిస్ మున్నగువారు.

(ఇ) బ్యాంకింగ్ వ్యాపారము - కుక్, మోర్గన్

(యఫ్) వ్యవసాయ యంత్రముల నిర్మాణము - జాన్ డిర్రీ, మెక్‌కార్మిక్

వీరి కృషి ఫలితముగా అమెరికా అనతికాలముననే అనూహ్యమైన పార్థిశామిక పురోగతిని సాధించెను.

**(8) సుప్రీంకోర్టు న్యాయ నిర్ణయములు:-** ఫెడరల్ ప్రభుత్వ అండలకు సుప్రీంకోర్టు న్యాయ నిర్ణయములు పెట్టుబడిదారులకు రక్షణను సమకూర్చెను. 14వ రాజ్యాంగ సవరణలోని "వ్యక్తి" అను పదమునకు 'సంస్థ' అని కూడా అన్వయింపవచ్చునని సుప్రీంకోర్టు 1898లో తీర్పునిచ్చుటతో వ్యాపార సంస్థలు లాభమును పొందుటకు గల అవరోధములు తొలగిపోయెను. ఇట్లు లాభములు పొందుట ఒక వ్యాపార సంస్థ యొక్క హక్కుగా గుర్తింపబడెను.

(9) నూతన శాస్త్రీయ పరిశోధనలు:- పారిశ్రామికాభివృద్ధి నూతన శాస్త్రీ పరిశోధనలతో వేగమును పుంజుకొనెను. (ఎ) కట్టెబొగ్గుకు బదులు నేలబొగ్గు వాడుట, విలియం కన్లీ కనిపెట్టిన ఉక్కు తయారు చేయు విధానము, ఇంగ్లండ్ వాస్తవ్యుడైన సర్ హెంగ్రీ బెస్‌మేర్ పద్ధతి - ఉక్కు పరిశ్రమ ప్రగతికి దోహదము చేసెను. (బి) సింగ్ కుట్టు మిషన్ రెడియేట్ దుస్తుల వ్యాపార విస్తరణకు దోహదము చేసెను. (సి) థామస్ ఆల్వా ఎడిసిన్ 1879 సం॥లో ఫిలమెంట్‌ను కనుగొనెను. (డి) (Frank J. Sprague) విద్యుచ్ఛక్తితో నడిచే కారును తయారు చేసెను. (ఇ) అలెగ్జాండర్ గ్రహంబెల్ 1876 సం॥లో టెలిఫోన్‌ను కనిపెట్టెను. ఇంకనూ నూతన గణిత పద్ధతి, టైపురైటర్, రిఫ్రిజిరేటర్, గాసోలిన్ కాలేజీ, డైనమాలు నడుపు స్టీమ్ టర్బైన్‌లు మున్నగునవి అనేక పరిశోధనలు. ఇట్లు 1860-1890 సం॥ల మధ్యకాలమున 4,40,000 పరిశోధనలు జరిగెను.

(10) రైల్వేల అభివృద్ధి:- పారిశ్రామికాభివృద్ధి అత్యంత చేయూత నిచ్చినవి రైల్వేల అభివృద్ధి. అంతర్యుద్ధమునాడు 48 వేల కి.మీ. గల రైలు మార్గములుండగా 1900 సం॥ నాటికి మూడు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల కి.మీ. గల మార్గము ఏర్పడెను. సుధీర్ఘ రైలుమార్గములు ఇరు సముద్రములను కలుపుతూ ముడిపదార్థములను, సరుకులను, యంత్రములను, సాంకేతిక సిబ్బందిని ఒక ప్రాంతము నుండి వేరుకీ ప్రాంతమునకు వేగముగా చేరవేయుచూ ప్రగతికి దోహదము చేసెను. ఈ మార్గములు రాష్ట్రముల సైనిక, తపాల అవసరములను కూడా తీర్చెను. ఈ రైలు మార్గములకు ఇరుప్రక్కల పెద్దపెద్ద పట్టణములు వెలయుట నాటి ప్రగతికి తార్కాణము. పశ్చిమనము వ్యవసాయము, గనుల పరిశ్రమల బాగుగా వృద్ధి చెందుటకు ప్రముఖ కారణము రైల్వేల అభివృద్ధి అనుటలో ఎట్టి సందేహములు లేదు.

**పారిశ్రామికాభివృద్ధి:-**

పారిశ్రామిక విప్లవము వలన అ.సం.రా. లలో అన్ని రంగములలో అనంతమైన పారిశ్రామికాభివృద్ధి జరిగెను.

**1. బొగ్గు:-** పెన్సల్వేనియా ఈశాన్యపు ప్రాంతము మిక్కిలి దృఢమైన "Anthracite" అను బొగ్గును ప్రసిద్ధి అటులనే అపలేషియన్ పీఠభూమి మధ్య, దూరం పశ్చిమ రాష్ట్రములందు బొగ్గుగనులు (Bituminous Coal) కలవు. ఈ బొగ్గు గనులు అభివృద్ధి వలన 19వ శతాబ్ది రెండవ అర్థభాగమును సాలుకు పది మిలియన్‌లు టన్నుల నుండి అరువది మిలియన్ టన్నులకు బొగ్గు ఆరు మిలియన్‌లు టన్నుల నుండి రెండు వందల మిలియన్‌ల టన్నులకు పెరిగెను.

**2. ఉక్కు:-** 1860 సం॥నాడు ఎనిమిది లక్షల టన్నుల ఇనుప ఖనిజము ఉత్పత్తి కాగా 1900 సం॥నాటికి పదునాలుగు మిలియన్ టన్నులకు (14,000,000) పెరిగెను. ఇందులో పదకొండు మిలియన్ టన్నులు ఉక్కుగా మార్చుటకు ఉపయోగించిరి. ఈ మొత్తము బ్రిటన్ జర్మనీ, దేశములందు ఉత్పత్తియగు ఇనుము కంటె ఎక్కువ.

**3. తైల పరిశ్రమ:-** ప్రప్రథముగా (E.L. Drake) అనునాడు 1859లో పశ్చిమ పెన్సిల్వేనియాలో నూనె బావిని త్రవ్వెను. తైల పరిశ్రమలో కృషిచేసిన దిట్ట జాన్ డి.రాక్ ఫెల్లర్. ఇతడు 1870లో ఓ హైయోలో స్టాండర్ ఆయిల్ కంపెనీ స్థాపించెను. ఇతడు క్రమముగా న్యూయార్క్, పిట్స్‌బర్గ్, ఫిలడెల్ఫియాలోని తైల పరిశ్రమను వశము చేసికొని 1897 నాటికి ఆ.సం.రా లలోని తైల పరిశ్రమలో 90% హస్తగతము చేసికొనెను. తుదకు అమెరికాలోని తైల పరిశ్రమ కంపెనీలన్నియు సమైక్యమై 1899లో "Standard oil company of New Jersy" గా ఏర్పడెను.

**4. విద్యుచ్ఛక్తి :-** ఎడిసన్ ఫిలమెంట్‌ను కనుగొనుట, గ్రహంబెల్ టెలిఫోన్ కనిపెట్టుట, స్ప్రాగ్ విద్యుచ్ఛక్తితో నడిచే కారును కనుగొనుట పారిశ్రామికాభివృద్దిలో గొప్ప గీటురాళ్ళు, 1900 సం॥ నాటిక అమెరికా నందు 1,355,000 టెలిఫోన్‌లు కలవు.

**5. రైల్వేల అభివృద్ధి :-** 1860-1900 సం॥ల మధ్యకాలమున అనేక రైలు రోడ్ల నిర్మాణము జరిగెను. కనుకనే ఈకాలమును రైల్వేల యుగమనిరి. రైలు మార్గము లన్నియు ప్రైవేట్ కంపెనీల నిర్మించెను. రైల్వేల యుగమనిరి. రైలు, రైల్వేల అభివృద్ధి నిర్వాహకులలో ముఖ్యులు కొర్నిలియస్ వాండర్ బిల్ట్ ఎడ్గార్ థాంసన్ T.A. స్కాట్ జేమ్స్‌హిల్ మున్నగువారు. పశ్చిమమున ట్రాన్స్‌కాంట్‌నెంటల్ రైలు మార్గముల నిర్మాణమునకు ఫెడరల్, రాష్ట్రప్రభుత్వములు అత్యంత చేయూత వచ్చినవి. నాటి ట్రాన్స్ కాంటినెంటల్ రైలు మార్గములలో నిర్మాణమునకు ఫెడరల్, రాష్ట్రప్రభుత్వములలో ముఖ్యమైనవి. (ఎ) సదరన్ పసిఫిక్ (బి) నార్తరన్ ఫసిఫిక్ (సి) శాంతా ఫె (డి) గ్రేట్ నార్తరన్ జార్జిపుల్‌మన్‌ను నిర్మించుట, 1886లో జార్జివెస్టింగ్ హౌస్ కనుగొనుట.

**6. ఇతర పరిశ్రమలు :-**

ఇంకనూ పుగాకు, పంచదార మున్నగు ఇతర పరిశ్రమల సైతము అనేక ప్రైవేట్ కంపెనీలచే ప్రోత్సహింపబడెను.

ఉదా:- (a) The MC Cromick Harvester కంపెనీ

(b) The American Tabacco Company (1890)

(c) American sugar Refining Company మున్నగున్నవి.

ఇట్లు 1860 నుండి 1900 సం॥ నాటికి.

(a) పరిశ్రమల పెట్టుబడి 1,000,000,000 డాలర్ల నుండి 10,000,000 డాలర్లకు పెరిగెను.

(b) సాలుసరి ఉత్పత్తుల విలువ 2,000,000,000 డాలర్ల తక్కువ నుండి 13,000,000,000 డాలర్లకు పెరిగెను.

(c) కార్మికుల సంఖ్య 1,300,000 నుండి 5,300,000 లకు పెరిగెను.

(d) రైలు రోడుల నిర్మాణము 30,000 మైళ్ళు నుండి 1,90,000 మైళ్ళకు పెరిగెను.

పాఠం-8

# పాప్యులిస్టు ఉద్యమము - సామ్రాజ్యవాదము

8.0 కోర్సు లక్ష్యాలు
8.1 పరిచయం
8.2 రైతు ఉద్యమాలు - పాప్యులిస్ట్ ఉద్యమం.
8.3 పాప్యులిస్ట్ ఉద్యమం దాని స్వభావం
8.4 అమెరికా విస్తరణ సామ్రాజ్యవాదం
8.5 అమెరికా సామ్రాజ్యవాద స్వభావం
8.6 సంగ్రహంగా
8.7 పరీక్ష నమూనా ప్రశ్నలు
8.8 ఉపయుక్త గ్రంథాలు.

## 8.0 కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

అమెరికాలో వ్యవసాయ రంగంలో సంభవించిన మార్పులు ను తెలుసుకో గలగాలి.

అమెరికా లో సంభవించిన రైతాంగ ఉద్యమాలులో పాప్యులిస్ట్ఉద్యమ ప్రాముఖ్యతను అవగాహన చేసుకోవాలి.

అమెరికా విస్తరణలో భాగంగా జరిగిన సామ్రాజ్యపథం ను తెలుసుకొనగలగాలి.

అమెరికా సామ్రాజ్యవాదంను తెలుసుకొని, ఆ దేశం ఏర్పాటు చేసిన వివిధ వలసలను గూర్చి తెలుసుకోవడం.

## 8.1: పరిచయం

19 వ శతాబ్దం ఉత్తరార్థంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు వ్యవసాయ విప్లవాన్ని కూడా చవి చూశాయి. అంతరయుద్ధం తర్వాత 1860-1900 సంవత్సరాల మధ్యకాలంలో వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులు విపరీతంగా పెరిగాయి. 1860 సంవత్సరములో సాగుబడిలో వున్న భూమికంటే 1900 సంవత్సరాల నాటికి సుమారు మూడు రెట్ల భూమి అదనంగా సాగుబడి లోనికి వచ్చింది. 1900 సంవత్సరాల నాటికి ధాన్యాల ఉత్పత్తి 2 1/2 మిలియన్ల బుషెల్స్ కు చేరింది. గోధుమల ఉత్పత్తి 655 మిలియన్ల బుషెల్స్ కు చేరింది. కోటి బేళ్ళ దాకా ప్రత్తి ఉత్పత్తి జరిగింది. అధికంగా జరిగిన ఈ ఉత్పత్తులు ఆమెరికన్లఅవసరాలను తీర్చడమే గాక విదేశాలకు కూడా ఎగుమతి చేయగల సామర్థ్యం ను అమెరికా సాధించింది.

ఆమెరికన్లు పశ్చిమ దిశగా వ్యాప్తి చెంది సారవంతమైన భూములను తమ స్వాధీనంలోకి తెచ్చుకొన్నారు. క్రొత్తభూములను వారు జాగ్రత్తగా బాగుచేసుకొని, నిర్విరామకృషితో వాటిని సాగుబడిలోనికి తెచ్చారు. గోధుమ, వరి, ప్రత్తి లాంటి పంటలను ఎక్కువగా పండించారు. పశువుల, గొర్రెల పెంపకాన్ని కూడా వృద్ధిచేశారు. పంటకోతకు, పంటమార్పిడికి, ఎరువులను ఉపయోగించడానికి యాంత్రిక పరికరాలను ఉపయోగించడం ప్రారంభమైనది. 1793 లో ఎల్ విట్నీ ప్రత్తి నుండి గింజలు వేరు చేయు యంత్రాన్ని కనుగొన్నాడు. దీనిని కాటన్ గిన్ (Cotton gin) అని పిలుస్తారు. అలానే 1855 లో జేమ్స్ ఆలీవర్ ఉక్కు నాగలిని తయారు చేశాడు. ఇది ప్రజలలో మంచి ఆదరణ పొందింది. ఇలా క్రమక్రమంగా వ్యవసాయ పనులన్నీ దాదాపు యంత్రాల సహాయంతోనే చేయడం ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో అంతకు ముందు నెలకొని వున్న పురాతన, సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి నూతన విధానాలపై మొగ్గు చూపారు. ఫెడరల్ మరియు రాష్ట్ర ప్రభుత్వాలుతీసుకొన్న చర్యలు అనుసరించిన పద్ధతులు వ్యవసాయ రంగంలో నూతన పరిణామాలకు దారితీసాయి. ఇలా వ్యవసాయ రంగంలో విప్లవం రావాడానికి గల

కారణాలుగా చెప్పుకోవచ్చును.

వ్యవసాయోత్పత్తులు బాగా పెరిగినప్పటికీ రైతుల జీవన స్థితి గతుల్లో ఎలాంటి మార్పు సంభవించలేదు. మొదటినుండి రైతులు అనేక సమస్యలతో దుర్భరజీవనాన్ని గడుపుచూ వుండేవారు. బానిసలు విముక్తి చెందటం వలన వ్యవసాయ కూలీలు దొరకడం కష్టమైనది. సరైన రహదారులు, రవాణా వ్యవస్థ లోపించినది. అంతర్యుద్ధం కాలంలో దక్షిణాదిన అపారమైన ఆస్తినష్టం జరిగి ఆర్థిక దుస్థితి నెలకొన్నది. రక్షణ సుంకాల వలన ఎగుమతులు దెబ్బతిని ఉత్పత్తుల ధరలు బాగా తగ్గి పోయాయిఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడటం కోసం ఎక్కువ వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చి, వాటిని తీర్చలేక ఋణగ్రస్తులై వున్న పొలాలనుఅమ్ముకోవలసి వచ్చింది. అంతరయుద్ధం తర్వాత పారిశ్రామికరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన అమెరికా వ్యవసాయ రంగంలో మాత్రం అధోస్థితికి చేరుకొంది.

## 8.2: రైతు ఉద్యమాలు - పాప్యులిస్ట్ ఉద్యమం.

నిస్సహాయస్థితికిలోనైన రైతులు, వ్యవసాయదారులు గత్యంతరం లేక ఉద్యమాలు ప్రారంభించారు. వారు ప్రారంభించిన ఉద్యమాలలో గ్రేంజ్ ఉద్యమము, గ్రీన్ బాక్ ఉద్యమము పాప్యులిస్ట్ ఉద్యమము ముఖ్యమైనవి.

1. గ్రేంజ్ ఉద్యమము (1867): వ్యవసాయదారుల దీనావస్థను కనులారా చూసి, ఖిన్నుడైపోయిన హడ్సన్ కెల్లీ (Oliver Hudson Kelly) అను ఒక చిన్న ఉద్యోగి "Patrons of Husbandry" అను ఒక సంస్థను స్థాపించాడు. దీని శాఖలనే "గ్రేంజ్" అని వ్యవహరిస్తారు. క్రమంగా ఈ గ్రేంజ్ లు అన్ని రాష్ట్రాలలో వ్యాపించినవి. ఈ ఉద్యమ ఆశయాలు (1) వ్యవసాయ క్షేత్రాలను స్వయం సమృద్ధి, స్వయం పోషకత్వంగా తయారు చేయాలి (2) సహకార సంస్థలను, చౌక దుకాణాలను వారే నిర్వహించి, మధ్య దళారుల యొక్క అక్రమ లాభార్జననలను అరికట్టడం (3) రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి కేవలం రైతుల యొక్క సంక్షేమానికి పాటుపడటం వలన రైతాంగం లో, సామాన్య ప్రజానీకం లో గొప్ప విశ్వాసాన్ని సంపాదించాయి. క్రమంగా ఈ ఉద్యమ నాయకులు శాసనసభలకు ఎన్నికవటం వలన వారు రైతులకు లాభాలను చేకూర్చు చట్టాలను రూపొందించారు. వాటినే గ్రేంజ్ చట్టాలు అని పిలుస్తారు. కానీ క్రమంగా ఈ ఉద్యమం నీరుకారిపోవటం మొదలైనది. దీనికి అనేక కారణాలు కలవు. (a) సుప్రీంకోర్టు తీర్పులు కొన్ని ఈ గ్రేంజ్ ఉద్యమాలకు వ్యతిరకంగా ఉండడం. (b) ఈ ఉద్యమ నాయకులు రాజకీయాలలో పాల్గొని ఉద్యమం నుండి వైదొలగడం. (c) గ్రేంజ్ ఉద్యమానికి చెందిన సహకార సంఘాలలో అవకతవకలు పెచ్చు పెరిగాయి. 1880 నాటికి గ్రేంజ్ ఉద్యమం అమెరికాలో దాదాపు నశించిపోయింది.

2. గ్రీన్ బాక్ ఉద్యమం: రైతుల, వ్యవసాయదారుల సమస్యలను తీర్చటం కోసం అమెరికాలో తలెత్తిన మరొక ఉద్యమం "గ్రీన్ బాక్" ఉద్యమం. ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఆశయాలు (a) కరెన్సీ చలామణిని క్రమబద్ధం చేయడం. (b) ధరల పెరుగుదలను అరికట్టి రైతులకు మేలు కల్గించడం (c) వడ్డీ రేట్లను తగ్గించి ఋణభారాన్ని తగ్గించడం. ఈ గ్రీన్ బాక్ ఉద్యమం క్రమంగా విస్తరించింది. 1878 లో 15 మంది గ్రీన్ బాక్ లు కాంగ్రెస్ కు ఎన్నికయ్యారు. 1880 సంవత్సరంలో గ్రీన్ బాక్ లు జేమ్స్ వీవర్ ను తమ అభ్యర్థిగా నిలబెట్టారు. కానీ వ్యాపారంలో Specie Payment పునః ప్రారంభం కావడంతో, 1880 లో ధాన్యపు ధరలు విపరీతంగా పెరగడంతో ఈ ఉద్యమం వెనుకంజ వేసింది. క్రమంగా 1888 నాటికి అంతరించిపోయింది.

3. పాప్యు లిస్ట్ ఉద్యమం (1890): తీవ్ర అనావృష్టి పరిస్థితులవలన గ్రామీణ ప్రాంతంలో ఉత్పన్నమైన తీవ్ర అసంతృప్తి ఫలితంగా, దక్షిణాది, ఉత్తరాది నీగ్రోల కలయిక వలన ఏర్పడిన ఉద్యమం. 1890 నాటికి దీనిలో 10 లక్షలమంది సభ్యులు ఉన్నారు. ఇది పీపుల్స్ పార్టీని స్థాపించింది. జెర్రీ సింప్సన్, మేరీ ఎలిజిబిత్ లీజ్, ఇగ్నేషియస్ డోనెల్లి, మొదలగువారు ఈ ఉద్యమ నాయకులు. 'పంట కొంచెం ఆందోళన ఘనం' అన్న నినాదం తీసుకొన్నారు. న్యాయమైన ఆర్థిక వ్యవస్థ, జాతీయకరణం, ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులు దీని ముఖ్య లక్ష్యాలు. ఈ ఉద్యమ నాయకులు 1880 లో రాష్ట్ర శాసనసభలకు పోటీ చేశారు. 1892 లో అధ్యక్ష పదవికి పోటీచేశారు. 1896 లో పోటీచేయాలని నిశ్చయించి తమ పార్టీకి అనుకూలమైన డెమొక్రాట్ పార్టీ అభ్యర్థి W. J. బ్రైయిన్ ను సమర్థించారు. కానీ ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మెకెన్లీ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. అతడు

కర్షకులకు సంబంధించిన అనేక సంస్కరణలు చేపట్టడంతో ఈ పార్టీ క్రమంగా క్షీణించింది.

8.3: పాప్యులిస్ట్ ఉద్యమం దాని స్వభావం

రైతులలో ఏర్పడ్డ తీవ్ర అసంతృప్తికి ఈ ఉద్యమం ప్రతీక అని థామస్ బెయిలీ పేర్కొన్నాడు. ‘‘A striking manifestation of rural discontent, cresting in the late% 1880µ%s came through the Farmers Alliance, North and South, white and Negro’’. 1880 సంవత్సరంలో వ్యవసాయోత్పత్తుల ధరలు బాగా పడిపోయాయి, పశ్చిమ రాష్ట్రాలలో తీవ్రమైన అనావృష్టిఏర్పడింది. ఇలాంటి అస్తవ్యస్థ పరిస్థితిలలో ఉత్తరాది వారు, దక్షిణాది వారు, నీగ్రోల సంఘం వారు కలసి ఏర్పాటుచేసిన ఉద్యమమే పాప్యులిస్ట్ ఉద్యమం. 1890 సంవత్సరం నాటికి ఈ ఉద్యమ సభ్యుల సంఖ్య సుమారు 10 లక్షలకు చేరుకొన్నది. ఈ సంఘం కొన్ని ఆశయాలతో ఏర్పాటు అయినది. వాటిలో ముఖ్యమైనవి ఏమనగా (a) వెండి సరఫరా ధారాళంగా జరగాలి. (b) ఆదాయపు పన్ను విధింపబడాలి. (c) రవాణా వ్యవస్థ అనగా రైలు, రోడ్డు మార్గాలు అన్నీ ప్రభుత్వ అజమాయిషీలో వుండాలి. (d) విద్యాభివృద్ధికి ప్రభుత్వం ధనాన్ని ఎక్కువ కేటాయించాలి.

ఈ ఉద్యమ నాయకులు ప్రారంభంలో గ్రేంజ్ ఉద్యమ కారుల్లాగానే రాజకీయాలకు దూరంగా వుండి సహకారసంఘాలను ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన వుండేది. కానీ రాజకీయాలలో ప్రవేశం లేకుండా తమ ఆశయాలు, లక్ష్యాలు నెరవేరవనే అభిప్రాయంతో 1890 లో “పీపుల్స్ పార్టీ” ని కాన్సాస్ రాష్ట్రంలో స్థాపించారు. ఈ పార్టీ సభ్యులనే “పాప్యులిస్టులు” అని వ్యవహరిస్తారు. ఈ పార్టీ జెర్రీ సింప్సన్, మేరీ ఎలిజిబిత్ లీజ్, ఇగ్నేషియస్ డోనెల్లిల నాయకత్వంలో మూడవ పార్టీగా అవతరించింది. ఈ పార్టీలోని ప్రముఖురాలైన మేరీ ఎలిజిబిత్ లీజ్ తన వాగ్ధాటి తో, ఉపన్యాసాలతో, ఆనాటి ప్రభుత్వాన్ని దయ్యబట్టింది. ఆనాటి ప్రభుత్వాన్ని ‘‘Government of wall street, by wall street and for wall street’’ అని విమర్శించింది. అంతే గాక ‘‘Less corn and more hell’’ (పంట కొంచెం, ఆందోళన ఘనం) అనే నినాదాన్ని కూడా ఈ పాప్యులిస్టులు ప్రచారం చేశారు. వీటివల్ల చాలామంది కర్షకులు ఈ “పీపుల్స్ పార్టీ” పట్ల ఆకర్షితులయ్యారు. ఈ పార్టీ ముఖ్య ఆశయాలు ఏమనగా (a) న్యాయపరమైన ఆర్థిక వ్యవస్థ (b) సెనేట్ సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకోవడం (c) రెఫరెండం, ఇనీషియేటివ్ వంటి ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్దతులను అనుసరించటం (d) రైల్వేలను, తంతి-తపాలా వ్యవస్థను ప్రభుత్వ అజమాయిషీలో వుంచడం (e) Graduated ఆదాయపు పన్ను విధించడం (f) ధాన్యాన్ని తాకట్టు పెట్టుకొని తక్కువ వడ్డీతో రైతులకు రుణాలు ఇవ్వడం.

1880 లో ఈ పార్టీకి చెందిన వారు రాష్ట్ర శాసన సభలకు పోటీచేసి కొన్ని సీట్లను సాధించుకోగలిగారు. నెబ్రాస్కా రాష్ట్రంలో ఉభయ శాసనసభల్లోనూ మెజారిటీ సంపాదించారు. 1892 లో అధ్యక్ష ఎన్నికలలో పోటీచేశారు, అలాగే 1896 లో అధ్యక్ష ఎన్నికలకు పోటీ చేయాలని నిర్ణయించుకొన్నారు. అయితే తమ పార్టీ విధానలే డెమాక్రాటిక్ పార్టీ విధానాలు కూడా కావడంతో ఆ పార్టీ అభ్యర్థి W. J. బ్రైయిన్ ను సమర్థించారు. కానీ ఎన్నికలలో రిపబ్లికన్ అభ్యర్థి మెకేన్లీ గెలుపొందారు. ఈయన కాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడింది. అంతేగాకుండా రిపబ్లికన్ పార్టీ వ్యవసాయదారుల సమస్యలను పరిష్కరించడానికి ఆసక్తి గా వుండడంతో, రైతుల సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ కనబరచడం వలన ఈ ‘‘పాప్యులిస్టు పార్టీ’’ అవసరం లేకుండా పోయింది. తద్వారా ఈ పార్టీ క్రమంగా క్షీణించిపోయింది.

పాప్యులిస్ట్ పార్టీ ఉద్యమం విచ్ఛిన్నమై క్షీణించినా దాని భావాలు మాత్రం అభ్యుదయ శకంలో, నవవిధాన కాలంలో గొప్ప ప్రాచుర్యాన్ని సంపాదించాయి. కాలగమనంలో పాప్యులిస్ట్ భావాలు విజయాన్ని సాధించాయి. ఈ కాలంలో పరిశ్రమలతో బాటూ, వ్యవసాయానికి కూడా ప్రాదాన్యం ఇవ్వబడింది. ఈ ప్రాధాన్యానికి ప్రధాన కారణం ఈ పాప్యులిస్ట్ ఉద్యమం అని చెప్పవచ్చును.

## 8.4: అమెరికా విస్తరణ సామ్రాజ్యవాదం

ప్రారంభం నుండి 19 వ శతాబ్దం చివరి వరకు అమెరికా విదేశాంగ విధానంలో తటస్థ విధానం లేక ఏకాంత విధానాన్ని అనుసరించింది. ఆ తర్వాత సామ్రాజ్యపథం లోనికి అడుగు పెట్టింది. అమెరికా సామ్రాజ్యపథం ను అనుసరించడానికి అనేక కారణాలు గలవు. విస్తృతమైన ఆర్థిక పరిణామాల వలన ఏకాంత విధానానికి స్వస్థి చెప్పవలసి వచ్చింది. ఇక దూర ప్రాశ్చము లో

వ్యాపారం కొరకు అమెరికన్ నావికులు పసిఫిక్ సముద్రంలో విజయవంతంగా అన్వేషణలు జరిపారు. ఐరోపా దేశాలు వలస, సామ్రాజ్యవాదంను అనుసరించి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ లాటిన్ అమెరికా లో అనేక వలస రాజ్యాలను నిర్మించారు. ఐరోపాలో ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యాలు త్రిదేశ సౌహార్ధంగా అలాగే జర్మనీ, ఆస్ట్రియా, ఆస్ట్రియా, ఇటలీ త్రిదేశ కూటమిగా ఆవిర్భవించాయి. జర్మనీ, జపాన్ దేశాలు గొప్ప నావికా బలం గల దేశాలుగా తయారైనాయి. ఇలాంటి పరిస్థితులలో అమెరికా కూడా సామ్రాజ్యవాదం వైపు మొగ్గుచూపి, సామ్రాజ్యతత్వాన్ని అనుసరించింది.

అమెరికా అంతర్గతంగా పశ్చిమ దిశ విస్తరణ పూర్తి చేసి, "కనిపించు గమ్యం" (Manifest) అను సిద్ధాంతం చేత ప్రేరేపితమైనది. సహజ వనరులకు నిలయాలైన దీవులు పసిఫిక్ సముద్ర ప్రాంతాలలో వుండటం చేతనూ, పసిఫిక్ సముద్రం ఇతరుల పరం గాకుండా చేయుటకు అమెరికా తన నౌకాదళం ను అభివృద్ధి పరచింది. అంతర్జాతీయంగా క్రైస్తవ మత ప్రచారం కూడా సామ్రాజ్యపథంనకు ఒక కారణమైనది. అమెరికా అలాస్కా, సమోవా, హవాయి దీవులను ఆక్రమించింది. చైనాలో Open Door Policy ని అనుసరించడం ద్వారా వర్తక స్థావరాలను స్థాపించింది. 1889 లో పాన్ అమెరికన్ యూనియన్ ఏర్పడింది. కరేబియన్ సముద్ర ప్రాంతంలో అధికారం కొరకు స్పెయిన్ తో ఘర్షణకు దిగింది. క్యూబాలో ఉత్పన్నమవుతున్న తిరుగుబాట్లను అణచడానికి తమ నౌకాస్థావరాన్ని ఏర్పాటు చేయాలని అమెరికా భావించింది. స్పెయిన్ పట్ల అమెరికా ప్రజలలో వ్యతిరేక బీజాలు నాటి స్పెయిన్ తో యుద్ధానికి సిద్ధమైంది. దీనికి కారణంగా "డి మెయిన్" అను యుద్ధ నౌక ధ్వంసం కావడానికి స్పెయిన్ కారణం అని ఆరోపించి స్పెయిన్ ను యుద్ధంలో ఓడించి పారిస్ సంధి చేసుకొన్నది. అమెరికా ఖండంలో స్పానిష్ సామ్రాజ్యం అంతం కావటం, అమెరికా బలమైన దేశంగా గుర్తింపబడటం ఈ యుద్ధం యొక్క ముఖ్య ఫలితం అని చెప్పవచ్చును.

## 8.5: అమెరికా సామ్రాజ్యవాద స్వభావం

19 వ శతాబ్ధం చివరి వరకు అమెరికా మన్రో సిద్ధాంతమును, తటస్థ విధానాన్ని లేదా ఏకాంత విధానాన్ని అనుసరించింది ఆర్థిక పునర్నిర్మాణం తర్వాత అమెరికా సామ్రాజ్యపథం లో అడుగు పెట్టింది. దీనికి ఆర్ధికపరమైన కారణాలు, నావికుల నూతన పరిశోధనలు, నూతనంగా ఏర్పడిన దేశాల కూటములు, పసిఫిక్ సముద్ర ప్రాధాన్యత ను గుర్తించడం, పెరిగిన అమెరికా నౌకాదళ అభివృద్ధి, క్రైస్తవ మత ప్రచారాలు, మొదలగు అంశాలు తోడ్పడ్డాయి.

సామ్రాజ్యవాదంతో అమెరికా ఏర్పరిచిన వలసలు:

(a) పసిఫిక్ సముద్రంలో అలాస్కా, మిడ్ వే ద్వీపాలను అమెరికా సంపాదించింది.

(b) రష్యా నుండి ఫిబిలోన్ దీవులను అమెరికా కొనుగోలు చేసింది.

(c) సమోవా దీవులలో వున్న "తుత్యుల" దీవి అమెరికా ఆక్రమణ క్రిందకు వచ్చింది. ఈ సంఘటన ఆమెరికన్లలో మానసికంగా సామ్రాజ్యంవాదం వైపు మొగ్గు చూపించింది.

(d) హవాయి దీవులు అమెరికా రక్షిత ప్రాంతం అయినవి. అమెరికన్లు చాలామంది హవాయి ద్వీపంలో స్థిరపడ్డారు. 1891 లో 'లిలో కలాని' అను రాణి ఆమెరికన్లను హవాయ్ నుండి వెల్లగొట్టడానికి ప్రయత్నించింది. మెకేన్లీ అను అమెరికా అద్యక్షుని కాలంలో హవాయి దీవులను అమెరికా ఆక్రమించింది.

(e) చైనాలో ఇతర ఐరోపా దేశాల వారి ప్రాబల్యంను అంతమొందించడానికి "Open Door Policy" ని అమెరికా అనుసరించింది.

(f) లాటిన్ అమెరికా దేశాలపై తన ప్రాబల్యాన్ని అమెరికా నెలకొల్పింది.

(g) లాటిన్ అమెరికా దేశాల మధ్య ఉత్పన్నమైన తగువులను అమెరికా పరిష్కరించింది. 1889లో విదేశాంగ కార్యదర్శి బ్లెయిన్ ఆధ్వర్యంలో "Pan America Congress" ఏర్పాటు చేయబడింది. వెనుజులా, గయానాల మధ్య సంఘర్షణలు తలెత్తినప్పుడు అమెరికా వెనుజులానుసమర్ధించి తన పలుకుబడిని పెంచుకొంది. కరేబియన్ ప్రాంతంలో క్యూబాపై స్పెయిన్ ఆధిపత్యాన్ని అంతరింపజేసి తన ఆధిపత్యాన్ని నెలకొల్పింది. ఈ చర్యల ద్వారా అమెరికా సామ్రాజ్యపథంలో అడుగుపెట్టింది.

రచనల ప్రభావం వలన, ఆర్థికాభివృద్ధి వలన అమెరికాలో సామ్రాజ్య తత్త్వం బాగా ప్రబలింది. దాని ఫలితంగానే స్పానిష్-అమెరికన్ యుద్ధం ప్రారంభమైనది. దీని గమనం ను రెండు దశాలుగా విభజిస్తే 1898 మే 1 వతేదీన ఫిలిప్స్ న్స్ ఆక్రమణ, రెండవది క్యూబా విముక్తి-పోర్టోరికోల స్వాధీనం. ఈ యుద్ధ ఫలితాలలో స్పెయిన్ సామ్రాజ్యం అమెరికాలో అస్తమించడం, అమెరికా శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించి, థియోడర్ రూజ్ వెల్ట్, జాన్ డీవీ లాంటి వ్యక్తులు వెలుగులోనికి వచ్చారు.

## 8.6: సంగ్రహంగా

అమెరికాలో 19 వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం తో బాటూ, వ్యవసాయక రంగంలో పెను మార్పులు జరిగాయి. ఫలితంగా అమెరికన్లు వ్యవసాయ విప్లవంను సాధించారు. అమెరికా పశ్చిమంగా విస్తరించడం, వ్యవసాయ రంగంలో యంత్ర పరికరాలను ఉపయోగించడం, వ్యవసాయరంగంలో శాస్త్రీయ పద్ధతులను అమలుచేయడం, వంటి కారణాల వలన వ్యవసాయ విప్లవం సంభవించినది. అయినా రైతుల ఆర్థిక పరిస్థితులలో ఆశాజనకమైన మార్పులు సంభవించలేదు. రవాణా సౌకర్యాల లేమి, ద్రవ్యోల్బణం, లోపభూ యిష్టమైన భూ చట్టాలు వంటి సమస్యలతో రైతు ఉద్యమాలు చెలరేగాయి. వీటిలో పాప్యులిస్ట్ ఉద్యమం ముఖ్యమైనది. 19 వ శతాబ్దం చివరి వరకు అమెరికా మన్రో సిద్ధాంతమును, తటస్థ విధానాన్ని లేదా ఏకాంత విధానాన్ని అనుసరించింది. ఆర్థిక పునర్నిర్మాణం తర్వాత అమెరికా సామ్రాజ్యపథం లో అడుగు పెట్టింది.

## 8.7: పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. అమెరికా లో జరిగిన రైతాంగ తిరుగుబాట్లు లో పాప్యులిస్ట్ ఉద్యమమును గూర్చి వ్రాయుము?
2. అమెరికాలో సామ్రాజ్యవాదం యొక్క విధానమును గురించి వివరించండి?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. పాప్యులిస్ట్ ఉద్యమమునకు గల కారణాలను పేర్కొనండి?
2. అమెరికాలోని వలసలను గూర్చి వ్రాయుము?

## 8.8: ఉపయుక్త గ్రంథాలు.


1. The United States of America: A History; Parkes, H.B.
2. The American Pageant: Thomas A. Bailey
3. History of the United States of America: Elson, H.W.
4. The Growth of American Republic – Vol. I & II.


డాక్టర్ గోవిందు సురేంద్ర

పాఠం-9

# థియోడర్ రూజ్ వెల్ట్ స్వదేశీ మరియు విదేశీ విధానము


9.0 కోర్సు లక్ష్యాలు

9.1 పరిచయం

9.2 థియోడర్ రూజ్ వెల్ట్

9.3 థియోడర్ రూజ్ వెల్ట్ స్వదేశీ విధానం

9.4 థియోడర్ రూజ్ వెల్ట్ విదేశీ విధానం

9.5 సంగ్రహంగా

9.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

9.7 ఉపయుక్త గ్రంధాలు.


## 9.0: కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

థియోడర్ రూజ్ వెల్ట్ యొక్క జీవితమును, అతని ఆశయాలను తెలుసుకొనవలెను.

థియోడర్ రూజ్వెల్ట్ అమెరికా అభివృద్ధికి ఏవిధంగా పాటుబడ్డాడో అవగాహన చేసుకోవాలి.

రూజ్ వెల్ట్ అనుసరించిన ఆంతరంగిక, విదేశీ విధానాల ఆశయాలను అర్థం చేసుకొనవలెను.

బడితకర్ర విధానము, నవ్య మన్రో సిద్ధాంతం యొక్క స్వరూపములను గ్రహించగలగాలి.

## 9.1: పరిచయం

అమెరికా అధ్యక్షులలో అందరికన్నా చిన్నవాడు అయిన థియోడర్ రూజ్ వెల్ట్ అమెరికాకు 26 వ అధ్యక్షుడు, గొప్ప ప్రజ్ఞాశాలి. రూజ్ వెల్ట్ ఒక సంపన్న కుటుంబంలో న్యూయార్క్ నందు జన్మించాడు. హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో పట్టాపుచ్చుకొని, నౌకాదళ సహాయ కార్యదర్శిగా ఇంకా అనేక రకాల ఉద్యోగాలు చేశాడు. స్పానిష్-అమెరికన్ యుద్ధంలో చురుకైన పాత్ర నిర్వహించాడు. న్యూయార్క్ రాష్ట్ర గవర్నర్ గా కూడా పనిచేశాడు. 1900 సంవత్సరంలో ఆమెరికా ఉపాధ్యక్షుడైనాడు. తర్వాత విలియం మెక్లీన్ మరణంతో 1901 థియోడర్ తదుపరి అమెరికా అధ్యక్షుడయ్యాడు. ఇతను ఆత్మ విశ్వాసం కలవాడు, అందరిమన్ననలకు పాత్రుడైనాడు. పరిపాలనలో 'స్టెవార్డ్ షిప్' అను కొత్త సిద్ధాంతాన్ని రూజ్వెల్ట్ అనుసరించాడు. దేశీయ విధానంలో అభ్యుదయవాదిగా, విదేశీ విధానంలో సామ్రాజ్య వాదిగా వ్యవహరించాడు. ఆంతరంగిక వ్యవహారాలలో కొత్త సంస్కరణలు చేశాడు. ఇతడు అనుసరించిన విధానాలే అతని తర్వాత వచ్చిన అధ్యక్షులు అనుసరించారు. సమరస విధానాన్ని అనుసరించి అభ్యుదయ శకాన్ని ఆవిష్కరించాడు. విదేశీవిధానంలో తన మాట నెగ్గించుకోవాలంటే సైనికశక్తిని ప్రయోగించి చూపించాలి. ఈ విధానానికే 'బడితకర్ర విధానం' అని పేరుపెట్టాడు. ఖండాంతర రాజకీయాలలో కూడా జోక్యం చేసుకొన్నాడు. తాను అనుసరించి ఆచరించిన వ్యవహారాల ద్వారా అమెరికాను అగ్రరాజ్యాంగా తీర్చిదిద్దాడు.

## 9.2: థియోడర్ రూజ్ వెల్ట్

రూజ్ వెల్ట్ న్యూయార్క్ లోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. చిన్నతనంలోనే ఉబ్బసం వ్యాదికి గురైనా అతను ఎంతో క్రమశిక్షణ గల జీవితం ను అలవర్చుకొని ఆరోగ్యాన్ని తిరిగి పొందగాలిగాడు. అతని శారీరక బలంతో అద్భుతాలు

సృష్టించే వాడు. హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో పట్టా పుచ్చుకొని కొంతకాలం డకోటా రాష్ట్రంలో వ్యాసంగం వృత్తిలో కాలక్షేపం చేశాడు. న్యూయార్క్ లో పోలీస్ కమీషనర్ గా, నౌకాదళ సహాయ కార్యదర్శిగా పనిచేశాడు. స్పానిష్-అమెరికన్ యుద్ధంలో చాలా చురుకుగా పనిచేశాడు. ఫిలిఫిన్స్ లో వున్న జాన్ డీవీకి స్పెయిన్ వారిపై దాడిచెయ్యమని సందేశాన్ని పంపాడు. ఆ తర్వాత "Rough Riders" అను ఒక సైనిక దళాన్ని నిర్వహించాడు. 1898 లో న్యూయార్క్ రాష్ట్ర గవర్నర్ గా ఎన్నికయ్యాడు. ఆ రాష్ట్రంలో ప్రగతిశీలమైన అనేక సంస్కరణలను చేశాడు. 1900 సంవత్సరంలో రిపబ్లికన్ పార్టీ తరుపున ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. 1901 లో విలియం మెకిన్లీ అను అధ్యక్షుడు ఒక ఉన్మాది చేత కాల్చబడి మరణించాడు. ఇతని మరణం తర్వాత థియోడర్ రూజ్ వెల్ట్ అమెరికాకు అధ్యక్షుడయ్యాడు. ఇతను 1901 నుండి 1909 వరకూ రెండు పర్యాయాలు అమెరికాకు అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు.

థియోడర్ రూజ్ వెల్ట్ కు ఆత్మవిశ్వాసం మెండు, మరియు ఇతను ఆత్మశుద్ధి అధికముగా గలవాడు. ఏవిషయము పైనైనా సూటిగా, స్పష్టంగా తన అభిప్రాయాన్ని చెప్పేవాడు. తన అభిప్రాయాలను ఎవరైనా వ్యతిరేకిస్తే వారిని తీవ్రంగా దుయ్యబట్టేవాడు. తరతమ భేదాలు లేకుండా అందరితో స్వేచ్ఛగా తన భావాలను, వ్యక్తపరస్తూ వారితో కలసిపోయేవాడు. నీతి వాక్యాలు ఎక్కువగా భోదించేవాడు. మోర్లే అను పండితుడు ఇతన్ని సెయింట్ జాన్ మరియు సెయింట్ విటస్ గుణాల సమ్మేళనమని కీర్తించాడు. రూజ్వెల్ట్ తాను నమ్మిన పంథాలోనే తన పార్టీని, అలాగే దేశాన్ని నడిపించాడు. పార్టీలో విభేదాలు వచ్చినప్పుడు తన గంభీరమైన ఉపన్యాసంతో అందరినీ కలుపుకొని పోయేవాడు. 1904 ఎన్నికలలో కూడా ఇతనే విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాడు. రాజ్యాంగము, చట్టము, ప్రజా సంక్షేమం అను అంశాలపై అవసరమయిన చర్యలను తీసుకోవడానికి అనుగుణంగా 'స్టీవర్డ్ షిప్' అను సిద్ధాంతాన్ని థియోడర్ రూజ్ వెల్ట్ అనుసరించాడు. కార్యనిర్వాహక శాఖ పై ఎక్కువ ఆంక్షలు ఉండరాదని విశ్వసించాడు. ఆంతరంగిక విధానంలో రూజ్ వెల్ట్ అభ్యుదయ పథగామిగా వ్యవహరించినా విదేశీ విధానంలో మాత్రం సామ్రాజ్యవాదిగా వ్యవహరించాడు.

### 9.3: థియోడర్ రూజ్ వెల్ట్ స్వదేశీ విధానం

సమరస భావం (Square deal) అనే సిద్దాంతాన్ని రూజ్ వెల్ట్ అనుసరించాడు. ఈ సిద్ధాంతం యొక్క లక్ష్యం ఏమనగా పెట్టుబడుదారులకు, కార్మికులకు, ప్రజలకు మధ్య సమన్వయాన్ని సహకారాన్ని పెంపొందింప జేయడం. ఈ సిద్ధాంతంలో ఏ విధమైన వక్రత్వం లేదని ప్రకటించాడు. ఈ విధానం ద్వారా రూజ్ వెల్ట్ ప్రజా సంక్షేమం కొరకు అనేక చట్టాలను చేశాడు. అతడు చేసిన చట్టాలలో ముఖ్యమైనవి. 1) కార్మికులకు న్యాయాన్ని కల్గించడం, 2) ట్రస్టులను అదుపులోవుంచడం 3) జాతీయ వనరులను కాపాడటం 4) ప్రజాహిత చట్టాలు 5) కార్మిక సంక్షేమ చట్టాలు 6) అభ్యుదయ శకం.

1) కార్మికులకు న్యాయాన్ని కల్గించడం:

1902 లో పెన్సిల్వేనియా బొగ్గుగనుల కార్మికులు తమ హక్కులు కోసం సమ్మె చేశారు. ఈ సమ్మె వలన పారిశ్రామిక పనులు స్థంబించి, అమెరికాలో బొగ్గు కొరత ఏర్పడి, రవాణా సౌకర్యాలుకు తీవ్ర ఆటంకం ఏర్పడినది. కార్మికుల వేతనాల పెరుగుదల, పని గంటలు తగ్గించడం మొదలగు కోర్కెలను పరిష్కరించడం కొరకు కార్మికులను, బొగ్గుగనుల యాజమాన్యాలను చర్చలకు ఆహ్వానించాడు. చర్చలలో కార్మికులు, గనుల యాజమాన్యాలు మంకుతనాన్ని, మూర?త్వాన్ని ప్రదర్శించారు. రూజ్ వెల్ట్ వారి పట్ల ఆగ్రహాన్ని ప్రదర్శించి, గనుల యాజమాన్యాలకు హెచ్చరికలు జారీచేశాడు. అలాగే కార్మికులకు కూడా మధ్యేమార్గంగా వెళ్లాలని హితువు పలికాడు. లేకుంటే వివిధ యాజమానుల ఆధీనంలోని గనులను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహిస్తుందనీ, కార్మికుల స్థానంలో ఫెడరల్ సైన్యం ను గనులలో పనులకు నియమిస్తానని హెచ్చరించాడు. దీనినే "బడితె కర్ర" విధానం "Big stick policy" అని అంటారు. దీనివలన గనుల యజమానులు, కార్మికులకు ఇచ్చే వేతనాలను 10 శాతం మేర పెంచుటకు సమ్మతించారు. అయినా ఈ వర్గ సంఘర్షణ ఆగక అక్కడక్కడ నిరసనలు వ్యక్తం కావడం చేత నూతన ప్రభుత్వ శాఖను ఏర్పాటు చేయవలెనని అమెరికా కాంగ్రెస్ ను కోరాడు. ఫలితంగా 1903లో అమెరికాలో " Department of Commerce and Labour" అను శాఖను ఏర్పాటుచేసి, దీనికి అనుబంధంగా "బ్యూరో ఆఫ్ కార్పొరేషన్" అను ఒక

ఉప సంస్థను కూడా ఏర్పాటు చేశాడు. ట్రస్టుల నియంత్రణకు ఈ బ్యూరో ఒక సాధనంగా ఉపయోగపడింది.

2) ట్రస్టులను అదుపులో వుంచడం (Trust Busting):

పారిశ్రామిక విప్లవకాలంలో అమెరికాలో ధనవంతులైన పెట్టుబడిదారులచేత ఏర్పాటు చేయబడిన వ్యాపార సంస్థలను ట్రస్టులని పిలుస్తారు. మొదట్లో ఇవి అమెరికా ఆర్థికాభివృద్ధికి సహకరించడమే గాకుండా ప్రజా సంక్షేమం, ఉదారకార్యకలాపాలను నిర్వహించేవి. అయితే రాను రాను ఈ ట్రస్టులు లాభాపేక్ష తప్ప ఇతర విషయాలను చాలావరకు నిర్లక్ష్యం చేశాయి. పైగా గుత్త వ్యాపారం దైవదత్తమైన అధికారమని విశ్వసించి నిరంకుశంగా ప్రవర్తించి అక్రమంగా అనేక లాభాలను గడించడమే కాకుండా తమ అపారమైన ధనంలో ట్రస్టులకు చెందిన గుత్త పెట్టుబడిదారులు కాంగ్రెస్ ను కూడా తమ గుప్పెట్లో వుంచుకొని జాతీయ విధానాలను శాసించడం ప్రారంభించారు. వీరి దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం వెల్లువై పారింది. వీరికార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. వీటన్నింటినీ నిశతంగా గమనిస్తున్న రూజ్ వెల్ట్ తాను పెట్టుబడిదారులకు అనుకూలమైన రిపబ్లికన్ పార్టీకి చెందిన వాడిగా తన పరిమితులను తెలుసుకొని అడుగులు వేశాడు. దురాశతో అధిక లాభాలను ఆర్జిస్తున్న ట్రస్టులను గుర్తించి వాటికి బ్యూరో ఆఫ్ కార్పొరేషన్ ద్వారా అడ్డుకట్ట వేయగలిగాడు. షెర్మన్ ఆంటీ- ట్రస్టు చట్టాన్ని ఉల్లంఘించినది అనే అభియోగం మోపి "Northern securities company" ని రద్దు చేశాడు. ఇలా అనేక ట్రస్టీలను వివిధ కారణాలతో రద్దుచేశాడు.

ట్రస్టుల వలె రైల్వే సంస్థలు కూడా అనేక అక్రమాలకు ఆలవాలంగా తయారైనవి. ఈ సంస్థల దుశ్చర్యలను అరికట్టటంలో 1887 నాటి "Interstate commence act" కూడా విఫలమైనది. దాంతో రూజ్వెల్ట్ 1903 లో "Elkins Act" ను ప్రవేశపెట్టి రైల్వేలు అక్రమంగా ఇచ్చే రిబేట్లను నిషేదించెను. ఈ రిబేట్లను పొందే సంస్థలు కూడా శిక్షింపబడుతాయని ప్రకటించెను. ఈ విధంగా ఎక్కువ రిబేట్లను పొందిన సంస్థ గా Standard oil company ని గుర్తించి దానిపైన న్యాయమూర్తి అయిన లాండిస్ ద్వారా 2 కోట్ల, 90 లక్షల 40 వేల డాలర్ల జరిమానా విధించెను. 1905వ సంవత్సరములో ప్రవేశ పట్టబడిన హెప్ బర్న్ చట్టము, రైల్వే సంస్థ ల అక్రమాలను అరికట్టి వాటిని క్రమబద్ధం చేసింది. అదే సంవత్సరం సుప్రీం కోర్టు గోమాంసం ట్రస్టును రద్దుచేసింది. ఇంకా అనేక సంస్థలను గుర్తించి వాటిపై కేసులను నమోదు చేయడం జరిగింది. కొన్ని సంస్థలు సుప్రీంకోర్ట్ ద్వారా కొన్ని రక్షణలు పొంది తప్పించుకొన్నాయి. మొదటిసారిగా ట్రస్టులను దెబ్బతీసినవాడు కావటం చేత రూజ్ వెల్ట్ ను "Trust Buster" అని పిలిచారు.

3) జాతీయ వనరులను కాపాడడం:

పారిశ్రామికీకరణం వలన అమెరికాలో జాతీయ వనరులకు ప్రమాదం ఏర్పడింది. ఖనిజ, ఆటవిక సంపద తరిగిపోయి "Ecological disturbance" ప్రారంభమైనది. దీనివలన అమెరికా వెనుకబడిన దేశంగా తయారయ్యే ప్రమాదం ఉన్నది, కనుక ఇలాంటి పరిస్థితిని నివారించడానికి గతంలో హేస్, హారిసన్, క్లీవ్ లాండ్, మేకన్లీ లాంటి అమెరికా అధ్యక్షులు అనేక చట్టాలను రూపొందించారు. వాటిలో "Desert Land Act" "Forest Reserve Act" అనే చట్టాలు ముఖ్యమైనవి. వీటి ద్వారా 40 లక్షల 60 వేల ఎకరాల అటవీ సంపదను పరిరక్షించగలిగారు. ఈ రంగంలో రూజ్ వెల్ట్ అతి చురుగ్గా పనిచేశాడు. ఇతని రాకతో జాతీయ వనరుల పరిరక్షణ చరిత్రలో నూతన అధ్యాయంగా ప్రారంభమైంది. రూజ్ వెల్ట్ సుమారు 12 కోట్ల ఎకరాల అటవీ భూమిని పరిరక్షించాడు, అలాగే బొగ్గు, ఇనుము, తగరం లాంటి ఖనిజాలు ఉన్న కొన్ని మిలియన్ల ఎకరాలను అతడు ఫెడరల్ ప్రభుత్వ ఆధీనం క్రిందికి తీసుకొని వచ్చాడు. 1922లో న్యూ ల్యాండ్ యాక్ట్ ద్వారా వేడి ఎక్కువగా ఉన్న పశ్చిమ ప్రాంతాలలోని భూములను అమ్మి దాని ద్వారా లభించిన ధనాన్ని ఆనకట్టల నిర్మాణానికి ఉపయోగించాడు. సాల్ట్ నదిపై నిర్మించిన ఆనకట్టకు రోజ్ వెల్ట్ అని పేరు కూడా పెట్టాడు. ఇతని కృషి వలన 11 రాష్ట్రాలలో వనరుల రక్షణ కమిషన్లను ఏర్పరిచాడు.

4. ప్రజాహిత చట్టాలు (మక్ రాకర్స్):

రూజ్ వెల్ట్ ఆర్థిక సామాజిక వ్యవస్థలలో నెలకొనిఉన్న దౌష్ట్యాలను రూపుమాపడానికి ప్రయత్నించి అభ్యుదయ వాదిగా కీర్తిని గడించాడు. అతడి అభ్యుదయ భావాలను అనేక అంశాలు ప్రభావితం చేశాయి అవి 1.గ్రీన్ బాక్ పాప్యులిస్ట్ ఉద్యమాలు 2. లెస్టర్ వార్ట్ , జాన్ డూ మే రచనలు. అన్నింటినీ మించి అతనిపై ఎక్కువ ప్రభావాన్ని చూపించింది 'మక్ రాకర్స్' రచనలు. ఈ రచనలు చేయువారు సమాజంలోని కుళ్ళును అవినీతిని బహిర్గతం చేస్తారు. అలాగే వారు క్యాపిటలిజంను వ్యతిరేకించరు కానీ అది దుర్వినియోగం కావటాన్ని సహించరు 'మక్ రాకర్స్ ' అనగా ఒక వర్గం రచయితలు. కొందరు సామాజికదురంతాలను బహిర్గతం చేస్తూ ఉండడం వలన వారి రచనలను చదివిన రూజ్ వెల్ట్ వారికి 'మక్ రాకెర్స్' అని పేరు పెట్టాడు. జాన్ బన్యన్ వ్రాసిన పిలిగ్రిమ్స్ ప్రోగ్రెస్ లోని ఒక పాత్ర 'మక్ రాకర్'. ఆ పాత్ర స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ పేరును ఈ రచయితల బృందానికి నామకరణం చేశాడు. ఈ వర్గంలో చాలామంది రచయితలు కలరు. వారి రచనలు ముఖ్యంగా సమాజంలోని అవినీతిని ఆకృత్యాలను బహిరంగ పరచడం వలన అభ్యుదయవాదులు ప్రభావితులై అనేక ప్రజాహిత చట్టాలనుప్రవేశపెట్టుటకు మార్గం సుగుమం అయ్యింది. 1906 లో చేయబడిన "The Pure Food and Drug Act" (ప్యూర్ ఫుడ్ అండ్ డ్రగ్ యాక్ట్ ) కల్తీ మందులను, కల్తీ పదార్థాలను ఈ చట్టం నిరోధించింది. వినియోగదారులకు అమ్మే పదార్థాలపై, మందులపై తయారీదారుల యొక్క వాస్తవ వివరాలు వారి చిరునామా ఉండాలి, అలా లేకపోతే వారిని తీవ్రంగా శిక్షించడం జరిగింది. 1906 లోనే చేయబడిన మరొక చట్టం "The Meet Inspection Act" ఈ చట్టం వలన మాంస పదార్థాలను తనిఖీ చేసే అధికారం ఫెడరల్ ప్రభుత్వానికి ఇవ్వబడింది. ఈ చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారు తీవ్రంగా శిక్షింపబడేవారు. 1910 లో "White slave act" వైట్ స్లేవ్ యాక్ట్ అను మరొక చట్టం చేయబడింది. ఈ చట్టం ప్రకారం స్త్రీలను వ్యభిచారం చేయించడానికి ఒక రాష్ట్రము నుండి మరొక రాష్ట్రానికి తరలించడం నిషేదింపబడింది. ఇవే కాకుండా బాల నేరాలు, ఎన్నికలలో అక్రమాలు, అనారోగ్యకరమైన ప్రదేశాలను నిర్మూలించడానికి అనేక చట్టాలు, కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. కార్మికుల సంక్షేమం కోసం కూడా రూజ్ వెల్ట్ ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం, అలాగే స్త్రీల యొక్క సమానత్వాన్ని గౌరవించాడు. బాల కార్మికుల యొక్క పనిగంటలను కూడా తగ్గించాడు అలాగే వారు కర్మాగారంలో చేరే వయసును పెంచడం కూడా జరిగింది. కర్మగారాలలో పని చేసే వారికి ప్రమాదాలు జరిగితే వారికి నష్టపరిహారం చెల్లించే ఏర్పాట్లను కూడా చట్టాలలో పొందుపరచడం ప్రాముఖ్యతను సంపాదించుకొన్నది. రూజ్ వెల్ట్ అభ్యుదయ శకానికి నాంది పలికాడని చెప్పవచ్చును. ఇతను అభ్యుదయవాది అని అనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. ఇతను తీసుకొచ్చిన సంస్కరణలు ఇతని చిత్తశుద్ధి నిష్పాక్షిక వైఖరిని పలువురు ప్రశంసించారు. రూజ్ వెల్ట్ ప్రారంభించిన 'సమరస విధానాన్ని' లేక 'నవ విధానం' (న్యూ డీల్) అన్న పేరుతో తరువాత వచ్చిన అమెరికా అధ్యక్షులు అనుసరించారు. Square Deal అనునది న్యూ డీల్ కు మూలం అని చెప్పవచ్చును. థియోడర్ రూజువెల్ట్ తన స్వదేశీ విధానంలో నూతన పంథాను ప్రవేశపెట్టి చరిత్రలో చిరస్మరణీయుడయ్యాడు.

## 9.4: థియోడర్ రూజ్ వెల్ట్ విదేశీ విధానం

థియోడర్ రూజ్ వెల్ట్ గొప్ప రాజకీయవేత్త సామ్రాజ్యపథంలో కాలు పెట్టిన అమెరికా ఎలాంటి విదేశాంగ విధానాన్ని గతంలో అనుసరించింది అని బాగా అర్థం చేసుకున్న వ్యక్తిగా ఉద్రేక స్వభావం ఉడుకు రక్తం కలిగిన రూజువెల్ట్ సహజంగానే జగడాల మారి స్వభావం కలవాడు. అప్పటికే అమెరికా వంట పట్టించుకున్న సామ్రాజ్యతత్వము, ఒక సైనికునిగా అతనిలో ఉన్న ధైర్య సాహసాలు నిశ్చయము, ప్రపంచ పర్యటనల వలన ఆర్జించిన రాజకీయ అవగాహన అతని విదేశాంగ విధానానికి పునాదిరాళ్లుగా ఉపయోగపడ్డాయి. రూజ్ వెల్ట్ అనుసరించిన విదేశీ విధానములో ముఖ్యంగా మూడు తరగతులుగా ఈ పద్ధతులను విభజించవచ్చును అవి:

1. బడిత కర్ర విధానము (Big Stick Policy)

2. నూతన మన్రో విధానము (New Monrvoe Doctrine)

3.మధ్యవర్తిత్వము లేక శాంతి దౌత్యము (Arbitration)

1. బడిత కర్ర విధానము (Big Stick Policy):

బడిత కర్ర విధానములో అమెరికా విదేశాంగ విధాన ప్రభావానికి విస్తరణ పద్ధతులలో బడిత కర్ర విధానము అనే ఒక పద్ధతిని అనుసరించాడు. విదేశాలలో అమెరికా సుస్థిరమైన స్థాయిని సామ్రాజ్య ఆధిపత్యాన్ని సంపాదించాలంటే సైనికంగా బలమైన దేశంగా రూపొందాలనేది రూజ్ వెల్ట్ యొక్క అభిప్రాయం, దీనిని దృష్టిలో పెట్టుకుని అతడు విదేశాంగ విధానంలో గొప్ప విజయాలను సాధించాడు.

a) పెనామా కాలువ ఆవిర్భావము

రూజ్ వెల్ట్ తన బడిత కర్ర విధానం ద్వారా సాధించిన విజయాలలో పనామా కాలువ ఆవిర్భావం మొదటి విజయమని చెప్పవచ్చు. 1850 లో జరిగిన క్లేటర్-బుక్ వార్ ఒప్పందం ప్రకారం పసిఫిక్ అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ ఒక కాలువను నిర్మించాలని నిశ్చయించబడింది. దీనినే 'పెనామా కాలువ' అని అంటారు. ఇది బ్రిటన్ తో అమెరికా చేసుకున్న ఒప్పందం. 1870లో హేస్ ఈ కాలువ పూర్తిగా అమెరికా వారి ఆధీనంలో ఉండాలని కోరడంతో గతంలోని ఒప్పందం రద్దు అయినది. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అమెరికా రక్షణార్థం కూడా ఈ కాలువను నిర్మించాలని అమెరికా దృఢంగా నిశ్చయించింది. ఈ కాలువను నిర్మించినట్లయితే అట్లాంటిక్ పసిఫిక్ తీరాలలో రక్షణ స్థావరాలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉండదు. పైగా అమెరికా తాను కొత్తగా సంపాదించిన ఫిలిప్పీన్స్, హవాయి, పోర్టోరికో దీవులకు గట్టి రక్షణ ఇవ్వాలంటే ఈ కాలువ ముఖ్యమైన పాత్ర నిర్వహించవచ్చు అని భావించారు. ఈ కాలువ సముద్రాంతర వ్యాపారానికి కూడా దోహదం చేస్తుందని దాని ప్రాధాన్యతను అంచనా వేసి గుర్తించి రూజ్ వెల్ట్ యొక్క విదేశాంగ మంత్రి అయినా జాన్ హే బ్రిటిష్ ప్రభుత్వంతో 1901 లో హే-ఫాన్స్ పోర్టో అనే సంధిని చేసుకున్నాడు. దీనివలన ఆ కాలువ యొక్క నిర్మాణమే గాకుండా పరిరక్షణకు సంబంధించిన హక్కులను కూడా బ్రిటన్ నుండి అమెరికా పొందింది. అయితే ఈ కాలువ నిర్మాణం ఎక్కడ నుండి ప్రారంభించాలనేది సమస్య అయ్యింది. 'నికారుగువ' అనే మార్గం గుండానా లేక పెనామా ద్వారానా అనేది ఎటు తేల్చుకోలేకుండా అర్థాంతరంగా నిర్మాణానికిఅంతరాయం కలిగింది. 'నికారుగువ' మార్గంలో అగ్నిపర్వతాల ప్రమాదం ఉంటుంది గనుక అమెరికా కాంగ్రెస్ పనామా మార్గాన్నే ఖరారు చేసింది. ఆనాటికే పెనామా కెనాల్ కంపెనీ అను ఫ్రెంచ్ సంస్థ ఫ్రెండ్స్ ఇంజనీర్ ఫెర్డినాండ్ డీల్ సేఫ్ నుండి పెనామా కాల్వకు సంబంధించిన హక్కులను సంపాదించింది. ఫ్రెంచ్ కంపెనీ తమ హక్కులను వదులుకోవడానికి విపరీతమైన ధనాన్ని కోరడం చేత అమెరికా ప్రత్యక్షంగా కొలంబియా ప్రభుత్వముతో హే-హెర్రన్ ఒప్పందాన్ని 1903లో కుదుర్చుకున్నది. ఈపెనామా ప్రాంతం కొలంబియాలో ఉన్నది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా కొలంబియాకు 10 మిలియన్ల డాలర్లు వెంటనే చెల్లించాలి, ఆతర్వాత సంవత్సరానికి రెండు లక్షల 50 వేల డాలర్లు చెల్లించాలి. దీనికి ప్రతిగా కొలంబియా పెనామా ప్రాంతంలో అమెరికాకు పది మైళ్ళు విస్తీర్ణం గల భూమిని ఇవ్వాలి ఫ్రెంచ్ కంపెనీ తన హక్కులను వదులుకున్నందుకు 46 మిలియన్ల డాల్లు చెల్లించడానికి కూడా ఈ ఒప్పందం జరిగింది. కొలంబియా ప్రభుత్వం నష్టపరిహారం సరిపోలేదు అనే కారణం చెప్పడం వలన వీరి మధ్య ఒప్పందం ఖరారు కాలేదు. ఈ వార్త విన్న రూజ్ వెల్ట్ ఏ విధంగానైనా సరే పనామా కాలువ నిర్మాణం జరిగి తీరాలని దృఢంగా నిశ్చయించుకొని తన వ్యూహాన్ని అమలు చేశాడు.

1903లో పెనామ రాష్ట్రం కొలంబియా పై తిరుగుబాటు చేసింది, ఈ అవకాశాన్ని ఆధారంగా చేసుకుని రూజ్ వెల్ట్ తన బడిత కర్ర విధానాన్ని ఉపయోగించి పెనామా తిరుగుబాటుకు సహాయం చేశాడు. తన సైన్యాన్ని పంపి పెనామాలోకొలంబియా సైన్యం అడుగు పెట్టకుండా చేశాడు. దానితో పెనామా స్వతంత్రాన్ని సంపాదించి రిపబ్లిక్ అయింది. దానిని రూజ్ వెల్ట్ గుర్తించి

పెనామాతో 'హే- భూనాన్ టెరిల్లా' సంధిని చేసుకున్నాడు. దీని తర్వాత పెనామా కాలువ నిర్మాణానికి అవసరమైన పది మైళ్ళ భూభాగాన్ని పెనామా నుండి పొందాడు. పెనామ రక్షణ బాధ్యతను కూడా అమెరికానే స్వీకరించింది. ఫ్రెంచ్ కంపెనీ పెనామా కాలువ నిర్మాణం నుండి కూడా తప్పు కొన్నది. 1906 లో కల్నల్ జార్జ్ వాషింగ్టన్ గోథాల్స్ యొక్క ఆధ్వర్యంలో కాలువ త్రవ్వకాలు ప్రారంభమయ్యాయి. విలియం సి గోర్గాన్ ఈ ప్రాంతంలో వున్న పసికర్ల వ్యాధిని నిర్మూలించి చక్కని అందమైన ప్రదేశంగా తయారుచేశారు. దీని నిర్మాణం కొరకు 40 కోట్ల డాలర్లు ఖర్చు అయినది. పెనామా కాల్వ నిర్మాణము చరిత్రలో ఒక గొప్ప సంఘటన. "ప్రకృతి నుండి మానవుడు సంపాదించిన మహత్తర స్వేచ్ఛ" అని జాన్ బ్రాయిస్ అనే ఆంగ్ల కవి అన్నాడు.

b) అలస్కా సరిహద్దు తగాదా పరిష్కారం:

అలస్కా, కెనడా దేశాల మధ్య సరిహద్దు స్పష్టంగా లేదు కనుక, ఈ విషయంలో తగాదా వున్నది. 1824 లో రష్యా-అమెరికా ఒప్పందం ప్రకారం కయ్యలు, అఖాతాలు, చేత పరివృతమైన. వంకరటింకర తీరరేఖ తమ సరిహద్దు అని అమెరికా వాదించినది. 1825 ఆంగ్లో-రష్యన్ సంధిప్రకారం ముఖ్యమైన రేవుపట్టణాలు కల్గిన తిన్నని సరళ తీర రేఖ తమ సరిహద్దు అని కెనడా వాదించింది. దీని వలన కెనడా-అమెరికాల మధ్య విభేధాలు పొడచూపినాయి. దీనికి తోడు అలస్కాలోని క్లోమడైన్ ప్రాంతంలో బంగారపు గనులున్నట్లు తెలిసిన వెంటనే ఈ సమస్య క్లిష్ట రూపాన్ని దాల్చింది. అయితే ఉభయ పక్షాలు ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని నిశ్చయించాయి. బ్రిటన్ కూడా ఈ సంధి సంప్రదింపులలో పాల్గొన్నది. అమెరికా తరుపున ముగ్గురు ప్రతినిధులు, కెనడాకు సంబంధించిన ముగ్గురు ప్రతినిధులు ఈ సంధి సంప్రదింపులలో పాల్గొన్నారు. మొత్తానికి ఆరుగురు సభ్యులు ఈ సమస్యను పరిష్కరించడానికి సిద్దపడ్డారు. పరిస్థితులను గ్రహించిన రూజ్ వెల్ట్ 'బడితకర్ర విధానాన్ని' ఈ సమస్యకు అన్వయించారు. అమెరికాకు అనుకూలంగా జరక్కపోతే సైనిక చర్య తీసుకుంటానని బెదిరించాడు. దాంతో బ్రిటీష్ ప్రతినిధి అమెరికాకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో సమస్య పరిష్కారమైనది. ఈ సమస్య యొక్క పరిష్కారం అమెరికాకు అనుకూలంగా జరిగింది.

c) జపాన్ వలస రాజ్యాల సమస్యలు:

1905 లో రష్యాకు జపాన్ కు యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో జపాన్ కే విజయం లభించినా జపనీస్ పాటక జనం అనేక ఇబ్బందులకు గురై అమెరికా పసిఫిక్ తీరానికి శరణార్థులై తరలి రావడం మొదలుపెట్టారు. 1906 నాటికి సుమారు డెబ్బది వేలమంది జపనీయులు అమెరికాకు వచ్చారు. అందులో ఎక్కువమంది కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు. కాలిఫోర్నియాలో బంగారు గనులున్నాయి. బంగారు గనులు విదేశీయుల పాలవుతాయని గ్రహించిన అమెరికా వారిపై కొన్ని ఆంక్షలు విధించింది. అయినా వారి సౌకర్యార్థం కొన్ని వసతుల నేర్పించింది. జపాన్ పిల్లలకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేసింది. ఈ ప్రత్యేక పాఠశాలలను జపనీయులు తమకు జరిగిన అవమానంగా భావించారు. సంఘర్షణలకు దిగాలని జపనీయులు ఆలోచించారు. వెంటనే రూజ్ వెల్ట్ జోక్యం చేసుకొని ప్రత్యేక పాఠశాలలను రద్దుచేసి, పెద్ద మనుష్యులు ఒప్పందం ద్వారా ఈ సమస్యను పరిష్కరించారు. ఈ ఒప్పందాన్ని తీసుకురావడంలో కూడా రూజ్ వెల్ట్ బడితకర్ర విధానాన్ని ఉపయోగించినట్లు తెలుస్తున్నది. 1907-1908 సంవత్సరాల మధ్య జపాన్ తన ప్రజలు వలసపోవటాన్ని నిషేధించింది. అమెరికా జపనీయలకు వ్యతిరేకంగా సాగింపబడు ఉద్యమాన్ని విరమించడానికి అంగీకరించింది.

d) యుద్ధ నౌక దౌత్యము:

జపాను వలస ప్రజల విషయంలో పరిష్కారం పెద్ద మనుష్యుల ద్వారా జరిగింది. జపాన్ కు భయపడి అమెరికా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకొని వుంటుందనే భావం జపాన్ కు కలిగి వుండవచ్చునని రూజ్ వెల్ట్ భావించాడు. దానికిఖతిగా అమెరికా యొక్క నౌకాదళ పటిష్టతను ప్రపంచానికి ముఖ్యం గా జపాన్ కు చాటి చెప్పాలని నిశ్చయించాడు. దానికి యుద్ధ నౌకా దౌత్యమును సాధనంగా తీసుకొన్నాడు. రూజ్ వెల్ట్ ఆదేశానుసారం అమెరికా నౌకాదళం 1907లో వర్జీనియా నుండి బయలుదేరి దక్షిణ అమెరికా, హవాయ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తీరం మీదుగా జపాన్ చేరింది. ఈ నౌకా దళానికి అన్ని చోట్లా ఘనమైన

స్వాగతం లభించింది. చివరకు జపనీయులు కూడా ఈ నౌకాదళ దౌత్య బృందానికి సాదర స్వాగతం పలికారు. ఈ సంధర్భంలో అమెరికా జపాన్ ల మధ్య ఒప్పందం కుదిరినది. దీనినే 'రూట్-తకాహీరా ఒప్పందం' అని పిలుస్తారు. దీని ద్వారా ఉభయ దేశాలు పరస్పరం భౌగోళిక సమగ్రతను మన్నించడానికి అంగీకరించాయి. చైనాతో స్వేచ్ఛా వ్యాపారం చేసుకోవడానికి కూడా ఈ రెండు దేశాలు ఒప్పుకొన్నాయి. ఈ నౌకాదళ విన్యాసం అనేక విమర్శలకు గురైంది. అయినప్పటికీ శాంతిని నెలకొల్పుటలో ఈ చర్య గొప్ప విజయాన్ని సాధించిందని రూజ్ వెల్ట్ అభిప్రాయపడ్డారు. సునిశితంగా పరిశీలిస్తే దీనివెనుక కూడా "బడిత కర్ర విధానం" కనబడుతుంది అని చరిత్రకారుల అభిప్రాయం.

2. నవ్యమన్రో సిద్ధాంతం (లేక) రూజ్ వెల్ట్ ఉపసిద్ధాంతం (1904):

ఈ సిద్ధాంతాన్నే "రూజ్వెల్ట్ కరోలరీ" (Roosvelt Corollary) అని పిలుస్తారు. పెనామా కాలువ నిర్మాణం తర్వాత దక్షిణ, మధ్య అమెరికాల ప్రాధాన్యత విపరీతంగా పెరిగిపోయింది. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు బాగా విస్తరించాయి. ఈ పరిణామాల వలన ఐరోపా దేశీయుల దృష్టి తప్పనిసరిగా ఈ ప్రాంతాలపై ముఖ్యంగా కరేబియన్ ప్రాంతాలపై పడుతుందని సూక్ష్మగ్రాహి అయిన రూజ్ వెల్ట్ గ్రహించాడు. పైగా అనేక ఐరోపా రాజ్యాలు లాటిన్ అమెరికా దేశాలకు రుణాలను ఇచ్చి వుండేవి. వీటిని వసూలు చేసుకోవాలనే నెపంతో వచ్చి, అమెరికా దేశ వ్యవహారాలలో జోక్యం చేసుకొనే ప్రమాదం వుందని, దీనిని నివారించడానికి రూజ్ వెల్ట్ 1904 లో మన్రో సిద్ధాంతానికి ఉప సిద్దాంతమైన 'నవ్య మన్రో సిద్దాంతం', లేక 'రూజ్ వెల్ట్ సిద్ధాంతం' లేక 'జోక్య నివారణ సిద్దాంతం' అని పిలుస్తారు.

మన్రో సిద్దాంతం "ఇతర దేశీయులు అమెరికా ఖండాలలో జోక్యం చేసుకోరాదనీ, తాము కూడా ఇతర దేశాలలో, వారి వ్యవహారాలలో జోక్యం చేసుకోము" అని ప్రకటించగా, రూజ్ వెల్ట్ "విదేశీయలు అమెరికా ఆంతరంగిక విషయాల్లో ఇతర ఐరోపా దేశాలు కనుక జోక్యం చేసుకొంటే ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా తప్పక జోక్యం చేసకొంటుందని" ప్రకటించాడు. రూజ్ వెల్ట్ యొక్క ఈ ఉప సిద్దాంతం మన్రో సిద్దాంతానికి పూర్తి విరుద్ధమైనది. దీనికి అనుగుణంగా అవసరమైనప్పుడు లాటిన్ అమెరికన్, కబెరియన్ దేశాల ఆంతరంగిక విషయాలలో రూజ్ వెల్ట్ జోక్యం చేసుకొన్నాడు. పైగా కొన్ని లాటిన్ దేశాలు ఆర్థిక భాధలకు గురైనప్పుడు వాటిని ఆదుకొనే విదేశీయుల జోక్యం లేకుండా చేశాడు. అవసరమని నమ్మితే అట్టి దేశాల బాధ్యతలను స్వీకరించి వాటి భౌగోళిక, జాతీయ సమగ్రతను పరిరక్షించాడు. రూజ్ వెల్ట్ అనుసరించిన విధానాలలో కెల్లా ఇది చాలా శక్తివంతమైన విధానమని చెప్పవచ్చును. దీనిని దృష్టిలో వుంచుకొని రూజ్ వెల్ట్ కరీబియన్, లాటిన్ అమెరికా దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకొన్నాడు.

డొమినికన్ రిపబ్లిక్ కొన్ని ఐరోపారాజ్యాల నుండి ఋణాలను తీసుకొన్నది. కానీ ఈ దేశంనకు తగినన్ని ఆర్థిక వనరులు లేకపోవడం చేత ఆ ఋణాలను తిరిగి చెల్లించే స్థితిలో ఆ దేశం లేదు. ఇదే అదనుగా ఈ దేశ వ్యవహారాలలో జోక్యంచేసుకోవడానికి కొన్ని పొరుగు దేశాలు సిద్ధంగా వుండటం చేత, డొమినికన్ రిపబ్లిక్ ఋణాలను రూజ్ వెల్ట్ తీర్చేసి విదేశీ జోక్యాన్ని నివారించెను. ఆ తర్వాత పన్నుల రూపంలో డొమినికన్ ప్రజలనుండి ఆ ధనాన్ని వసూలు చేశాడు. 1901 వ సంవత్సరంలో క్యూబా తాను అంగీకరించినస్లాట్ సవరణను ఉల్లంఘించి, 1906 లో తిరుగుబాటు చేసి అమెరికన్ లను క్యూబా నుండి వెల్లగొట్టడానికి ప్రయత్నించింది. అప్పుడు రూజ్ వెల్ట్ జోక్యం చేసుకొని నౌకాదళాన్ని పంపి తిరుగుబాటును అణచివేసి, క్యూబా 'స్లాట్ సవరణ' ను అంగీకరించేటట్లు చేశాడు. వెనుజులా లాటిన్ అమెరికా లో ఒక రాజ్యం. ఈ దేశంలో ఇంగ్లాండ్, బ్రిటన్, ఇటలీలకు చెందిన వాణిజ్యవేత్తలు అపారమైన పెట్టుబడులు పెట్టారు. ఈ పెట్టుబడి ఋణనాలను వెంటనే చెల్లించవల్సిందిగా ఐరోపా రాజ్యాలు వెనుజులా పై ఒత్తిడి తీసుకొచ్చాయి. వెనుజులా నియంత 'కాప్రియానో కాస్ట్రో' దీనికి నిరాకరించాడు. ఇంగ్లాండ్ యెక్క ప్రోత్సాహంతో జర్మనీ వెనుజులా కు చెందిన గన్ బోట్స్ ను సముద్రంలో ముంచివేసెను. దీన్ని తట్టుకోలేని కాస్ట్రో, రూజ్వెల్ట్ యొక్క మధ్యవర్థిత్వాన్ని కోరెను. రూజ్ వెల్ట్ జోక్యంతో అంతర్జాతీయ హేగ్ న్యాయస్థానం ఈ సమస్యను పరిష్కరించింది. దీనికి జర్మనీ పై ఉపయోగించిన

బడితకర్ర విధానం కారణం అని తర్వాత రూజ్ వెల్ట్ చెప్పుకొన్నాడు.

3. మధ్య వర్తిత్వము లేక శాంతి దౌత్యము (Arbitration):

ఖండాంతర రాజకీయాలలో కూడా రూజ్వెల్ట్ జోక్యం చేసుకొన్నాడు. 1904-1905 సంవత్సరాల మధ్య మంచూరియా విషయమై రష్యా-జపాన్ ల మధ్య సంఘర్షణ ప్రారంభమైనది. రూజ్ వెల్ట్ జపాన్ పై సానుభూతి వహించి వారిరువరి మధ్య పోర్ట్స్ మౌత్ సంధిని ఏర్పాటుచేశాడు. అలానే 1905 మొరాకోలో జర్మనీకి ఫ్రాన్స్ కు మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు ఫ్రెంచ్ వారి పట్ల సానుభూతి వహించి శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నించాడు. 1907 లో హేగ్ లో జరిగిన శాంతి సమావేశాన్ని ఏర్పాటుచేసింది రష్యా పాలకుడు జార్ రెండవ నికోలస్ అయినప్పటికీ, దానిని మొదటగా ప్రతిపాదించినవాడు రూజ్ వెల్ట్.

## 9.5: సంగ్రహంగా

థియోడర్ రూజ్ వెల్ట్ జీవితం, అతని వ్యక్తిత్వం మరియు ఆశయాలు ఎంతో ఉన్నతమైనవి. ఇతను బ్రతికి వున్న కాలంలో అందరూ ఇతనిని పూజించారు. మరణించిన తర్వాత అందరూ తీవ్రమైన విమర్శలు చేశారు. అమెరికాను అగ్ర రాజ్యంగా తీర్చిదిద్దడానికి రూజ్వెల్ట్ తన ఆంతరంగిక, విదేశీ విధానంలో పలు మార్గాలను అనుసరించాడు. ఇతడు తయారు చేసిన ప్రజాహిత చట్టాలు ఎంతో అదర్శమైనవి. బహుముఖ ప్రజ్ఞా శాలి అయిన రూజ్ వెల్ట్ తన బడిత కర్ర విధానం ద్వారా, నూతన మన్రో సిద్ధాంతం ద్వారా, మధ్య వర్తిత్వం చేత అమెరికాను బలవత్తరమైన దేశంగా రూపుదిద్దాడు. రూజ్వెల్ట్ అనుసరించిన కొన్ని విధానాల వలన అనేక ఇబ్బందులు ఏర్పడినప్పటికీ అమెరికాను అగ్రరాజ్యాంగా తీర్చిదిద్దటంలో ఇతడు ప్రముఖ పాత్రను నిర్వహించాడు అని అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## 9.6: పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. థియోడర్ రూజ్ వెల్ట్ కాలాన్ని “అభ్యుదయ శకం” అని ఎందుకు పిలుస్తారో తెలియజేయుము?
2. థియోడర్ రూజ్ వెల్ట్ యొక్క విదేశీ విధానంను గురించి రాయండి?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. థియోడర్ రూజ్ వెల్ట్ యొక్క జీవితమును పేర్కొని అతని ఆశయాల గురించి ఒక లఘు వ్యాఖ్య రాయుము?
2. “బడిత కర్ర” విధానం గురించి రాయుము?
3. నవ్య మన్రో సిద్ధాంతము ను గురించి విపులంగా చర్చించుము?

## 9.7: ఉపయుక్త గ్రంధాలు.


1. అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర తెలుగు అకాడమీ
2. The American Pageant- Thomas A. Bailey
3. The United States of America A History -- H.B. Parkes
4. A Short History of United States -- A. Nevins and H. Steel Commager.
5. History of the United States -- C.P. Hill.


డాక్టర్ గోవిందు సురేంద్ర

పాఠం - 10

# ఉడ్రో విల్సన్ -వర్సెయిల్స్ సంధి- 14 సూత్రములు


10.0 కోర్సు లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 ఉడ్రో విల్సన్ అంతరగిక విధానము

10.3 ఉడ్రో విల్సన్ విదేశీ విధానం

10.4 వర్సెయిల్స్ సంధి-14 సూత్రములు

10.5 సంగ్రహంగా

10.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

10.7 ఉపయుక్త గ్రంధాలు.


## 10.0: కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

ఉడ్రో విల్సన్ యొక్క జీవితమును, అతని ఆంతరంగిక, విదేశీ విధానాన్ని అవగాహన చేసుకొనవలెను.

ఉడ్రో విల్సన్ కాలంలోని వివిధ అభ్యుదయ చట్టాలను తెలుసుకొనగలగాలి.

మొదటి ప్రపంచ యుద్ధం కాలం నాటి పరిస్థితులను అంచనావేయాలి.

ఉడ్రో విల్సన్ ప్రతిపాదించిన 14 సూత్రములను గురించి తెలుసుకోవాలి.

## 10.1: పరిచయం

అమెరికా అధ్యక్షులలోనే గాకుండా ప్రపంచంలోనే పేరుమోసిన ప్రజ్ఞావంతులలో, రాజనీతజ్ఞులలో థామస్ ఉడ్రో విల్సన్ ఒకరు. డెమోక్రాట్ పార్టీ తరపున అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. వర్జీనియాలో జన్మించిన విల్సన్ చిన్నతనంలో జార్జియా, కోరోలినాలలో విద్యాభ్యాసం చేశాడు. చరిత్ర, రాజకీయ శాస్త్రాలను ఇష్టపూర్వకముగా, అభిమానంతో అధ్యయనం చేశాడు. కొంతకాలం ప్రిన్సిటన్ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షునిగా కూడా పనిచేశాడు. ఆ తర్వాత న్యూజెర్సీ గవర్నర్ అయ్యాడు. గవర్నర్ గా వున్నప్పుడే ప్రగతిశీల కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలను పొందాడు. 1912 లో జరిగిన ఎన్నికలలో హేమా హేమీలైన థియోడర్ రూజ్వెల్ట్, టాఫ్ట్, వెబ్స్, చాపిన్ లను ఓడించి అమెరికా అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. ఉడ్రో విల్సన్ మంచి భావాలు, వ్యక్తిత్వం గల వాడు. ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కలవాడు, మంచివక్త, మరియు అభ్యుదయవాదియై ''నూతన స్వేచ్ఛ'' సూత్రాన్ని అనుసరించి గొప్ప సంస్కరణలు చేశాడు. వాటిలో ప్రజాహిత సంస్కరణలు ఎంతో ముఖ్యమైనవి. నూతన స్వేచ్చను సాధించుట తన సంస్కరణల యొక్క ధ్యేయమని ప్రకటించి అనేక చట్టాలను ప్రవేశపెట్టాడు. విదేశాంగ విధానంలో శాంతి కాముకత్వాన్ని అనుసరించాడు. మత ప్రభోదకుల ప్రభావం వలన రాజకీయ ఉపన్యాసాలలో ఉత్తేజ పూర్వకమైన, భావాత్మక, హృదయ స్పందన కల్గించేటట్లు మాట్లాడేవాడు. జీవితమంటే మంచి, చెడులకు మధ్య జరిగే పోరాటమని, అయితే అంతిమ విజయం మాత్రం ధర్మానిదే అని గాఢంగా విశ్వసించేవాడు. ఇతని కాలంలోనే అమెరికా మొదటి ప్రపంచ యుద్ధంలోకి ప్రవేశించింది. ఈ యుద్ధం ముగిసిన తర్వాత విల్సన్ రూపొందించిన 14 సూత్రాల ప్రాతిపదికనే వర్సే సంధి రూపొందించుబడింది. అయితే నానాజాతి ఆవిర్భావానికి మూలకారకుడైన ఉడ్రో విల్సన్ అమెరికాను సమితి లో సభ్య దేశంగా చేర్చలేకపోయాడు. అయితే నానాజాతి సమితి సృష్టికర్తగా, చరిత్రలో అజరామరమైన కీర్తిని సంపాదించాడు.

**10.2 ఉడ్రో విల్సన్ అంతరంగిక విధానము**

డెమొక్రాటిక్ అధ్యక్షులలో ఎనిమిదవ వాడు అయిన ఉడ్రో విల్సన్ యొక్క అంతరిగిక వ్యవహారాలు ఎంతో రాజనీతజ్ఞతో కూడుకొని వుండేవి. ఆంతరంగిక, విదేశీ వ్యవహారాలలో ఎక్కువగా ఎడ్వర్డ్ ఎం. హౌస్ ను సంప్రదించేవాడు. తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే సందర్భంలో నూతన స్వేచ్ఛను సాధించుటయే తన సంస్కరణల యొక్క గమ్యమని ఉద్ఘాటించాడు. సామాన్య మానవుణ్ణి భారీ, గుత్త పెట్టుబడీదారుల నుండి కాపాడటమే తన ఏకైక ప్రధాన లక్ష్యం అని కూడా ప్రకటించాడు. ట్రస్టులపై అదుపు పెట్టి చిన్న వ్యాపారస్థులను కాపాడాలనేది అతడి లక్ష్యం. అలాగే కార్మికుల యొక్క హక్కులను గుర్తింపచేసి వారికి స్వేచ్ఛను ప్రసాదించాలనేది అతని నూతన స్వేచ్ఛా సిద్ధాంతంలోని మరొక ముఖ్యమైన అంశం. ఈ నూతన స్వేచ్ఛ అను సిద్ధాంతమునకు అనుగుణంగా విల్సన్ అనేక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అవి:

a) అండర్ వుడ్ టారిఫ్ చట్టం (1913)

b) ఫెడరల్ రిజర్వు చట్టం (1913)

c) ట్రస్టుల నియంత్రణ చట్టములు

d) అభ్యుదయ సంస్కరణలు

**అండర్ వుడ్ టారిఫ్ చట్టము (1913):**

సామాన్య మానవుని జీవితం దుర్భరం కావడానికి గల కారణాలలో అధిక ధరలు, అధిక సుంకాలు ప్రధాన కారణాలు. ఈ అధిక ధరలను నిర్ణయించే గుత్తాధిపత్య వ్యాపారస్తులు, అధిక సుంకాలు వసూలు చేసే పరిపాలనాకర్తలకు వ్యతిరేకంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రజా తిరుగుబాట్లు ఎన్ని జరిగినా పెద్దగా మార్పులు కనబడలేదు. రూజ్ వెల్ట్,టాఫ్ట్ ల కాలంలో ఈ అధిక ధరల నియంత్రణకు, అధిక సుంకాల వసూలు నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకొన్నా ఫలితం శూన్యం. అయితే ప్రజాస్వామ్యం పై అచంచల విశ్వాసమున్న విల్సన్ అన్ని వస్తువులు సామాన్య మానవునికి తక్కువ ధరలకు లభ్యం కావటం కొరకు సుంకపు రేట్లను తగ్గించడానికి నిర్ణయించుకొన్నాడు. దాని కొరకు 1913 లో 'అండర్ వుడ్ టారిఫ్ బిల్లు' ను కాంగ్రెస్ లో ప్రవేశపెట్టాడు. దిగువ సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది. కానీ సెనేట్ లో కొంతమంది స్వార్థపరులు, ఈ బిల్లు కు అడ్డం తగిలారు. దీనితో విల్సన్ ఆగ్రహంతో "సామాన్య ప్రజల సంక్షేమాన్ని చూసే ప్రతినిధులు వాషింగ్టన్ లో లేరు. దోపిడీ వర్గాల వారి ప్రయోజనాన్ని రక్షించే వర్గాల వారు మాత్రమే వున్నారు." అని అన్నారు. ఆరు నెలలు బాటు ఈ బిల్లు పై చర్చలు జరిగి చివరికి సెనేట్ అంగీకారం తో ఈ బిల్లు చట్టము గా మారినది.

**ఫెడరల్ రిజర్వు చట్టం (1913):**

అమెరికాలోని ద్రవ్య చలామణి వ్యవస్థను సంస్కరించాలని ఎప్పటి నుండో ప్రజలు కోరుతూవుండేవారు. అమెరికాలోని బ్యాంకింగ్ వ్యవస్థ అస్థవ్యస్థంగా వుండేది. ఈ బ్యాంకింగ్ వ్యవస్థను సంస్కరించడానికి విల్సన్ నేషనల్ మానటరీ కమిషన్, మరియు పూజో కమిటీ అను రెండు కమిటీలను నియమించాడు. ఈ రెండు కమిటీలలో నేషనల్ మానటరీ కమీషన్ఞధానంగా బ్యాంకింగ్ వ్యవస్థ లోని లోపాలను ఎత్తి చూపగా, పూజో కమిటీ దేశ సంపద అతి కొద్దిమంది చేతిలో కేంద్రీకృతమైనదని తెలియజేసింది. ఈ రెండు కమిటీల సిఫార్సులను దృష్టిలో వుంచుకొని ఉడ్రో విల్సన్ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి బ్యాంకింగ్ వ్యవస్థలోని మార్పుల ఆవశ్యకతను తెలియజేశాడు. విల్సన్ సూచనలను ఆధారంగా కాంగ్రెస్ ఫెడరల్ రిజర్వ్ చట్టాన్ని ప్రవేశ పెట్టింది. ఈ చట్టం లోని ప్రధాన అంశాలు:

అమెరికా సంయుక్త రాష్ట్రాలు 12 జిల్లాలు లేదా మండలాలు గా విభజింప బడ్డాయి.

ప్రతి మండలానికి ఒక ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ను స్థాపించి దేశంలోని అన్ని బ్యాంక్ లు ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ యొక్క సభ్యత్వాన్ని స్వీకరించాలి.

సభ్య బ్యాంకులు తమ వద్ద నిక్షిప్తం చేసిన సెక్యూరిటీలను ఆధారంగా చేసుకొని రిజర్వ్ ఫెడరల్ బ్యాంక్ నోట్లను జారీచేస్తుంది.

సభ్య బ్యాంకులు అసహాయ స్థితిలో వున్నప్పుడు ఫెడరల్ బ్యాంక్ ఋణాల నిచ్చి ఆదుకొంటుంది.

ఈ అంశాలన్నింటినీ క్రమబద్ధం చేయుటకు ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ బోర్డు స్థాపించబడినది. ఇందులో ఒక కార్యదర్శి, ద్రవ్య విషయాల కంపోట్రోలర్, ఐదుగురు సభ్యులు వుంటారు. వీరిని అధ్యక్షుడు 10 సంవత్సరాలబాటు నియమిస్తాడు. ఈ ఫెడరల్ రిజర్వ్ పద్ధతిని ప్రారంభంలో అనేక మంది తీవ్రంగా విమర్శించారు. కానీ క్రమంగా ఇది అందరి మన్ననలు పొందటం ప్రారంబించింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం నుండి ఈ వ్యవస్థ అమెరికా దేశాన్ని కాపాడింది.

**ట్రస్టుల నియంత్రణ:**

ట్రస్టుల యొక్క గుత్తాధిపత్యాన్ని నిర్మూలించి పూర్తిగా స్వేచ్ఛ కల్గిన పోటీ వ్యాపారాన్ని నెలకొల్పటం విల్సన్ నూతన స్వేచ్ఛ లోని ఒక సిద్ధాంతం. అంతేగాక ఇంటర్ లాబాకింగ్ డైరక్టరేట్లను అనగా ఒకే వ్యక్తి అనేక సంస్థలలో డైక్టర్ గా వుండటంను నిషేదించడం, అంతర్ రాష్ట్ర వ్యాపార కమీషన్ అధికారాలు పెంచడం, కాంబినేషన్ అనే పదానికి సరైన నిర్వచనాన్ని ఇవ్వటం, ట్రస్టుల వ్యతిరేక చట్టాలను ఉల్లంఘించిన వారిని తీవ్రంగా శిక్షించటం లాంటి వాటిని లక్ష్యాలుగా పెట్టుకొని ఉడ్రోవిల్సన్ రెండు చట్టాలను చేశాడు. అవి 1. ఫెడరల్ ట్రేడ్ కమీషన్ చట్టం 1914 2. క్లేటన్ యాంటీ ట్రస్టు చట్టం 1914. అంతర్ రాష్ట్రీయ వ్యాపారాన్ని ఫెడరల్ ట్రేడ్ కమీషన్ చట్టం తనిఖీ చేస్తుంది. స్వేచ్ఛా వ్యాపారానికి గల అడ్డంకులను తొలగించడానికి క్లేటన్ చట్టం నిర్దేశించబడింది. అమెరికా లో ఈ చట్టాన్ని "మాగ్నకార్టా ఆఫ్ లేబర్" అని పిలిచేవారు.

**అభ్యుదయ సంస్కరణలు:**

ప్రారంభం నుండి ఉడ్రో విల్సన్ అభ్యుదయ భావాలనే ప్రదర్శించాడు. ఆ భావాలను అనేక సంస్కరణలల్లో ప్రతిబింప చేశాడు. 'లాఫోలేట్ సీమన్స్ ఆక్ట్' 1915 వలన నావికులకు న్యాయమైన వేతనాలు, ఉచిత భోజన సదుపాయాలుకల్పింపబడ్డాయి. 'ఆడమ్ సన్ చట్టం' 1916 ప్రకారం రైల్వే ఉద్యోగులు 8 గంటలకంటే ఎక్కువ సమయం పనిచేయరాదని, అదనపు గంటలు పనిచేయాల్సి వస్తే అదనపు వేతనం ఇవ్వాలని ఈ చట్టం పేర్కొంటుంది. 'ఫెడరల్ ఫారం లోన్ చట్టం' 1916 ద్వారా 12 ఫెడరల్ బ్యాంక్ లను ఏర్పాటు చేశాడు. వ్యాపార సంస్థలలో చిన్న పిల్లలను కార్మికులగా నియమించడాన్ని నిషేదించడం జరిగింది. అమెరికాకు వలస వచ్చే వారి సంఖ్యాపై పరిమితులు విధించాడు. 18 వ రాజ్యాంగ సవరణ ద్వారా మధ్య నిషేదాన్ని ప్రవేశ పెట్టాడు. ఆఖరికి ప్రెసిడెంట్ ఇచ్చే విందులలో కూడా ఈ నిషేదాన్ని అమలు చేశాడు. ఉడ్రో విల్సన్ స్త్రీ సమానత్వం కొరకు పాటుబడ్డాడు. 19 వ రాజ్యాంగ సవరణ ద్వారా స్త్రీలకు ఓటు హక్కు కల్పించాడు.

## 10.3: ఉడ్రో విల్సన్ విదేశీ విధానం

సామ్రాజ్య వాదానికి బద్ధవిరోధి, శాంతి కాముకుడు మరియు మానవతావాది అయిన ఉడ్రో విల్సన్ ఎంతో ఉదాత్తమైన ఆశయాలతో విదేశాంగ విధానాన్ని అనుసరించాడు. గతంలో అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన రూజ్ వెల్ట్ యొక్క "బడిత కర్ర" విధానాన్ని, టాఫ్ట్ యొక్క "డాలర్ డిప్లొమసీ" ని కూడా గర్హించాడు. 1913 వ సంవత్సరములో అలబామా రాష్ట్రంలోని మొబైల్ వద్ద ప్రసంగిస్తూ "భౌతిక ప్రయోజనాల దృష్ట్యా విదేశీ విధానాన్ని నిర్ణయించడం ప్రమాదకరం, యుద్ధం ద్వారా ఒక అడుగు భూభాగాన్ని కూడా అమెరికా ఆక్రమించదు." దీనికి అనుగుణంగానే విల్సన్ లాటిన్ అమెరికాలోనూ, దూరప్రాశ్చం లోనూ తన విదేశాంగ విధానాన్ని రూపుదిద్దాడు. ఆయా ప్రాంతాలలో స్వార్థ ప్రయోజనం కోసం ప్రాకులాడే బ్యాంకర్లకు తన వద్దతు వుండదని కూడా ప్రకటించాడు. ఉడ్రో విల్సన్ ఎన్ని సదుద్దేశాలు ఉన్నత భావాలు కల్గి వున్నప్పటికీ, పరిస్థితుల ప్రభావం వలన తన విధానాలను మార్చుకోక తప్పలేదు. అతని కాలంలోనే మొదటి ప్రపంచ యుద్ధం రావటం వలన ఇష్టం లేకపోయినాఅంతర్జాతీయ సంక్షోభం వల్ల ఇతర దేశాల విషయాలలో జోక్యం చేసుకోక తప్పలేదు. సామ్రాజ్యవాద పథంలో పరుగుపెట్టే అమెరికా సంయుక్త రాష్ట్రాలను అదుపులో పెట్టడం మొత్తానికి విల్సన్ కు కష్ట సాధ్యమైంది.

ఉడ్రో విల్సన్ యొక్క విదేశాంగ విధానాన్ని ప్రధానంగా ఐదు భాగాలుగా విభజించవచ్చు.

1. కరేబియన్ వ్యవహారాలు
2. మెక్సికోతో సంబంధాలు
3. బ్రిటన్ తో సంబంధాలు
4. జపాన్ తో సామరస్య ధోరణి
5. మొదటి ప్రపంచ యుద్ధం లో ఆమెరికా పాత్ర

విల్సన్ కాలంనాటికి కరేబియన్ ప్రాంతంలో ఆరాచకపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులను అదుపులో పెట్టడానికి విల్సన్ తన ఆశయాలకు విరుద్దంగా సామ్రాజ్యవాద పథాన్ని అమలుపర్చవలసి వచ్చింది. ఈ కరేబియన్ లో వున్న నికరాగువా, హైతీ, శాంటా డోమాంగో, క్యూబాలలో అమెరికన్ ఆధిపత్యాన్ని స్థాపించాడు. ఆ తర్వాత వర్జిన్ దీవులను కొనుగోలు చేశాడు. నికారుగువ లో వున్న ఆమెరికన్ల యొక్క ఆస్తి పాస్తులను దోచుకోవడం ప్రారంభించారు. ఆమెరికన్ల కు నికారుగావాలో భద్రత లోపించింది. ఈ పరిస్థితులను చక్కబెట్టుకోవడానికి విల్సన్ తన విదేశాంగ కార్యదర్శియైన బ్రెయిన్ ను పంపాడు. బ్రెయిన్ 1916 లో నికరాగువా ప్రభుత్వంతో సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం నికారుగువా గుండా ఒక కాలువ త్రవ్వటకు అమెరికా అధికారాన్ని సంపాదించింది. ఈ కాలువ వెంబడి అమెరికా సైనిక స్థావరాలను ఏర్పరచడానికి అంగీకారం కుదిరింది. ఈ కాల్వను త్రవ్వడానికి హక్కులు సంపాదించి నష్టపరిహారంగా 30 లక్షల డాలర్లు అమెరికా నికారుగావా కు చెల్లించింది. పశ్చిమ ఇండియా దీవులలో గల ఒక ద్వీపం హైతీ, ఇది కాఫీ, చెరకు ప్రత్తి తోటలకు, ప్రసిద్ధి చెందినది. ఈ ప్రాంత అధ్యక్షుడు అమెరికాతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం అమెరికా సంయుక్త రాష్ట్రాల రక్షిత రాజ్యంగా మారింది. శాంటో డొమింగో పై కూడా అమెరికన్ సైన్యం సహాయంతో అధికారం దక్కించుకొన్నాడు. అలాగే క్యూబా, వర్జిన్ దీవులను కూడా అమెరికా రక్షణార్థం కొనుగోలు చేసి ఈ ప్రాంతాలపై ఆధిపత్యంను పొందగలిగాడు.

మెక్సికో తో విల్సన్ చాలా విజ్ఞత తో వ్యవహరించాడు. మెక్సికో అధ్యక్షుడు పోర్ఫోరియో డయాజ్ ప్రోత్సాహం వలన అమెరికన్ పెట్టుబడిదారులు అక్కడే స్థిరపడి మెక్సికో వ్యాపారాన్ని తమ గుత్తాధిపత్యంలోకి తీసుకొన్నారు. వీరి విధానాల వలన, ప్రభుత్వ తీరు తో విసిగి పోయిన మెక్సికో ప్రజలు తిరుగుబాటు చేసి నూతన అధ్యక్షుని గా ఫ్రాంసిస్కో మాడెరోను ఎన్నుకొంటారు. కానీ మాడెరో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతాడు. అందువలన అధికారం కొరకు దీనిని అవకాశంగా తీసుకొన్న జనరల్ హ్యూర్టా అను రెడ్ ఇండియన్ మాడెరొను హత్య చేయించి మెక్సికో కు తదుపరి అధ్యక్షుడయ్యాడు. హ్యూర్టా ప్రభుత్వాన్ని దాదాపు 35 దేశాలు గుర్తించాయి. కానీ ఉడ్రో విల్సన్ అభిప్రాయంలో హ్యూర్టా ప్రభుత్వం చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య పద్దతిలో ఏర్పడలేదని అభిప్రాయపడి దాన్ని గుర్తించలేదు. మెక్సికో లో ప్రజాస్వామ్య ఉద్యమ నాయకులైన కరంజా, విల్లా లాంటి వారికి తన మద్దతు ప్రకటించి సహాయాన్ని అందించాడు. దీనితో హ్యూర్టా ఆమెరికన్లను అనేక విధాలుగా బాధించడం మొదలుపెట్టాడు. హ్యూర్టా అమెరికా దళానికి చెందిన నావికులను నిర్బందించాడు. విల్సన్ మెక్సికో కు చెందిన వెరాక్రజ్ లో సైన్యాన్ని మోహరించాడు. శాంతికి కట్టుబడిన విల్సన్ మెక్సికో పట్ల వేచిచూసే ధోరణి ని అవలంబించాడు. హ్యూర్టా పదవీచ్యుతుడు అయ్యి కరంజా మెక్సికోకు అధ్యక్షుడు అయ్యాడు. దాంతో ఇతని ప్రభుత్వాన్ని విల్సన్ గుర్తించి వెరాక్రజ్ లో మోహరించిన సైన్యాన్ని ఉపసంహరించుకొన్నాడు.

బ్రిటన్ తోసన్నిహిత సంబంధం కొరకు విల్సన్ "టోల్స్ చట్టాన్ని" సవరించాడు. 1909 లో "Declaration of London" (లండన్ ప్రకటన) ను అనుసరించి తటస్థ రాజ్యాల హక్కులను ఉల్లంఘించడానికి బ్రిటన్ ప్రయత్నం చేసింది. దానికి విల్సన్ నిరసన ప్రకటించగా బ్రిటన్ తన తప్పును తెలుసుకొని అమెరికా కోర్కెను మన్నించింది. ఈ సంఘటన మొదటి ప్రపంచ యుద్దంనకు ముందే జరగడం వలన ఇరు దేశాల మధ్య సామరస్య వాతావరణం నెలకొన్నది. అమెరికా మొదటి ప్రపంచయుద్దంలో బ్రిటన్ వైపు మొగ్గు చూపడానికి ఇది ముఖ్యకారణం అయినది.

కాలిఫోర్నియాలో వలస వచ్చిన "జపనీయులు" భూములను కొనుగోలు చేయకూడదని కాలిఫోర్నియా రాష్ట్ర ప్రభుత్వం

ఒక చట్టాన్ని చేసింది. ఇది తమకు చాలా అవమానంగా వున్నదని ఆచట్టాన్ని ఉపసంహరించక పోతే యుద్ధం అనివార్యం అవుతుందని జపాన్ వారు హెచ్చరించడం మొదలుపెట్టారు. దీంతో సహృదులైన విల్సన్ యుద్ధానికి ఇష్ట పడకుండా తన విదేశాంగ మంత్రి అయిన బ్రెయిన్ ను కాలిఫోర్నియా పంపి ఆ చట్టంలో వున్న "జపనీయులు" అన్న పదం ను తీసివేయించి "ఆసియావాసులు ఎవ్వరూ కాలిఫోర్నియాలో భూములు కొనుగోలుచేయరాదు" అనే విధంగా మార్పించాడు. మొదటి ప్రపంచ యుద్ధంలో విల్సన్ జపాన్ తో "లాన్సింగ్-ఇషీ" సంధి చేసుకొన్నాడు.

మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికా తటస్థంగా వుంటుందనీ, విల్సన్ ప్రకటించాడు. కానీ జర్మనీ అమెరికా హక్కులను ఉల్లంఘిస్తూ అమెరికాకు చెందిన 'అరబిక్', 'ససేక్స్', 'లూసిటానియా' నావలను ధ్వంసం చేసి వాటిలోని అమెరికన్ పౌరులను బలిగొన్నది. శాంతి కాముకుడైన విల్సన్ తొందరపడక జర్మనీతో ధౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నాడు. జర్మనీ పై ప్రతీకార చర్యలు తీసుకోవాలని అమెరికన్ పౌరులు, అమెరికన్ కాంగ్రేస్ విల్సన్ మీద ఒత్తిడి తీసుకురావడంతో ఒకవైపు శాంతియుతంగానే వ్యవహరించినా మరొకవైపు 'నేషనల్ అప్రోప్రియేషన్ చట్టం', 'నేషనల్ డిఫెన్స్ చట్టం' ద్వారా యుద్ధ ప్రయత్నాలను ముమ్మరం చేశాడు. 1916 లో ఎడ్వర్డ్ హౌస్ ను ఐరోపా ఖండంనకు పంపిఇరుపక్షాలమధ్య శాంతికుదురుతుందేమో పరిశీలించమని కోరాడు. ఇరుపక్షాలు శాంతికి సిద్ధంగా లేవని ఎడ్వర్డ్ గ్రహించి విల్సన్‌కు తెలియజేశాడు. ఇంతలో జర్మనీ మెక్సికో కు పంపిన రహస్య రాయబారం 'జిమ్మేరియన్ సందేశం' బహిర్గతమైంది. దీనిలో అమెరికా ప్రాదేశిక పరిరక్షణకు వ్యతిరేకంగా కొన్ని అంశాలు వుండటం చేత అమెరికా కూడా యుద్ధానికి సంసిద్ధత తెలియజేస్తూ మిత్రరాజ్యాల తరుపున యుద్ధంలో చేరింది. "యుద్ధాన్ని అంతం చేయడానికి యుద్ధం" మరియు "ప్రజాస్వామ్య పరిరక్షణకు యుద్ధం" అనే నినాదాలుగా అమెరికా ప్రకటించుకొన్నది.

### 10.4: వర్సైయిల్స్ సంధి-14 సూత్రములు

మొదటి ప్రపంచ యుద్ధం చివరి దశలో వున్నప్పుడే, ఐరోపాలో సుస్థిర శాంతి సాధనకు విల్సన్ ఉభయ పక్షాలకు అనగా మధ్య యూరోప్ రాజ్యాలకు (Central European Powers), మిత్ర రాజ్యాలకు (Allied Powers) ఆమోద యోగ్యమైన 14 సూత్రాలను ప్రతిపాదించాడు. ఈ 14 సూత్రాల ప్రాతిపదికగానే వర్సే సంధి రూపొందించబడింది. ఈ సంధికి ఈ సూత్రాలపైననే ఆధారపడినది. ఆ 14 సూత్రాలలో ముఖ్యమైనవి:

1) ఓడిపోయిన రాజ్యాల పట్ల ఔదార్య ప్రదర్శన
2) ఆయుధ ఉత్పత్తులపై ఆంక్షలు.
3) రహస్య ఒడంబడికల లేక సంధుల రద్దు
4) స్వేచ్ఛా సముద్రయానం
5) సుస్థిర శాంతి కొరకు ఒక అంతర్జాతీయ సంస్థను నెలకొల్పుట
6) జాతీయ స్వయం నిర్ణయ సూత్రం
7) అంతర్జాతీయ వ్యాపారానికి ఉన్న అవరోధాలను తొలగించడం
8) రష్యా ప్రాంతాల నుండి మధ్య యూరోపు సైన్యాలు ఖాళీ చేయడం
9) బెల్జియం దేశాన్ని పునరుద్ధరించడం
10) సముద్ర మార్గ ప్రవేశ హక్కులతో కూడిన పోలాండ్ స్థాపన
11) టర్కీ ప్రాదేశిక సమగ్రతను కాపాడటం
12) సెర్బియా, మాంట్ నీగ్రో, రుమేనియా, ఫ్రాన్స్ దేశాలనుండి శత్రు సైనికులను ఖాళీ చేయడం.
13) వలసలకు సంబంధించిన వ్యవహారాలను నిష్పాక్షికంగా పరిష్కరించడం
14) వివిధ దేశాల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించడం

ఈ 14 సూత్రాల యొక్క ఆమోదాన్ని పరాజిత దేశాలు విజేత రాజ్యాలకే అప్పగించాయి. వీటి ప్రాతిపదికగా ఏర్పాటు చేసిన వర్సే సంధిలో విల్సన్ స్వయంగా పాల్గొన్నాడు. కానీ వాస్తవిక ఆచరణలో విజేత రాజ్యాల వారి పగసాధింపు ధోరణి వలన 14 సూత్రాలు విజయవంతం కాలేదు. "14 Points became 14 disappointments" అని కొందరి అభిప్రాయం. అమెరికాలో రిపబ్లికన్లు 14 సూత్రాలను "Fourteen Commandments of good Almighty Wilson" అని అవహేళన చేశారు. 14 సూత్రాలు పూర్తిగా ఐరోపా రాజ్యాల మన్నన పొందలేక పోయినా వర్సే సంధిలో గణనీయమైన విజయాన్ని సాధించాయి. దానికి కొన్ని చక్కని ఉదాహరణలను పేర్కొనవచ్చును.

1) వర్సే సంధిలో ఫ్రెంచి అధ్యక్షుడు క్లెమెంసో తన దేశం యొక్క భద్రత కొరకు జర్మనీలోని రైను నది ప్రాంతాన్ని "Buffer state" గా చేయడానికి ప్రయత్నించాడు. కానీ విల్సన్ యొక్క ప్రోద్భలంతో దానిని "ని సైనిక మండలం" గా ప్రకటించాడు.

2) జర్మనీ వలసలను స్వాధీనం చేసుకోవాలని బ్రిటన్, ఫ్రాన్స్ లు ప్రయత్నించగా వాటిని అధిష్ట ప్రాంతాలుగా ప్రకటించాడు.

3) అన్నింటికంటే మించి తన మానసిక శిశువు "నానాజాతి సమితిని" వర్సే సంధిలో భాగంగా చేశాడు.

ఈ 14 సూత్రాలు పూర్తిగా ఐరోపా రాజ్యాల వారి మన్ననలను పొందలేక పోయినా గణనీయమైన విజయాలు సాధించినవి. విల్సన్ సూత్రాలు పూర్తిగా విస్మరింపబడలేదు. అమెరికన్ సెనేట్ లో అధిక సంఖ్యాకులు ఈ సమితిలో అమెరికా చేరటం పట్ల వ్యతిరేకతను ప్రదర్శించారు. అందుచేత అమెరికా నానాజాతి సమితిలో సభ్యత్వాన్ని స్వీకరించలేదు. సుస్థిర శాంతికొరకు అమెరికా వాషింగ్టన్ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసింది. మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికా ప్రవేశించడంతో అంతర్జాతీయ రాజకీయాలలో తుల్య ప్రాబల్యం వలన తారుమారైనది. అమెరికా అగ్ర రాజ్యంగా ఆవిర్భవించినది.

## 10.5: సంగ్రహంగా

ఉడ్రో విల్సన్ కాలంలో అభ్యుదయ శకం ఉన్నత స్థాయికి చేరింది. ప్రజా క్షేమం కోసం అనేక సంస్కరణలు చేశాడు. కానీ మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో అభ్యుదయ శకం అంతరించింది. ఉడ్రో విల్సన్ విశాల హృదయంతో, మానవతా దృక్పథం తో అనేక సంస్కరణలను చేయటం వలన అతని కాలంలో అభ్యుదయ శకం పరాకాష్ట అందుకొన్నది. అతడు తన జీవితాంతం ప్రజాస్వామ్య సిద్ధాంతాలకే కట్టుబడ్డాడు. ట్రస్టుల యొక్క ప్రాబల్యాన్ని నిరోధించాడు. ఉద్యోగులు, రాజకీయనాయకులు, ప్రజా క్షేమం కోసమే పాటు పడే వ్యవస్థను స్థాపించటం ద్వారా నిర్విరామంగా కృషి చేశారు. టారిఫ్ లను తగ్గించి, ద్రవ్య చలామణి ని క్రమబద్ధం చేశాడు. తన సంస్కరణల ద్వారా ఆశించిన "నూతన స్వేచ్ఛను" వాస్తవం చేశాడు. కానీ ఇంతటి ఉదాత్తుడు, శాంతికాముకుడైన విల్సన్ పాలనాకాలంలోనే మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనది. దాని ఫలితంగా అభ్యుదయ శకం ముగిసింది. ఉడ్రో విల్సన్ అనుసరించిన అంతరగిక విధానమే అమెరికా యొక్క ఆదర్శవంతమైన, నీతి బద్ధమైన, ఆర్థిక, సామాజిక సూత్రాలకు పునాదిగా భాసించింది.

విదేశాంగ విధానంలో ఉడ్రోవిల్సన్ శాంతి కాముక విధానాన్ని అనుసరించాడు. కానీ ఆచారంలోనికి వచ్చేసరికి పరిస్థితుల ప్రాబల్యం వల్ల తన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రవర్తించక తప్పలేదు. మొదటి ప్రపంచ యుద్ధంలో మొదట తటస్థ వైఖరి అనుసరించినప్పటికీ, జర్మనీ దూరాగతాల వలన యుద్ధం లోనికి దిగవలసి వచ్చింది. యుద్ధాన్ని అంతం చేయడానికి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి అమెరికా యుద్ధంలోనికి ప్రవేశిస్తుందని విల్సన్ ప్రకటించాడు. విల్సన్ 14 సూత్రాలపైనే వర్సై సంధి ఆధారపడివున్నది. 14 సూత్రాలు పూర్తిగా ఐరోపా రాజ్యాలవారి మన్నన పొందకపోయినా గణనీయమైన విజయాలను సాధించినవి. విల్సన్ శాంతి కాముకత్వాన్ని అమెరికన్లు వెనువెంటనే గ్రహించక పోయినా క్రమంగా అర్థం చేసుకొన్నారు. వాషింగ్టన్ సమావేశం, కెల్లాగ్ బ్రియాండ్ ఒప్పందాలు విల్సన్ సూత్రాల ప్రతిబింబాలు.

**10.6: పరీక్ష నమూనా ప్రశ్నలు**

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. ఉడ్రో విల్సన్ యొక్క ఆంతరంగిక విధానాన్ని వర్ణింపుము?

2. విల్సన్ యొక్క విదేశాంగ విధానాన్ని గూర్చి వ్రాయుము?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. ఉడ్రో విల్సన్ యొక్క సంస్కరణలను పేర్కొని, అభ్యుదయ చట్టాలను గురించి రాయుము?

2. విల్సన్ 14 సూత్రాలను గురించి రాయుము ?

**10.7: ఉపయుక్త గ్రంథాలు.**

1. అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర తెలుగు అకాడమీ
2. The American Pageant- Thomas A. Bailey
3. The United States of America A History -- H.B. Parkes
4. A Short History of United States -- A. Nevins and H. Steel Commager.
5. History of the United States -- C.P. Hill.

డాక్టర్ గోవిందు సురేంద్ర

పాఠం-11

# అమెరికా సాధారణ స్థితి కాలము-రెండవ ప్రపంచ యుద్ధము

11.0 కోర్సు లక్ష్యాలు

11.1 పరిచయం

11.2 రిపబ్లికన్ ప్రభుత్వము-హార్డింజ్

11.3 ఫ్రాంక్లి డిలానో రూజ్ వెల్ట్ నవ విధానం

11.4 రెండవ ప్రపంచ యుద్ధం - అమెరికా పాత్ర

11.5 అట్లాంటిక్ చార్టర్ తదుపరి సమావేశాలు

11.6 సంగ్రహంగా

11.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

11.8 ఉపయుక్త గ్రంధాలు.

## 11.0: కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో రిపబ్లికన్ అధ్యక్షుల పరిపాలనను తెలుసుకొనగలగాలి.

హార్డింజ్ యొక్క పాలనా విశేషాలను అంచనా వేయగలగాలి.

ఫ్రాంక్లి డిలానో రూజ్వెల్ట్ యొక్క విధానాలను అంచనా వేయగలగాలి.

రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా నిర్వహించిన పాత్రను తెలుసుకొనగలగాలి.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన శాంతి సమావేశాలలో అమెరికా పాత్రను అర్థం చేసుకోవాలి.

## 11.1: పరిచయం

1921-1933 సంవత్సరాల మధ్య కాలాన్ని అమెరికా చరిత్రలో సాధారణ కాలము అని పిలుస్తారు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో అమెరికా ఆంతరంగిక విషయాలలో ప్రగతిని సాధించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికన్లు అనేక చేదు అనుభవాలను చవిచూశారు. ఈ కాలంలో రిపబ్లికన్ పార్టీకి చెందిన ముగ్గురు అధ్యక్షులు పరిపాలించారు. వారిలో జి. హార్డింజ్ 1921-1923 వరకు పరిపాలించాడు. వీరి పరిపాలనా కాలంలో ఏకాంతవాస విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్నది. అందుకనే నానాజాతి సమితిలో అమెరికా సభ్యత్వంను స్వీకరించలేదు. అయితే క్రమంగా ఈ ఏకాంత విధానానికి స్వస్తి చెప్పవలసి వచ్చింది. విల్సన్ శాంతి కాముకత్వ విధానాన్ని ఆశ్రయించవల్సి వచ్చింది. ఆర్థిక దుస్థితికి గురైన అమెరికాను తన "నవ విధానం" ద్వారా పునరుజ్జీవింప చేసి అమెరికాను అగ్రరాజ్యంగా తీర్చిదిద్దినవాడు ఫ్రాంక్లి డిలానో రూజ్ వెల్ట్. ఇతడు 1933 నుండి 1945 వరకు నాలుగు సార్లు అమెరికా అధ్యక్షునిగా ఎన్నిక అయ్యాడు. రూజ్వెల్ట్ అనుసరించిన నవవిధానం సామ్యవాద బద్ధమైనదని కొందరి వాదన. కానీ సునిశితంగా పరిశీలిస్తే పెట్టుబడి దారీ వ్యవస్థ యొక్క పునరుద్ధరణ దీని ఏకైక లక్ష్యం. 1941 లో జపాన్ పెరల్ హార్బర్ పై దాడి చేయడంతో రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల పక్షాన అమెరికా పాల్గొన్నది. అమెరికా ఎఫ్. డి. రూజ్ వెల్ట్ నాయకత్వంలో రెండవ ప్రపంచ యుద్ధంలో శక్తి వంతమైన పాత్ర నిర్వహించింది. యుద్ధ విజయం తర్వాత అమెరికా అధ్యక్షుని కృషి వలన ఐక్య రాజ్యసమితి స్థాపించబడినది.

**11 .2: రిపబ్లికన్ ప్రభుత్వము-హార్డింజ్**

ఉడ్రో విల్సన్ రూపొందించిన 14 సూత్రాల అమలు మరియు నానాజాతి సమితిలో అమెరికా చేరుట మొదలగు అంశాలను రిపబ్లిక్ పార్టీకి చెందిన ముఖ్యనాయకులు తీవ్రంగా వ్యతిరేకించి, అమెరికాను అందులో భాగస్వామ్యం కానివ్వకుండా చేసి 1920 లో జరిగిన ఎన్నికలలో డెమోక్రాట్లను ఓడించి అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి హార్డింజ్ విజేత అయ్యాడు. హార్డింజ్ అమెరికాలోని ఓహైయో రాష్ట్రానికి చెందిన వ్యక్తి. వార్తా పత్రికా సంపాదకునిగా జీవితాన్ని ప్రారంభించాడు. గొప్ప వ్యక్తిత్వము, విజ్ఞత, చిత్త శుద్ధి, శక్తిసామర్థ్యాలు, ఇతనిలో లోపించాయి. కానీ ఇతనిలో సహృదయత మెండుగా వుండేది. అతడు సెనేటర్ గా వున్నప్పుడు అమెరికా పరిస్థితిని గూర్చి చెప్పిన మాటలు నిజంగా చిరస్మరణీయమైనవి. హార్డింజ్ లో అందర్నీ నమ్మే స్వభావం వున్నది. కొందరు స్వార్థపరులు, అవినీతి పరులు దానిని అవకాశంగా చేసుకొని స్వార్థ ప్రయోజనాలను తీర్చుకొన్నాడు. దానివలన అతనికి ఎనలేని అపఖ్యాతి సంప్రాప్తించినది.

అతణ్ణి అపఖ్యాతి చేసిన వారిలో వెటరన్ బ్యూరో అధ్యక్షుడు ఛార్లెస్ ఆర్ ఫోర్బేస్. ఇతడు 20 కోట్ల డాలర్లు స్వాహా చేశాడు. అల్బర్ బిపాల్ అను ఇంటీరియర్ కార్యదర్శి చమురు విలువలను రహస్యంగా ఇచ్చి దానికి ప్రతిగా 3 లక్షల 60 వేల డాలర్లు లంచం పుచ్చుకొన్నాడు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత Eschcummins చట్టం ద్వారా రైల్వేలను, నౌకలను ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు అప్పగించాడు. నౌకా నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రైవేట్ వ్యక్తులకు ఋణాలను మంజూరు చేశాడు. ఈ ప్రైవేట్ నౌకా వాణిజ్య వ్యాపార రంగం వలన ఆశించినంత లాభాలను పొందలేక ప్రభుత్వం పొందలేక పోయింది. అటార్నీ జనరల్ హారీడా ఘర్టీ అను వ్యక్తి కూడా అవినీతి మార్గం అనుసరించాడు. ఇతని కార్యదర్శులలో ఛార్లస్ ఇవాన్స్, హెర్బర్ హూవర్, ఆండ్రూ మెలాన్ అను సమర్థులైన వారు వుండేవారు. ఇతని కాలంలోనే జర్మనీతో సంధి, వాషింగ్ టన్ సమావేశం (1921) జరిగాయి. ఇతని కాలంలోనే పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు సుంకాల రేట్లు అధికం చేయాలనికోరారు తత్ఫలితంగా హార్డింగ్ కాలంలో 1913 లో చేసిన అండర్ వుడ్ టారిఫ్ చట్టం స్థానంలో 1922 లో ఫోర్ డిమో కుంబర్ టారిఫ్ చట్టం చేయబడింది. 1923 లో హార్డింజ్ అకాల మరణం చెందటం వలన అభిశంసన నుండి తప్పించుకొన్నాడు.

**11 .3: ఫ్రాంక్లి డిలానో రూజ్ వెల్ట్ నవ విధానం**

ఆర్థిక దుస్థితికి గురైన అమెరికాను తన "నవ విధానం" (New Deal) అను సిద్ధాంతంతో తిరిగి అమెరికాను అగ్రరాజ్యంగా తీర్చిదిద్దినవాడు ఫ్రాంక్లి డిలానో రూజ్ వెల్ట్. రూజ్ వెల్ట్ న్యూయార్క్‌లో జన్మించాడు. 1932 లో జరిగిన ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీ తరుపున అమెరికా అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. వ్యవసాయక, పారిశ్రామిక రంగాలు తీవ్రమైన ఆర్థిక దుస్థితికి లోనైన పరిస్థితులలో వాటిని అధిగమించేందుకు రూజ్వెల్ట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక విధానన్నే "నవవిధానం" అని అంటారు. అనేక చర్యల ద్వారా ముఖ్యంగా మూడు R ల ద్వారా అంటే Recovery, Relief, Reform కోలుకొనుట, ఉపశమనం, సంస్కరణల ద్వారా అంతర్గతమైన స్థిరత్వాన్ని కల్గించాడు. ద్రవ్య బ్యాంకింగ్ సమస్యలను పరిష్కరించాడు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఉపశమన చర్యలు తీసుకొన్నాడు. పరిశ్రమలను, కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాడు. అతడు తీసుకొన్న అభివృద్ధి పథకాలలో టెన్నిసీలోయ అభివృద్ధి పథకం చాలా ముఖ్యమైనది. రూజ్వెల్ట్ తన విదేశాంగ విధానంలో "మంచి పొరుగు" అనే సిద్ధాంతాన్ని అవలంబించాడు. సోవియట్ యూనియన్ ను గుర్తించాడు. ప్రపంచానికి ఫాసిస్టు, నాజీ శక్తులవలన మరొక యుద్ధం ఎదురయ్యే సూచనలు కనిపించాయి. దానికి రూజ్వెల్ట్ తటస్థ శాసనాలు చేశాడు. కానీ 1941 లో జపాన్ దేశం అమెరికాకు చెందిన పెరల్ హార్బర్ పై దాడి చేయడంతో, అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల పక్షాన పాల్గొనడం జరిగింది. అమెరికా రూజ్వెల్ట్ నాయకత్వాన రెండవ ప్రపంచ యుద్ధంలో శక్తివంతమైన పాత్ర నిర్వహించింది. అనేక యుద్ధ రంగాలలో మిత్ర రాజ్యాల సైన్యానికి బాసటగా నిల్చి మిత్ర రాజ్యాలు విజయం సాధించడానికి తోడ్పడింది. అంతేగాక రూజ్వెల్ట్ ఐక్య రాజ్య సమితి స్థాపనకు కృషి చేశాడు.

నవ విధానం (New Deal):

నవ విధానం ఆశించిన ఫలితాలను సాధించలేదు అనటంలో సత్యమున్నప్పటికీ ఆర్థికమాంధ్యం వల్ల నిరాశా, నిస్పృహలతో కొట్టుమిట్టులాడుచున్న ఆమెరికన్లలో నూతన చైతన్యాన్ని చిగురింపచేసినవాడు ఎఫ్. డి. రూజ్వెల్ట్. ఈ విధానాన్ని విజయవంతం చేయుటకు తన కార్యదర్శులలో కొంతమందిని అలాగే రిపబ్లిక్ పార్టీకి చెందిన వారిని కూడా కొంతమందిని నియమించుకొన్నాడు. సూక్ష్మంగా పరిశీలిస్తే కార్మికులను, పెట్టుబడిదారుల యొక్క కబంధ హస్తాల నుండి కాపాడాడు. ఈ నవ విధానం వలన ఒకవిధంగా అన్ని వర్గాల వారి శ్రేయస్సును కాపాడింది. ఈ విధానంలో ముఖ్యంగా టెన్నిస్ లోయ అభివృద్ధి పథకం పథకం మహొజ్వలమైనది. నవ విధానం యొక్క జయాప జయాల పట్ల వివిధ రకాలైన అభిప్రాయాలు వెలిబుచ్చబడినవి. ఏదిఏమైనా రూజ్వెల్ట్ తాను ఆలోచించిన రీతిలో సంస్కరణలు చేశాడు. ముఖ్యంగా ఆర్థికమాంద్యం పై పోరాటం సాగించాడు. అతడి ఆత్మ విశ్వాసం, అభ్యుదయం, ప్రజా సంక్షేమం అనితర సాధ్యాలు. నవ విధాన విమర్శకులు దీన్ని చాలామంది విమర్శించారు. నవ విధానం దుర్ వ్యయానికి, అసమర్థతకు, అయోమయానికి పరస్వర విరుద్దాలకు ఒక ప్రతీక అని రూజ్వెల్ట్ ప్రత్యర్థులు భావించారు. మరికొందరు విమర్శకులు ఉన్మాదులైన కొందరు కాలేజీ ప్రొఫెసర్లు, కమ్యూనిస్టు భావ ప్రేరేపితులై రూపొందించిన విధానమని ఘాటుగా విమర్శించారు. హీరెస్ట్ వార్తా పత్రికలు రూజ్వెల్ట్ నవ విధానాన్ని ఎగతాళి చేశారు. సనాతనవాదులు రూజ్వెల్ట్ యూదు పక్షపాతియని విమర్శించారు. అతడు యువకులైన యూదు వామపక్షీయులను చేరదీశాడని వారి ఆరోపణ. రూజ్వెల్ట్ యొక్క నవ విధానం అతని దుడుకు నాయకత్వానికి ప్రతీక అని కొందరు విమర్శించారు. ఆర్థిక మాంద్యాన్ని నవ్యవిధానం ఏరకంగానూ అధిగమించలేక పోయిందని మరొక ఆరోపణ.

నవ విధానం వల్ల అన్ని రంగాలలో దుబారా ఎక్కువైందని కొందరి విశ్వాసం. నిరుద్యోగ నిర్మూలన అనుకొన్న ఫలితాలను సాధించలేకపోయింది. నవ విధానం వలన వర్గ సంఘర్షణలు ఉత్పన్నమయ్యాయి. ప్రైవేట్ వ్యాపారం పై విధించిన ఆంక్షలవల్ల, కార్మిక సంక్షేమం కోసం చేసిన సౌకర్యాలవల్ల వ్యాపార రంగంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందని చాలా మంది భావించారు. అభ్యుదయ వాదులు రూజ్వెల్ట్ విధానంలో అభ్యుదయం తక్కువైందని విమర్శిస్తే, సనాతన వాదులు రూజ్వెల్ట్‌ను తీవ్ర సామ్యవాదిగా ముద్రవేశారు. రూజ్ వెల్ట్ శాంతి కాముకుడు కావడం చేత అతని విదేశాంగ విధానంలో శాంతి, మంచి పొరుగు విధానాన్ని అనుసరించాడు. హైయితీ లో వున్న అమెరికన్ సేనలను ఉపసంహరించుకొన్నాడు. క్యూబాలోని విప్లవంలో జోక్యం చేసుకోలేదు, పనామా, శాంటా డొమింగో లలో తనకున్న ప్రత్యేక హక్కులను వదులుకొన్నది. మెక్సికోలో వున్న చమురు గనుల జాతీయం వలన అమెరికాకు తీవ్ర నష్టం వాటిల్లినా మెక్సికోతో సంబంధాలు నెలకొల్పాడు.

## 11 .4: రెండవ ప్రపంచ యుద్ధం - అమెరికా పాత్ర

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా ఖండాన్ని ఆర్థిక మాంధ్యం ఆవరించింది. దీని ఫలితంగా ఐరోపా ఖండంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పతనం చెందాయి. ఇటలీ, జర్మనీ, జపాన్, అక్ష రాజ్యాలుగా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా మిత్ర రాజ్యాలుగా, ఈ మిత్ర రాజ్యాలకు అమెరికా సంయుక్త రాష్ట్రాలు మద్దతు లభించడం తో విజయం మిత్రరాజ్యాలకే వరించింది. జపాన్ దాని మిత్ర దేశాల ఓటమితో రెండో ప్రపంచ యుద్ధం 1945 వ సంవత్సరంలో ముగిసింది. డిసెంబర్ 8,1941 వ సంవత్సరములో జపాన్ పెరల్ హార్బర్ పై దాడి చేసింది. అంతవరకు తటస్థంగా ఉన్న అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటన్, ఫ్రాన్స్, వాటి మిత్ర దేశాల తరుపున ప్రవేశించింది. అమెరికా రంగ ప్రవేశంతో యుద్ధ ఫలితం బ్రిటన్, ఫ్రాన్స్, పక్షానికి చేరువైంది. రొక్క మిచ్చి సరుకును కొనిపోవు సూత్రాలను అమెరికా ప్రవేశపెట్టింది. బ్రిటన్ కు శతఘ్ని నౌకాలను పంపి యుద్ధ సన్నాహాలను చేసి అణుయుద్ధం వారసత్వంగా మిగిల్చింది. యుద్ధంలో అమెరికా ప్రవేశించగానే అమెరికా అంతర్గత ఉత్పత్తిని ద్విగుణీకృతం చేసింది. అలానే యుద్ధోత్పత్తులను అధికంగా సాధించింది. పెరల్ హార్బర్ పై రెండోసారి దాడికి జపాన్ ప్రయత్నించడంతో "మిడ్ వే" యుద్ధంలో తిరిగి అమెరికా చేతిలో జపాన్ ఓడిపోయింది. ఆ తర్వాత అమెరికన్ నౌకాదళం "గాడల్ కెనాల్" వద్ద

జపాన్ పై మరొక్కసారి విజయాన్ని సాధించింది. అమెరికా వరుస విజయాలతో పసిఫిక్ సముద్రం పై జపాన్ నావికా ప్రాబల్యాన్ని నిర్మూలించారు.

అక్షరాజ్యాలలో ప్రముఖ రాజ్యాలు ఆయున ఇటలీ, జర్మనీలు ఓడిపోయి లొంగిపోయినప్పటికీ మొండితనంతో జపాన్ పసిఫిక్ యుద్ధరంగంలో యుద్ధం కొనసాగిస్తూ వున్నది. జపాన్ కు తుది హెచ్చరికలు జారీ చేసినా, అణ్వస్త్ర ప్రయోగాలు జరుపుతామని బెదిరించినా జపాన్ వెనక్కు తగ్గలేదు. మొట్ట మొదటగా అణుబాంబును తయారు చేసిన ఘనత అమెరికాకు దక్కుతుంది. 1945 ఆగస్టు 6 వ తేదీన జపాన్ లోని హీరోషిమాపై అమెరికా అణుబాంబును ప్రయోగించింది. దీనివలన 18 లక్షల మంది జాడ తెలియకుండా పోయింది. సుమారు 70 వేల మంది మరణించారు. కొన్ని వందలమంది అంగ వైకల్యం, మానసిక జబ్బులతో క్రుంగిపోయారు. తిరిగి ఆగస్టు 9 వ తేదీన నాగసాకి పై రెండవ అణు బాంబును ప్రయోగించింది. దీనితో సుమారు 80 వేల మంది దాకా మరణించి వుండవచ్చునని ఒక కథనం, దీనితో జపాన్ తప్పనిసరి పరిస్థితుల్లో లొంగక తప్పలేదు.

## 11.5: అట్లాంటిక్ చార్టర్ తదుపరి సమావేశాలు

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతూవున్నప్పుడే ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకై ఒక పథకాన్ని యోచించడం జరిగింది. 1914 ఆగస్టు నెలలో అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్ట్, బ్రిటిష్ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ ఇరువురూ అట్లాంటిక్ సముద్రంలో న్యూ ఫౌండ్ లాండ్ రేవు ప్రాంతంలో ఒక ఓడ మీదసమావేశమైనారు. ఈ సమావేశ ఫలితమే అట్లాంటిక్ ప్రకటనా పత్రం. వారివురూ సంతకాలు చేసిన ఈ అట్లాంటిక్ ప్రకటనలో ఏకాభిప్రాయం కుదిరిన ఎనిమిది అంశాలు పేర్కొనబడ్డాయి. ఇవి ప్రాదేశిక దురాక్రమణ చేయకుండా ఉండడం, అంతర్జాతీయ సరిహద్దులను ప్రజాభిప్రాయానుసారం పునర్వ్యవస్థీకరించడం, ప్రభుత్వాన్ని ఏర్పరచు కోవడంలో ప్రజా నిర్ణయ సూత్రాన్ని ధ్రువపరచడం, అంతర్జాతీయ సహకార ధోరణిలో దేశాల ఆర్థిక ప్రగతిని సాధించడం, కార్మికుల స్థితిగతులను మెరుగుపరచడం, యుద్ధ భయాన్ని తొలగించి శాంతి పూరిత వాతావరణాన్ని సృష్టించడం, లేమి పేదరికాల నుంచి విమోచన సాధించడం, సముద్రయాన విషయాలలో దేశాలన్నింటికీ సమాన హక్కును కలిగించడం, నిరాయుధీకరణను సాధించడం, 1942 సంవత్సర ప్రారంభం నాటికి 26 దేశాలు అట్లాంటిక్ ప్రకటనా పత్రాన్ని ఆమోదిస్తూ ఒక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశాయి.

వాషింగ్టన్ డంబార్డన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశం ఐక్యరాజ్య సమితి చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం. ఎందుకంటే ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ప్రకటన పత్రం ముసాయిదా ప్రతిని తయారుచేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న వారు అమెరికా, బ్రిటన్, రష్యాల ప్రతినిధులు. భవిష్యత్ లో యుద్ధాల నివారణకై పదకొండు మంది సభ్యులతో కూడిన ఒక భద్రతా మండలిని ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా అంగీకరించడం కూడా జరిగింది. ఫిబ్రవరి 1945 లో రష్యా లోని క్రిమియాలో ఉన్న యాల్టాలో జరిగిన సమావేశంలో అగ్రనాయకులు ముగ్గురూ కలుసుకొని ప్రపంచ శాంతి పరిరక్షణకై ఒక అంతర్జాతీయ సంస్థను ఏర్పాటు చేయాలని అంగీకరించారు. ఈ సమావేశం అంతకు ముందు జరిగిన మాస్కో సమావేశం కన్నా భిన్నమైనది. జర్మనీని నాలుగు మండలాలుగా విభజించి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా ల ఆధీనంలో వుంచాలని తీర్మానం చేశారు. అలాగే జర్మన్ దాడులవలన నష్టపోయిన దేశాలకు నష్టపరిహారం చెల్లించాలి. జర్మనీ కబంధ హస్తాల నుండి విముక్తి పొందిన అక్ష రాజ్యాలలో తిరిగి ప్రజా స్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలి. పోలాండ్ పోగొట్టుకొన్న తూర్పు ప్రాంతాలకు పరిహారంగా జర్మనీలోని కొంత భాగాన్ని ఇవ్వాలి. ఇవన్నీ అమలు జరుపుటకు యుద్ధ దేశాలలో శాంతిని నెలకొల్పుటకు ఒక బలమైన సంస్థ అవసరమనీ, అట్టి ఐక్యరాజ్య సంస్థకు రాజ్యంగాన్ని తయారు చేయడానికై అమెరికాలో ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పరచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిర్ణయానుసారం, శాన్ ఫ్రాన్సిస్కోలో 1945 ఏప్రియల్ 25 నుంచి, జూన్ 26 వరకు ఒక అంతర్జాతీయ సమావేశం జరిగింది. 51 దేశాల ప్రతినిధులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. క్షుణ్ణంగా చర్చించిన తరువాత మూడింట రెండొంతుల మెజారిటీ ఆమోదంపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అంతర్జాతీయ వ్యవహారాలలో అగ్రదేశాల ప్రముఖ పాత్రను గుర్తించాల్సిన ఆవశ్యకతపై చర్చిల్, స్టాలిన్, రూజ్వెల్టు ముగ్గురూ అంగీకారానికి వచ్చారు. 'వీటో' అధికార

విషయమై, తీవ్ర విమర్శ వచ్చింది. ఒకదశలో సమావేశం విఫలమౌతుందా అని అన్పించింది. అదృష్టవశాత్తూ, అంగీకారం కుదిరి ఐక్యరాజ్య సమితి పత్రాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

## 11 .6: సంగ్రహంగా

ఆమెరికాలో రిపబ్లికన్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదట్లో ప్రైవేట్ రంగం కు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వలన తీవ్రమైన సమస్యలు, ఆర్థిక మాంధ్యం ఉత్పన్నమైనాయి. హార్డింజ్ అమెరికాలోని ఓహైయో రాష్ట్రానికి చెందిన వ్యక్తి. వార్తా పత్రికా సంపాదకునిగా జీవితాన్ని ప్రారంభించాడు. గొప్ప వ్యక్తిత్వము, విజ్ఞత, చిత్త శుద్ధి, శక్తిసామర్థ్యాలు, ఇతనిలో లోపించాయి. రూజ్వెల్ట్ తన విదేశాంగ విధానంలో "మంచి పొరుగు" అనే సిద్ధాంతాన్ని అవలంబించాడు. రూజ్వెల్ట్ యొక్క నవ విధానం అతని దుడుకు నాయకత్వానికి ప్రతీక అని కొందరు విమర్శించారు. ఆర్థిక మాంద్యాన్ని నవ్యవిధానం ఏరకంగానూ అధిగమించలేక పోయిందని మరొక ఆరోపణ.

రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా భాద్యత గల పాత్ర నిర్వహించింది అని చెప్పడంలో సందేహం లేదు. యుద్ధ ప్రారంభంలో తటస్థంగా వున్నప్పటికీ అమెరికా ను బలవంతంగా ఈ యుద్ధం వైపు అక్ష రాజ్యాలు రెచ్చగొట్టాయి. దానితో మిత్ర రాజ్యాలకు అమెరికా యుద్ధపరంగా సహాయం చేయవలసి వచ్చింది. యుద్ధం జరిగే సమయంలోనే విశ్వ శాంతి కోసం టెహరాన్, పాట్స్ డాం, యాల్టా సమావేశాలు జరిపి ఐక్యరాజ్య సమితి ఆవిర్భావంలో అమెరికా ముఖ్య పాత్ర నిర్వహించింది. యుద్ధానంతరం ఓడిపోయిన రాజ్యాలకు అమెరికా ఆర్థిక సహాయం అందించింది. ప్రపంచంలో అగ్రరాజ్యంగా గుర్తింపు పొంది, అంతర్జాతీయ అరాచకత్వం పెరిగి, నియంతృత్వాలు వికటాట్టహాసం చేసిన తరుణంలో కూడా అమెరికా ప్రజాస్వామ్య విధానం పట్ల తన విశ్వాసాన్ని ప్రకటించింది.

## 11 .7: పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. ఫ్రాంక్లిన్ డిలానో రూజ్వెల్ట్ యొక్క నవ విధానాన్ని గురించి రాయుము?
2. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా నిర్వహించిన పాత్ర ఎట్టిది?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడైన హార్డింజ్ గురించి రాయుము?
2. అట్లాంటిక్ ఛార్టర్, యాల్టా సమావేశమును గురించి రాయుము?

## 11.8: ఉపయుక్త గ్రంథాలు.

1. అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర తెలుగు అకాడమీ
2. The American Pageant- Thomas A. Bailey
3. The Modern world Since 1870.
3. The United States of America A History -- H.B. Parkes
4. A Short History of United States -- A. Nevins and H. Steel Commager.
5. History of the United States -- C.P. Hill.

డాక్టర్ గోవిందు సురేంద్ర

**(405HI21)**

**MODEL QUESTION PAPER**
**M.A. DEGREE EXAMINATION**
**Fourth Semester**
**History**
**Paper V — HISTORY OF U.S.A. (1773 - 1945)**

**Time : Three hours** **Maximum : 70 marks**

**Answer ONE question from each Unit.**
**All questions carry equal marks.**

1. (a) Write about the early British settlement on American Soil.
అమెరికన్ నేలపై ప్రారంభ బ్రిటిష్ సెటిల్మెంట్ గురించి వ్రాయండి.

Or

(b) Evaluate the Life of John Adams.

జాన్ ఆడమ్స్ జీవితాన్ని అంచనా వేయండి.

2. (a) Write about the American Constitution.

అమెరికా రాజ్యాంగం గురించి వ్రాయండి.

Or

(b) Write about Thomas Jerrerson and his Policies.

థామస్ జెర్రర్సన్ మరియు అతని విధానాల గురించి వ్రాయండి

3. (a) What are the Causes for American Civil War?

అమెరికా అంతర్యుద్ధానికి కారణాలు ఏమిటి?

Or

(b) Write about the Life of Abraham Lincoin.

అబ్రహం లింకోయిన్ జీవితం గురించి వ్రాయండి.

4. (a) Evaluate American Imperialism in the Philippines.

ఫిలిప్పీన్స్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని అంచనా వేయండి

Or

(b) Describe the causes for the American entry into the Second World War.

రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా ప్రవేశించడానికి గల కారణాలను వివరించండి.

5. (a) Write about the US use of Atomic Bomb on Hiroshima and Nagasaki.

హిరోషిమా మరియు నాగసాకిపై US అణు బాంబును ఉపయోగించడం గురించి వ్రాయండి.

Or

(b) Critically evaluate the causes for the Failure of League of Nations.
లీగ్ ఆఫ్ నేషన్స్ వైఫల్యానికి కారణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.